# 10వ తరగతి

# భారతీయ సంస్కృతి మరియు వారసత్వం

## స్టడీ మెటీరియల్

## హమారా గరీబ్

Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# 223 - భారతీయ సంస్కృతి మరియు వారసత్వం

## విషయసూచిక


| క్రమ సంఖ్య | పాఠ్యాంశము | పేజీలు | మార్కులు |
|---|---|---|---|
| 1. | సంస్కృతి - అర్థం - అంశాలు | 01-06 | 1 |
| 2. | యుగయుగాల భారతదేశ చరిత్ర | 07-15 | 2 |
| 3. | యుగయుగాల భారతదేశ చరిత్ర పాఠం - 2 | 16-31 | |
| 4. | యుగయుగాల భారతదేశ చరిత్ర - మధ్యయుగం నాటి భారతదేశం | 32-40 | 2 |
| 5. | భారతీయ భాషలు సాహిత్యం | 41-61 | 3 |
| 6. | ప్రాచీన భారతదేశంలో మతతత్వ చింతన | 62-69 | 4.2 |
| 7. | ప్రాచీన భారతదేశంలో మతతత్వ చింతన - 2 | 70-77 | |
| 8. | ఆధునిక భారతదేశంలో మత సంస్కరణోద్యమాలు | 78-91 | |
| 9. | భారతీయ చిత్రలేఖనము | 92-99 | 5.1 |
| 10. | ప్రదర్శన కళలు-సంగీతం, నాట్యం, నాటకం | 100-106 | 5.2 |
| 11. | భారతీయ భవన నిర్మాణ కళ | 107-112 | 5.3 |
| 12. | భారతదేశంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానం | 113-131 | 6.1 |
| 13. | ఆధునిక భారతదేశ శాస్త్రవేత్తలు | 132-145 | 6.2 |
| 14. | భారతదేశంలో విద్య | 146-155 | 7 |
| 15. | భారతీయ సామాజిక వ్యవస్థ | 156-164 | 8.1 |
| 16. | కొన్ని సమకాలిక సామాజిక సమస్యలు | 165-169 | 8.2 |
| 17. | విదేశాలలో భారతీయ సంస్కృతి వ్యాప్తి | 170-183 | 9 |
| 18. | ఏప్రిల్/మే 2018 పబ్లిక్ పరీక్ష ప్రశ్నాపత్రం | 184-186 | 4 |




Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యుల్-1

# సంస్కృతి : అర్థం - అంశాలు

## I. 5 మార్కుల ప్రశ్నలు

### 1. 'సంస్కృతి' యొక్క అర్థాన్ని వివరించి, నిర్వచింపుము?

.
1. పారంపర్యంగా వస్తున్న వ్యవస్థ పునాదులను పటిష్ఠ పరచడానికి, దాని ఆధారంగా నూతన వ్యవస్థను రూపకల్పనచేసి భావితరాలకు అందించడానికి నిరంతరంగా సాగే ప్రక్రియనే సంస్కృతి అంటాము.
2. ఇది మానవాళికి వున్న అమూల్యమైన, విశిష్టమైన సంపద.
3. ఇది నిరంతరంగా సాగే ప్రక్రియ.
4. ప్రతి కుటుంబానికీ, ప్రతి ప్రాంతానికీ, ప్రతి దేశానికీ వాటికంటూ విశిష్ట లక్షణాలతో సంస్కృతి ఉంటుంది. బుద్ధి జీవుల ప్రవర్తనా రీతుల సమాహారమే సంస్కృతి అని నిర్వచించవచ్చు.

### 2. 'సంస్కృతి' నిర్వచించి దాని భిన్న అంశాలను వర్ణించండి?

జ. 'బుద్ధి జీవుల ప్రవర్తనా రీతుల సమాహారమే సంస్కృతి.

మానవుడు తరతరాలుగా అర్జించిన జ్ఞాన సంపదను ఇతర శక్తియుక్తులైన జ్ఞానం, విశ్వాసం, కళలు, నైతిక భావాలు, చట్టం, ఆచారాల వంటి వాటి సమాహారమే సంస్కృతి.

ఒక జాతి జీవన విధానమే సంస్కృతి.

ఒక సమాజంలో జరిగే సాంప్రదాయిక భావ ప్రసరణ అనేది సంస్కృతికి సంబంధించిన అతి ప్రధానమైన అంశం.

మన ఆలోచనా విధానం, మనం చేసేపని, మనకు మన సమాజం నుంచి వారసత్వంగా సంక్రమించిన వస్తు సముదాయం అన్నీ సంస్కృతి అంశాలే.

అలాగే మనం అనుసరిస్తున్న ఆచార వ్యవహారాలు, పండుగలు, జీవన శైలి, జీవితానికి సంబంధించి సామాజిక దృక్పథం కూడా అంశాలే.

### 3. 'సంస్కృతి' అన్న మాటను వివరించి చెప్పండి?

జ. మానవాళి సాధించిన విజయాలను సంస్కృతి అనవచ్చు.

సంస్కృతి అనేదాని అర్థం విస్తృతమైనది, సమగ్రమైనది.

ఇది ఒకానొక సమాజంలో నివసిస్తున్న ప్రజల జీవన శైలికి అద్దం పడుతుంది.

సంస్కృతి అనగా ఒక సమూహం ఏర్పరచే పర్యావరణమని, అందులో సామూహిక జీవనానికి సంబంధించిన అంశాలు వుంటాయని, అవి ఒక తరం నుండి మరోతరానికి సంక్రమిస్తూ ఉంటాయని తెలుస్తుంది.

'సంస్కృతి' నైతికం మరియు భావాత్మకం

ఒక జాతి సంస్కృతి అనువంశికంగా సాగుతూ వుంటుంది. దీనినే వారసత్వం అంటారు.

### 4. భారతీయ సంస్కృతి యొక్క ప్రముఖ లక్షణాలను వర్ణించండి?

జ. భారతీయ సంస్కృతిలో ప్రధాన లక్షణం 'భిన్నత్వంలో ఏకత్వం'.

భారతీయ సంస్కృతి సంఘటితమైనది, గతిశీలమైనది.

భారతీయ సంస్కృతి కాలప్రభావానికి, ఇతర సంస్కృతుల ప్రభావాలకు లొంగకుండ నిరంతరాయంగా కొనసాగుతుంది.

భారతీయ సంస్కృతికి సుదర్ఘీ చరిత్ర వున్నది. (4,500 సంవత్సరాల పై చిలుకు).



Hamaara Gareeb Private Institute Telegram Group

భారతీయ సంస్కృతికి 'సంస్కృతి విశిష్టత' కలదు.
భారతీయ సంస్కృతి వైవిధ్య భరితమైనది.
విభిన్న సంస్కృతుల సంశ్లేషణం భారతీయ సంస్కృతిగా గుర్తింపు.

**5. క్రింది అంశాలను క్లుప్తంగా వివరించండి?**

(ఎ) భారతదేశంలోని సాంస్కృతిక సంశ్లేషణ
(బి) (ఆధ్యాత్మికత) ఆధ్యాత్మికత
(సి) భారతీయ సంస్కృతి తాలుకు అనుకూలనా లక్షణం.

జ. భారతీయ సంస్కృతి కాలప్రభావానికి, ఇతర సంస్కృతుల ప్రభావానికి లొంగకుండా నిరంతరం కొనసాగుతుంది. వివిధ సంస్కృతుల ప్రజానీకం సంఘటిత, గతిశీలమైన భారతీయ సంస్కృతికి అపారమైన సేవలందించారు. ఆధ్యాత్మిక మాతృదేవతారాధన, పశుపతి ఆరాధన వంటి ఆచారాలునీనాటికి మన ప్రజలు ఆచరిస్తున్నారు. హిందువులకు ధర్మశాస్త్రాలు, క్రైస్తవులకు బైబిల్, ముస్లింలకు ఖురాన్ పవిత్ర గ్రంథాలయినప్పటికీ ఆధ్యాత్మిక ఏకత్వం కనిపిస్తుంది.

మన సంస్కృతి విశిష్టత వల్ల ఆలోచనా ధోరణుల్లో పెనుమార్పులు వచ్చినా, సుదృఢంగా నిలిచి అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది. భిన్నమైన సంస్కృతుల సమ్మేళనం వల్ల భారతీయ సంస్కృతిలో వైవిధ్యం. భిన్నత్వం కనిపిస్తాయి. కానీ అంతర్వాహీనంగా ఏకత్వం కూడా ఉండటం భారతీయ సంస్కృతి తాలుకు అనుకూల లక్షణం.

**6. భారతీయ సంస్కృతి దృష్ట్యా భిన్నత్వంలో ఏకత్వం అన్నదాన్ని వివరించండి?**

జ. 1. భారతీయ సంస్కృతి ప్రత్యేక లక్షణం 'భిన్నత్వంలో ఏకత్వం'.
2. మన సంస్కృతిలో వైవిధ్యం ఉండటానికి కారణం.
   (ఎ) దేశం సువిశాలమైనది.
   (బి) భౌతిక పర్యావరణ తేడాలు.
   (సి) అనేకానేక వర్గాలు పరస్పర సంబంధాలు ఏర్పరచుకొని, కలిసిమెలిసి జీవనం సాగించడం వైవిధ్యానికి బలమైన కారణం.
3. స్థానికుల ఆచార వ్యవహారాలు, విదేశీ సంస్కృతి లక్షణాలు సమ్మిళితమైన ఈనాడు మనకు కన్పిస్తున్న నూతన సంస్కృతి ఏర్పడింది.
4. భిన్న సంస్కృతుల సమ్మేళనం వల్ల భారతీయ సంస్కృతిలో వైవిధ్యం, భిన్నం కానీ అంతర్వాహినిగా ఏకత్వం కూడా ఉండటం దేశ సంస్కృతి విశిష్ట లక్షణం.
5. విభిన్న సంస్కృతుల సంపర్కంతో పాటు, దేశంలోని భిన్న ప్రాంతాలకు సాంస్కృతిక రంగంలో ఇచ్చిపుచ్చుకోవడం వల్ల వివిధ ప్రాంతాల సంస్కృతి సాంప్రదాయాలు సుసంపన్నమయ్యాయి.
6. భౌతికమైన, భౌగోళికమైన అడ్డంకులున్నప్పటికీ ఒక ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళడం, వ్యాపార, వైమానిక సంబంధాలు ఏర్పరచుకోవడం వల్ల భిన్న ప్రాంతాల వారి మధ్య సన్నిహిత సంబంధాలకు మార్గం ఏర్పడినది.
7. ఏకత్వానికి సహాయపడిన మరో అంశం వాతావరణ పరిస్థితులు.
8. భిన్నత్వంలో ఏకత్వం అనేది మన దేశ రాజకీయ వ్యవస్థలోను ప్రతిబింబమయినది. దీని ద్వారానే ప్రజలు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు.
9. భిన్నత్వంలో ఏకత్వం ఉండటం భారతీయ సంస్కృతి విశిష్ట లక్షణం. ఈ లక్షణమే మన సంస్కృతిని అద్వితీయము, అనుపమానము అయినదిగా చేసింది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. భారతీయ సంస్కృతిని ప్రభావితం చేస్తున్న సాంస్కృతిక అంశాలు గురించి రాయండి?**

జ. ఎ. పాశ్చాత్యీకరణ

బి. నూతన జాతీయ సాంస్కృతిక శైలి

సి. బహుజనాదరణ గల సంస్కృతి.

స్వాతంత్ర్యానికి ముందు కొన్ని సంపన్న వర్గాలు శైలి లేక పాశ్చాత్యీకరణ మధ్య తరగతి వారికి, పల్లె ప్రాంతాలకు విస్తరించింది.

స్వాతంత్ర్య పోరాట సమయంలో ఆవిర్భవించి నూతన జాతీయ సాంస్కృతిక శైలి అయిన గాంధీ టోపీ, ఖద్దరు ధరించడం తదుపరి జాతీయ జీవన శైలిగా రూపొందింది.

బహుజనాదరణ గల సంస్కృతి ఏకత్వాన్ని పటిష్టపరిచింది. దీనిని సృష్టించినది ప్రసార సాధనాలు.

**2. సంస్కృతిలో గల భాగాలు ఏవి?**

జ మన ఆలోచనా విధానం, మనం చేసే పని. మనకు సమాజం నుంచి వారసత్వంగా సంక్రమించిన వస్తుసముదాయం.

2. కళలు, సాహిత్యం, సంగీతం, వాస్తు, శిల్పకళ, చింతనా ధోరణలు.

3. మతం, శాస్త్రీయ విజ్ఞానం వంటి వాటిలో సమాజం సాధించిన విజయపరంపర.

4. మనం అనుసరిస్తున్న ఆచార వ్యవహారాలు, పండుగలు, జీవనశైలి, సామాజికుల దృక్పథం.

**3. రాజకీయ వ్యవస్థ అంకురార్పణ గురించి చర్చించండి?**

జ. ఎ. ప్రజలు భూమిని సాగుచేస్తూ ఒక ప్రదేశంలో స్థిర నివాసం ఏర్పరచుకోవడంతో రాజకీయ వ్యవస్థ ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది.

బి. ఆనాటి రాజకీయ వ్యవస్థలో 'సభ', 'సమితి' అనేవి ప్రముఖ అంగాలుగా అవతరించాయి.

సి. ఈ రాజకీయ సంస్థల ద్వారానే ప్రజలు ప్రభుత్వాన్ని నడిపేవారు.

డి. కొంతకాలానికి 'రాష్ట్రం' అనే భావన కలిగింది.

**4. మన సాంస్కృతిక నిర్దిష్ట లక్షణాలు మతం, ప్రాంతం - వివరింపుము?**

4. ఎ. మన సాంస్కృతిక నిర్దిష్ట లక్షణాలు మతం, ప్రాంతం, అనే అంశాలపై ఆధారపడి వున్నాయి.

బి. ఏది ప్రభావవంతమైతే అది మరో దానిపై ఆధిపత్యం వహిస్తుంది.

సి. ఇది రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి వుంటుంది.

డి. భిన్న కులాలలో వ్యక్తుల మధ్య కొన్ని విషయాలకు సంబంధించి సామ్యముండుట, మరికొన్నిటికి సంబంధించి తీవ్ర విభేదాలుండటం జరుగుతుంది.

ఇ. ఆరాధనా విషయంలోను, ఆచరించే ఆహార వ్యవహారాల విషయంలోను వివిధ వర్గాల మధ్య, ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు తీవ్రంగా వుండవచ్చు.

**5. సమాజ శాస్త్రవేత్తల ప్రకారం సంస్కృతిని వివరించుము?**

జ. సమాజ శాస్త్రవేత్తల ప్రకారం

ఎ. సంస్కృతి అనేది ఒక సమూహం ఏర్పరచే పర్యావరణమని, అందులో సామూహిక జీవనానికి చెందిన భౌతిక, అభౌతిక అంశాలు వుంటాయి.

బి. సంస్కృతి అనేది సామాజికుల ప్రవర్తనా తీరుకు సంబంధించిన వ్యక్త, అవ్యక్త లక్షణాల సమాహారమే.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

సి. ఈ లక్షణాలను మానవ సమూహాలు సాధించిన విజయాలను సూచించే ప్రతీకల ద్వారా తరువాతి తరాలకు అందించడం జరుగుతుంది.

**6. భౌతిక, అభౌతిక సంస్కృతుల అర్థాన్ని వివరించండి?**

జ. భౌతిక సంస్కృతి : భౌతికంగా కనిపించేవి. అనగా వేషధారణ, ఆహారం, ఇంటిలో ఉపయోగించే సామాగ్రి.
అభౌతిక సంస్కృతి : భౌతికంగా కనిపించనవి. అవి భావాలు, ఆదర్శాలు, మత విశ్వాసాలు.

**7. భారతదేశంలో భిన్న ప్రాంతాల సంస్కృతి - సంప్రదాయాల కనుగుణమైన ప్రత్యేక నైపుణ్యం కలిగిన కళాత్మక పనులను తెల్పండి?**

జ. వివిధ ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాల కనుగుణంగా

- లక్నో చికెన్ వర్క్
- పంజాబ్‌కు చెందిన ఫుల్‌కారీ ఎంబ్రాయిడరీ
- బెంగాల్ కాంతా ఎంబ్రాయిడరీ
- ఒరిస్సా పాటోలా

మొదలగునవి ఆయా ప్రాంతాల ప్రత్యేకతలకు అద్దం పడతాయి.

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. ఋతుపవనాల ప్రాధాన్యంవల్ల ఏది ప్రముఖ వృత్తిగా ఏర్పడింది?
2. భారతీయ సంస్కృతి విశిష్ట లక్షణం ఏది?
3. 'భంగ్రా డాన్స్' ఏ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందింది?
4. 'అస్సాం' రాష్ట్రంలోని నృత్య సంప్రదాయమేది?
5. సల్వార్, కుర్తాలు, టోపీలను రెండో దశాబ్దంలో మన దేశానికి తెచ్చినదెవరు?
6. 'పాటోలా' ఏ ప్రాంతానికి చెందింది?
7. 'కాంతా' ఎంబ్రాయిడరీలు ఏ ప్రాంతానివి?
8. ఒక ప్రాంత సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు నిచ్చేది?
9. మన దేశ వాతావరణంలో అత్యంత ప్రముఖమైన అంశం?
10. 'వేదయుగం' తొలి రోజుల్లో ప్రధాన జీవన వ్యాసంగం ఏది?
11. భారతీయ చరిత్రలో ఆరో శతాబ్దాన్ని ఏమంటారు?
12. మన దేశం బ్రిటిష్‌సామ్రాజ్యంలో ఒక భాగంగా మారిపోయినదెపుడు?
13. దేశం వెలుపల నుంచి వచ్చి మన దేశంలో స్థిరపడిన విదేశీ ప్రజల ఇద్దరిని పేర్కొనుము?
14. వాతావరనంలోని ఏ రెండు అంశాలు భారతదేశ ఏకత్వానికి దోహదపడుతున్నాయి?
15. సముద్రాంతర దేశాలతో వ్యాపార సంబంధాలు ఏర్పరచుకొన్న హరప్పా ప్రజలు ఏ నాగరికతకు చెందినవారో తెలపండి?
16. 18, 19 శతాబ్దిలో ఏర్పడిన ఏలి భారతదేశంలోని విప్లవాత్మక మార్పులకు ఉదాహరణలు ?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## IV. ఖాళీలు పూరించండి

1. మానవాళి సాధించిన విజయాలను ______________ అనవచ్చు.
2. మన పూర్వీకుల నుంచి సంక్రమించిన సంస్కృతిని ______________ అంటారు.
3. సంస్కృతిలో రెండు నిర్దిష్టమైన అంశాలుంటాయి అని భౌతిక, ______________ అంశాలు.
4. భారతీయ సంస్కృతికి గుండెకాయలాంటివి 'ఆధ్యాత్మికత' మరియు ______________
5. భారతీయ సంస్కృతి లక్షణాలు అనుకూలనం మరియు ______________
6. సంస్కృతి అభివృద్ధి ఒక ______________ ప్రక్రియ.
7. ఒక జాతికి సంక్రమించే సంస్కృతిని ______________ అంటారు.
8. భారతీయ సంస్కృతి విభిన్న సంస్కృతుల ______________
8. భౌతిక, సామాజిక పర్యావరణంలో భిన్నత్వం వున్న సువిశాల దేశం ______________
10. 4,500 సంవత్సరాలు భారత ఉప ఖండంలో విలసిల్లిన నాగరికత ______________
11. భారతీయ సంస్కృతి చరిత్ర మార్పుల చేర్పులతో బాటు అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది. ఈ లక్షణాన్ని ______________ అంటారు.
12. ప్రస్తుతం మన దేశ ప్రజలు ధరిస్తున్న చొక్కాలు, ప్యాంట్‌లు మన దేశంలో ప్రవేశపెట్టింది ______________
13. ఒక జాతి జీవన విధానాన్ని ______________ అంటారు.

## V. 1 జతపరచండి

| | | | |
|---|---|---|---|
| 1. | హిందువులు | ( ) | ఎ. చత్తీస్‌ఘడ్ |
| 2. | క్రైస్తవులు | ( ) | బి. ఆదిమతెగలు |
| 3. | ముస్లింలు | ( ) | సి. వేదాలు, శాస్త్రాలు |
| 4. | నిర్దిష్ట జాతిపరమైన సంస్కృతి | ( ) | డి. బైబిల్ |
| 5. | బస్తర్ ఆదివాసి ప్రాంతం | ( ) | ఇ. ఖురాన్ |
| 6. | మన పూర్వీకుల నుంచి సంక్రమించే సంస్కృతి | ( ) | ఎ. చారిత్రక ప్రక్రియ. |
| 7. | జాతికి సంక్రమించే సంస్కృతి | ( ) | బి. వారసత్వం |
| 8. | సాంస్కృతిక అభివృద్ధి | ( ) | సి. పంజాబ్ |
| 9. | 'భంగ్రా' నృత్యం | ( ) | డి. అస్సాం |
| 10. | 'బిహు' నృత్యం | ( ) | ఇ. జాతీయ సంస్కృతి |

**జవాబులు**

**III.**

1. వ్యవసాయం
2. భిన్నత్వంలో ఏకత్వం
3. పంజాబ్
4. బిహు
5. 'కుషాన్'లు
6. ఒరిస్సా
7. బెంగాల్
8. ఆ ప్రాంత విశిష్ట లక్షణం
9. ఋతుపవనాలు
10. పశుపోషణ.
11. మహాజన పదాల యుగం
12. 1858.
13. కుషాన్‌లు, మొఘలులు.
14. రుతుపవనాలు, వాతావరణ పరిస్థితులు
15. సుమేరియన్లు
16. చైతన్య ఉద్యమాలు



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**IV**

1. సంస్కృతి
2. సాంస్కృతిక వారసత్వం
3. అభౌతిక
4. విలువలపై ఆధారపడ్డ జీవన విధానం
5. సమగ్రత
6. చారిత్రక
7. జాతీయ సంస్కృతి.
8. సమ్మేళనం
9. భారతదేశం.
10. హరప్పా నాగరికత
11. సంస్కృతి విశిష్టత.
12. ఐరోపా వారు.
13. సంస్కృతి.

**V**

| | | | | |
|---|---|---|---|---|
| 1. సి | 2. డి | 3. ఇ | 4. బి | 5. ఎ |
| 6. బి | 7. సి | 8. ఎ | 9. ఇ | 10. డి |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## మాడ్యూల్ - 2 : పాఠం -1

# యుగయుగాల భారతదేశ చరిత్ర

### ప్రాచీన భారతదేశం

### I. 5 మార్కుల ప్రశ్నలు

**1. హరప్పా నాగరికత కట్టడాలను పేర్కొనండి?**

1. భారతదేశ చరిత్రలో హరప్పా వాసులే టౌన్ ప్లానింగ్, శానిటేషన్, డ్రయినేజ్ వ్యవస్థ, విశాలమైన రహదారులున్న నగరాలను మొట్టమొదటిసారిగా నిర్మించారు.
2. వీరు కాల్చిన ఇటుకలతో రెండంతస్తుల మేడలను నిర్మించారు. ఈ మేడలలో స్నానపు గదులు, వంటశాల, నూతులు వంటి వాటిని కూడా ఏర్పాటుచేశారు.
3. ఈ నగరాలలో గృహాలేగాక దిగ్రేట్ బాత్, ధాన్యాగారాలు, సభలు, సమావేశాలకు అనువైన విశాల మండపాలు కూడా నిర్మించారు.
4. ఉత్తర ప్రాంత కట్టడాలలో కోట లేక దుర్గం ప్రముఖంగా కనిపించేది.

**2. నగర సంస్కృతికి సంబంధించి హరప్పా సంస్కృతి ప్రజలకు చేసిన సేవ వివరింపుము?**

జ.
1. హరప్పా సంస్కృతి భారతదేశ ప్రథమ సంస్కృతిగా పేర్కొంటారు.
2. టౌన్ ప్లానిర్, శానిటషన్, డ్రయినేజ్ వ్యవస్థ మరియు విశాలమైన రహదారులతో నగరాలను నిర్మించారు.
3. ఈ నాటి నగరాలలాగే వారు బహుళ అంతస్థుల భవనాలను నిర్మించారు.
4. హరప్పా ప్రజలు వారి నివాసగృహాలలో స్నానపుశాలలు, వంటగదలు, నీటి కోసం బావులవంటి వాటిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.
5. సభలు, సమావేశాలు నిర్వహించుకొనే నిమిత్తం వారు విశాలమైన మండపాలు కూడా నిర్మించుకొని నేటి నగర సంస్కృతికి వారు మూలాధారమయ్యారు.

**3. ఆర్యుల సాహిత్యం గురించి పేర్కొనండి?**

జ.
1. ఆర్యులు, దేవీ, దేవతలను స్తుతిస్తూ రుక్కులు, లేక శ్లోకాలు రచించారు.
2. ఈ శ్లోకాలకు శృతి కట్టి గానం చేసేవారు.
3. ఈ రుక్కులను లేదా శ్లోకాలను 4 వేదాలు రూపంలో సంకలనం చేశారు.
4. రుగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అదర్వణ వేదాలను చతుర్వేదాలు అంటారు.
5. వేదాల అనంతరం వెలుగులోకి వచ్చిన సాహిత్యంలో ప్రముఖంగా పేర్కొనదగ్గని బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్‌లు.
6. రామాయణ, మహాభారతాలు ప్రముఖ ఇతిహాసాలు.

**4. ఆర్యుల కాలంలో పరిపాలనా వ్యవస్థ ఎలా వుండేది?**

జ.
1. కుటుంబం సామాజిక వ్యవస్థలో అతి ప్రధానమైన ప్రాతిపదికగా వుండేది. అనేక కుటుంబాలు కలిసి ఒక గ్రామంగా ఏర్పడ్డాయి.
2. అనేక గ్రామాలు కలిసి ఒక 'ఎస్'గా లేక ఒక 'జాతి'గా ఏర్పడ్డాయి.
3. ఈ జాతి పాలనాధికారం అంతా 'రాజన్' అనే ప్రముఖుని చేతిలో వుండేది.



Hamaara Gareeb Private Institute Telegram Group

4. 'రాజన్'కు సహాయకారిగా సభ, సమితి అనేరెండు మండలులు వుండేవి.
5. మతపరమైన కర్మకాండనంతటిని పురోహితుడు నిర్వహించే వాడు.
6. సేనాని రక్షణ బాధ్యతలు నిర్వహించేవాడు.
7. ఆర్యుల కాలంలో రాజ్యం లేదా సామ్రాజ్యం అనే భావనలు లేవు.

**5. వేదకాలం నాటి సమాజంలో ధర్మ వ్యవస్థ ప్రాముఖ్యత ఏమిటో తెల్పుము?**

జ.
1. మలివేద కాలంలో సమాజం 4 వర్ణాలుగా – బ్రాహ్మణ, క్షత్రి, వైశ్య, శూద్ర – విభజితమైనది.
2. బ్రాహ్మణులు సమాజంలో ప్రభావవంతమైన స్థానాన్ని ఆక్రమించారు.
3. మలివేద కాలంలో మనిషి జీవితాన్ని నాలుగు దశలుగా – బ్రహ్మచర్యం, గృహస్త, వానప్రస్త, సన్యాసంగా విభజించడం జరిగింది.
4. ఈ చతురాశ్రమాలు అట్టడుగు వర్గాల వారికి, స్త్రీలకు వర్తించవు.
5. మానవజీవిత అంతిమ లక్ష్యం మోక్షం పొందటమే. ధర్మ, అర్థ, కామ, కర్మల ద్వారానే మోక్షం సిద్ధిస్తుంది.
6. ప్రతి ఫలాపేక్ష లేకుండా చేయాల్సిన సేవను గురించి భగవద్గీతలో ప్రబోధించడం జరిగింది.

**6. చతురాశ్రమం అంటే ఏమిటి? మలివేదకాల సామాజిక వ్యవస్థలో దీని ప్రాముఖ్యతను పేర్కొనుము?**

జ. మలివేద కాలంలోని సామాజిక వ్యవస్థలో ఒక ముఖ్య అంశం చతురాశ్రమం.
1. ఈ కాలంలో మనిషి జీవిత కాలాన్ని 4 దశలుగా విభజించడం జరిగింది.
2. ఇవి 1. బ్రహ్మచర్యం, 2. గృహస్తం, 3. వానప్రస్తం, 4. సన్యాసం. వాటినే చతురాశ్రమం అని కూడా అంటారు.
3. ఇందులో బ్రహ్మ చర్యంలో విద్యాభ్యాసం, క్రమశిక్షణ, గురువు ఆశ్రమంలో శ్రద్ధాశక్తులతో శిక్షణ పొందటం వుంటాయి.
4. గృహస్త్రాశ్రమంలో కుటుంబ జీవనం సాగించడం.
5. వానప్రస్త్రాశ్రమంలో ప్రాపంచిక బంధాల నుండి క్రమంగా తప్పుకోవడం.
6. చివరి ఆశ్రమమైన సన్యాసాశ్రమంలో ప్రాపంచిక బంధాల నుండి విముక్తుడై ఆధ్యాత్మిక చింతనతో శేష జీవితం గడపాలి.
7. ఈ చాతురాశ్రమాలు అట్టడుగు వర్గాల వారికి, స్త్రీలకు వర్తించవు.

**7. ఆర్యుల జీవన విధానాన్ని వర్ణించండి?**

జ.
1. ఆర్యులు ప్రధానంగా పశుపాలన, వ్యవసాయంపైనే ఆధారపడి జీవించేవారు. వారు ఆవులు, గొర్రెలు, మేకలు, కుక్కలు వంటి జంతువులను పెంచేవారు.
2. వారు సాధారణమైన ఆహారాన్ని తీసుకొనేవారు. సోమరసాన్ని పానీయంగా స్వీకరించేవారు.
3. చదరంగం, రథాలు నడపడంలో పోటీలు వంటివి వారి వినోద కాలక్షేపాలుగా వుండేవి.
4. తొలి రోజుల్లో డబ్బు లావాదేవీలు గానీ, పన్నులుగానీ వుండేవి కావు. స్వచ్ఛ విరాళంగా 'బలి' అనేది వ్యవహారంలో వుండేది.
5. గో సంపదే సంపదకు ప్రమాణంగా వుండేది.
6. ఇనుము వాడకంలోకి రావడంతో ఇనుప ఆయుధాలు, ఇనుప ఉపకరణాలు వాడుకలోకి వచ్చి వృత్తిపర నైపుణ్యాలు, వ్యవసాయం అభివృద్ధి చెందాయి.
7. నాణాలు చెలామణిలోకి వచ్చాయి. వ్యాపారం విస్తరించింది. పట్టణాలు, నగరాలు ఏర్పడ్డాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**8. జైన, బౌద్ధ మతాల ఆవిర్భావానికి గల కారణాలను విశ్లేషించండి?**

జ. 1. బ్రాహ్మణులు హిందూ మతం తాలూకు కర్మకాండలలో ప్రముఖ పాత్ర నిర్వహించడంతోపాటు వారి స్వార్థ ప్రయోజనాల కోసం యజ్ఞ యాగాదుల సందర్భంలో అధికంగా సంభావనలు తీసుకొనేవారు.

2. సమాజంలోని ఇతర వర్ణాల వారికంటే బ్రాహ్మణులే శ్రేష్ఠులని వారు భావించేవారు. గర్వాతిరేకంగా ప్రవర్తించేవారు.

3. వైదిక మతం పట్ల ఏర్పడిన విముఖత, బ్రాహ్మణ ఆధిపత్యం పట్ల వ్యతిరేకతల ఫలితంగా క్షత్రియులు తిరుగుబాటు ప్రారంభించారు.

4. యజ్ఞయాగాదులకు భారీ వ్యయాలు, మరియు సమాజంలో సముచిత స్థానం లభించకపోవడంవల్ల వ్యాపారులు, పేదలు క్షత్రియులకు తిరుగుబాటలో సహాయాలందించారు.

5. ఈ పరిణామాల ఫలితంగా జన ప్రియులైన నూతన వ్యవస్థలు అవసరమై జైన, బౌద్ధ మతాలు ఆవిర్భవించాయి.

**9. బుద్ధుడు ప్రవచించిన అష్టాంగ మార్గాలలోని అంశాలేవి? ఇవి నిత్య జీవితంలో ఎంత వరకు ఆచరణీయం?**

జ. బుద్ధుడు ప్రవచించిన అష్టాంగ మార్గంలోని అంశాలు :

1. సమ్యక్ అవగాహన
2. సమ్యక్ భావం
3. సమ్యక్ వచనం
4. సమ్యక్ ఆజీవనం
5. సమ్యక్ కర్మ
6. సమ్యక్ వ్యాయామం
7. సమ్యక్ స్మృతి
8. సమ్యక్ ఏకాగ్రత.

ఈ అంశాలన్నీ రుజు ప్రవర్తన, నైతిక జీవనానికి సంబంధించినవే. కాబట్టి వాటిని నిత్య జీవితంలో ఆచరిస్తే ప్రతి వ్యక్తి తాను స్వయంగా వృద్ధి చెంది సమాజాన్ని కూడా సరియైన విధంగా అభివృద్ధి చెందేటట్లు చేయగలడు.

**10. భారతీయ సంస్కృతిపై అలెగ్జాండర్ దండయాత్ర ప్రభావ మెట్టిది?**

జ. 1. అలెగ్జాండర్ వాయవ్య భారతదేశంపై దండయాత్ర జరిపాడు. అతడు జయించిన ప్రాంతాలకు పాలనాధికారాన్ని గ్రీకు గవర్నర్‌లకు అప్పగించాడు.

2. అలెగ్జాండర్ దండయాత్రల ఫలితంగానే ఐరోపా ఖండం మొట్టమొదటి సారిగా భారతదేశానికి సన్నిహితమవడం జరిగింది.

3. ఈ రెండు ప్రాంతాల్లోని హస్తకళా నిపుణులు, వ్యాపారులు సముద్ర ఉపరితల మార్గాల ద్వారా రాకపోకలు సాగిస్త సన్నిహితమవ్వడం జరిగింది.

4. అలెగ్జాండర్ దండయాత్రతో వాయువ్య భారతదేశంలో రాజకీయ సమైక్యత సాధ్యమైంది.

5. భారతీయ, గ్రీకు సంప్రదాయాల సమ్మేళనం 'గాంధారా స్కూల్ ఆఫ్ ఆర్ట్'గా రూపొందింది.

6. గ్రీకుల నుండి చక్కటి ఆకారాలుగల, వెండి, బంగారు నాణాలను తయారు చేయడం భారతీయులు నేర్చుకున్నారు.

7. అలెగ్జాండర్ దండయాత్ర వల్ల భారతీయ జీవన శైలి, ఆలోచనా విధానాన్ని గురించి పశ్చిమ దేశాలు తెల్సుకొనే అవకాశం కలిగింది.

8. భారతీయ తత్వం, చింతనా ధోరణులు అన్నీ రోమన్ సామ్రాజ్యంలో ప్రవేశించగలిగాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**11. "భారతదేశ చరిత్రలో అశోకుని స్థానం అద్వితీయమైనది" సమర్థింపుము?**

జ. 1. భారతీయ చరిత్రలో అశోకుని స్థానం అద్వితీయమైనది.
2. అశోకుడు ప్రతిపాదించిన సార్వజనిక శాంతి, అహింస, మతపరమైన సామరస్యం వంటివి ప్రపంచంలోని ఏ చక్రవర్తి ప్రబోధం చేయని, ఆచరించని మహోన్నత ఆదర్శాలు.
3. రాచరికంతో తత్వ చింతనను సమ్మిళితం చేసి రాజ్యపాలన చేసిన చక్రవర్తి అశోకుడొక్కడే.
4. కళింగ యుద్ధంలో జరిగిన మారణకాండతో చలించిపోయిన అశోకుడు తర్వాత శాంతి మార్గాన్ని అనుసరించి ధర్మనిష్ట, సుగుణ శీలం ద్వారా సాధించిందే అసలైన విజయమని పేర్కొన్నాడు. సైనిక బలమే అధికార చిహ్నంగా భావించే కాలంలో అశోక చక్రవర్తి తీసుకున్న నిర్ణయం ప్రపంచ చరిత్రలోనే అనుపమానమైనది.
5. బౌద్ధమత అనుయాయుడైన పరమత సహనమే పరమ ధర్మంగా భావించిన మహా చక్రవర్తి అశోకుడు.
6. తన సామ్రాజ్యానికి వర్తించే ఒక ధర్మాన్ని, ఒక భాషను, ఒక లిపిని ఏర్పరచడం ద్వారా అశోక చక్రవర్తి దేశంలో రాజకీయ సమైక్యతను, సుస్థిరతను సాధించగలిగాడు.
7. ప్రపంచం నలుమూలలకు శాంతి సందేశం పంపడానికి అశోకుడు చేసిన ప్రయత్నాలు కూడా అతని ప్రఖ్యాతికి బలమైన నిదర్శనాలు.

**12. భారతదేశంలో శిల్ప, వాస్తు కళలకు మౌర్యులు చేసిన సేవ ఎట్టిది?**

జ. 1. శిల్ప, వాస్తు కళలకు మౌర్యులు చేసిన సేవ, కృషి అమోఘమైనది.
2. బుద్ధుని జీవిత విశేషాలను, వివిధ ఘట్టాలను సంస్మరించుకొనే విధంగా అశోకుడు 84,000 స్థూపాలను నిర్మింపజేశాడు.
3. అశోకుడు తన శాసనాలన్నింటిని ఏకశిలా స్థూపాలపై చెక్కించాడు. వీటిలో అత్యంత ప్రధానమైనది బీహార్‌లోని తార్యనందన్ ఘర్‌లో వుంది. 32 అడుగుల ఎత్తైన ఈ స్తంభంపై 30 టన్నుల బరువున్న సింహం బొమ్మ వుంది. ఈ స్థూపం ఆనాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి తార్కాణం.
4. సారనాథ్‌లోని నాలుగు సింహాలు, ధర్మచక్రం వున్నటువంటి స్థూపాన్ని మన జాతీయ చిహ్నంగా గ్రహించాము.
5. ఒకే శిలపై అత్యంత నైపుణ్యంతో చెక్కిన దీదార్‌గంజ్‌లోని 'యక్షి' శిల్పం పేర్కొనదగినది.
6. ఎన్ని శతాబ్దాలు గడిచినా శిల్పాల మెరుపు తగ్గకుండా నిత్యనూతనంగా కనిపించడానికి వాడే మౌర్యన్ పాలిష్ ప్రసిద్ధమైనది.
7. శిలలను తొలచి నిర్మించిన శిలాగృహాలు భావితరాల రాజులకు మార్గదర్శకాలయ్యాయి.

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. ప్రాచీన భారతదేశంలో హరప్పా నాగరికత ఏయే ప్రాంతాల్లో విస్తరించింది?**

జ. 1. హరప్పా నాగరికతకు ఆధారాలు బెలూచిస్థాన్‌లోని మెహ్రఘర్ ప్రాంతంలో లభ్యమయ్యాయి.
2. ఈ నాగరికత భారత ఉప ఖండంలోని వాయవ్య ప్రాంతంలో వెలసింది.
3. హరప్పా నాగరికతకు సంబంధించిన ప్రాంతాలు ఇండస్, ఘగ్గర్ దాని ఉప నదుల తీరాలలో వ్యాపించాయి.

**2. హరప్పా ప్రజల మత విశ్వాసాలను పేర్కొనండి?**

జ. 1. ఒంటి కొమ్ము ఉన్న ఖడ్గ మృగం, రాగి రేకులు, పురుష రూపంలోని దేవతామూర్తి వంటివి హరప్పన్‌ల మత విశ్వాసాలను తెలియజేస్తాయి.
2. వారు మొక్కలను, జంతువులను పూజించేవారు. మాతృ దేవతను ఆరాధించేవారు.
3. వారు మరణానంతర జీవితాన్ని నమ్మేవారు. మంత్రించడం, వశీకరణం వంటి వాటిని కూడా నమ్మేవారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

### 3. వైదిక యుగ మత విధానాన్ని పేర్కొనండి?

జ. 1. వైదిక యుగం తొలి రోజుల్లో ప్రజలు ప్రకృతి శక్తులను ఆరాధించేవారు.
2. ఈ శక్తులను దేవతా మూర్తులుగా భావించి ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, మారుతి వంటి దేవతల పేర్లతో ఆరాధించేవారు.
3. వేద మంత్రాలను పఠిస్తూ యజ్ఞం నిర్వహించేవారు.
4. దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి, వారి ఆశీస్సులను పొందడానికి హోమం నెయ్యి ఇతర సమిధలను అర్పించేవారు.
5. వైదిక కాలం నాటి ప్రజలు వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ జనం శ్రేయస్సు కోసం యజ్ఞ యాగాదులు నిర్వహించేవారు.

### 4. జైన మతంలో పంచరకాల దీక్షలు అంటే ఏమిటి?

జ. జైన మతంలో పంచరకాల దీక్షలు :
1. అబద్దాలు ఆడకుండుట.
2. ప్రాణులకు హానిచేయకుండుట.
3. ఆస్తిపాస్తులు త్యజించడం.
4. దొంగతనం చేయకుండుట.
5. కఠోర బ్రహ్మచర్యం ఆచరించడం మొదలగునవి.

### 5. మహాజనపదాలు అంటే ఏమిటి? వీటిలో ప్రముఖమైనవి ఏవి?

జ. 1. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దం నాటికి ఉత్తర భారతదేశంలో 16 ప్రాంతీయ రాజ్యాలు అవతరించాయి. వీటినే మహా జనపదాలు అంటారు.
2. వీటిలో అంగ, మగధ, కోసల, కాశీ, పాంచాల రాజ్యాలు ప్రముఖమైనవి.

### 6. భారతీయ సంస్కృతిపై పర్షియన్ సంస్కృతి ప్రభావమెట్టిది?

జ. 1. పర్షియన్ లిపి అయిన ఖరోష్టి లిపిని అశోకుని శాసనాలలో వాడటం జరిగింది.
2. మౌర్యుల కాలం నాటి కళ, వాస్తు శిల్పంలో పర్షియన్ సంస్కృతి ఛాయలు కనిపిస్తాయి.
3. అశోకుడు స్థాపించిన ఏకశిలా శాసనంలో గంట ఆకారంలోని అక్షరాలు ఆకమెనిడ్ రాజులు తమ విజయ చిహ్నాలుగా ఏర్పరిచిన స్తంభాలలోని అక్షరాలను పోలి వున్నాయి.
4. మౌర్య రాజులు తమ జన్మదిన వేడుకల సందర్భంలో చేసే అభ్యంగన స్నానం తీరు పర్షియన్ రాజులు అనుసరించే తీరును పోలి వుండేది.

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. భారతదేశంలోని తొలి నగర సంస్కృతి ఏది?
2. హరప్పా నాగరికతలో ప్రజల ప్రధాన వృత్తి ఏది?
3. ఆర్యులు మొట్టమొదటగా స్థిర నివాసాలు ఏర్పరుచుకున్న ప్రాంతాలేవి?
4. చతుర్వేదాలు అనగానేమి? వాటిని ఎవరు రచించారు?
5. వైదిక యుగంలో రాజుకు సహాయ సహకారాలందించడానికి ఏర్పడిన రెండు మండలులు ఏవి?
6. మలివేద కాలంలో మానవ జీవిత కాలం ఎన్ని దశలుగా విభజించబడింది? అవి ఏవి?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

7. వైదిక కాలం నాటి ప్రజలు ఆరాధించిన దేవతలను ఇద్దరిని పేర్కొనండి?
8. ఆర్యుల వినోద కాలక్షేపాలు ఏవి?
9. ప్రాచీన భారతదేశంలో ఆవిర్భవించిన ముఖ్య మతాలు ఎన్ని?
10. బౌద్ధ, జైన మతాల సన్యాసి మఠాలను ఏమని పిలుస్తారు?
11. జైన మతం ఎన్ని శాఖలుగా చీలిపోయింది? అవి ఏవి?
12. బౌద్ధమతం ఎన్ని శాఖలుగా చీలిపోయింది? అవి ఏవి?
13. భారతదేశంపై దండెత్తిన మొట్టమొదటి విదేశీ పాలకులెవరు?
14. పర్షియన్లు భారతదేశంలో ప్రవేశపెట్టిన లిపి ఏమిటి?
15. భారత ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలియజేస్తూ విపులంగా వివరిస్తూ రచించిన విదేశీయుడెవరు?
16. అశోక చక్రవర్తి ఆదర్శాలు ఏవి?
17. అశోకుడు తన 13వ శిలాశాసనంలో ఏమని పేర్కొన్నాడు?
18. గ్రీసియో – రోమన్ ప్రభావం అంటే ఏమిటి?
19. గుప్త కళాభిమానానికి ఒక ఉదాహరణను పేర్కొనండి?
20. విష్ణు స్మృతి అనే ధర్మ శాస్త్ర సంకలనం ఏ కాలం నాటిది?
21. గుప్తుల కాలంలో అత్యంత జనప్రియమైన భగవానుడు ఎవరు?
22. గుప్త రాజుల కాలంలో హిందూ మతంలోని ఏ శాఖకు పాలకుల రక్షణ లభించింది?
23. నలందాలో ఏర్పాటుచేసిన తాత్వికుల మహాసభకు ఏ రాజు సన్యాసులను ఆహ్వానించాడు?
24. నలందాకు సంబంధించిన వివరణాత్మకమైన నివేదికను సమర్పించినది ఎవరు?
25. భారతదేశంలో క్రిస్టియానిటీని మొదట ప్రవేశపెట్టింది ఎవరు?
26. సెయింట్ థామస్ సమాధి ఎక్కడ వుంది?
27. క్రిస్టియన్ చర్చి ఎన్ని శాఖలుగా విడిపోయింది? అవి ఏవి?

## IV. ఖాళీలు పూరించండి

1. మానవ జీవిత అంతిమ లక్ష్యం ______________ పొందడమే.
2. వైదిక మతాన్ని ______________ అంటారు.
3. అలెగ్జాండర్ ______________ దేశానికి చెందినవాడు.
4. అశోకుని కాలం నాటి లిపి ______________
5. కళింగ యుద్ధం తర్వాత అశోకుడు అనుసరించిన విధానం ______________
6. దియోఘర్‌లోని ______________ ఆలయం గుప్తుల కళాభిమానానికి చక్కటి ఉదాహరణ.
7. వెయ్యి దిష్టిబొమ్మలున్న మందిరం, అతి పెద్దదైన కళాఖండం ______________
8. మహాబలిపురంలోని రాతి రథాన్ని నిర్మించింది ______________
9. ఉత్తర భారతదేశంలోని దేవాలయ నిర్మాణ శైలి ______________
10. దక్షిణ భారతదేశంలోని దేవాలయ నిర్మాణ శైలి ______________
11. ______________ గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య సంస్థలను అభివృద్ధి పర్చారు.
12. క్రైస్తవుల పవిత్ర గ్రంథం ______________
13. మన దేశంలో పేద, నిరాశ్రయులైనవారి సంక్షేమానికి అకుంఠిత దీక్షతో శ్రమించిన సంఘ సేవకురాలు ________



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## V. జతపరచండి

| | | | | | |
|---|---|---|---|---|---|
| **1.** | 1. దీదార్ గంజ్ | ( ) | ఎ | యక్ష శిల్పం |
| | 2. మోహంజదారో | ( ) | బి | శ్లోకాలు |
| | 3. హరప్పా ప్రజల వర్తక వాణిజ్యాలు | ( ) | సి | బాలికనాట్య విగ్రహం |
| | 4. రుక్కులు మెసపటోమియా | ( ) | డి | మెసపటోమియా నాగరికత |
| | 5. నాణ్యమైన మట్టిపాత్రలు | ( ) | ఇ | పెయింటెడ్ గ్రేవేర్. |
| **2.** | 1. హెలియడోరస్ | ( ) | ఎ | 4వ బౌద్ధ పరిషత్త సమావేశాలు. |
| | 2. కనిష్కుడు | ( ) | బి | ఎల్లోరా గుహలు. |
| | 3. గుప్త చక్రవర్తులు | ( ) | సి | బెసనాగర్ స్తంభ శాసనం. |
| | 4. బృహదీశ్వరాలయం | ( ) | డి | ఉరార్. |
| | 5. సభ | ( ) | ఇ | చోళులు. |

## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. హరప్పా నాగరికతా కాలం? ( )
   (ఎ) 7000 బిసి–1800 బిసి (బి) 7500 బిసి–1000 బిసి
   (సి) 6500 బిసి–650 బిసి (డి) 8000 బిసి–1200 బిసి
2. జైన మత స్థాపకుడు ( )
   (ఎ) ఋషభ దేవుడు (బి) సిద్దార్ధుడు
   (సి) గౌతముడు (డి) వర్ధమాన మహావీరుడు
3. జైన మతంలో దిగంబరుల శాఖ అనుసరించేవారు? ( )
   (ఎ) వర్తక వ్యాపారుల సంఘాల వారు (బి) క్షత్రియులు
   (సి) శూద్రులు (డి) బ్రాహ్మణులు
4. జైన, బౌద్ధ మతాల ఆవిర్భావ కాలం ( )
   (ఎ) క్రీ.పూ. 4వ శతాబ్దం (బి) క్రీ.పూ. 6వ శతాబ్దం
   (సి) క్రీ.పూ. 7వ శతాబ్దం (డి) క్రీ.పూ. 5వ శతాబ్దం
5. బౌద్ధ మత కాలం ( )
   (ఎ) 563 బిసి – 483 బిసి (బి) 653 బిసి – 438 బిసి
   (సి) 483 బిసి – 380 బిసి (డి) ఏవీకావు
6. అలెగ్జాండర్ శిష్యుడు ( )
   (ఎ) దారియస్ (బి) సైరస్
   (సి) సెల్యూకస్ (డి) నియార్‌బెస్
7. అలెగ్జాండర్ దండయాత్ర కాలం ( )
   (ఎ) క్రీ.పూ. 326 (బి) క్రీ.పూ. 236
   (సి) క్రీ.పూ. 336 (డి) క్రీ.పూ. 346
8. ఇతని కాలంలో నలంద ఒక ఉన్నత విజ్ఞాన కేంద్రంగా ఎదిగింది? ( )
   (ఎ) విష్ణు గుప్తుడు (బి) హర్షవర్ధనుడు
   (సి) కనిష్కుడు (డి) అశోకుడు



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

9. ఆకార రేఖా వైశిష్ట్యం గల చిత్రం ఎక్కడ వుంది? ( )
   (ఎ) మహాబలిపురం (బి) మైలాపూర్
   (సి) ఎల్లోరా (డి) భాగల్‌పూర్
10. మహాబలిపురంలోని ఆలయగోపురాల నిర్మాణం కాలం ( )
   (ఎ) క్రీ.శ. ఒకటో శతాబ్దం (బి) క్రీ.పూ. మూడో శతాబ్దం
   (సి) క్రీ.శ. రెండో శతాబ్దం (డి) క్రీ.పూ. రెండో శతాబ్దం.

**జవాబులు :**

**III**

1. భారతదేశంలోని తొలి నగర సంస్కృతి హరప్పా సంస్కృతి.
2. హరప్పా నాగరికతలో ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం.
3. ఆర్యులు మొట్టమొదటగా స్థిర నివాసాలు ఏర్పరుచుకున్న ప్రాంతాలు :
   1. సింధూనది తీరప్రాంతం.
   2. సరస్వతీ నది తీరప్రాంతం.
4. రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, మరియు అధర్వణ వేదాలను చతుర్వేదాలు అంటారు. వీటిని ఆర్యులు రచించారు.
5. వైదిక యుగంలో రాజుకు సహాయ సహకారాలందించడానికి ఏర్పడిన రెండు మండలులు :
   1. సభ. 2. సమితి.
6. మలివేద కాలంలో మానవ జీవిత కాలం 4 దశలుగా విభజించబడింది.
   1. బ్రహ్మచర్యం. 2. గృహస్థం. 3. వానప్రస్థం 4. సన్యాసం.
7. 1. ఇంద్ర 2. అగ్ని 3. అదితి 4. పృధ్వి.
8. చదరంగం, రథాలు నడపడం.
9. ప్రాచీన భారతదేశంలో ఆవిర్భవించిన ముఖ్య మతాలు మూడు.
   అవి. 1. హిందూమతం. 2. జైన మతం. 3. బౌద్ధమతం.
10. బౌద్ధ, జైన మతాల సన్యాసి మఠాలను "సంఘారామాలు" అని పిలుస్తారు.
11. జైన మతం రెండు శాఖలుగా చీలిపోయింది.
    1. శ్వేతాంబరుల శాఖ. 2. దిగంబరుల శాఖ.
12. బౌద్ధమతం మూడు శాఖలుగా చీలిపోయింది. అవి.
    1. హీనయానం. 2. మహాయానం. 3. వజ్రయానం.
13. భారతదేశంపై దండెత్తిన మొట్టమొదటి విదేశీ పాలకులు పర్షియన్లు.
14. పర్షియన్లు భారతదేశంలో ప్రవేశపెట్టిన లిపి ఖరోష్టిలిపి.
15. భారత ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలియజేస్తూ విపులంగా వివరిస్తూ రచించిన విదేశీయుడు హుయాన్‌త్సాంగ్.
16. అశోక చక్రవర్తి ఆదర్శాలు : 1. ధర్మనిష్ట. 2. సుగుణ శీలం.
17. అశోకుడు తన 13వ శిలాశాసనంలో ధర్మనిష్ట, సుగుణ శీలం ద్వారా సాధించినదే అసలై విజయమని పేర్కొన్నాడు.
18. గ్రీసియో దండయాత్రల ఫలితంగా భారతీయ కళలలో నూతన పోకడలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రభావాన్నే గ్రీసియో–రోమన్ ప్రభావము అంటారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

19. నియోఘర్‌లోని దశావతార ఆలయం గుప్తుల కళాభిమానానికి ఒక చక్కని ఉదాహరణ.
20. విష్ణు స్మృతి అనే ధర్మ శాస్త్ర సంకలనం గుప్తుల కాలం నాటిది.
21. గుప్తుల కాలంలో అత్యంత జనప్రియమైన భగవానుడు 'విష్ణుమూర్తి'.
22. గుప్త రాజుల కాలంలో హిందూ మతంలోని బ్రాహ్మణులకు ఎక్కువ రక్షణ లభించింది.
23. నలందాలో ఏర్పాటుచేసిన తాత్వికుల మహాసభకు హర్షవర్ధనుడు సన్యాసులను ఆహ్వానించాడు.
24. నలందాకు సంబంధించిన వివరణాత్మకమైన నివేదికను సమర్పించినది హుయన్‌త్సాంగ్.
25. భారతదేశంలో క్రిస్టియానిటీని మొదట ప్రవేశపెట్టింది సెయింట్ థామస్.
26. సెయింట్ థామస్ సమాధి చెన్నై సమీపంలోని మైలాపూర్‌లో వుంది.
27. క్రిస్టియన్ చర్చి రెండు శాఖలుగా విడిపోయింది. అవి:
    1. రోమన్ క్యాథలిక్. 2. ప్రొటెస్టెంట్స్.

**IV**

1. మోక్షం.
2. బ్రాహ్మణీయం.
3. మాసిడోనియా.
4. బ్రాహ్మిలిపి.
5. శాంతిమార్గం.
6. దశావతార.
7. కైలాసనాథ్ ఆలయం.
8. పల్లవులు.
9. శిఖర శైలి.
10. గోపురం శైలి.
11. చోళులు.
12. బైబిల్.
13. మదర్ థెరిసా.

**V**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | 1. ఎ | 2. సి | 3. డి | 4. బి | 5. ఇ |
| 2. | 1. సి | 2. ఎ | 3. బి | 4. ఇ | 5. డి |

**VI**

| | | | | |
|---|---|---|---|---|
| 1. ఎ | 2. డి | 3. ఎ | 4. బి | 5. ఎ |
| 6. సి | 7. ఎ | 8. బి | 9. ఎ | 10. ఎ |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యూల్ - 2 : పాఠం -2

# యుగయుగాల భారతదేశ చరిత్ర

## ప్రాచీన భారతదేశం

### I. 5 మార్కుల ప్రశ్నలు

**1. హరప్పా నాగరికత (పుట్టుక) ఆధారాలు, ఉనికి గూర్చి రాయండి?**

జ. హరప్పా నాగరికతకు ఆధారాలు – ఉనికి.
భారతదేశం సుదీర్ఘమైన అవిచ్ఛిన్నమైన చరిత్రను కల్గి ఉంది.
ఈ చరిత్రలో వివిధ కాలాలకు సంబంధించిన ఆధారాలు లభ్యమైనవి.
హరప్పా నాగరికత అనేది భారతదేశ చరిత్రకు వన్నె తెచ్చింది.
ఈ నాగరికత క్రీ.పూ. 2,700 సంవత్సరాలలోనే వెలిసింది.
భారత ఉప ఖండంలోని వాయువ్య ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తున్నది.
భారత్‌లోని అనేక ప్రాంతాలకు విస్తరించి విశాలమైంది. దీనికి సంబంధించిన ప్రాంతాలు ఇండస్, ఘగ్గర్ దాని ఉప నదుల తీరం వెంట ఉండేవి.
ఈ హరప్పా నాగరికతకు లిఖిత పూర్వక ఆధారాలు లేవు. వారు ఉపయోగించిన వస్తువులు, కట్టడాలు మొదలగు వాటి ద్వారానే ఈ చరిత్ర ఆనవాళ్ళు లభ్యమైనవి.

**2. హరప్పా నాగరికత కట్టడాలను గూర్చి తెల్పండి.**

జ. హరప్పా సంస్కృతిని భారతదేశ ప్రథమ సంస్కృతిగా పేర్కొనటం పరిపాటి.
హరప్పా వాసులు టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, డ్రైనేజ్ వ్యవస్థ విశాల రహదారులున్న నగరాలను తొలిసారిగా నిర్మించినట్లు చరిత్ర చెపుతోంది.
వీరు కాల్చిన ఇటుకలతో రెండంతస్తుల మేడలను నిర్మించారు.
స్నానగదులు, వంటశాల, నూతులను క్రమబద్ధంగా ఏర్పాటుచేసుకున్నారు.
ధాన్యాగారాలు నిర్మించారు.
స్నానఘట్టాలు పెద్ద పెద్దవి నిర్మించారు.
సభ–సమావేశ మండపాలను నిర్మించారు.

**3. హరప్పా నాగరికత విశేషాల గూర్చి తెల్పండి.**

జ. హరప్పా నాగరికత విశేషాలు :
హరప్పా వారు దేశ విదేశాలలో వర్తకం నిర్వహించేవారు.
వీరికి మెసపటోమియా లాంటి ఇతర నాగరికతలతో సంబంధాలు ఉన్నవి.
వీరికి లోహ పరిజ్ఞానం, మిశ్రధాతు పరిజ్ఞానం ఉండేది.
మొహంజదారోలో లభ్యమైన నాట్య భంగిమలోని బాలిక విగ్రహం ద్వారా వీరి శిల్పకళా నైపుణ్యం తెలుస్తోంది.
కళాఖండాల తయారీకి దంతం, పెంకులు, ఎముకలు వంటి వాటిని ఉపయోగించేవారు.
వీరు మొక్కలను, జంతువులను, మాతృదేవతను పూజించేవారు. ఒంటి కొమ్ము ఖడ్గ మృగం, రాగి ఆకులు మొదలైనవి వీరి మత విశ్వాసాలను తెల్పుతాయి.
కుడి నుండి ఎడమకు రాసే లిపి వీరికి ఉన్నది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**4. వైదిక కాలం నాటి ఆశ్రమ విధానాన్ని వివరించండి?**

జ. వేద కాలం నాటి సామాజిక వ్యవస్థకు మూలమైనది చతురాశ్రమ వ్యవస్థ.

మనిషి జీవితాన్ని నాలుగు దశలు – బ్రహ్మచర్యం, గృహస్థ వానప్రస్థ, సన్యాస అనేవి ఆశ్రమాలుగా విభజించినారు.

**బ్రహ్మచర్యం :** ఇందులో విద్యాభ్యాసం, క్రమశిక్షణలను గురువు ఆశ్రమంలో శ్రద్ధాసక్తులతో శిక్షణ పొందటం అనేవి ఉంటాయి.

**గృహస్థ :** దీనిలో పెళ్ళి, కుటుంబ జీవనం అనేవి ముఖ్యమైనవి.

**వానప్రస్థం :** సాంసారిక, ప్రాపంచిక బంధాల నుండి క్రమక్రమంగా తప్పుకోవటం, కుటుంబ బంధాలకు దూరం కావటం అనేవి ప్రధానమైనవి.

**సన్యాసం :** కుటుంబ బంధాలు, ప్రాపంచిక బంధాల నుండి పూర్తిగా విముక్తుడై ఆధ్యాత్మిక చింతనతో శేష జీవితం గడపడం.

ఈ ఆశ్రమ జీవితాలు అట్టడుగు వర్ణాల వారికి, స్త్రీలకు వర్తించవు.

**5. ఆర్యుల మత విధానం ఎలా ఉండేది?**

జ. ఆర్యుల మత విధానం :

వైదిక యుగం తొలి రోజుల్లో ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, మారుత్ వంటి ప్రకృతి శక్తులను ఆరాధించేవారు.

ఉష, అదితి, పృథ్వి వంటి దేవతలను ఆరాధించేవారు.

వేద మంత్రాలు పఠిస్తూ యజ్ఞం నిర్వహించేవారు.

జనం శ్రేయస్సు కోసం యజ్ఞయాగాదులు చేసేవారు.

మలి వేద కాలంలో మతం సంపూర్ణంగా కర్మకాండ మతమైది.

అశ్వమేధ, రాజసూయ, వాజపేయ యాగాలు చేయటం పరిపాటి అయింది రాజులకు.

అన్ని కార్యక్రమాలలో మంత్రాలు, మత భావనలు ప్రధాన అంశంగా అవశ్యకంగా మారిపోయినవి.

బ్రాహ్మణులకు తిరుగులేని ఆధిపత్యం ఏర్పడింది.

**6. ఆర్యుల జీవన విధానం ఎలా సాగింది?**

జ. ఆర్యుల జీవన విధానం :

ఆర్యులు ప్రధానంగా పశుపాలన, వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు.

ఆవులు, గొర్రెలు, మేకలు, కుక్కలు మొదలగు జంతువులను పెంచుకునేవారు.

బియ్యం, పప్పు దినుసులు, ఫలాలు, కూరగాయలు, పాలు, పాల పదార్థాలు మొదలగునవి వీరి ఆహారం.

చదరంగం, రథాల పోటీలు వీరి వినోద కాలక్షేపాలు.

డబ్బు లావాదేవీలు, పన్నులు ఉండేవి కాదు.

ఇనుము వాడకంతో భౌతిక జీవనం పలుమార్పులకు లోనైంది.

గంగా పరివాహక ప్రాంతంలో వ్యవసాయ విస్తరణ సాగింది.

ఆత్మరక్షణకై గుర్రాలు, ఇనుప ఆయుధాలు ఉపయోగంలోకి వచ్చినవి.

"పెయింటెడ్ గ్రేవేర్"ల అవశేషాలు అనేక ప్రాంతాల్లో బయటపడి వారి కళా నైపుణ్యాన్ని చాటుతున్నాయి.

జల, ఉపరితల రవాణా ఉంది.

**7. జైన, బౌద్ధ మతాల ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులను గూర్చి వివరించండి?**

జ. జైన బైద్ధ మతాల ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు :

భారతదేశంలో ప్రాచీన కాలం నుండి పురోహిత వర్గం వారు వైదిక మతాన్ని నిర్వహించేవారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

కర్మకాండలకు అత్యంత ప్రాముఖ్యం ఇచ్చేవారు. తద్వారా వారి స్వార్థ ప్రయోజనాలను పెంచుకోగలిగారు.
వాటి నిర్వహణా వ్యయం విపరీతంగా పెరిగి యజ్ఞయాగాదులు భారమైనవి.
బ్రాహ్మణుల పట్ల వ్యతిరేకత ఏర్పడటం ఆరంభమైంది.
క్షత్రియులు బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని ఓర్వలేక పోయినారు.
వైశ్యులు సమాజంలో సముచిత స్థానానికై ప్రయత్నించే పరిణామం మొదలైంది.
వైదిక మతం కర్మకాండల ప్రాధాన్యంగల అంశంగా మారడం వల్ల ఆ మతం పట్ల విముఖత ఏర్పడసాగింది.
తద్వారా సమాజంలోని అన్నిరకాల ప్రజల్లో తిరుగుబాటు తీవ్ర రూపం దాల్చింది.
ఇలాంటి పరిస్థితులలో మరో మతం అనే ఆవశ్యకం అన్పించింది. ఫలితమే జైన బౌద్ధాల ఆవిర్భావం.

**8. జైన మత మార్గానికి మహావీరుడు నిర్దిష్టించిన విధానమేమి?**

జ. **జైన మతానికి మహా వీరుడు నిర్దిష్టించిన విధానం :**
జైన మత స్థాపకుడు ఋషభదేవుడు అని విశ్వాసం.
జైన మతంలో తీర్థంకరుల విధానం ఉంది. అందులో మొటి తీర్థంకరుడు ఋషభదేవుడైతే చివరి లేదా 24వ తీర్థంకరుడు మహావీరుడు.
మహావీరుడే జైన మత సిద్ధాంతాలకు దార్శనికుడు.
జైనులు కఠోర తపస్సు, సన్యాసంకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.
ఐదురకాల దీక్షలను చేపట్టాలని మహావీరుడు జైనులను కోరాడు.

1. అబద్దాలు ఆడకుండటం.
2. ప్రాణులకు హాని చేయకుండటం.
3. ఆస్తిపాస్తులు త్యజించడం.
4. కఠోర బ్రహ్మచర్యం చేయటం.
5. దొంగతనం చేయకపోవడం.

సరైన విశ్వాసం, సమ్యక్ కర్మ, సమ్యక్ జ్ఞానం వంటి త్రివిధమార్గాన్ని అనుసరించాల్సిందిగా మహావీరుడు తన అనుయాయులను కోరాడు.

**9. బుద్ధుని బోధనల గూర్చి రాయండి?**

జ. **బుద్ధుని బోధనలు :**
గౌతమ బుద్ధుడు స్థాపించిన మతం బౌద్ధం.
బుద్ధుడు మహావీరుడికి సమకాలికుడు.
ఈ ప్రపంచం దుఃఖమయమని, దుఃఖానికి కోరికలే ప్రధాన కారణమని,
దుఃఖాన్ని జయించడానికి అష్టాంగ మార్గమే తరుణోపాయమని భావించారు.
బుద్ధుడు సూచించిన అష్టాంగ మార్గంలోని అంశాలు:

1. సమ్యక్ అవగాహన.
2. సమ్యక్ భావం.
3. సమ్యక్ వచనం.
4. సమ్యక్ కర్మ.
5. సమ్యక్ జీవనం.
6. సమ్యక్ వ్యాయామం.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

7. సమ్యక్ స్మృతి
8. సమ్యక్ ఏకాగ్రత.

ఋజు ప్రవర్తన, నైతిక జీవితాలకు ప్రాముఖ్యత ఇచ్చాడు.

**10. జైన బౌద్ధాలు భారతీయ సమాజానికి చేసిన సేవలను వివరించండి?**

జ. జైన బౌద్ధాలు, భారతీయ సమాజానికి చేసిన సేవ :

జైన బౌద్ధాలు దాదాపు ఏక కాలంలో ఆవిర్భవించిన మతాలు.

ఇవి రెండు వైదిక మతానికి వ్యతిరేకంగా సాగినవే.

సంస్కరణోద్యమాలూ భారతీయుల ముందుకు వచ్చినవి.

ప్రజల్లో రుజు ప్రవర్తన, నైతిక జీవితాలకు అధిక ప్రాముఖ్యమిచ్చాయి.

ఇవి రెండు సమాజ సేవలో పాలు పంచుకొన్నవి.

భారతీయ జీవన విధానానికి రెండు మతాలు దర్పణాలుగా భాసిల్లాయి.

రెండు మతాలు అహింసా విధానాన్ని అనుసరించాయి.

**11. హరప్పా నాగరికత నగర నాగరికతకు ఆదర్శం ఎట్లు?**

జ. హరప్పా నాగరికత నగర నాగరికతకు ఆదర్శం.

అతి ప్రాచీనమైన నాగరికతల్లో హరప్పా నాగరికత ఒకటి.

ఇది మన భారతదేశంలో వెలసిన నాగరికత.

ఈ నాగరికతా కాలంలోని నగరాలను పరిశీలిస్తే నేటి నాగరికతలోని నగర వ్యవస్థకు ఏ మాత్రం తీసిపోనిదిగా కనిపిస్తుంది.

హరప్పా వాసు టౌన్ ప్లానింగ్, శానిటేషన్, డ్రైనేజ్ వ్యవస్థలను వీరే తొలిసారిగా నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి.

విశాలమైన రహదారులున్న నగరాల తొలి నిర్మాతలు కూడా వీరే.

కాల్చిన ఇటుకల్ని వాడి, రెండస్తుల మేడలను నిర్మించారు.

స్నానగదులు, వంటశాల, నూతులు వంటి వాటిని ఏర్పాటుచేసుకున్నారు.

సభా సమవేశ మండపాలను నిర్మించుకున్నారు.

ఈ రకమైన చక్కని వసతులతో నిర్మించుకున్న ఆనాటి నగరాలు నేటికీ ఆదర్శంగానే ఉన్నాయి.

**12. నేటి భారతదేశ జీవన విధానంపై ఆర్యుల సంస్కృతి ప్రభావం ఎట్టిది?**

జ. నేటి భారతదేశ జీవన విధానంపై ఆర్యుల సంస్కృతి ప్రభావం :

ఆర్యుల జీవన విధానం గూర్చి తెలిపేవి వేదాలు. అందుకే అది వైదిక సంస్కృతి.

వేదాల అనంతరం వెలుగులోకి వచ్చినవి ఇతిహాసాలు.

ఈ వేదాలు, ఇతిహాసాలే నేటి భారతీయ జీవనానికి జీవగఱ్ఱగా ఉన్నవి.

ఆ కాలంలో ఏర్పడిన వర్ణ వ్యవస్థ నేటికీ సమాజాన్ని పీడించే అంశంగా మారింది.

హోమాలు, యజ్ఞయాగాలు, కర్మకాండాల్లో మార్పులు జరిగినప్పటికీ మూల స్థానంలో మార్పులు లేవు.

ఆహార పదార్థాల ఉపయోగం, వ్యవసాయ విధానాలు భారతీయ జీవన విధానాన్ని ప్రభావితం చేశాయి.

ఆశ్రమ విధానానికి బీజం వేసింది.

ఆధ్యాత్మిక జీవన విధానాన్ని నిర్దేశించింది, శాసించింది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**13. భారతదేశంపై పర్షియన్ సంస్కృతి ప్రభావాన్ని ఏవిధంగా గుర్తించవచ్చు?**

జ. భారతదేశంపై పర్షియన్ సంస్కృతి ప్రభావము:

భారతదేశంలో పర్షియన్‌ల పాలన దాదాపు 2000 సంవత్సరాలు సాగింది.

భారతదేశంలో ఐక్యతా విధానానికి నాంది పడింది.

పర్షియన్ల ఖరోష్టిలిపి అశోకుడు అనేక శాసనాలలో కన్పిస్తుంది.

శాసనాల ప్రవేశిక, ప్రస్తావనలపై పర్షియన్ సంస్కృతి ప్రభావం కనబడుతోంది.

మౌర్యుల కళ, వాస్తు శిల్పంలో పర్షియన్ సంస్కృతి ఛాయలు కనిపిస్తాయి.

రాజదర్బాల్లో జన్మదిన వేడుకలు, మత ఆచారాలు కొన్ని మొదలైనవి పర్షియన్ ప్రభావం వల్లనే ప్రవేశించాయని చెప్పవచ్చు.

**14. మాసిడోనియా ప్రజలకు, ప్రాచీన భారతీయులకు మధ్య పరస్పర ప్రభావం మరవలేనిది ఎట్లు?**

జ. మాసిడోనియా, ప్రాచీన భారతీయులు మధ్య పరస్పర ప్రభావం :

మాసిడోనియా, ప్రాచీన భారతీయులకు మధ్య ఏర్పడిన సంబంధాలు కొద్దికాలమే అయినా ప్రభావం విస్తృతం.

ఐరోపా ఖండానికి భారతదేశం సన్నిహితం కావటం ఆరంభమైంది.

సముద్ర, ఉరితల మార్గాలవల్ల భౌగోళిక సాన్నిహిత్యం, వర్తక వ్యాపారాలు సాధ్యమైనాయి.

గ్రీకు భూగోళ శాస్త్రవేత్తలు రాసిన రచనలు భారత చరిత్ర రచనకు దోహదపడ్డాయి.

అలెగ్జాండర్ దండయాత్రతో రాజకీయ సమైక్యత సాధ్యమైంది.

భారత గ్రీకుల మధ్య సంప్రదాయాలు కలవటం వల్ల గాంధారా స్కూల్ ఆఫ్ ఆర్ట్‌గా రూపొందింది.

బంగారు వెండి నాణేలను తయారు చేయటం అనేది గ్రీకుల నుండి భారతీయులు నేర్చుకున్నారు.

నౌకా నిర్మాణం ప్రభావం కూడా భారతీయులపై ప్రబలంగానే ఉంది.

భారతీయుల తత్వం, చింతనా ధోరణులు, ఆధ్యాత్మిక భావనలు మొదలైనవి అన్నీ అలెగ్జాండర్ ద్వారానే రోమన్ సామ్రాజ్యంలో ప్రవేశించాయి.

భారతీయులు భోగభాగ్యాలు, హస్తకళలు, పర్షియన్లను ఆకట్టుకున్నాయి. వాటి ప్రభావం వారిపై పడింది.

ఇలా పరస్పరం ప్రభావవంతమైంది.

**15. అశోక చక్రవర్తి 'ఆదర్శ పాలకుడు' ఏవిధంగానో తెల్పండి?**

జ. అశోకుడు 'ఆదర్శపాలకుడు' :

భారతదేశ చరిత్రలో అశోకుని స్థానం అద్వితీయం.

అతను ప్రతిపాదించిన సార్వజనిక శాంతి, అహింసలు, మత సామరస్యం, ప్రజోపయోగ కార్యాలు, ప్రజానురంజక పరిపాలన వంటివి ప్రపంచంలోని చక్రవర్తుల్లోకెల్ల ఆదర్శం.

కళింగ యుద్ధంతో చలించిన అశోకుడు యుద్ధం కూడదనే నిర్ణయానికి రావడం అతని ఆదర్శ ఆలోచనా విధానానికి నిదర్శనం.

ధర్మయుద్ధం ద్వారా సాధించేదే అసలైన విజయమని తన 13వ శిలాశాసనంలో పేర్కొన్నాడు.

సైనిక బలమే అధికార చిహ్నంగా భావించే కాలంలో అశోకుడి ధర్మయుద్ధం ప్రపంచంలో ఆదర్శ ప్రాయం.

అశోకుడు గొప్ప మానవతావాది. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను గౌరవించాలనేవాడు. శాంతియుత సహజీవనం, మత సామరస్య తత్వాన్ని ప్రబోధించిన మహా చక్రవర్తి అశోకుడు.

ప్రజా సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాడు. అందుకు అమాత్యులను, అధికారులను కట్టుదిట్టం చేశాడు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

ప్రభువు ప్రజలకు తండ్రి అని, ప్రజలు ప్రభువుకు కన్న బిడ్డలని భావించి, అనుసరణ విధానాలను శిలా శాసనాల ద్వారా ప్రజా బాహుళ్యానికి చేరవేసినారు.

తాను స్వయంగా వేటను మాని, సంస్కార నియమాలు, ఆచారాలు అవసరమని, అహింసా విధానం అవసరమని, విలాస యాత్రలు కాకుండా ధర్మ యాత్రలు చేయాలని భావించి ఆచరించి ప్రజల్లోకి చొచ్చుకెళ్ళాడు.

ఈ అన్ని విషయాల్ని పరిశీలించినపుడు అశోకుడు ప్రపంచానికే ఆదర్శ చక్రవర్తి అని చెప్పడంలో అతిశయోక్తి ఏమీలేదు. కాదు.

**16. మౌర్యుల శిల్ప, వాస్తు కళాపోషణను వివరించండి?**

జ. మౌర్యుల శిల్ప, వాస్తు కళాపోషణ:

శిల్ప, వాస్తు కళలకు మౌర్యులు చేసిన సేవ అమోఘం.

బుద్ధుడు జీవిత విశేషాలు, జీవిత ఘట్టాలకు సంబంధించి 84,000 స్థూపాలను అశోకుడు నిర్మించాడు.

బీహార్‌లోని తార్యనందన్‌ఘర్‌లో 32 అడుగుల ఎత్తు, 30 టన్నుల బరువున్న సింహం బొమ్మతో కూడిన ఏక శిలాశాసనం ఆనాటి ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని సూచిస్తున్నది.

సారనాథ్‌లోని నాలుగు సింహాలు, ధర్మ చక్రంతో కూడిన అతి ముఖ్యమైన, ప్రసిద్ధమైన శాసనం నుండే జాతీయ చిహ్నాల్ని స్వీకరించారు.

దీదార్ గంజ్ యక్షి శిల్పం నేటికీ నిత్యనూతనంగా కన్పిస్తుండటం వారి ఉన్నత శిల్ప సంపదకు నిదర్శనం.

ఋషి ముఖద్వారం, సుదామ గృహాలు వారి నిర్మాణ కౌశలానికి ప్రత్యకతలు.

వీరి కళాఖండాలు భావితరాల రాజులకు మార్గదర్శకాలయ్యాయంటే వీరి కళాపోషణ ఎంత శక్తివంతమైనదో ఇట్టే తెల్సిపోతుంది.

**17. గుప్తుల కళాకౌశలాల ప్రసిద్ధి. ఉదాహరణలతో తెల్పండి.**

జ. గుప్తుల కళాకౌశలాలు :

గుప్తుల కాలంలో భారతీయ కళలు మరింత సృజనాత్మకతను సంతరించుకున్నాయి.

ఆనాటి రాజులు వేయించిన వివిధ తరహాల నాణాల ద్వారా వారి కళా వైభవం, కౌశలం స్పష్టమైనది.

హిందూ దేవతా మూర్తులను ప్రదర్శించి వారి నైపుణ్యాలను ప్రదర్శించారు.

నాణేలపై ఓ వైపు రాజు బొమ్మ, మరోవైపు ఏదో ఒక దేవతా రూపాన్ని గాని, తత్ ప్రతీకనుగాని ముద్రించేవారు.

రాజు బొమ్మను వివిధ భంగిమల్లో ముద్రించేవారు. మొదటివైపు, రెండోవైపు లక్ష్మి, సరస్వతుల బొమ్మలను నాణేలపై చెక్కేవారు.

దియోఘర్‌లోని దశావతార ఆలయం, ఉదయగిరి కొండల్లోని గుహదేవాలయాలు వీరి కళా కౌశలానికి తార్కాణాలు.

వీరు కంచుతో కూడా శిలల్ని మల్చేవారు. భాగల్పూర్ సమీపంలో రెండు మీటర్ల ఎత్తున బుద్ధ విగ్రహం అందుకు సాక్ష్యం.

ఎల్లోరా గుహలోని శిల్పాలు ప్రపంచ ప్రసిద్ధినొంది వారి కళా కౌశలానికి దర్పణాలైనాయి.

**18. గుప్తుల కాలం నాటి మత విశేషాలేమిటి?**

జ. గుప్తుల కాలం నాటి మత విశేషాలు :

ప్రాచీన వైదిక సంస్కృతి హిందూ మత వాదంగా గుప్తుల కాలం నుండే పరివర్తనం చెందడటం ప్రారంభమైనదని చెప్పాలి.

గుప్తుల కాలంలో బౌద్ధమతానికి రాజాదరణ లభించలేదు.



Hamaara Gareeb Private Institute Telegram Group

హిందూ మతంలోని భాగవత శాఖకు రక్షణ కల్పించారు.

హరిహరులను ఆరాధించటం, యాగాలు చేయటం, అనేక దేవాలయాలు నిర్మించటం చేసినారు.

విష్ణుమూర్తి ఆరాధ్య దైవమైనాడు.

వివిధ పురాణాల సంకలనం జరిగింది.

కృష్ణ భక్తికి ఆలవాలమైన శ్రీమత్ భాగవత పురాణం వీరి కాలంలోనే క్రీ.శ. నాల్గో శతాబ్దంలో సంకలనం చేయటం జరిగింది. లయ కారుడైన శివుడిని, బ్రహ్మ, సూర్య, కార్తికేయ, గణేశ, దుర్గ లక్ష్మి, సరస్వతి మొదలైన దేవీ దేవతలను ఆరాధించేవారు.

బనారస్, ప్రయోగ వంటి క్షేత్రాలు వీరి కాలంలోనివే.

బౌద్ధ, జైనాలకు కొంత ప్రజాదరణ లభించింది.

నేటి హిందూ మతానికి రూపాన్ని అందించిన వారుగా వీరిని పేర్కొనవచ్చు.

**19. పల్లవులు, చోళులు భారతీయ సంస్కృతి సంప్రదాయ అభివృద్ధికి చేసిన సేవలు వివరించండి?**

జ. భారతీయ సంస్కృతికి పల్లవులు, చోళులు చేసిన సేవ :

పల్లవుల, చోళుల కళ, శిల్పకళ, పరిపాలనలు శ్లాఘనీయం. మహాబలిపురంలోని రాతి రథాలు, కాంచీపురంలోని కైలసనాథ్, వైకుంఠ పెరుమాల్ ఆలయాలు పల్లవుల కాలంలోనివే. కైలాసనాథ్ ఆలయం భారతదేశంలోనే తొలిసారిగా నిర్మించిన అతి పెద్ద ఆలయంగా ప్రసిద్ధినొందినది.

ఆలయాల నిర్మాణాల్లో పల్లవులది అందవేసిన చెయ్యి.

ఆలయాల్లో శిల్పకళా సంప్రదాయాన్ని నెలకొల్పిన ఘనత పల్లవులదే.

ఈ సంప్రదాయాన్ని అభివృద్ధి చేసిన రాజవంశం చోళ వంశం.

చోళులు గొప్ప భవన నిర్మాతలు.

ద్రవిడ సంప్రదాయానుసారం నిర్మించిన ఆలయాల నిర్మాణం వీరి ప్రత్యేకతగా చెప్పవచ్చు.

బృహదీశ్వరాలయం వీరి శిల్పకళలో మకుటాయమానమైనది.

శిల్ప కళారంగంలో చోళులు కనబరిచిన చాతుర్యం కళాభిమానాలు ప్రశంసనీయం.

**20. భారతీయ సంస్కృతిని సుసంపన్నం చేయడంలో ఆర్య సంస్కృతి పోషించిన పాత్రను వివరించండి?**

జ. భారతీయ సంస్కృతిని సుసంపన్నం చేయడంలో ఆర్యుల పాత్ర :

హరప్పా సంస్కృతి తర్వాత ఏర్పడిన నూతన సంస్కృతి ఆర్య సంస్కృతి.

వీరు సింధూ, సరస్వతీనదుల మధ్యన నివాసం ఏర్పరచుకొని భారతీయ సంస్కృతికి బీజం వేశారు.

ప్రపంచంలోని అత్యంత ప్రాచీన సాహిత్యాన్ని అందించి భారతీయ సాహితీ సంస్కృతులను సంపన్నం చేసినారు.

చతుర్వేదాలు వికాసం పొందిన కాలం కావున ఇది వైదిక కాలమని, ఆ సంస్కృతిని వైదిక సంస్కృతి అని లేదా ఆర్య సంస్కృతి అని అంటారు.

బ్రాహ్మణులు, అరణ్యకాలు, ఉపనిషత్‌లు, రామాయణ; మహాభారతాలు, పురాణాలు ఇవన్నీ భారతీయ సంస్కృతిని సుసంపన్నం చేశాయి.

ఆనాటి గ్రామ జీవనం, దానిపాలన, సంస్కృతీ విషయాలకు నేటికీ ఆర్య సంస్కృతే ప్రాతిపదిక అయిందంటే వారి సంస్కృతి ఎంత బలంగా ఉన్నదో, సంపన్నమైనదో తెలుస్తూనే ఉన్నది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**21. హర్షుని కాలం నాటి ఉన్నత విద్యా సంస్థ గూర్చి ఏం తెలియును?**

జ. హర్షుని కాలం నాటి ఉన్నత విద్యాసంస్థ.

హర్షుని కాలంలో ప్రపంచ ప్రసిద్ధినొందిన విద్యా కేంద్రం ఎదిగింది. అదే నలంద విశ్వవిద్యాలయం. ప్రపంచంలోని నలుమూలల నుండి జ్ఞానపిపాసులైన వారు ఎందరెందరో ఈ కేంద్రానికి తరలివచ్చారు.

నలంద ప్రాంతంలో ఈ విశ్వవిద్యాలయ భవన సముదాయాలు ఉన్నట్లు పురావస్తు శాఖ ప్రకటించింది. నాలుగు అంతస్తుల భవనాలు కూడా ఉన్నట్లు స్పష్టమైంది.

హయత్ సాంగ్ రచనలను బట్టి 1,000 మంది విద్యార్థులకు సరిపడ సదుపాయాలున్నట్లు తెలుస్తోంది.

ఈ విద్యా కేంద్ర నిర్వహణకు 200 గ్రామాల రెవిన్యూ ధనం లభించేది.

ఇది ప్రధానంగా బౌద్ధమత ప్రచారాని కోసం జరిగినప్పటికీ, ఇతర లౌకికాంశాల బోధన కూడా జరిగేది.

క్రియాశీలమైన చర్చలు, వాదోపవాదాలు సాగేవి.

పరిశోధనాజిజ్ఞాసను, తార్కిక వివేచనను అలవరచుకోవడాన్ని ప్రోత్సహించేవారు.

కనోజ్‌లో ఏర్పాటుచేసిన తాత్వికుల మహాసభకు 1000 మంది నలందా విధ్వాంసులను హర్షుడు ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

ఇది క్రీ.శ. 12వ శతాబ్దం వరకు అత్యున్నత విద్యా కేంద్రంగా పరిఢవిల్లింది.

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. హరప్పా నాగరికత ఆధారాలేవి?**

జ : హరప్పా నాగరికతకు ఆధారాలు :

హరప్పా నాగరికతకు ఆధారాలు భారత ఉపఖండంలోని వాయువ్య ప్రాంతంలో లభ్యమైనవి.

ఈ నాగరికత ఇండస్ (సింధూ) ఘగ్గర్ దాని ఉప నదులు తీరం వెంట విస్తరించింది.

చారిత్రక ఆధారాలు బెలూచిస్థాన్‌లోని మెహ్రాఘర్ ప్రాంతంలోను లభ్యమైనవి. ఈ నాగరికతకు పురావస్తు ఆధారాలే కాని లిఖిత పూర్వకమైన ఆధారాలు లేవు.

**2. హరప్పా కాలం నాటి మత విశ్వాసాలేవి?**

జ : హరప్పా కాలం నాటి మత విశ్వాసాలు :

హరప్పా వాసులు ఒంటి కొమ్ము ఉన్న ఖడ్గ మృగం, రాగి ఆకులు, పురుష రూపంలోని దేవతా మూర్తులను పూజించేవారు.

మొక్కలను, జంతువులను, మాతృదేవతలను ఆరాధించేవారు.

మరణానంతర జీవితంపై విశ్వాసం ఉండేది.

వశీకరణం, మంత్రాలు ఇట్లాంటివి నమ్మేవారు.

**3. హరప్పా ప్రజల నాగరికత గూర్చి తెల్సుకోవడానికి పురావస్తు సాక్ష్యాధారాలనే ఉపయోగిస్తున్నాం? ఎందువల్ల?**

జ : హరప్పా సంస్కృతికి పురావస్తువులు సాక్ష్యం :

హరప్పా నాగరికతకు పురావస్తువులే సాక్ష్యాలు. ఎందుకంటే ఈ అతి ప్రాచీనమైన చరిత్రకు లిపి ఉన్నప్పటికీ మనం చదువలేకపోవటం మన దురదృష్టం.

ఇతర లిఖిత పూర్వక ఆధారాలు ఏమి లేకపోవటం వల్ల పురావస్తు వస్తువులే సాక్ష్యం.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**4. వైదిక సంస్కృతిలోని సాహిత్యం గూర్చి తెల్పడి?**

జ : వైదిక సంస్కృతిలోని సాహిత్యం :

భారతదేశ చరిత్రకు సంస్కృతికి బీజాలైన అనేక విషయాలకు వైదిక సంస్కృతే మూలం.

ఇందులో నాల్గు వేదాలు ఋగ్వేదం, యజుర్వదం, సామవేదం, అధర్వణ వేదాలు ఉన్నాయి. మహాభారతం, రామాయణం లాంటి ఇతిహాసాలున్నాయి. అష్టాదశ (18) పురాణాలు ఉన్నాయి.

వేదాంగాలు (6), బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, ఉపనిషత్‌లు మొదలైనవి అన్నీ వేద సంస్కృతికి సంబంధించిన సాహిత్యాంశాలే.

**5. మలి వైదిక కాలం నాటి సమాజ స్థితిని వివరించండి?**

జ : మలివేదకాలం నాటి సమాజ స్థితి:

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర భాగాలుగా వర్గీకరించబడింది.

ఆనాటి జీవితాన్ని చతురాశ్రమలుగా విభజించినారు.

బ్రహ్మచర్యం, గృహస్త, వానప్రస్త, సన్యాస అనేవి ఆశ్రమాలు. ఇవి స్త్రీలకు, అట్టడుగు వర్గాలవారికి వర్తించవు.

మానవ జీవితం అంతిమ లక్ష్యం ధర్మర్థకామ మోక్షాలు. ప్రతి ఫలాపేక్ష లేని జీవితం గడపాలి.

**6. తొలి వైదిక కాలం నాటి ఆరాధనా విధానమేమిటి?**

జ : తొలి వైదిక కాలం నాటి ఆరాధనా విధానం :

వైదిక యుగపు తొలి రోజుల్లో ప్రకృతి శక్తులను ఆరాధించేవారు.

ఆ శక్తులను దేవతామూర్తులుగా ఇంద్రుడు, అగ్నివరుణుడు, మారుత్ వంటి దేవుళ్ళు, ఉష, అదితి, పృథ్వి వంటి దేవతలను ఆరాధించేవారు.

వేద మంత్రాలు పఠిస్తూ, హోమాలు, యజ్ఞయాగాదులు నిర్వహించేవారు. అయితే ఇవి జన శ్రేయస్సుకోరి చేసేవారు.

**7. మలి వైదిక కాలం నాటి ఆరాధనా విధానం వల్ల జైన బౌద్ధుల ఆవిర్భావం జరిగింది. ఎట్లు?**

జ : మలివైదిక కాలం నాటి ఆరాధనా విధానం:

మలి వేదకాలంలో కర్మకాండల్లో మార్పులు వచ్చాయి.

సంస్కృత మంత్రాలు, మతం తాలుకూ అన్నీ కార్యక్రమల్లో ప్రధానాంశాలుగా మారాయి.

రాజులు అశ్వమేధ, రాజసూయ, వాజపేయాది యాగాలు చేసేవారు.

సామాన్య ప్రజలకు ఈ యజ్ఞయాగాలు భారంగా మారినవి. పురోహితవర్గం స్వార్థాన్ని వీరు ఎదిరించసాగినారు. అహింసా విధానం (బలి) పెచ్చు పెరిగిపోవటం జరిగింది. మతం పూర్తిగా వ్యయంతో కూడటం వల్ల ప్రజలు మరో అన్వేషణలో పడినట్లయింది. తత్ఫలితంగా జైన బౌద్ధాలు ఆవిర్భవించాయి.

**8. 'ఇనుము' వైదిక యుగంలో జీవన విధానాల్లో పెనుమార్పులు ఎట్లు కలుగజేసింది?**

జ : ఇనుము వైదిక యుగపు జీవనంలో పెనుమార్పులకు మూలకారణమైంది.

వైదిక యుగంలో ఇనుము వాడకంలోకి రావటంవల్ల గొడ్డళ్ళ ద్వారా అడవి ప్రదేశాల్లో సేద్యం సాధ్యమైంది. వ్యవసాయ విస్తీర్ణం పెరిగింది. పంట పుష్కలతకు దారితీసింది.

ఇనుముతో చేసిన ఉపకరణాల ఫలితంగా హస్తకళలకు, సాంకేతిక మార్పులకు శ్రీకారం చుట్టినట్లయింది.

ఇనుప ఆయుధాలు వాడడం జరిగింది.

గ్రామ, పట్టణ నాగరికతలు వృద్ధినొందాయి.

ఈ రకంగా ఇనుము వాడకం వల్ల అనేకమైన మార్పులు సంభవమైనవి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**9. 'మహాజనపదాలు' అంటే ఏమిటి? అందులో ప్రముఖమైనవేవి?**

జ : మహాజనపదాలు :

క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికే ఉత్తర భారతంలో 16 ప్రాంతీయ రాజ్యాలు ఏర్పడ్డాయి.

దక్కన్ ప్రాంతంలో కూడా ప్రాంతీయ రాజ్యావతరణ జరిగింది. ఈ ప్రాంతీయ రాజ్యాలనే 'మహాజన పదాల'ని అన్నారు.

అందులో ముఖ్యమైనవి అంగ, మగధ, కోసల, కాశీ, పాంచాల రాజ్యాలు.

**10. జైన, బౌద్ధ మతాల స్థాపకులు క్షత్రియులు. ఎందువల్ల?**

జ : జైన బౌద్ధాల స్థాపకులు క్షత్రియులే.

మలి వేద కాలపు మతంలో కర్మకాండల ప్రాధాన్యం పెరగటం వల్ల పురోహిత ఆధిపత్యం పెరిగింది. పురోహిత ఆధిపత్యాన్ని క్షత్రియులు ఓర్వలేకపోయినారు. తిరుగుబాటును ఆరంభించారు. వీరి తిరుగుబాటుకు సామాన్య ప్రజల సహాయ సహకారాలు లభించాయి. అందువల్ల జైన, బౌద్ధాల స్థాప కులు క్షత్రియులే కాగల్గినారు.

**11. మహావీరుని బోధనలను తెల్పండి?**

జ : మహావీరుని బోధనలు :

అబద్ధాలు ఆడకుండుట, ప్రాణహాని చేయకపోవటం, ఆస్తిపాస్తులు త్యజించడం, దొంగతనం చేయకుండుట, కఠోర బ్రహ్మచర్యం పాటించడం, సమ్యక్ విశ్వాసం, సమ్యక్ కర్మ, సమ్యక్ జ్ఞానం అనే మార్గాన్ని ఆచరించాలని మహావీరుడు తన అనుయాయులను కోరినాడు.

**12. 'అష్టాంగమార్గం' గూర్చి రాయండి?**

జ : అష్టాంగ మార్గం :

ప్రపంచమంతా దుఃఖమయమని, దుఃఖానికి కోరికలే కారణాలని, వాటిని జయించడానికి అష్టాంగ మార్గమే శరణ్యమని ప్రవచించాడు బుద్ధుడు. అందులోని అంశాలు:

1. సమ్యక్ అవగాహన. 2. సమ్యక్ భావం. 3. సమ్యక్ వచనం. 4. సమ్యక్ కర్మ. 5. సమ్యక్ అజీవనం. 6. సమ్యక్ వ్యాయామం. 7. సమ్యక్ స్మృతి, 8. సమ్యక్ ఏకాగ్రత.

**13. బౌద్ధ మత శాఖలు వేవి? ఈనాటికీ ఈ మతాన్నే అనుసరించే దేశాలేవి?**

జ : బుద్ధుడి తర్వాత ఈ మతం రెండు శాఖలుగా చీలింది.

1. హీనయాన 2. మహాయానాలు. ఇవి కాకుండా వజ్రయానమనేది కూడా ఉంది.

ఈ మతాన్ని శ్రీలంక, మయన్మార్, కంబోడియా, వియత్నాం, జపాన్, థాయిలాండ్, కొరియా, మంగోలియా, ఆఫ్ఘనిస్తాన్‌లకు విస్తరింపచేసినారు. నేటికీ ఆయా దేశాల్లో ఈ మతాన్ని ప్రజలు అవలంభిస్తున్నారు.

**14. భారతదేశంపై పర్షియన్ల దండయాత్రకు కారణమేమి?**

జ : భారతదేశంపై పర్షియన్ల దండయాత్రకు కారణం:

భారతదేశంలో అనేక చిన్న ఆదిమ తెగల రాజ్యాలుండేవి. వీరి మధ్య ఘర్షణ తీవ్రంగా ఉండేది. వీరందరిని సమాధానపరిచి దేశ సార్వభౌమాధిపత్యం వహించే ప్రభువు లేదు. ఇది అదనుగా పర్షియన్లు భారతదేశంపై దండయాత్ర జరిపినారు. వారి రాజ్య విస్తరణ చక్కగా వినియోగించుకున్నారు. దీనికి ప్రధాన కారణం భారతీయుల యొక్క తీవ్రమైన అనైక్యతా భావాలు అని చెప్పక తప్పదు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**15. ఖరోష్టిలిపి గురించి మీకేం తెలియును?**

జ : పర్షియన్లు భారతదేశంలో ఓ లిపిని ప్రవేశపెట్టారు. దానిని ఖరోష్టి లిపి అన్నారు. ఈ లిపికి మూలం అరమెయిక్ లిపి. దీన్ని కుడి నుండి ఎడమవైపుకు రాస్తారు.
అశోకుడు శాసనాలు చాలా వరకు ఈ తరహాలోనే ఉన్నాయి.
ఈ లిపి క్రీ.శ. 3వ శతాబ్దం వరకు వాడుకలో ఉండి.

**16. క్రీపూ. 4వ శతాబ్దంలో వాయువ్య భారత రాజకీయ స్థితిని తెల్పండి.**

జ : క్రీ.పూ. 4వ శతాబ్దంలో వాయువ్య భారత రాజకీయ స్థితి :
మాసిడోనియాకు చెందిన అలెగ్జాండర్ పర్షియన్లను ఓడించి భారతదేశంపై దండెత్తడానికి వచ్చినాడు. ఆ సమయంలో వాయువ్య భారతంలో చిన్న చిన్న రాజ్యాలుండేవి. వీరి మధ్య అనైక్యత అనేది గ్రీకు వీరులకు కలసి వచ్చింది. నందవంగ రాజుల బలపరాక్రమం గూర్చి విన్న గ్రీకులు ఇంకా ముందుకు వెళ్ళడానికి ఇష్టపడతారు. కొంత మంది రాజులు అలెగ్జాండర్‌కు విధేయులైనారు.

**17. భారత చారిత్రక ఘట్టాలను నిర్దిష్టంగా పేర్కొనే అవకాశం ఎలా కల్గింది?**

జ : భారత చారిత్రక ఘతట్టాలను నిర్దిష్టంగా పేర్కొనే అవకాశం కల్గిన విధానం :
గ్రీకు రచయితలు అలెగ్జాండర్ దండయాత్రల కాలాన్ని నిర్దిష్టంగా, క్రమానుగతంగా పేర్కొనడం వల్ల ప్రాచీన భారత చరిత్ర సంబంధించిన కాలక్రమాన్ని ఖచ్చితంగా నిర్దిష్టంగా నిర్ధారించే వీలు కలిగింది.
అలెగ్జాండర్ దండయాత్ర క్రీ.పూ. 326 అని ఖచ్చితంగా పేర్కొనటం అనేది భారతదేశంలో చారిత్రక ఘట్టాల నిర్దుష్టతకు చక్కనైన వీలు కల్గింది.

**18. అశోకుడి మత విధానమేమి?**

జ : అశోకుని మత విధానం :
కళింగ యుద్ధం తర్వాత అశోకుడు బౌద్ధుడైనాడు. ధర్మ యుద్ధం వైపు మొగ్గు చూపినాడు.
బౌద్ధ మత ప్రచారకులను నియమించినాడు. అనేక అంశాలను తాను స్వయంగా ఆచరించి చూపించినాడు. "ధర్మ"కు ప్రాధాన్యత ఎక్కువ ఇచ్చినారు.
అశోకుడు బౌద్ధుడైనా పరమత సహనాన్ని పాటించేవాడు. తన మత విశ్వాసాలను ప్రజలపై రుద్దేవాడు కాదు.
పరమత సహనమే తన ధర్మంగా భావించిన మహా మనీషి.
బ్రాహ్మణుల పట్ల గౌరవ ప్రపత్తులు ప్రదర్శిస్తూనే జీవ హింస మానాలని, సామాన్య ప్రజల్ని కూడా గౌరవించాలని తన ధర్మంలో పేర్కొన్నాడు.

**19. అశోకుడు నిజమైన మానవతావాదిగా పేర్కొనండి.**

జ : అశోకుడు నిజమైన మానవతా వాది. అతని అన్ని విధానాల లక్ష్యం ప్రజా సంక్షేమము. అతడు ప్రవచించిన "ధర్మానికి" సామాజిక బాధ్యతనే ప్రాతిపదిక. అగ్రకులాల వారిని గౌరవిస్తూనే వారి చెడును నిరసించేవాడు. అట్టడుగు ప్రజలను అందరు గౌరవించాలని, మత సామరస్యం సమాజంలో ఏర్పడాలని, అందరూ శాంతియుత సహజీవనం చేయాలని ధర్మ ప్రబోధం చేసి ఆచరించి చూపిన ఆదర్శ మానవతావాది.

**20. రాజకీయ సమైక్యతను, సుస్థిరతను అశోకుడు ఎలా సాధించగల్గినాడు?**

జ : అధిక వ్యయంతో ఉండే సంస్కార నియమాలు, ఆచారాలు ప్రజలకు అనవసరమని తెలియజెప్పే ప్రయత్నం చేసినాడు. ధర్మ యాత్రలకు ప్రాధాన్యత ఇచ్చినాడు. తన సామ్రాజ్యానికి వర్తించే ఒక ధర్మాన్ని, ఒక భాషను, ఒక లిపి (బ్రాహ్మీలిపి)ని ఏర్పరచటం ద్వారా అశోకుడు దేశంలో రాజకీయ సుస్థిరతను, సమైక్యతను సాధించగల్గినాడు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah



**21. భారతీయ సంస్కృతి సుదూర ప్రాంతాలకు వ్యాపింపజేయడంలో అశోకుడి పాత్రను తెల్పండి?**

జ : భారతీయ సంస్కృతిని సుదూర ప్రాంతాలకు వ్యాపింప చేయడంలా అశోకుడి పాత్ర:

ప్రపంచం నలుమూలలకు శాంతి సందేశం పంపినాడు. గ్రీకు రాజ్యానికి, పశ్చిమ దేశాలకు రాయబారులను పంపినాడు.

బౌద్ధమతాన్ని అనేక దేశాలకు విస్తరింపజేసే ప్రయత్నం చేశాడు.

తన ధర్మపదాన్ని భారతీయ సంస్కృతిగా విదేశీయులకు తెలియజెప్పినాడు.

ఈ రకంగా భారతీయ సంస్కృతి సుదూర ప్రాంతాలలో వ్యాపింపచేయటంలో అశోకుడు పాత్ర అమోఘమైనది.

**22. అశోకుడు శాసన విశేషాల గూర్చి తెల్పండి?**

జ : అశోకుడు శాసన విశేషాలు :

బుద్ధుని జీవిత విశేషాలను, వివిధ ఘట్టాలను సంస్కరించుకొనే విధంగా అశోకుడు 84,000 స్థూపాలను నిర్మింపచేశాడు.

అశోకుడు తన శాసనాలన్నింటిని ఏకశిలా స్థూపాలపై చెక్కించాడు.

అతి ప్రసిద్ధమైన, ముఖ్యమైన స్థూపం సాదనాథ్ స్థూపం అశోకుడి శిలా శాసనాల్లో 13వ శిలా శాసనం అతి ముఖ్యమైనది.

అతి ప్రధానమైన శిలా శాసనం బీహార్‌లోని తార్యనందన్ ఘర్‌లో ఉంది.

**23. భారతదేశజాతీయ చిహ్నం పూర్వ విషయాల్ని రాయండి?**

జ : భారతదేశ జాతీయ చిహ్న పూర్వ విషయాలు :

మౌర్యుల కాలంలో అశోకుడు గొప్ప చక్రవర్తి. ఆదర్శ చక్రవర్తి. అనేక శిలా శాసనాలు వేయించారు. అందులో సారనాథ్‌లో నాలుగు సింహాలు, ధర్మ చక్రం ఉన్న స్థూపం అతి ప్రధానమైనది. అదే మన భారత గణతంత్రానికి జాతీయ చిహ్నం అయింది.

**24. 'మౌర్యన్ పాలిష్' అంటే ఏమిటి?**

జ : "మౌర్యన్ పాలిష్" అంటే ఏమిటి?

మౌర్యుల కాలంలో ఒక శిలపై అత్యంత నైపుణ్యంతో చెక్కేవారు. దానికి "యక్షి" శిల్పం పేర్కొనదగినది. స్థూపాల మాదిరిగానే శిల్పాలను కూడా బాగా పాలిష్ చేసి అతి నునుపుగా తీర్చిదిద్దేవారు. దీనినే "మౌర్యన్ పాలిష్" అంటారు. ఎన్ని శతాబ్దాలు గడిచినా ఈ శిల్పాల మెరుగు నిత్య నూతనంగానే కనిపిస్తూంటుంది.

ఋషి ముఖ ద్వారా, సుదామ గృహాలు దీనికి చక్కని నిదర్శనాలు.

**25. మహాయానం అంటే ఏమిటి? దీన్ని ఆదరించిన వారెవరు?**

జ : మహాయానం :

బౌద్ధమతంలోని రెండు శాఖలల్లో మహాయానం అనేది ఒకటి. దీనిలో విగ్రహారాధనను పాటిస్తారు. కర్మకాండ అనేది మహాయానం అంగీకరిస్తుంది. ఈ మహాయానాన్ని ఎక్కువగా ఆదరించింది కనిష్క ప్రభువు. అతడు 4వ బౌద్ధ పరిషత్తు సమావేశాలను ఏర్పాటుచేసి బుద్ధుని బోధనలను ప్రచారం చేశాడు. ఎన్నో బౌద్ధ స్థూప నిర్మాణాల చేశాడు.

**26. గ్రీసియో రోమన్ ప్రభావం అంటే ఏమిటి?**

జ : గ్రీసియో – రోమన్ ప్రభావం :

గ్రీకుల దండయాత్రల ఫలితంగా భారతీయ కళల్లో నూతన పోకడలు ప్రారంభమైనవి. గ్రీకుల భారతీయుల ఆలోచనా విధానంతో ఏర్పడ్డ ఈ నైపుణ్యాన్ని గ్రీసియో – రోమన్ ప్రభావం అంటారు. ఈ రకమైన శిల్పకళ బుద్ధుడిని,



Hamaara Gareeb Private Institute Telegram Group

బుద్ధుని ఆలోచనలను ప్రధాన ఇతివృత్తంగా తీసుకున్నది. అనేక శిల్పాలలో ప్రతిమల కేశాలు గ్రీకో రోమన్ రీతిలో మనం గమనించవచ్చు.

**27. గుప్తుల కళాభిమానానికి నిదర్శనాలివ్వండి.**

జ : గుప్తుల కళాభిమానానికి నిదర్శనాలు :

హిందూ దేవతామూర్తుల ప్రవర్తన గుప్తుల కాలంలోనే ఆరంభమైనది.

ఆనాటి రాజులు నాణెలపై ఓ పక్క దేవీదేవతల బొమ్మ మరో పక్క రాజు బొమ్మ ముద్రించేవారు. దియోఘర్‌లోని దశావతార దేవాలయం వీరి కళాభిమానానికి చక్కని నిదర్శనం.

ఉదయగిరి కొండల్లోని గుహదేవాలయాలు, భాగల్‌పూర్ సమీపంలోని 2 మీటర్ల ఎత్తయిన బుద్ధ విగ్రహం వీరి కళాభిమానానికి పరాకాష్ట.

వీరికాలంలో నిర్మించిన ఎల్లోర గుహలు ప్రపంచ ప్రసిద్ధి నొందినవి.

**28. ఆధునిక హిందూమతం ఏ కాలంలో రూపు దాల్చిందని చెప్పవచ్చు?**

జ : ఆధునిక హిందూ మతం రూపు దాల్చిన కాలం :

ప్రాచీన వైదిక సంస్కృతి గుప్తుల కాలం నుండే ఆధునిక హిందూ మతంగా పరివర్తనం చెందడం ప్రారంభమైనదని చెప్పాలి.

గుప్తుల కాలంలో వైదిక ఆదరణ పెరిగింది. బౌద్ధమతాదరణ లభించలేదు.

గుప్తులు స్వయంగా మేం భాగవతులం అని ప్రకటించుకొని హరిహరులను ఆరాధించినారు.

పురాణాల సంకలనం జరిగింది. విష్ణుమూర్తి ఆరాధ్యదేవుడైనాడు. భాగవత పురాణ సంకలనం జరిగింది. విగ్రహారాధన బహుజనాదరణ పొందింది. పుణ్యక్షేత్రాలు ప్రసిద్ధి చెందాయి.

ఈ విధంగా గుప్తుల కాలంలోనే ఆధునిక హిందూ మతం ప్రస్తుతమున్న రూపు దాల్చిందని భావించవచ్చు.

**29. భారతదేశంలో క్రైస్తవ మత ప్రవేశాన్ని గూర్చి క్లుప్తంగా తెల్పండి?**

జ : భారతదేశంలో క్రైస్తవమత ప్రదేశం:

క్రీ.శ. ఒకటో శతాబ్దంలో క్రైస్తవాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టింది సెయింట్ థామస్. ఇతను పార్థియన్ రాజైన గోండీ ఫెర్నిస్ దర్బారులోని అనేక మందిని క్రైస్తవం వ్యాపించిందనేది వాస్తవమైనది. థామస్ భారత్‌లోని అనేక ప్రాంతాల్లో జీసెస్ బోధనలను బోధించాడు.

మద్రాసు దగ్గరలోని మైలాపూర్‌లో హత్యకు గురి అయినాడు.

క్రిస్టియన్ చర్చ్ రోమన్ కాథలిక్, ప్రొటెస్టంట్ చర్చిలనే రెండు ప్రధాన శాఖలుగా కొనసాగుతున్నది.

**30. గ్రామాలలో ఆలయమే ప్రజా జీవనంలో ప్రముఖ కేంద్రం వివరించండి?**

జ : గ్రామాల్లో ఆలయమే ప్రముఖ కేంద్రం :

భారతదేశంలోని అనేక గ్రామాల్లోని ప్రజా జీవనంలో ఆలయమే ప్రముఖ కేంద్రంగా ఉంటోంది. ఆలయ ప్రాంతంలో గ్రామీణులు సమావేశం అవటం, పలు చర్చలు చేయటం, ప్రజా సంక్షేమ నిర్ణయాలు తీసుకోవడం అనేది సంప్రదాయంగా వస్తున్న ఆచారం.

పండుగలు, ఉత్సవాల సందర్భంలో ఆలయ ప్రాంగణంలో నాట్య, నాటక ప్రదర్శనలు జరుగుతుండటం సంగీత కార్యక్రమాలు, జానపద కార్యక్రమాలు నిర్వహించడం అనేది సామాన్యమైన విషయం.

అందువల్లే దేవాలయాలు ప్రజా జీవన ప్రముఖ కేంద్రాలుగా భాసిల్లుతున్నాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. భారతదేశంలో జనావాసానికి చారిత్రక ఆధారాలు ఏ కాలం నాటికి లభ్యమైనాయి ?
2. హరప్పా నాగరికతకు తొలి ఆధారాలు ఏ ప్రాంతంలో లభ్యమైనవి?
3. భారతదేశ ప్రథమ సంస్కృతి ఏది?
4. ఆర్యుల గూర్చి మనకు సంపూర్ణంగా వేటి వల్ల తెలుస్తుంది?
5. ఆర్యులు వేటిపై ఆధారపడి జీవించినారు?
6. వైదిక మతానికున్న మరో పేరేమి?
7. బుద్ధుడు బోధించిన తరుణోపాయం.
8. వేద కాలంలో వ్యవసాయ విస్తరణకు కారణమైనది?
9. బుద్ధుడు నిరసించినది?
10. భారతదేశంపై పర్షియన్‌ల దండయాత్రకు కారణం?
11. కుడి నుండి ఎడమకు రాసే లిపి?
12. భారతదేశంలో రాజకీయ సమైక్యత సాధ్యమగుటకు కారణం?
13. గాంధారా స్కూల్ ఆఫ్ ఆర్ట్ అనేది?
14. అశోకుని ఆదర్శ భావం నీకేం తెలుసు?
15. మొఘస్తనీస్ భావనలో అశోకుడు? రాజ్యం?
16. కుషానుల కాలంలో బుద్ధ విగ్రహాల్లో గమనించే అంశం?
17. మధుర సంప్రదాయ గొప్ప పని?
18. గుప్తుల కళాభిమానానికి నిదర్శనం?
19. మైలాపూర్, సెయింట్ థామస్‌కు మధ్యల సంబంధం?
20. భారతీయ ఆలయాల శైలి భేదం?
21. శ్వేతాంబర దిగంబరశాఖలు ఏ మత చీలికలు?

## IV. ఖాళీలు పూరించండి

1. _______________ నదుల తీరం వెంట హరప్పా నాగరికత ఉండేది.
2. హరప్పా ప్రజల ప్రధాన వృత్తి _______________
3. మొహంజదారో నాట్య భంగిమలోని _______________ శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనం.
4. హరప్పా తర్వాత వచ్చిన నూతన సంస్కృతిని _______________ అంటారు.
5. వైదిక కాలంలో పాలనాధికారమంతా _______________ అనే ప్రముఖుని చేతిలో ఉంది.
6. ప్రతి ఫలాపేక్ష లేకుండానే చేయాల్సిన సేవను గూర్చి _______________ లో ప్రబోధించడం జరిగింది.
7. వైదిక కాలంలో స్వచ్ఛ వివాళంగా _______________ అనేది ఉంది.
8. దారియస్ తన సైన్యంతో వాయువ్య పర్వత కనుమలగుండా _______________ అడిగిడిన ప్రథముడు.
9. అశోకుని ధర్మానికి ప్రాతిపదిక _______________
10. విలాస యాత్రలకు స్వస్తి చెప్పి _______________ కోసం పర్యటనలు ప్రారంభించాడు.
11. అశోకుని ప్రత్యేక లిపి _______________
12. 4వ బౌద్ధ పరిషత్తు సమావేశాలను ఏర్పాటు చేసింది _______________
13. _______________ కళా సంప్రదాయం దేశీయమైంది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

14. జానపద కథలలోని ______________ రాతిపై చెక్కడం జరిగింది.
15. ఉదయగిరి కొండల్లోని ______________ గుప్తుల కళావైభవాన్ని చాటుతాయి.
16. హర్షుని కాలంలోని నలంద ఒక ______________
17. చోళుల శిల్ప కళకు బృహదీశ్వరాలయం ______________

## V. జతపరచండి

| | | | | | |
|---|---|---|---|---|---|
| **1.** | 1. | వేదాలు | ( ) | ఎ. | ఖరోష్టి లిపి |
| | 2. | హరప్పా | ( ) | బి. | లిపి అర్థం కానిది |
| | 3. | పర్షియన్లు | ( ) | సి. | బ్రహ్మలిపి |
| | 4. | అశోకుడు | ( ) | డి. | గానం |
| **2.** | 1. | త్రివిధ మార్గం | ( ) | ఎ. | వేదాలు |
| | 2. | అష్టాంగ మార్గం | ( ) | బి. | అశోకుడు |
| | 3. | రుక్కులు | ( ) | సి. | బుద్ధుడు |
| | 4. | ధర్మం | ( ) | డి. | మహావీరుడు |
| **3.** | 1. | హెలియడోరస్ | ( ) | ఎ. | సంఘసేవిక |
| | 2. | సెయింట్ థామస్ | ( ) | బి. | రాయబారి |
| | 3. | హుయన్‌సాంగ్ | ( ) | సి. | క్రైస్తవ మత ప్రచారకుడు |
| | 4. | మదర్ థెరిసా | ( ) | డి. | విష్ణు భక్తుడు |
| **4.** | 1. | మహాబలిపురం | ( ) | ఎ. | చోళులు |
| | 2. | బృహదీశ్వరాలయం | ( ) | బి. | మౌర్యులు |
| | 3. | దశావతార ఆలయం | ( ) | సి. | పల్లవులు |
| | 4. | గాంధార కళ | ( ) | డి. | గుప్తులు |
| 5. | 1. | దవావతార ఆలయం | ( ) | ఎ. | భాగల్‌పూర్ |
| | 2. | గుహదేవాలయాలు | ( ) | బి. | ఎల్లోర |
| | 3. | బుద్ధ విగ్రహం (2 మీ. ఎత్తు) | ( ) | సి. | దియోఘర్ |
| | 4. | గుహాలశిల్పాలు | ( ) | సి. | ఉదయగిరి కొండలు |

**జవాబులు :**

## III

1. 7000 బిసి
2. బెలూచిస్థాన్‌లోని మెహ్రఘర్ ప్రాంతంలో.
3. హరప్పా సంస్కృతి.
4. వేదాలవల్ల (వేదాలు నాల్గు)
5. పశుపాలన, వ్యవసాయం.
6. బ్రహ్మ జీయం
7. అష్టాంగ మార్గం.
8. ఇనుము.
9. కర్మకాండ, యజ్ఞయాగాదులు.
10. రాజులమధ్య ఉన్న అనైక్యత.
11. ఖరొష్టి లిపి.
12. అలెగ్జాండర్ దండయాత్ర.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

13. భారతీయ, గ్రీకు కళల మిశ్రమం.
14. ప్రభువు పితృ సమానుడు, ప్రజలు కన్న బిడ్డలు.
15. పాటలీపుత్ర వైభవం. పర్షియా నగరాల శోభతో సమానం.
16. అపోలో ముఖ ఛాయల స్పష్టత.
17. తొలిసారిగా బుద్ధుడి రూపాలను చెక్కడం.
18. దియోఘర్‌లోని దశావతార ఆలయం.
19. 1. హత్యకు గురైన ప్రదేశం. 2. థామస్ స్మృత్యర్థ చర్చ్ నిర్మాణం.
20. ఉత్తర భారతం శిఖరాశైలి, దక్షిణ భారతం గోపుర శైలి.
21. బౌద్ధ మత శాఖలు.

**IV**

1. ఇండస్, ఘగ్గర్
2. వ్యవసాయం.
3. బాలికా విగ్రహం
4. ఆర్య సంస్కృతి రాజన్
5. రాజన్
6. భగవద్గీత
7. బలి
8. భారతదేశంలో
9. సామాజిక బాధ్యత.
10. ధర్మ ప్రచారం
11. బ్రహ్మలిపి.
12. కనిష్కుడు.
13. మధురా శిల్ప
14. జాతకాలను
15. గుహదేవాలయాలు
16. ఉన్నత విజ్ఞాన కేంద్రం
17. మకుటాయమానం.

**V**

| | | | | |
|---|---|---|---|---|
| **1.** | 1. డి | 2. బి | 3. ఎ | 4. సి |
| **2.** | 1. డి | 2. సి | 3. ఎ | 4. బి |
| **3.** | 1. డి | 2. సి | 3. బి | 4. ఎ |
| **4.** | 1. సి | 2. ఎ | 3. డి | 4. బి |
| **5.** | 1. సి | 2. డి | 3. ఎ | 4. బి |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## మాడ్యూల్ - 2 : పాఠం -3

# యుగయుగాల భారతదేశ చరిత్ర

### మధ్యయుగం నాటి భారతదేశం

### I. 5 మార్కుల ప్రశ్నలు

**1. భారతదేశంలో ముస్లింల రాకను ప్రస్తావించండి?**

జ. క్రీ.శ. 8వ శతాబ్దంలో ముస్లింలు భారతదేశంలోకి వర్తకులుగా ప్రవేశించారు.
ఇక్కడి సామాజిక, సాంస్కృతిక పరిస్థితులకు ఆకర్షితులై ఇచటనే స్థిరపడిపోయారు.
వైవాహిక సంబంధాలు ఏర్పడటంతో ఆచార వ్యవహారాలలో ఆదాన ప్రదానాలు సాధ్యమైనాయి.
మధ్య పశ్చిమాసియా నుండి భారత్‌కు వచ్చిన ముస్లింలు ఇస్లాంని వెంట బెట్టుకొచ్చినారు.
ఈ ఇస్లాం ప్రభావం భారతదేశంలోని హిందూ మతం పై ప్రభావాన్ని చూపించింది.
వేషభాషలు, ఆహార పానీయాల్లో పరస్పర ప్రభావానికి లోనైనాయి.
భారతీయ సమాజం ముస్లింల ప్రవేశంతో అనేక మార్పులను పొందింది.
ఇలాఇస్లాం మతానుయాయులైన ముస్లింల రాకవల్ల భారతదేశంలో మరో మూడు ఉద్యమాలు మొదలైనవి. అవి భక్తి, సూఫి ఉద్యమాలు.

**2. సూఫీ ఉద్యమం గూర్చి తెల్పండి?**

జ. ఇస్లాంలోని రహస్యమైన విషయాన్ని తెల్పడానికి ఉపయోగించే పదమే సూఫీయిజమ్.
సూఫీలు చాలా ఉదారులు. అన్ని మతాల్లో ఏకత్వం ఉందని వారి ఉదారమత (వాద) విశ్వాసం.
వీరు సంగీతం ఆలంబన చేసుకొని భగవంతునిలో ఐక్యం కావడం గూర్చి ప్రచారంచేశారు.
ఇది ఇరాన్‌లో ప్రారంభమై టర్కీల కాలంలో మన దేశంలో ప్రవేశించింది.
సూఫీలు వారి గుణ సౌశీల్యం చేత భారతీయులను ఆకర్షించినారు.
మొయినుద్దీన్ చిస్తి, నిజాముద్దీన్ అవులియా, గంజ్-ఇ-షకర్‌లు సుఫీలలో ముఖ్యులు.
మానవ జాతిపట్ల గౌరవ భావనను సూఫీ బోధిస్తుంది..
సూఫీలలో సిల్సిలాలు (క్రమాలు) ఉన్నాయి. అవి చిస్తీ, సుహ్రావర్ది, క్వాడి, నక్షబందీలు.
ఐని-ఐ అక్బర్ రచయిత అబుల్ ఫజల్ ప్రకారం భారత్‌లో 16వ శతాబ్దంలో 14 సిల్సిలాలు ఉండేవని తెలుస్తుంది.
అజ్మీర్, నాగటర్, అబోదన్ (ఇది పాకిస్తాన్‌లో ఉంది) అనేవి ప్రధాన సూఫీ కేంద్రాలు.
వీరి కవిత్వం, సంగీతం పర్షియన్ భాష నుండి హిందుస్థానీ భాషకు మారినవి.
నిర్గుణ భక్తి ప్రధానమైంది.
హిందువులు గూడా దర్గాలకు వెళ్ళే ఆచారాన్ని కల్గింపచేసిన శక్తి కల్గింది సూఫీ ఉద్యమం.

**3. మధ్యయుగ కాలం నాటి ఉత్తర భారతీయ రాజకీయ నేపథ్యాన్ని తెల్పండి?**

క్రీ.శ. 1206-90 మధ్యన ఢిల్లీని సుల్తాన్లు, ముల్కుటర్క్‌లు ఆ తర్వాత కిల్జీలు, తుగ్లక్‌లు, సయ్యద్‌లు లోఢీలు ఏలినారు. వీరంతా ఉత్తర భారతాన్ని 1526 వకు పాలించారు. వీరందరిని సుల్తాన్‌లు అని పిలిచేవారు. సుల్తాన్ అంటే దైవమాత అని అర్థం.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

1526 నుండి 1857 వరకు మొఘులుల పాలన సాగింది. వీరు ఆగ్రా, ఢిల్లీ నగరాలను రాజధానులుగా చేసుకున్నారు. స్థానిక ఆఫ్ఘన్ పాలకుడైన షేర్‌షా 1540-55 మధ్యకాలంలో పాలించాడు. ఈయన పాలన అనేక సంస్కరణలతో అభివృద్ధి పథకాలతో జరిగింది.

మొఘలాయి చక్రవర్తుల్లో అక్బర్ పాలనను ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సమైక్యత సుస్థిరతలను సాధించాడు. దిన్-ఈ-ఇలాహీ అనే మతాన్ని ప్రారంభించాడు. భారతదేశ స్థితిగతులను మార్చే ప్రయత్నం చేశాడు.

మొఘులులు తర్వాత దక్షిణ దేశంలో మరాఠాలు, వాయువ్య ప్రాంతంలో సిక్కులు, ఇతర రాజస్థానాలలో కుట్రలు, కుతంత్రాలు ఇవన్నీ చరిత్రలో నిల్చినవి.

విదేశాలకు ఎగుమతుల విషయంలో మన దేశం అగ్రగామిగానే ఉంది. కానీ ఆధునికీకరణలో ప్రపంచ దేశాల కన్నా వెనుకబడే ఉండేది.

**4. మధ్యయుగం నాటి భారతీయ సాంస్కృతికాభివృద్ధి గూర్చి చర్చించండి?**

జ. మధ్యయుగంలో భారతీయ సంస్కృతి పలు మార్పులకులోనై అభివృద్ధి చెందింది.

ఆనాటి రాజులు కళలు, శిల్ప కళల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపినారు. ఆనాటి శిల్ప కళారీతిని ఇండో ఇస్లామిక్ శైలిగా పేర్కొంటారు.

మొఘల్ పాలకులు అందమైన భవనాలు, ఆహ్లాద ఉద్యాన వనాలు నిర్మించటంలో ఆసక్తి కలవారు. షాలిమార్, నిషత్ బాగ్‌లు ప్రసిద్ధమైనవి. ఈ ఉద్యానవనాల్లో జారుడు బండమీద నీళ్లు పారే విధానం తర్వాత వారికి ఆదర్శమైంది. చండీఘర్ కల్‌కా రోడ్డు దీని ప్రభావంతో మార్గంలోని పింజోరగార్డెన్ చాలా ప్రసిద్ధినొందినది. బ్రిటిషు వారి కాలంలో మూడంతస్తుల వైస్‌రీగల్ లాడ్జ్ (ప్రస్తుత రాష్ట్రపతి భవన్)ను నిర్మించారు.

పెయిట్రాదురా అనేది షాజహాన్ కాలంలో చాలా అభివృద్ధి నొందిన కళ. ఈ తరహా ఫలకాలను ఉపయోగించి ఢిల్లీలోని ఎర్రకోట, ఆగ్రాలోని తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రి, ఆగ్ర, లాహోర్‌లలోని కోటలు, ఢిల్లీ, లాహోర్‌లలో షాహీ మసీదులు మధ్యయుగం నాటి సాంస్కృతికాభివృద్ధికి వారసత్వంగా చెప్పుకోవచ్చు.

మధ్యయుగం నాటి భారతదేశంలో ప్రకృతి అంతా మసీదులు, దర్గాలు, రాజుల సమాధులు, కోటలు మొదలైనవి ప్రముఖ నిర్మాణాలుగా కన్పిస్తాయి.

**5. భక్తి ఉద్యమ తీరు తెన్నులను తెల్పండి?**

జ. మధ్యయుగంలోని మత ఉద్యమాల్లో ఎగిసిన కెరటం భక్తి ఉద్యమం. ఇది సగుణ, నిర్గుణ అనే రెండు శాఖలుగా వృద్ధి చెందింది.

నిరాకారుడైన దైవాన్ని ఆరాధించేవారు నిర్గుణులు. రాముడు, గోవిందుడు, హరి, కృష్ణుడు మొదలైన నామాలతో ఆరాధించిన భగవంతుడు నిర్గుణుడని విశ్వాసం. సగుణ భక్త జనం శ్రీరాముడిని, శ్రీకృష్ణుడిని దేవతలుగా భావించారు. తులసీదాస్, సూరదాస్, రస్‌ఖాన్‌లు వీరిలో ముఖ్యులు.

ఈ ఉద్యమ ప్రధాన లక్షణం దైవం ఒక్కడే. మానవుల మధ్య సౌభ్రాతృత్వానికి ప్రాముఖ్యమివ్వటం, భక్తుల విషయంలో లింగ, కుల వివక్ష లేకపోవడం. భగవంతునికి ఆత్మ సమర్పణ చేసుకోవటం, భగవంతుడు సర్వాంతర్యామి అని, భక్త జన రక్షకుడని విశ్వాసం. నీతివంతమైన జీవితం గడపడం, భక్తితో స్వామికి సేవ చేయడం, ఆత్మ ప్రక్షాళన ద్వారానిరంతరం భగవన్నామంచేసి ఆ యన కృపను పొందటం ఏమీ ఆశించక దైవ సేవకే, దైవ కీర్తనకే అవకాశం ఇవ్వటం అనేవి భక్తి ఉద్యమ లక్షణాలు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

గురు, శిష్యులకు దైవానుగ్రహం కల్గుతుంది. శిష్యులకు గురువు అందుకు తగిన విధంగా తోడ్పడతాడు. ఈ ఉద్యమం దేశవ్యాప్తమైంది.నాటి కవులు, గాయకులు భక్తితత్వాన్ని బోధిస్తూ వచ్చారు. దీనివల్ల సమైక్యత సంఘీభావాలు సాధ్యమైనవి. అనేక ప్రాంతీయ భాషల వికాసం జరిగింది.

**6. మధ్యయుగం నాటి జానపద కళల స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయి? లేదా**

**మధ్యయుగం నాటి జానపద కళాభివృద్ధిని గర్చి తెల్పండి?**

జ. జానపదులు వ్యవసాయ పనులను ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా, ఉల్లాసంగా విధులు నిర్వహించేవారు. శ్రావణ మాసంలో మన స్త్రీలు గుంపులుగా పాటలు పాడుకోవడం, పండుగల సమయాల్లో తత్సంబంధిత పాటలతో ఆనందంగా గడపడం నేటికీ మనకు అనుభవమే. గర్బ, కల్ బేలియా, భాంగ్రా, గీధా, రీతులు మన దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేక బాణీలు. 'లావని' అనే నాట్యశైలి కూడా ప్రచారం పొందింది.

స్త్రీలు చదవకపోయిననూ, అల్లికల్లో రాజస్తానీ మహిళలు, దేవంలోని అన్ని ప్రాంతాల్లోని స్త్రీలు వివిధ రకాల వృత్తుల్లో అసాధారణ ప్రజ్ఞను కనబర్చినారు.

రాజస్తానీలు ఘాగ్రులు, పంజాబీలు పుల్‌కారీలు, లక్నో వారు చొక్కాలు, సెల్వార్‌లను ఆకర్షణీయంగా తయారుచేస్తూనే ఉన్నారు.

నాట్యాల్లో తమాష, లావనీలు మహారాష్ట్రలో, పాండవనీలు, మెరాశిస్‌లు ఉత్తర భారతంలో తొలి బొమ్మలాటలు దేశమంతా, రొమ్మర్లు, జగ్లరీలు ఊరూరి ప్రదర్శనలు జానపదుల కళాపిపాసకు తార్కాణంగా నిలిచాయి.

దేశంలోని కొన్ని ప్రాంతాల్లో మర్షాల్ ఆర్ట్స్, కుస్తీ దేశమంతటా ప్రజాదరణ పొందినాయి.

**7. భారతీయ చిత్రలేఖనం - మొఘలులు పాత్ర చర్చించండి?**

జ. భారతీయ చిత్ర లేఖనంపై ఇస్లాం ప్రభావం పడింది. హుమాయున్ పర్షియాలో ఉన్న కాలంలోనే అక్కడి చిత్రకారులతో పరిచయం కలగ్గా, మీర్ సయ్యదలీ, అబ్దుల్ సమద్‌లను వెంట తీసుకొచ్చినాడు. వీరు సాంప్రదాయ కళోద్ధారణను చేసినారు. దీనికి ఉదా: "దాస్తాన్ – ఇ– అమిర్ హంజు". దీనిలో 1200 పెయింటింగ్స్ ఉన్నాయి.

ఈ కాలంలోనే మీనియేచర్, పోర్ట్రియిట్ అభివృద్ధి చెందింది.

ఋతువులు లేదా బారామసా పెయింటింగ్స్‌కి ఓ భౌతిక ఆకారం రూపం కల్పించడం జరిగింది. చైనా, మనదేశం మినహా ప్రపంచంలో ఎక్కడా ఈ పెయింటింగ్స్ లేవు. అక్బర్, జహంగీర్, షాజహాన్‌లు చిత్రకళను పోషించారు. అక్బర్, దశవంత్, బసవన్‌లాల్ లాంటి హిందూ చిత్రకారులను ప్రోత్సహించాడు.

భారతీయ పర్షియన్ మిళిత చిత్రకళారీతి మొదలైంది. మొఘల్ పెయింటింగ్ సాంప్రదాయం జహంగీర్ కాలంలో ఉన్నత స్థితికి చేరింది.

ఉస్తాద్, అబుల్ హసన్‌వారు ప్రముఖ రాజస్తాన్‌కళాకారులు మాన్సుర్ మీనియేచర్ పెయింటింగ్‌లో సిద్ధ హస్తుడు. ఔరంగజేబు చిత్రకళను ఆదరించలేదు.

మొఘల్ సంప్రదాయంతోపాటు రాజ్‌పుత్, పహరీ సంప్రదాయాలు కూడా అభివృద్ధి నొందాయి.

కళాకారులను నెల జీతంపై నియమించే ఆచారం వచ్చింది.

ఈ కళాకారులు ఛెంగిజ్‌ఖాన్, జఫర్ నామా, రామాయణం వంటి వాటిని వివరిస్తూ చిత్తరువులు తయారుచేశారు. ఈ విధంగా భారతీయ చిత్రలేఖనంపై ఇస్లాం ప్రభావం ఉన్నదని చెప్పవచ్చును.

**8. మధ్యయుగంలోని నూతన మతాల గూర్చి వివరించండి?**

జ. సూఫీ ఉద్యమం, భక్తి ఉద్యమాల నేపథ్యంలో భారతదేశంలో మధ్యయుగ కాలంలో మరో మతావిర్భావం జరిగింది. అదే సిక్కు మతం. ఈ మతం గురునానాక్‌కు దైవ దత్తమైనదని భావిస్తారు. ఇది 10వ గురువు వరకు కొనసాగిందని



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

సిక్కుల విశ్వాసం. 10వ గురువు పేరు గురుగోవింద్ సింగ్. భగవంతుడు నిరాకారుడని వీరి నమ్మకం. దీని మూలాలు భక్తి ఉద్యమంలో కన్పిస్తాయి. 1699లో గురుగోవింద్ సింగ్ ఖాల్సాను ఏర్పాటుచేశాడు. ఖాల్సా అంటే శుద్ధమైనది అని అర్థం. కేష్, కంగా, కడ, కృపాణం ఇది వారి ప్రత్యేకమైన వస్త్రధారణ. ఇది పంజాబ్‌లో ఎక్కువ వ్యాపించింది.

పర్షియాల దండయాత్రల వల్ల భారతదేశంలో ప్రవేశించిన మతం జొరాష్ట్రియన్. ఇది పార్సీ వారి మతం. భారత్‌లో ప్రవేశించిన పార్సీలు గుజరాత్‌లోని నవసారీలో స్థిరపడ్డారు. దేశమంతా విస్తరించారు. పేరుమోసిన దాదాబాయ్ నౌరోజి, వ్యాపారవేత్త జమ్‌షడ్జీ మొదలైనవారు పార్సిలే. వీరిని బట్టి పార్సీలు భారతీయానికి ఎంత విలువైన వారో అర్థం చేసుకోవచ్చు.

ఈ మతం కూడా ఏకదేవారాధనా విధానాన్ని చెప్పింది. అగ్నిని పూజించడం కూడా ఈ మతంలో ఉంది. వీరి పవిత్ర గ్రంథం జెండ్ అవెస్థా.

**9. దక్షిణ భారతదేశం మధ్యయుగంలో ఏవిధంగా ఉంది?**

జ. దక్షిణ భారతంలోని చోళ మండలాన్ని క్రీ.శ. 9-11 శతాబ్దుల కాలంలో చోళులు పరిపాలించారు. వీరికి శక్తివంతమైన సైన్యం, నౌకాదళం ఉన్నాయి. రాజేంద్ర చోళుడు ఇండోనేషియాలోని కొన్ని దీవులను జయించి తన రాజ్యంలో భాగంగా చేసుకున్నాడు. చోళులు భారతీయ గ్రామ ప్రజాస్వామ్య వ్యవస్థ నేర్పరచారు. సాహిత్యం, కళలు లోహాలతో దేవతా మూర్తులను చేయటం బాగా అభివృద్ధి చేశారు.

క్రీ.శ. 14వ శతాబ్దంలో తుంగభద్రకు ఉత్తర దక్షిణాలలో ఓ ముస్లిం (బహమనీసుల్తాను)ల రాజ్యం, విజయనగర మహాసామ్రాజ్యం ఆవిర్భవించినాయి. ఈ రెంటి మధ్య పోరు రాయచూర్ దోబా ప్రాంత ఆధిపత్యం గూర్చి ఎపుడూ సాగుతుండేది.

చోళ మండలంలో తమిళ, కన్నడ, తెలుగు మళయాళం భాషలు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి చెందినవి.

క్రీ.శ. 14-16 శతాబ్దాల మధ్యకాలంలో విజయ నగర సామ్రాజ్యం సాహిత్య, కళారంగాల్లో అత్యున్నత శిఖరాల నందుకున్నది. హంపీలోని శిథిలాలు ఆ సామ్రాజ్య వైభవాన్ని చాటుతాయి.

చోళ రాజుల కాలంలో కంచి సుప్రసిద్ధ విజ్ఞాన కేంద్రం. కళాపోషణలో విజయనగర రాజులు మహారాజ పోషకులనే చెప్పాలి.

ఇదీ మధ్యయుగంలో దక్షిణ భారత స్థితి.

**10. మధ్యయుగం నాటి మత ఉద్యమాల ప్రభావం ఏమిటి?**

జ. భారతదేశంలో ప్రాచీన కాలం నుండి హిందూ (వైదిక) జైన, బౌద్ధ మతాలు ప్రశస్తాలు.

మధ్యయుగంలో భారత మత పరిస్థితులలో చాలా మార్పులు సంభవించినవి.

ఇస్లాం మతం రావటం వల్ల సూఫీ ఉద్యమ ప్రభావం సంభవించింది.

సూఫీ ఉద్యమం భారతీయులను ఐక్యంగా ఉంచే ప్రయత్నం చేసింది త సంగీతం ద్వారా. సూఫీలు నీతి నిజాయితీలకు స్నేహ సౌశల్యాలకు పెద్ద పీట వేశారు. ఏకేశ్వరోపాస చేశారు. వీరిలో సిల్సిలాలు ఉండేవి. ఇవి ఈ ఉద్యమ వికాసానికి తోడ్పడ్డాయి.

హిందూ మతం నుండి (సూఫీ ప్రభావం వల్ల) పుట్టింది భక్తి ఉద్యమం. దీనిలో భక్తితత్వమే ప్రధానమైనది. మానవుల మధ్య సమభావనను పెంచింది. గురువుకు అగ్రస్థానాన్ని అందించింది. కవి పండితుల కలాల నుండి జాలువారిన కవిత్వం - వారి గీత కవాలీలు దేశ ప్రజల సమైక్యతకు దోహదపడ్డాయి. అనేక భారతీయ భాషల వికాసం జరిగింది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

భగవంతుడు నిరాకారుడని చెప్పే మరో మతం సిక్కుమతం. ఈ మతం కూడా మానవ జాతి సమానత్వానికి తోడ్పడింది. గురువుకు అగ్రతాంబూలమిచ్చింది. సంగీత పోషణ చేసింది. ఈ మతానికి మూలం భక్తి ఉద్యమంలోని నిర్గుణ శాఖ అని ఊహ.

క్రీ.శ. 8వ శతాబ్దంలో జొరాస్టార్ పర్షియాలో స్థాపించిన మతం జొరాస్టియన్. ఈ మతం ముస్లిం దండయాత్రలవల్ల భారత్‌లోకి ప్రవేశించి ఎంతో మంది ఉన్నత దేశభక్తులను, వ్యక్తులను అందించింది.

వీటన్నింటి బట్టి భారతీయ సంస్కృతి ఎన్నో సంస్కృతులను తనలో లీనం చేసుకొని నిరంతరంగా కొనసాగుతున్న వాహిని. ఏదేమైనా అనేక సంస్కృతులకు ఆలవాలంగా మరిందనేది చారిత్రక సత్యం.

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

### 1. ఇస్లాం మతం గూర్చి నోట్ రాయండి?

జ. క్రీ.శ. 7వ శతాబ్దంలో అరేబియాలోని ఖరయష్ తెగలో 571 ఎ.డి.న జన్మించిన మహ్మద్ ప్రవక్త ఇస్లాం మతం గూర్చి ప్రవచించి ప్రచారం చేసాడు. 622 ఎడిలో ఆయన మక్కాకు వెళ్ళడం వల్ల 'హజరీ శకం' ఆరంభమైనది. వీరి పవిత్ర గ్రంథం' ఖురాన్. ఇస్లాంకు పంచ సూత్రాలు కలవు.

1. తాహీద్ (అల్లాపై విశ్వాసం)
2. నమాజ్ (ప్రార్థన)
3. రోజా (ఉపవాసం)
4. జకత్ (దాన ధర్మాలు)
5. హజ్ (మక్కాను చూడటం)

మహ్మద్ ప్రవక్త సూక్తులను హదిత్ లేదా హడీస్‌లలో భద్ర పరిచినారు. దైవం ఒక్కడే అనేది మత విశ్వాసం.

### 2. సిల్సిలాలు అంటే ఏంటో వివరించండి?

జ. సూఫీలలో ఓ క్రమం ఉంది. ఆ క్రమాన్నే సిల్సిలాలు అంటారు. వీటి స్థాపకులను బట్టి అవి 1. చిస్తీ 2. సుహ్రావర్ది 3. క్వాడి, 4. నక్షబందీ.

ఐని-ఐ-అక్బర్ రచయిత అబుల్ ఫజల్ ప్రకారం 16వ శతాబ్దంలో భారతదేశంలో 14 సిల్సిలాలు ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రతి సిల్సిలాకి ఒక విశ్రాంతి మందిరం ఉండేది. ఆ మందిరమే విజ్ఞాన కేంద్రంగా ఎదిగేది.

### 3. సూఫీయిజమ్ లక్షణాలేంటి?

జ. ఇస్లాం మతంలోని మార్మిక వాదాన్ని తెలియచెప్పడానికి ఉపయోగించేపదమే సూఫీయిజమ్. దీని లక్షణాలు :

1. మతం విషయంలో సుఫీలు ఉదారులు.
2. అన్నీ మతాల మధ్య ఏకత్వం ఉంది.
3. సంగీతం, భగవంతునిలో ఐక్యం కావడం వంటి విషయాల ద్వారా ఆధ్యాత్మికతను ప్రచారంచేయడం.
4. సర్వసమానత్వం, స్నేహ శీలత, పవిత్రత, దయగుణం, సహనశీలత, సానుభూతి, సమభావన మొదలగు లక్షణాలను కల్గి ఉండటం.
5. భగవంత్ ఏకత్వం, సంపూర్ణ సమర్పణ.

### 4. అక్బర్ గూర్చి ఉన్న అవగాహన ఏమిటి?

జ. భారతదేశాన్ని పాలించిన మొఘలాయి చక్రవర్తులలో అక్బర్ ఒకడు. పాలనా కాలం 1556-1605. తన సామ్రాజ్య విస్తరణకై రాజపుత్రులతో బాంధవ్యం ఏర్పరచుకున్నాడు. దేశ ప్రజల మధ్య స్నేహ, సోదర భావానికై అనేక చర్యలు తీసుకున్నాడు.



Hamaara Gareeb Private Institute Telegram Group

రాజకీయ సమైక్యత, సుస్థిరతలు అక్బర్ విజయాలలో ప్రముఖమైనవి. పటిష్టమైన కేంద్ర వ్యవస్థ, ఏకపాలనా విధానం కూడా అక్బర్ విజయాలే.

అక్బర్ లౌకికవాది. దిన్-ఈ-ఇలాహీ అనే మతాన్ని స్థాపించాడు. ఇది సర్వమత సారం వంటిది.

**5. ఉద్యానవనాల్లో మొఘలులు సిద్ధహస్తులు. వివరించండి?**

జ. మొఘల్ పాలకులు ప్రకృతిని అధికంగా అభిమానించేవారు. అనేకమైన ఆహ్లాద ఉద్యానవనాలను ఏర్పరచినారు. షాలిమార్, నిషత్‌బాగ్‌లు ప్రసిద్ధ ఉద్యానవనాలు. వీటిలో ఫౌంటెన్‌లు, జలమార్గాలు ఎంతో ఆహ్లాదాన్ని కల్గించును. షాలమార్ కంటే అందమైనది చండీఘర్ కల్‌కా రోడ్డు మార్గంలోని పింజొరాగార్డెన్. ఇక్కడ అంతస్తులు ఉండేవి. దీని అందాన్ని చఊఏసి బ్రిటీష్‌వారు మూడంతస్తులుగల (ప్రస్తుత రాష్ట్రపతి భవనము) అప్పటి వైస్ రీగల్ లాడ్జ్‌ను నిర్మించారు. దీనిని అనుసరించే మైసూర్‌లోని బృందావన్ గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగింది.

**6. భక్తి ఉద్యమ లక్షణాలు ఏమిటి?**

జ. భక్తి ఉద్యమ లక్షణాలు :

1. భగవంతుడు ఒక్కడే.
2. మానవుల మధ్య సౌభ్రాతృత్వం.
3. లింగ, కుల వివక్ష లేకపోవడం.
4. భగవంతుడు సర్వాంతర్యామి, భక్త జన రక్షకుడని భావించి ఆత్మ సమర్పణ చేసుకోవడం.
5. నిరంతరం దైవ స్మరణ ద్వారా ఆత్మ ప్రక్షాళన చేసుకొని దైవ కృపను పొందడం.
5. నిజమైన భక్తుడు మోక్ష స్వర్గాలతో సహా దేన్ని ఆపేక్షించకుండా భగవంతుడినే తన జన్మ జన్మలకు కీర్తించడం.

**7. భారతదేశంలోని జానపద నృత్య రీతుల గూర్చి పేర్కొనండి?**

జ. మన దేశంలోని ప్రతి ప్రాంతంలో సొంత బాణీలు కట్టి గానం చేయటం, నృత్య సాంప్రదాయాల్ని నెలకొల్పటం, స్థానిక ప్రత్యేకతను చాటుకోవడం అనేది పరిపాటే. ఈ విధంగా ఏర్పడ్డ రీతులే గర్బ, కల్ బేలియా, భాంగ్రా గిధా. వీటితోపాటు లావని, తమాష నాట్యశైలులు కూడా ఉన్నవి. పాండవనీలు, మెరాశిన్‌లు అనేవి ఉత్తర భారతం, మధ్య భారతంలోని నాట్యరీతులు.

**8. భారతీయ సంగీతానికి మొఘలులు చేసిన సేవ ఏమిటి?**

జ. అక్బర్, జహంగీర్, షాజహన్ వంటి వారు ఎందరో సంగీత విద్వాంసులను ఆదరించారు. అక్బర్ కొలువులోని తాన్‌సేన్ గొప్ప సంగీతకారుడు. కొత్త రాగాల సృష్టికర్త. షాజహాన్ సంగీతంలో ప్రవీణుడు. రాజస్తాన్‌లలో ఎప్పుడు సంగీత కచేరీలు ఉండేవి.

మొఘల్‌ల కాలంలో ఇండో ఇరానియన్ సంగీతం అభివృద్ధి చెందింది. ఔరంగజేబుకు సంగీతమంటే ఇష్టం లేకపోయినప్పటికీ అనేక సంగీత ప్రామాణిక రచనలు జరగటం విశేషం.

పర్షియన్ సంగీతం వల్ల ఉత్తర భారతంలో హిందుస్తానీ సంగీతం పుట్టింది. ఈ కాలంలోనే ఖయ్యాల్, తుమ్రీ, గజల్ వంటివి ఏర్పడ్డాయి.

**9. భారతదేశంలో మధ్యయుగ కాలం నాటి భాషా వికాసావిర్భావాల గూర్చి రాయండి?**

జ. మధ్యయుగంలో భారతదేశంలో అనేక నూతన భాషలు ఆవిర్భవించాయి. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో పుట్టిన భాష ఉర్దూ. 14వ శతాబ్దంలో ఈ భాషాభివృద్ధి చెందింది. బిజాపూర్, గోల్కొండ ప్రాంతాలు ఉర్దూకు పట్టుగొమ్మలు అయినాయి. అమీర్ ఖుస్రూ తొలి కవిగా ఉర్దూను జనరంజక భాషగా చేశాడు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

బెంగాలీ, అస్సామి, ఒరియా, ఖరీ బోలీ, పంజాబి, గుజరాతి, మరాఠి వంటి భాషలు ఉత్తర భారతంలోను, తమిళ, తెలుగు, కన్నడం, మళయాళం వంటి దక్షిణభారత భాషలు వికాసాన్ని పొందాయి.
కష్మీరీ, సింధీ భాషలు తమకో ప్రత్యేక లిపిని ఏర్పరచుకొని అభివృద్ధి చెందాయి.

**10. సిక్కు మత లక్షణాలు తెల్పండి?**

జ. సిక్కులు పంజాబ్ ప్రాంతంలో ఎక్కువ. వీరి మత గురువు గురునానక్. 10వ గురువు గురుగోవింద్ సింగ్. సిక్కు మత లక్షణాలు :

1. భగవంతుడు నిరాకారుడు.
2. మానవ జాతి సమానత్వం, గురువు ఆశ్యకత, పహల్ సాంప్రదాయం అనేవి ప్రధానాంశాలు.
3. ఖల్సా ధారణ చేయటం.
4. మరణానంతరం ఆది గ్రంథనేగురువుగా భావించాలి. దాన్నే పూజించాలి.
5. సంగీతం ఈ మతంలో ఓ భాగం.
6. గురుగ్రంథ్ సాహిబ్‌నే తమ గురువుగా భావించాలి.

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. భారతదేశంలోకి ముస్లింలు ఏ రకంగా ప్రేవశించారు?
2. ఖస్‌కాస్ దర్గాలకు సంబంధించి సూఫీలపై ప్రభావం చూపించినవి ఏవి?
3. హిందూమతం సూఫీ ప్రభావానికి ఎట్లు లోనైంది?
4. గ్రాండ్ ట్రంక్ రోడ్డు నిర్మాణం జరిగింది ఎవరి పాలన?
5. పెయిట్రాదురా అంటే?
6. భక్తి ఉద్యమం ద్వారా వికాసాన్ని పొందినవి?
7. ఖలిషా, సుల్తాన్ పేర్లను స్మరించేది?
8. 1200 పెయింటింగ్స్ కల్గి ఉన్నది?
9. అక్బర్ కొలువులో రాగంతో ఆనందం కల్గించినది?
10. తాము బాదుషాలమని ప్రకటించుకున్నవారు?
11. దాదాబాయి నౌరోజి ఏ మతస్థుడు?
12. పార్సి మతంలో ఇతరులు ప్రవేశించకపోవడానికి కారణం?

## IV. ఖాళీలు పూరించండి

1. మహ్మద్ ప్రవక్త ______________ కు వలస పోయినాడు.
2. హిజరీ శకం ప్రారంభమైనది ______________
3. గ్రాండ్ ట్రంక్ రోడ్డు ______________ ______________ గుండా పోతుంది.
4. మధ్యయుగం నాటి శిల్ప కళారీతిని ______________ శైలిగా పేర్కొంటారు.
5. భక్తి ఉద్యమంలో భక్తుల విషయంలో ______________ ______________ వివక్ష చూపేవారు కాదు.
6. ఘూఫ్రూస్‌లపై అల్లిక చేసినవారు ______________
7. పంజాబీ అమ్మాయిలు ______________ తయారుచేస్తారు.
8. పర్షియన్ సంగీత సంప్రదాయం ఫలితంగా ఉత్తర భారత్‌లో ______________ సంగీత సంప్రదాయం పుట్టింది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

9. ఉర్దూ భాషను జనప్రియం చేసిన గొప్ప ఉర్దూ రచయిత ______________

10. సిజ్దా అనగా ______________

## V. 1 జతపరచండి

| | | | | |
|---|---|---|---|---|
| **1** | 1. తకియాన్‌లు | (   ) | ఎ | మహ్మద్ ప్రవక్త జన్మించిన తెగ |
| | 2. సిల్సిలాల | (   ) | బి | దానధర్మాలు చేయడం |
| | 3. ఖురయష్ | (   ) | సి | సూఫీల విశ్రాంతి మందిరాలు |
| | 4. జకత్ | (   ) | డి | సూఫీల క్రమం. |
| **2** | 1. మన్సూర్ | (   ) | ఎ | సంగీత ప్రవీణుడు |
| | 2. దశవంత్ | (   ) | బి | మీనియేచర్ కారుడు |
| | 3. మీర్ సయ్యద్ అలీ | (   ) | సి | అక్బర్ దర్బారులోని చిత్రకారుడు. |
| | 4. షాజహాన్ | (   ) | డి | హుమాయున్ ఆస్థానంలోని వాడు. |
| **2** | 1. ఖల్సా | (   ) | ఎ | అక్బర్ |
| | 2. దిన్–ఈ–ఇలాహి | (   ) | బి | విశ్వాసరక్షకుడు |
| | 3. పార్సీ | (   ) | సి | గురుగోవింద సింగ్ |
| | 4. బాదుషా | (   ) | డి | జొరాస్టర్ |
| **4** | 1. నానక్ | (   ) | ఎ | రామచరితమానస్ |
| | 2. కబీర్ | (   ) | బి | సగుణ కవి |
| | 3. తులసీదాస్ | (   ) | సి | నిర్గుణ కవి |
| | 4. సూర్‌దాస్ | (   ) | డి | దోహాలు. |

## VI. బహులైచ్ఛిక ప్రశ్నలు

1. క్రీ.శ. 1206–90 మధ్యన ఢిల్లీని పాలించిన వంశం? (   )
   (ఎ) కిల్జీలు (బి) మొహలులు
   (సి) సుల్తాన్‌లు (డి) లోడీలు

2. కుద్‌బాను వీరు చదివేవారు? (   )
   (ఎ) సయ్యద్‌లు (బి) తుగ్‌లక్‌లు
   (సి) మొఘలులు (డి) మూలుక్‌టర్క్‌లు

3. దిన్–ఈ–ఇలాహి మత స్థాపకుడు? (   )
   (ఎ) షాజహాన్ (బి) షేర్‌షాసూర్
   (సి) అక్బర్ (డి) జహంగీర్

4. ఉద్యానవనాల ద్వారా ఆహ్లాదాన్ని పొందినవారు? (   )
   (ఎ) సుల్తాన్‌లు (బి) మొహలులు
   (సి) పల్లవులు (డి) చోళులు

5. ప్రస్తుత రాష్ట్రపతి భవన్ పాతపేరు? (   )
   (ఎ) వైస్ రీగల్ లాడ్జ్ (బి) వైస్‌రాయ్ భవన్
   (సి) షాజహాన్ బంగ్లా (డి) బృందావన్ బిల్డింగ్

6. నిర్గుణ సగుణ శాఖలు గల్గినది? (   )
   (ఎ) భక్తి ఉద్యమం (బి) సూఫీ ఉద్యమం
   (సి) బౌద్ధం (డి) జైనం



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

7. రస్‌ఖాన్ వీరి భక్తుడు? ( )
(ఎ) రహీం (బి) రాం
(సి) శ్రీకృష్ణుడు (డి) అల్లాహ్

8. రాజపుత్రులతో వివాహ సంబంధాలను ఏర్పరచుకున్నది? ( )
(ఎ) పల్లవులు (బి) చాళుక్యులు
(సి) మొఘలులు (డి) సుల్తానులు

9. ఋతువులకు భౌతికాకర రూపంలో పెయింటింగ్స్ వేయడం ఆరంభమైంది? ( )
(ఎ) హుమాయున్ (బి) ఔరంగజేబు
(సి) జహంగీర్ (డి) షాజహాన్

10. మొఘల్ చక్రవర్తులు దీనిని ప్రోత్సహించారు? ( )
(ఎ) శిరస్సు వంచి వందనం చేయటం (బి) చేతులతో వందనం చేయటం
(సి) వందనం చేయకపోవడం (డి) సాష్టాంగ వందనం చేయటం.

11. సిక్కుమత ఆవిర్భావానికి బీజం పడింది? ( )
(ఎ) ముస్లిం మతంలో (బి) భక్తి ఉద్యమంలో
(సి) జొరాస్ట్రియన్ ఉద్యమంలో (డి) సూఫీ ఉద్యమంలో

12. చోళులు ప్రజాస్వామ్య వ్యవస్థను వీటిలో ఏర్పాటచేసారు? ( )
(ఎ) పట్టణాలు (బి) నగరాలు
(సి) మండలాలు (డి) గ్రామాలు

**జవాబులు**

**III**

1. వర్తకులుగా.
2. జైన బౌద్ధాలు.
3. సిద్ధులు, యోగాసనాల వంటి వాటి రూపంలో.
4. షేర్‌షాసూర్.
5. పాలరాతిపై రంగు రాళ్ళను పొందగడం.
6. ప్రాంతీయ భాషలు.
7. శుక్రవారం నాటి ప్రార్థనలో ఇమామ్‌లు.
8. దాస్తాన్-ఇ-అమీర్‌హంజా.
9. తాన్‌సేన్.
10. మొఘల్ చక్రవర్తులు.
11. పార్సి లేదా జొరాస్ట్రియన్.
12. ఇతర మతస్థులను కలుపుకునే స్వభావం లేకపోవడం.

**IV**

1. మక్కా.
2. క్రీ.శ. 622.ఎ.డి.
3. ఆగ్రా, ఢిల్లీ.
4. ఇండో ఇస్లామిక్.
5. లింగ, కుల.
6. రాజస్థానీ మహిళలు.
7. ఫుల్ కారీలను.
8. హిందుస్థానీ.
9. అమీర్‌ఖుస్రూ.
10. శిరస్సువంచి వందనం చేయటం.

**V**

**1.** 1. సి 2. డి 3. ఎ 4. బి
**2.** 1. బి 2. సి 3. డి 4. ఎ
**3.** 1. సి 2. ఎ 3. డి 4. బి
**4.** 1. సి 2. డి 3. ఎ 4. బి

**VI.**

1. సి 2. సి 3. సి 4. బి 5. ఎ 6. ఎ
7. సి 8. సి 9. ఎ 10. ఎ 11. బి 12. డి



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యూల్ -3

# భారతీయ భాషలు సాహిత్యం

## I. 5 మార్కుల ప్రశ్నలు

**1. భాష, సాహిత్యం దీనిని నిర్వచించి, వీని ప్రయోజనాన్ని తెల్పండి?**

జ. 1. భాషింపబడేది అనగా మాట్లాడేది భాష. సమాజానికి మేలు కూర్చే రచన సాహిత్యం.
2. భాష భావ ప్రకటనకు మాధ్యమం.
3. సమాజ భావాలను, తత్వాన్ని ప్రతిబింబించే దర్పణం సాహిత్యం.
4. సామాజిక సంస్కృతీ సంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి భాషా వికాసం కవిత్వం ఉపయోగపడతాయి.
5. అభివృద్ధి ప్రక్రియలో భాగంగా మానవుడు భాషను తనకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నాడు.
6. భావ ప్రకటనకు దోహదపడే భాషకు లిపిని తయారుచేశారు.
7. భాషాభివృద్ధి అయిన తర్వాత సంస్కృతీ వారసత్వాలను తరువాత తరాలకు అందించేందుకు సాహిత్యాన్ని ఉపయోగించారు.
8. నాగరికతను అవగాహన చేసుకొనడం, సంస్కృతీ ఔన్నత్యాలను తెలుసుకోవడం, వివిధ ప్రాంతాల లౌకిక ఆచార వ్యవహారాలను అర్థం చేసుకోవడం భాషా, సాహిత్యాల పరమ ప్రయోజనం.

**2. భారతీయ భాషలలో సంస్కృత భాష పాత్రను పేర్కొనండి?**

జ. 1. 'జనని సంస్కృతంబు సకల భాషలకు' – అనేక భారతీయ భాషలకు తల్లి భాష సంస్కృత భాష.
2. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ధర్మ సూత్రాలు వీటన్నింటి రచన సంస్కృత భాషలోనే సాగింది.
3. సంస్కృత భాష అత్యంత పురాతనమైన భాష.
4. సంస్కృత సాహిత్యం వైవిధ్య భరితము, విస్తృతము అయినది.
5. 18వ శతాబ్దంలో భాషల శాస్త్రీయ అధ్యయనానికి సంస్కృతం దోహదం చేసినది.
6. భారతదేశంలో భాషలలో సంస్కృత భాషా ప్రభావం లేని భాషలేదు.
7. మన దేశం నలుమూలల వ్యాపించి, ఆయా ప్రాంతాల భాషల పరిపుష్టికి దోహదపడిన భాష సంస్కృత భాష.

**3. 'వదేం' అనే మాటకుగల అర్థాన్ని తెల్పి, నాలుగు వేదాలను తెల్పండి?**

జ. 1. వేదం అంటే జ్ఞానం అని అర్థం. వేదాలు అపౌరుషేమాలు.
2. హిందూ సంస్కృతిలో వేదాలు శాశ్వతమైనవి.
3. వేదాలు మౌఖికంగా ప్రచారాన్ని పొందేవి.
4. వేదాలు నాలుగు.
5. 1. ఋగ్వేదం. 2. యజుర్వేదం. 3. సామవేదం. 4. అధర్వవేదం.
6. వేదాలను అర్థం చేసుకోవడానికి వేదాంగాలు తెలుసుకోవాలి.
7. ప్రతి వేదంలో బ్రాహ్మణాలు, ఉపనిషత్తులు, అరణ్యకాలు ఉంటాయి.

**4. ఋగ్వేదాన్ని గురించి వివరించండి?**

జ. 1. వేదాలన్నింటిలో ఋగ్వేదం అత్యంత పురాతనమైనది. తొలి రచన.
2. దీనిలో 1028 ఋక్కులుంటాయి.ఇవి వైదిక సంస్కృతంలో వ్రాయబడినవి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

3. ఋక్కులలో ఎక్కువ భాగం ప్రకృతి వర్ణన ఉంటుంది.
4. ఋక్కుల మనోగతాలే ఈ ఋక్కులలో ఉంటాయి.
5. ఋగ్వేదంలో ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, రుద్రుడు, ఆదిత్యుడు, వాయువ్య అదితి, అశ్వనీ కవలలు ముఖ్యమైన దేవతలు.
6. ఉష, ఉషోదయ దేవత, వాక్–వాగ్దేవత, పృథ్వి – భూమాత మొదలైన దేవతలు ఋగ్వేదంలో పేర్కొనబడిరి.
7. ఋగ్వేద సాహిత్యమే ప్రాచీన సాహిత్యం.

**5. 'యజుర్' అంటే ఏమిటి? యజుర్వేదం వివరాలను వ్రాయండి?**

జ.
1. 'యజుర్' అన్న పదానికి బలి ఇవ్వడం, లేదా త్యాగం చేయడం అని అర్థం.
2. సామూహికంగా పూజలు చేయడం అనే అర్థం కూడా చెప్పవచ్చును.
3. అనేక తరహాల బలులకు సంబంధించిన మంత్రాలుంటాయి.
4. యజ్ఞ యాగాదుల నిర్వహణ క్రమం, విధి విధానాలు ఈ వేదంలో ఉన్నాయి.
5. ఈ వేదం కవిత్వ, వచన రూపాలలో కూడా ఉంటాయి.
6. కర్మకాండ, విధి విధానాలకు ఈ వేదంలో విశేష ప్రాముఖ్యత ఉంది.
7. అధిక జనాదరణ పొందిన వేదం ఇది.
8. యజుర్వేదంలో 1. శుక్ల యజుర్వేదం, 2. కృష్ణ యజుర్వేదం అనే 2 ప్రధాన శాఖలున్నాయి.

**6. 'ఉపనిషత్' అర్థమేమిటి? ఉపనిషత్‌లలో ప్రధానమైనవేవి?**

జ.
1. 'ఉప' అంటే సమీపంలో 'నిషద్' కూర్చొను అని అర్థం. అంటే గురువు దగ్గర కూర్చొని శిష్యుడు వేదాధ్యయనం చేయడం అని ఉపనిషత్‌కు అర్థం.
2. ఉపనిషత్తులు వేదాల అంతిమభాగం.
3. వేదాంతాలు అని కూడా అంటారు.
4. తాత్త్విక సమస్యల నిగూఢ అర్థచర్చ ఉపనిషత్తులలో చేయడం జరుగుతుంది.
5. భారతీయ సాహత్య వారసత్వంలో ఉపపనిషత్తులు ముఖ్య భాగం.
6. విశ్వంపుట్టుక, జనన మరణాలు, భౌతిక ఆధ్యాత్మిక, విజ్ఞాన సంబంధ విషయాలుంటాయి.
7. ఉపనిషత్తులలో బృహదారణ్యక, ఛాందోగ్య ఉపనిషత్తులు ప్రధానమైనవి.

**7. రెండు పురాతన ఇతిహాసాలను తెల్పి, వాటి గురించి వివరించండి?**

జ.
1. రామాయణ, మహాభారతాలు అపూర్వ ఇతి హాసాలు.
2. వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణం ఆదికావ్యం.
3. రామాయణం ఆదర్శప్రాయమైన సమాజాన్ని ఆవిష్కరిస్తుంది.
4. మరో ఇతిహాసమైన 'మహాభారతం' వ్యాస మహర్షి రచించాడు.
5. భారతంలో 8000 పద్యాలున్నాయి.
6. 'జయ' విజయగాథల కవితా సంకలనంగా భారతాన్ని అంటారు.
7. 8000 పద్యకృతుల సంఖ్యను 24,000 పెంచడం జరిగింది.
8. మహాభారతాన్ని 'శత సహస్ర సంహితగా కూడా పిలుస్తారు.
9. భారతీయుల పవిత్ర గ్రంథం 'భగవద్గీత' భారతంలో ఒక భాగం.
10. ఈ రెండు ఇతిమాసాలను అనేక భారతీయ భాషలలోకి అనువదించారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**8. పురాణాల లక్షణాలను తెల్పండి?**

జ. 1. వేదాలు, ఇతిహాసాల తరువాత హిందువులు అభిమానించే సాహిత్యం పురాణాలు.
2. పురాణాలు పద్దెనిమిది ఉన్నాయి.
3. పురాణాలలో బ్రహ్మ, భగవత, పద్మ, విష్ణు, వాయు, అగ్ని, మత్స్య, గరుడు పురాణాలు ప్రసిద్ధమైనవి.
4. పురాణాలు మతపరమైన ఆధ్యాత్మికమైన సందేశాల్ని అందిస్తాయి.
5. ఇవి కల్పిత కథలు, ధర్మోపదేశాతో నిండి ఉంటాయి.
6. తొలి పురాణాల సంకలనం గుప్తుల కాలంలో మొదలైంది.
7. పురాణ రచన ఇతిహాస ధోరణిలోనే సాగింది.
8. పురాణాలలో భౌగోళిక, చారిత్రక, విశాహెతరాళసృష్టి, రాజ వంశాల చరిత్ర వంటి విషయాలుంటాయి.
9. ప్రజల మతపరమైన జీవితాలపై పురాణాల ప్రభావం అత్యంత ప్రగాఢమైంది.

**9. 'త్రిపీటకాల'ను గురించి వ్రాయండి?**

జ. 1. ధర్మ శాస్త్రం నిర్దేశించిన సూత్రాలను తెలిపే గ్రంథాలకు ఉదాహరణ 'త్రిపిటకాలు'.
2. 'త్రిపిటకాలు' అంటే మూడు గంపలు అని అర్థం.
3. మూడు పిటకాలు ఎ. వినిమపిటక. 2. సుత్తి పిటక. 3. అభిధమ్మ పిటక.
4. దైనందిన జీవితానికి సంబంధించిన నియమ నిబంధనలు వినయ పిటకలో ఉంటాయి.
5. నైతికత, దానిపై జరిగిన చర్చలు సుత్తపిటక చెబుతుంది.
6. తత్త్వచింతన, ఆధ్యాత్మిక విద్య అభిధమ్మ పిటకలో వివరించబడినవి.

**10. బౌద్ధ గ్రంథాలనెట్లు విభజించవచ్చు?**

జ. 1. బౌద్ధ, జైన మతావలంబకుల రచనలు, చరిత్ర పురుషుల, వివిధ సంఘటనల వివరాలను తెలుపుతాయి.
2. బౌద్ధ గ్రంథాలలో తొలి రచనలు పాలీ భాషలో వచ్చాయి.
3. బౌద్ధ గ్రంథాలను రెండు రకాలుగా విభజింపవచ్చును.
4. ధర్మశాస్త్రం నిర్దేశించిన అంశాలు.
5. ధర్మశాస్త్రం నిర్దేశించని అంశాలు.
6. త్రిపీటకలు ధర్మశాస్త్రం నిర్దేశించిన అంశాలను తెల్పుతాయి.
7. జాతక కథలు ధర్మశాస్త్రం నిర్దేశించని అంశాలను తెలియజేస్తాయి.

**11. జాతికి కథల ప్రాముఖ్యత ఏమిటి?**

జ. 1. బుద్ధుని వివిధ జన్మల గురించి తెలిపేగాథలు జాతక కథలు.
2. బుద్ధుడు గౌతమునిగా జన్మించకముందు 550 జన్మలెత్తాను.
3. బుద్ధుని గత జన్మలలో జంతుజన్మలు కూడా ఉన్నవి.
4. ప్రతి జన్మ వృత్తాంతం ఒక జాతకంగా పేర్కొనబడింది.
5. క్రీ.పూ. 6వ శ॥ నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఈ జాతక కథలలో ఉన్నాయి.
6. బుద్ధుని కాలంలోని రాజకీయ పరిస్థితులను ప్రతిఫలిస్తాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**12. ధర్మశాస్త్రాలలోని విషయమేమిటి?**

జ. 1. ధర్మ సూత్రాలు, స్మృతులు కలిసి ఉన్నది ధర్మశాస్త్రం.
2. క్రీ.పూ. 500, 200 శతాబ్దాలలో సంకలనం చేశారు.
3. సమాజంలోని వివిధ వర్ణాల వారి విధులు, రాజులు, ఉద్యోగుల విధానాలు స్పష్టంగా పేర్కొంటాయి.
4. ఆస్తి అనుభవించడం, అమ్మడం, తరువాత తరాలవారికి సంక్రమింపచేయడం వంటి నిర్దేశాలు ఉంటాయి.
5. వివిధ నేరాలకు సంబంధించి విధించాల్సిన శిక్షలు పేర్కొన్నారు.
6. సమాజంలో స్త్రీ పురుషులు నిర్వహించాల్సిన పాత్ర, వారి మధ్య ఉండవలసిన సంబంధాలు తెలియజేయబడతాయి.

**13. తమిళ సాహిత్య వికాసాన్ని పేర్కొనండి?**

జ. 1. క్రీస్తు శక ప్రారంభం నుండి తమిళం రచనానుకూలభాష.
2. మొదటి నాలుగు శతాబ్దాలలో సంగమ సాహిత్యంగా అభివృద్ధి చెందింది.
3. తమిళ సాన్యసులలో ప్రసిద్ధమైన 'తిరువళ్ళువార్' తమిళ సాహిత్య వికాసానికి చేసిన సేవ అమోఘం.
4. రాజులు, సేనాధిపతులు వీరి ఆదరణలోని కవులు, రచయితలు సాహిత్య సృష్టి చేసేవారు.
5. మత ప్రమేయం లేని తత్త్వం లేకుండా గుణాత్మకమైన సాహిత్యం ఉత్పత్తి అయింది.
6. తమిళ కవితలన్నీ 8 సంకలనాలుగా ఏర్పరిచారు. వాటిని 'ఎట్టుటోకై' అంటారు.
7. తమిళ సాహిత్యలోని 'తోల్ కప్పియమ్' వ్యాకరణ, కవిత్వాలకు సంబంధించిన రచన.
8. 'శిలప్పాధికారం' 'మణిమేఖలై' అన్న ఇతిహాసాలు తమిళభాష ఔన్నత్యానికి నిదర్శనాలు.

**14. 'విజయనగర పాలనా కాలం తెలుగు సాహిత్యానికి స్వర్ణయుగం' - వివరించండి?**

జ. 1. తెలుగు సాహిత్యానికి విజయనగర పాలనా కాలం స్వర్ణయుగం.
2. బుక్కరాయల ఆస్థానంలోని నాచన సోమన ఉత్తర హరివంశ ప్రవచన.
3. శ్రీకృష్ణదేవరాయలు స్వయంగా కవి, అష్టదిగ్గజ పోషకుడు.
4. అష్టదిగ్గజముల పేర్లు, వారి రచనలు.
5. శ్రీకృష్ణ రాయల కళాపోషణ.
6. ప్రబంధం అనే ప్రక్రియ ప్రారంభమగుట.
7. ప్రబంధయుగముగా ప్రసిద్ధమగుట.

**15. కన్నడ సాహిత్య వికాసాన్ని వర్ణించండి?**

1. విజయనగర ప్రభువుల కన్నడ కవుల పోషణ, ఆదరణ.
2. జైన పండితులు కన్నడ సాహిత్య వికాసానానికి కృషిచేయుట.
3. క్రీ.శ. 10వ శతకం తరువాత కన్నడ సాహిత్యం సంపూర్ణంగా అభివృద్ధి చెందింది.
4. రాష్ట్ర కూట ప్రభువు నృపతుంగ అమోఘవర్ష, కవిరాజమంగ్ కన్నడంలోని మొదటి గ్రంథం.
5. 'పంప' కవి కన్నడ సాహిత్యంలో అగ్రగణ్యుడు.
6. కన్నడంలో 'రత్నత్రయం'గా పంప, పొన్న, రన్నలు ప్రసిద్ధులు.
7. క్రీ.శ. 13వ శకము కన్నడ సాహిత్యంలో అనేక గ్రంథాలు వచ్చాయి.
8. విజయనగర రాజుల పోషణతో 14, 16 శకాల మధ్య కన్నడ సాహిత్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా వికసించింది.
9. కన్నడ సాహిత్యంలో తొలి కవయిత్రి 'హొన్నమ్మ'.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**16. మళయాళ భాషా సాహిత్యాలను విశ్లేషించండి?**

జ. 1. కేరళ పరిసర ప్రాంతాల ప్రజలు వ్యవహరించే భాష మళయాళం.

2. క్రీ.శ. 11వ శకంలో మళయాళం ఒక నూతన భాషగా ఉద్భవించింది.

3. క్రీ.శ. 15వ శతాబ్దానికి ఒక స్వతంత్ర భాషగా రూపొంది, గుర్తింపు పొందింది.

4. భాష కౌటిల్య – అర్థ శాస్త్ర వ్యాఖ్య, 'కోక సందేశన్' ప్రసిద్ధ కావ్యాలు.

5. రామ పణిక్కర్, రామానుజన్ ఎజుతాచన్‌లు మళయాళంలో ప్రముఖ కవులు.

6. దక్షిణ భారత భాషల కంటే ఆలస్యంగా అభివృద్ధి చెందినా, మళాయాళ భాష, భావ ప్రకటనకు శక్తివంతమైన మాధ్యమంగా రూపొందింది.

7. పత్రికలు, వార్తా పత్రికలు అనేకం ఈ భాషలో వెలువడుతున్నాయి.

**17. పురాణాలకు, ఇతిహాసాలకుగల తేడాలను తెల్పండి?**

జ. 1. పురాణాలు కల్పిత కథలు.

2. ఇతి హాసాలు జరిగిన కథలు.

3. రామాయణ, మహాభారతాలు ఇతిహాసాలు.

4. పురాణాలు మతపరమైన ఆధ్యాత్మికమైన సందేశాన్నిస్తాయి.

5. ఇతిహాసాలు ఒక ఆదర్శప్రాయమైన సమాజాన్ని ఆవిష్కరిస్తాయి.

6. ఇతిహాసాలు కథనాత్మకంగా, ఉపదేశాత్మకంగా ఉంటాయి.

7. ఇతిహాసాలలో వర్ణన అధికంగా ఉంటుంది.

8. పురాణాలు జనసామాన్యానికి విజ్ఞాన బోధ చేస్తాయి.

9. పురాణాలు ఆత్మజ్ఞానం కల్పించడానికి ఉద్దేశింపబడినవి.

**18. ఉత్తర భారతీయ భాషల మూలమేది. వీని పరిణామ క్రమమేది?**

జ. ...............................................

...............................................

...............................................

**19. రాజస్థానీ, ఖడీబోల్‌లను గురించి తెల్పండి?**

జ. 1. రాజస్థానీ హిందీ యొక్క మరొక రూపాంతరం.

2. రాజస్తానీ, ఖడీబోలీలు హిందీ మరో మాండలికాలు.

3. వివిధ కాలాలలో పండితులు, కవులు చేసిన రచనలు ఆధారంగా ఈ వర్గీకరణ జరిగింది.

4. శూద్రులు, బిహారీలు మాట్లాడే భాష బ్రజ్ భాష.

5. తులసీదాస్, రామ్‌చరిత మానస్‌లో వాడిన భృాష అవధీ.

6. మనం హిందీ అనే మాటనే 'ఖడీబొలీ' అని కూడా అంటారు.

7. 13వ శ॥లో ఖుస్రూ తన రచనల్లో ఖడే తనవనే వాడెను.

8. 19వ శ॥లో ఖడేబోలీ విస్తృత వాడుకలోకి వచ్చింది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**20. ఉర్దూ, పర్షియన్ భాషల పుట్టుక వికాసాలేవిధంగా సాగినవి?**

జ. 1. ఉర్దూభాష ఢిల్లీ దాని పరిసరాల్లో పుట్టింది.

2. టర్కులు ఢిల్లీని స్వాధీనం చేసుకొన్నాక టర్కీ ప్రజల ద్వారా వారి పరస్పర ప్రతిచర్యల ద్వారా ఉర్దూ ఏర్పడింది.

3. తొలిదశలో ఇది మండలికం.

4. క్రమంగా గ్రంథ రచనలో వాడబడింది.

5. ఈ విధంగా దానికి నిర్దిష్టత, ప్రామాణికత వచ్చాయి.

6. పర్షియన్ భాష సంప్రదాయాన్ని, వ్యాకరణాన్నివినియోగించుకొని ఉర్దూభాష వృద్ధిచెందింది.

7. మధ్యయుగంలో పర్షియన్ భాష కోర్టు భాషగా ఉండేది.

8. చారిత్రక విశేషాలు, పాలనా పరమైన మాన్యుల్స్ అంతా ఈ భాషలోనే జరిగేది.

9. పర్షియన్ భాషలోని ఈ అమల్య సంపద మనకు వారసత్వంగా లభించింది.

**21. ఉర్దూ, పర్షియన్ భాషల పుట్టుక వికాసాలేవిధంగా సాగినవి?**

1. ఉర్దూభాషలో వెలువడిన ఉత్తమ కావ్యాలు భాష ఔన్నత్యాన్ని పెంచాయి.

2. ఉర్దూ రచయితల్లో ఖుస్రూ తొలి రచయిత.

3. గాలిబ్, జాకీహాలి, ఇక్‌బాల్, సర్‌షార్ మున్నగువారు ఉర్దూలో ప్రముఖ కవులు.

4. ఇక్‌బాల్ రచించిన 'సారేజహాసే అచ్చా' అనే గీతం జాతీయంగా ప్రసిద్ధిపొందింది.

5. హిందీ సాహిత్యంలో ప్రముఖుడైన ప్రేమ్‌చంద్ కూడా ఉర్దూలోనే రచనా వ్యాసంగం ప్రారంభించాడు.

**22. పర్షియన్ భాష మధ్యయుగంలో ఏవిధంగా వృద్ధి పొందింది?**

జ. 1. మధ్యయుగంలో పర్షియన్ భాష కోర్టు భాషగా ఉండేది.

2. చారిత్రక విశేషాలు, పాలనా పరమైన మాన్యూల్స్, సంబంధిత సాహిత్యం అంతా ఈ భాషలోనే జరిగేది.

3. బాబర్ తన ఆత్మకథ టర్కీ భాషలో వ్రాయగా మనుమడైన అక్బర్ పర్షియన్ భాషలోకి అనువదించాడు.

4. జహంగీర్ ఆత్మకథ పర్షియన్ భాషలోనే ఉంది.

5. నూర్జహాన్ పర్షియన్ భాషలో నిష్ణాతురాలు, కవయిత్రి.

6. మొఘల్ పరిపాలనా కాలంలో సాహిత్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా వృద్ధి చెందింది.

7. రచనలు పుంఖాను పుంఖాలుగా వెలువడ్డాయి.

8. 20వ శ။లో ఇక్బాల్ పర్షియన్ భాషలో ఉత్తమ కవిత్వాన్ని అందించాడు.

**23. ఉత్తర హిందుస్థాన్ కవిత్వంపై భక్తి ఉద్యమ ప్రభావం ఎలాపనిచేసింది?**

జ. 1. 12, 13 శతాబ్దాలలో దక్షిణ భారతంలో భక్తి ఉద్యమం ప్రారంభమైంది.

2. భక్తి ఉద్యమం ఉత్తర హిందుస్థాన్ కవిత్వంపై ప్రభావం చూపింది.

3. ఆనాటి సాహిత్యం ఆరాధనా సాహిత్యంగా రూపాంతరం చెందింది.

4. కొత్త కొత్త భావాలు పదబంధాలు నూతన పదకల్పన ఆరంభమైనాయి.

5. ఈ మార్పులలో హిందీ భాష సంస్కృత భాషవైపు మొగ్గు చూపింది.

**24. 'తులసీదాస్' రచనల విశిష్టతను తెల్పండి?**

జ. 1. తులసీదాస్ ప్రముఖ హిందీ కవి.

2. వీరి రచనల్లో ప్రాంతాలలోని పలుకుబడి, భాషా ప్రయోగాలు కల్పిస్తాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

3. తులసీదాస్ 'రామ్ చరిత మానస్' వాల్మీకి రామాయణాల ఆధారంగానే సాగింది.
4. తులసీదాస్ మూలాన్ని అనుసరిస్తూనే, రచనలో మూలంలోలేని జానపద గాథలను చొప్పించాడు.
5. మూల రామాయణంలో 'సీతా వనవాస ఘట్టం' ఉండగా తులసీదాస్ తన రామాయణంలో తీసివేశాడు.
6. తులసీ రామాయణంలోరామునికి దైవత్వం ఆపాదించబడింది.
7. మూలంలోలేని కొన్ని సన్నివేశాలు తన రచనలో తులసీదాస్ కల్పించి అద్భుతంగా రచించాడు.

**25. కబీర్ సాహిత్యంలోని భక్తితత్వాన్ని వివరించండి?**

జ. 1. కబీర్ భక్త కవిగా ప్రసిద్ధుడు.
2. కబీర్‌కు వ్యవస్థీకృత మతం పట్ల విశ్వాసం లేదు.
3. నిరాకారుడైన భగవంతుడినే ఆరాధిస్తాడు.
4. భగవంతుని నామోచ్చారణే అతని పరమావధిగా భావించాడు.
5. కబీర్ వివిధ ప్రాంతాలలో సంచరించిన కారణంగా అతని రచనలలో పర్షియన్, ఉర్దూ పదాలుంటాయి.
6. దక్షిణ భారతంలోని భక్తి ఉద్యమం ఉత్తర భారతానికి విస్తరించింది.

**26. హిందీ వచన సాహిత్యానికి జవసత్వాలు ఎపుడు, ఏవిధంగా లభించాయి?**

జ. 1. హిందీ వచనానికి 19వ శ॥ ప్రారంభంలో జవ సత్వాలు వచ్చాయి.
2. హిందీ వచనం ప్రజాభిమానానికి పాత్రమైంది.
3. హిందీ నాటకాలు సంస్కృతం, ఇతర భాషలలోకి అనువాదాలయ్యాయి.
4. ఈ అనుగుణాలు హిందీ సాహిత్యంలో కొత్త ఒరవడి నెలకొల్పాయి.
5. భారతేందు హరిశ్చంద్ర, మహవీర్ ప్రసాద్ ద్వివేది మొదలగు రచయితలు ఈ వచన సాహిత్యానికి మెరుగులు దిద్దారు.

**27. స్వామి దయానంద్ హిందీ సాహిత్యానికి చేసిన సేవ ఎటువంటిది?**

జ. 1. స్వామి దయానంద్ హిందీసాహిత్యంలో చేసిన సేవ ఎనలేనిది.
2. జన్మతః గుజరాతీయైన హిందీ జాతీయ భాషగా వెలుగొందాలని ఆకాంక్షించాడు.
3. హిందీ భాష గురించి ప్రచారం చేసిన గొప్ప రచయిత.
4. మతపరమైన, సామాజిక సంస్కరణలకు ఊతం ఇచ్చాడు.
5. అనేక పత్రికలలో రచనలు ప్రచురించాడు.
6. 'సత్యార్థప్రకాశ్' స్వామిదయానంద్ ప్రసిద్ధ రచన.
7. భారతీయ సమాజ ప్రక్షాళనే లక్ష్యంగా రచన సాగించిన వ్యక్తి స్వామి దయానంద్.

**28. హిందీ సాహిత్యంలోని తొలి మహిళా రచయితను, ఆమె రచనలను తెల్పండి?**

జ. 1. హిందీ సాహిత్యంలోని తొలి మహిళా రచయిత్రి మహాదేవివర్మ.
2. ఈమె గొప్ప విదుషీమణి.
3. మహిళల సమస్యలే ప్రముఖంగా ప్రస్తావిస్తూ రచనలు చేసింది.
4. భారతీయ సమాజంలో మహిళల స్థితిగతులను తన రచనల్లో విశ్లేషించింది.
5. మహిళల అభివృద్ధికి, వారి సమస్యల నివారణకు మహదేవి వర్మ పెద్ద పీట వేసింది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**29. బాప్టిస్ట్‌మిషన్ ప్రెస్ గురించి రాయండి?**

జ. 1. బాప్టిస్ట్ మిషన్ ప్రెస్ 1800 సం॥లో కలకత్తా సమీపంలోని శ్రీరాంపూర్‌లో ఏర్పడింది.
2. ఈస్టిండియా కంపెనీ చట్ట, కస్టమ్స్, మతం, భాషలతో భారతీయ సాహిత్యాలకు సంబంధించి శిక్షణ ఇస్తారు.
3. భాష, సాహిత్యం, ఆచార వ్యవహారాలు అవగాహన కావాలి అనే లక్ష్యంతో ప్రారంభించారు.
4. సమర్థులైన ఉద్యోగులు, పాలకులు తయారుకాగలరనే ఈప్రెస్ స్థాపన.
5. ఈ కృషిలో భాగంగానే విలియమ్ బెంగాలీ భాషకు సంబంధించి వ్యాకరణాన్ని, నిఘంటువును తయారుచేసి, ప్రచురించాడు.
6. క్రైస్తవ మత ప్రచారమే ప్రధానోద్దేశమైనా, క్రైస్తవేతర సాహిత్య ప్రచురణ కూడా చేపట్టి ప్రశంసలందుకొంది.
7. అనేక కరపత్రాలు, చిన్న, పెద్ద గ్రంథాలు వెలుగుచూశాయి.
8. ఈ విధంగా విద్యా వ్యాప్తి కావడంలో కూడా ప్రెస్ స్థాపన కృతార్థమైంది.

**30. విలియమ్ బెంగాలీ భాషకు చేసిన సేవను పేర్కొనండి?**

1. విలియమ్ బెంగాలీ భాషకు సేవనందించిన పాశ్చాత్యుడు.
2. విలియమ్ ప్రారంభించిన కృషి ఒక ముఖ్యమైన మైలురాయిగా బెంగాలీ భాషాభివృద్ధిలో కన్పిస్తుంది.
3. ఇతడు బెంగాలీ భాషకు సంబంధించి వ్యాకరణాన్ని రాశాడు.
4. ఇంగ్లీషు, బెంగాలీ నిఘంటువుకు సిద్ధం చేసి ప్రచురించాడు.
5. బెంగాలీ సంభాషణలు, కథలు రచించి ప్రచురించాడు.
6. దోషరహితమైన వాక్య నిర్మాణం, సన్నివేశాను కూలమైన పదాల గుర్తింపులలో ఈ వ్యాకరణ, నిఘంటువులెంతగానో తరువాత కవులకు ఉపయోగపడ్డాయి.

**31. బెంగాలీ సాహిత్యంపై రవీంద్రనాథ్ ఠాగూర్ ముద్ర ఏవిధంగా ఉంది?**

జ. 1. ఈశ్వర చంద్ర విద్యాసాగర్, అక్షయ కుమార్ దత్తా, బంకించంద్ర, ఛటర్జీ మొదలగు పండితులు బెంగాలీ సాహిత్యానికి చేసిన సేవ అమోఘం.
2. వీరందరూ కొన్ని ప్రక్రియలను మాత్రమే ఎన్నుకొని రచనలు సాగించారు.
3. అయితే మొత్తం దేశాన్ని ప్రభావితం చేసిన రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్.
4. విశ్వకవిగా ప్రసిద్ధుడైన రవీంద్రుడు చేపట్టని సాహిత్య ప్రక్రియలేదు.
5. నవలలు, నాటకాలు, కథానికలు, విమర్శ, సంగీతం, వ్యాసాలు వంటి అన్ని ప్రక్రియలలో రవీంద్రుని రచనలు ఉన్నాయి.
6. ప్రపంచంలో అత్యున్నతమైన 'నోబెల్' పురస్కారాన్ని పొందిన మొట్టమొదటి కవిగా రబీంద్రులు ఎందరికో స్ఫూర్తిదాతలు.
7. వీరి అద్భుత రచన 'గీతాంజలి'.
8. జాతీయగీత రచయితగా కూడా రబీంద్రనాథ్ ఠాగూర్ భారతీయులందరికీ ఆదర్శప్రాయుడు.

**32. పాశ్చాత్య భావ ప్రభావం బెంగాలీ, ఇతర భాషా సాహిత్యాలపై ఎలా పనిచేసింది?**

జ. 1. పాశాత్య భావ ప్రభావం బెంగాలీ సాహిత్యంపై గణనీయంగా వుంది.
2. క్రీ.శ. 1800 నాటికి వెలువడిన సాహిత్యం ఆయా ప్రాంతాలకు రాజ ప్రాసాదాలకు పరిమితమైనది.
3. అయితే పాశ్చాత్య ప్రభావంతో భారతీయ రచయితలు సామాన్య ప్రజల జీవితాలతో సాన్నిహిత్యాన్ని ఏర్పరచుకొన్నారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

4. ప్రాపంచిక విషయాలనే ఇతివృత్తంగా తీసుకొని రచనలు చేయడం ప్రారంభించారు.
5. మతపరమైన సాహిత్యం కూడా ఈ ప్రభావంతోనే కొద్దిగా వెలువరించారు.

**33. 19, 20 శతాబ్దాల్లో సాహిత్యంపై జాతీయవాదం ఎలా ప్రతిబింబించింది?**

జ. 1. 19వ శకం చివరలోను, 20 వ శకం ప్రారంభంలోను రచయితలందరు జాతీయవాదం ఇతి వృత్తంగా స్వీకరించారు.
2. జాతీయ వాదంతోపాటు రెండుప్రముఖ ధోరణులు కన్పిస్తాయి.
3. గత చరిత్ర, సంస్కృతుల పట్ల ప్రేమాభిమానాలు ఒక ఉద్దేశం.
4. బ్రిటిష్ పాలకుల దోపిడీ విధానం రచనల్లో ముఖ్యాంశం అయింది.
5. పరదేశీయులను మాతృభూమి నుండి పారదోలాలనే భావంతో సాహిత్య కృషి జరిగింది.
6. తమిళనాడులో సుబ్రహ్మణ్య భారతి, బెంగాల్‌లో క్వాజీ నజురుల్ ఇస్లాం రచనలు ఈ విధమైన లక్ష్యంతో సాగినవి.
7. భారతీయులలో జాతీయ భావాన్ని ప్రేరేపించిన ఖ్యాతి ఈ ఇద్దరు కవులకు దక్కుతుంది.
8. ఏ కవులైనా, రచయితలైనా సమాజాన్ని విడిచి రచనలు చేయరని ఆకాలంలో రచనలు తెలియజేశాయి.
9. జాతీయవాదం ప్రేరేపించే రచనలు 19, 20 శతాబ్దాలలో దాదాపు అన్ని భాషలలో వచ్చాయి.

**34. పంజాబీ సాహిత్య ప్రత్యేకత ఏమి?**

జ. 1. పంజాబీకి తనకంటూ ఒక ప్రత్యేక చరిత్ర ఉంది.
2. పంజాబీ గురుముఖి - పర్షియన్ లిపుల్లో కన్పిస్తుంది.
3. పంజాబీ భాషలో సాహిత్యానికేం కొదవలేదు.
4. పంజాబీ కవులలో గురునానక్ ప్రముఖుడు.
5. ప్రేమ కథలైన హీర్-రంజహ్‌లు, శశి-పున్ను, సోహ్ని - మహివాల్‌లు పంజాబీ రచనలకు ఇతివృత్తాలు.
6. పూర్న భగత్ కథ కూడా కొందరు రచయితలకు కథా వస్తువు.
7. పంజాబీలో మధురమైన గీత రచన సాగింది.
8. జానపద సాహిత్యంలో పంజాబీ గీతాలు ప్రముఖ స్థానం పొందాయి.
9. 20వ దశకంలో పంజాబీ భాషలో ఇతిహాస రచన జరిగింది.
10. పై విధంగా పరిశీలిస్తే పంజాబీ సాహిత్యం పరిపుష్టమైన సాహిత్యంగా విలసిల్లుతోంది.

**35. గుజరాతీ భక్తి సాహిత్యాన్ని వివరించండి?**

జ. 1. 14, 15 శతాబ్దాలలో గుజరాతీ సాహిత్యం భక్తి గీతాల రూపంలోనే ఉండేది.
2. నేటికీ పాత సాంప్రదాయంలోనే గుజరాతీ సాహిత్యం ఉంది.
3. గుజరాతీలు తమ భక్తి గీతాలను జానపద నృత్యాలతో జోడించి ఆలపిస్తారు.
4. మతపరమైన ఉత్సవాల్లో భక్తిగీతాలు, నృత్యాలు ప్రజల ఆదరణ పొందుతాయి.
5. గుజరాత్ ప్రాంతంలో భక్తిపాటలు జనరంజకంగా ఉంటాయి.
6. శ్రీకృష్ణలీలలను వివరిస్తూ నార్సీమెహతా రాసిన భక్తిగీతాలు గుజరాతీ సాహిత్యంలో ప్రముఖ స్థానం పొందాయి.

**36. మరాఠీ భాష ఎలా రూపొందింది? ఈ భాషకు సేవ చేసిన కొందరు ప్రముఖులను పేర్కొనండి?**

జ. 1. పీఠభూమియైన మహారాష్ట్రలో అనేక మాండలికాలు మాట్లాడే ప్రజలు అధికంగా ఉన్నారు.
2. ఈ మాండలికాల నుండి రూపుదిద్దుకొన్నదే మరాఠీ భాష.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

3. సంత్ జ్ఞానేశ్వర్ మరాఠీలో కవిత్వం, వచనం వంటి వాటిని ప్రారంభించారు.
4. భగవద్గీతపై సుదీర్ఘ వ్యాఖ్యానం రాశాడు.
5. కీర్తన సాంప్రదాయం మరాఠా భాషలో సంత్‌జ్ఞానేశ్వర్ ప్రవేశపెట్టారు.
6. నామ్‌దేవ్, గోరీ, జనాబాయ్ మొదలగు వారందరూ మరాఠీ భాషకు జనరంజకంగా తయారుచేశారు.
7. మరాఠీ సాహిత్యంలో 'ఏక్‌నాథ్' సుప్రసిద్ధ కవి.
8. రామాయణం, భాగవతాలపై వీరు రాసిన సుదీర్ఘమైన వ్యాఖ్య ప్రశస్తినొందింది.
9. వీరి గీతాలు, పాటలు మహారాష్ట్ర అంతటా వినిపిస్తాయి.
10. 19వ శ॥లో జాతీయోద్యమ ప్రభావంతో మరాఠీ భాషలో వచనం ప్రముఖమై, విస్తృతంగా రచనలు జరిగాయి.
11. భక్త కవి తుకారాం, బాలగంగాధర్ తిలక్,కేశవ్‌సుల్, హరినారాయణ తిప్పే, అగార్‌కర్, సాల్‌గోవ్‌కర్, రానడే మొదలగు వారందరూ మరాఠీ సాహిత్యంలో పేరెన్నిక గన్న కవులు.

### 37. కాశ్మీరీ సాహిత్య వికాసంలో భక్తి ఉద్యమం పాత్ర ఎట్టిది?

జ.
1. కాశ్మీర్ ప్రాంత వాసుల భాష కాశ్మీరీ.
2. కల్హణుని 'రాజతరంగిణి'తో కాశ్మీరీ సాహిత్యం సుప్రసిద్ధం.
**9. ఆర్య సమాజంలోని పురోగమి లక్షణాలను వివరిస్తూ అవి ఏ విషయాలలో పురోగతి వ్యతిరేక లక్షణాలు కల్గి ఉన్నదో చర్చించండి.**

జ. **పురోగామి లక్షణాలు :**
1. చాంధస ఆచారాల వ్యతిరేకత.
2. స్త్రీ పురుష సమానత్వంకై ఉద్యమం.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

3. కుల వ్యవస్థ నిర్మూలన.
4. స్త్రీ విద్య ప్రోత్సాహం.
5. అస్పృశ్యతా నివారణ.
6. విగ్రహారాధన పట్ల వ్యతిరేకత.

**పురోగతి వ్యతిరేక లక్షణాలు :**

1. హిందువుల మత మార్పాడుల వ్యతిరేకించుట.
2. మతాల మధ్య ఉద్రిక్తతలకు కారణమగుల.
3. సమాజ భావాలు లౌకికవాదానికి అనుకూలంగా లేకపోవటం.

**10. ఆర్య సమాజం చేసిన సమాజ కృషి నేటి ఏయే విషయాల అభివృద్ధికి దోహదకారి అయ్యిందో చర్చించండి.**

1. మూఢ నమ్మకాలు తొలగిపోవడం / తగ్గిపోవడం.
2. స్త్రీ పురుష సమానత్వం.
3. స్త్రీ విద్య.
4. కులవ్యవస్థ.
5. అస్పృశ్యత ల తగ్గదల.
6. కులాంతర వివాహాలకు దారి.

**11. స్వామి వివేకానంద గొప్పతనం గురించి రాయండి?**

జ.
1. పరమహంస శిష్యులలో అత్యంత ప్రాముఖ్యుడు.
2. ఇంగ్లీషు చదివిన గ్రాడ్యుయేట్.
3. గురువు, పరమహంస సందేశాన్ని ఐరోపా, అమెరికాలలో విన్పించడానికే జీవితం అంకితం చేశాడు.
4. భారతీయుడైనందుకు గర్వపడేవాడు.
5. కుల వ్యవస్థను ఖండించాడు.
6. శతాబ్దాల నాటి అంధ విశ్వాసాలను గర్హించాడు.
7. సమనత్వాన్ని ఆకాంక్షించాడు.
8. సర్వమత సమానత్వం కోరినాడు.
9. దీన జనోద్ధారణే పరమావధి అన్నాడు.
10. వేదాంత తత్వాన్ని ప్రభోదించాడు.

**12. రామక్రిష్ణ మిషన్ చేస్తున్న సేవలను, వివేకానందుని ఆలోచనలు సాకారంగా సమర్థిస్తూ వివరించండి?**

జ. వివేకానంద ఆలోచనలు.

1. దీన జనోద్ధారణ.
2. సమానత్వం.
3. స్త్రీ విద్య.
4. సర్వమత సమానత్వం.



Hamaara Gareeb Private Institute Telegram Group

**రామకృష్ణ మిషన్ వివేకానంద ఆలోచనలకు అనుగుణంగా చేసే కార్యక్రమాలు:**

1. జాతీయ విపత్తు సమయాల్లో బాధితులను ఆదుకోవడం.
2. బాధితులకు సహాయం చేయడం.
3. సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం.
4. పాఠశాలలు.
5. వైద్యశాలలు.
6. అనాథ శరణాలయాలు నెలకొల్పడం.

**13. భారతదేశంలో అనిబీసెంట్ సేవలను వివరించండి?**

జ
1. థియోసాఫికల్ సొసైటీ సేవలు అనిబీసెంట్ ప్రభావంతో విస్తరించాయి.
2. జాతీయోద్యమంలో పాల్గొన్నారు.
3. అంతరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు.
4. మహిళాభ్యుదయానికి కృషి చేశారు.
5. దివ్యజ్ఞాన సమాజం ద్వారా సేవలు చేశారు.
6. భారతీయ సమాజానికే జీవితం అంకితం చేశారు.
7. మత సంస్కరణ పునరుద్ధరణకై కృషి చేశారు.

**14. అనిబీసెంట్ ఏ లక్ష్య సాధనకు తన జీవితాన్ని అంకితం చేసింది? ఆమె ఒక విజయాన్ని పేర్కొనండి?**

జ.
1. భారతతీయ సమాజానికే అనిబీసెంట్ జీవితం అంకితం చేసింది.
2. దివ్యజ్ఞాన సమాజం ద్వారా సేవలు చేశారు.
3. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడటం.
4. మహిళాభ్యుదయానికి కృషి చేశారు.
5. ప్రాచీన మత పునరుద్ధరణకై కృషి చేశారు.
6. ఆమె సాధించిన విజయాల్లో ఒకటి 'సెంట్రల్ హిందూ స్కూల్'ను స్థాపించడం.

**15. సయ్యద్ అహ్మద్ ఆలోచనలను నేటి ముస్లింల జీవన విధానానికి అనువయిస్తూ వివరించండి.**

జ.
1. మతానికి ఆధునిక శాస్త్రీయ ప్రగతికి సామరస్యం కుదర్చటం.
2. మత మౌఢ్యాన్ని సంకుచిత మతస్తత్వాన్ని, ప్రత్యేకతను నిరసించడం.
3. ముస్లిం ప్రజల విశాల దృక్పధం.
4. సహనశీలురుగా మెలగడం.
5. ఆధునిక విద్యా విధానాన్ని ముస్లింలు అభ్యసించడం.
6. పరమత సహనం.
7. ముస్లింలు జీవితాలు మెరుగు పరచుకోవడం.

**16. సయ్యద్-అహ్మద్ ముస్లింలోకానికి చేసిన సేవలను / సంస్కరణలు వివరించండి?**

1. ముస్లిం మతానికి, ఆధునిక శాస్త్రీయ ప్రగతికి మధ్య సామరస్యం కుదర్చడం.
2. మత మౌఢ్యాన్ని.
3. సంకుచిత.
4. ప్రత్యేకతను విడనాడాలని కృషి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

5. విశాల దృక్పథం.
6. సహన శీలురుగా మెలగాలని కోరటం .
7. పరమత సహనం.
8. ఆధునిక విద్య అభ్యసనం.
9. జీవితాలను బాగు చేసుకోవాలని ముస్లింలను కోరటం.
10. అనేక పాఠశాలలు ప్రారంభించడం.
11. ఆంగ్లో ఓరియంటల్ కళాశాల స్థాపన.
12. పాశ్చాత్య గ్రంథాలను ఉర్దూలోకి అనువదించడం.
13. మహిళా (ముస్లిం) విద్యకై కృషి.
14. పరదాపద్ధతి తొలగింపుకై కృషి.
15. బహు భార్యత్వాన్ని వ్యతిరేకించడం.

**17. భారతదేశంలో థియసాఫికల్ సొసైటీ కార్యకలాపాలు ఏవి? ఈ సమాజ స్థాపన వల్ల భారతీయులపై ఎలాంటి ప్రభావం పడింది?**

జ. 1. భారతదేశంలోని ప్రాచీన మతాలు, తత్వశాస్త్రంల అధ్యయనాల ప్రోత్సహించడం.
2. మానవునిలో దాగి వున్న దివ్యశక్తిని వెలికితీయడం.
3. సార్వజనీనమైన భ్రాతృత్వాన్ని కల్గించడం .

**భారతీయులపై ప్రభావం:**

1. సొసైటీ శాఖలు దేశంలోని పలు ప్రాంతాల్లో సేవలు చేయడం.
2. థియాసఫిస్ట్ పత్రిక సర్క్యులేషన్ పెరగడం.
3. సామాజిక మత సంస్కరణలకు చేయూత.
4. దక్షిణ భారతదేశంలో సేవలు చేయడం.

**18. "వెనుకబాటు తనానికి, క్షీణతకు బయటి ప్రపంచంలో ఎలాంటి సంబంధాలు లేకపోవడమే కారణం" అన్నది ఎవరు? మీరు ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తారా? సకారంణంగా వివరించండి.**

జ. 1. స్వామి వివేకానంద / నరేంద్రుడు.

ఏకీభవిస్తాను

**కారణాలు:**

1. ఇతర దేశాల శాస్త్ర సాంకేతిక అభివృద్ధిని అందుకోలేక పోవడం.
2. మూఢ నమ్మకాలు,విశ్వాసాలు పోగొట్టుకోలేకపోవడం.
3. స్త్రీ-పురుష సమానత్వం సాధించలేకపోవడం.
4. కర్మకాండలు.
5. విగ్రహారాధన.
6. చాంధస భావాలలో కూరుకుపోవడం.
7. ఆంగ్లవిద్య అందుకోలేక పోవడం.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**19. నేటి ముస్లిం సమాజిక స్థితిగతులకు సయ్యద్ అహ్మద్ ఖాన్ సంస్కరణలు పునాదులు వేసాయి? సమర్థిస్తూ చర్చించండి.**

అహ్మద్ ఖాన్ సంస్కరణలు :

1. మత మౌఢ్యం
2. సంకుచితత్వం
3. ప్రత్యేకతలను విరసించడం
4. ముస్లిం ప్రజలు విశాల దృక్పథం అలవర్చుకోవాలి.
5. సహన శీలురుగా మెలగాలని కోరడం.
6. పరదా పద్ధతి నిర్మూలనకై కృషి చేయడం.
7. పాశ్చాత్య శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకోవాలని.
8. చదువుకొని జీవితాలు బాగు చేసుకోవాలని సూచించడం.
9. పరమత సహనం కోరటం.
10. ముస్లిం సమాజంలో చైతన్యం.
11. అందరు ముస్లింలకు ఒకేభావ భాషా సంపద కూర్చడం.
12. ఉర్దూ భాష ఉర్దూ గ్రంధాల ముద్రణలు.
13. బహు భార్యత్వం తగ్గేందుకు కృషి సల్పడం.

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. 19వ శతాబ్ధంలోని సంస్కర్తలు, సాంప్రదాయక మతాలలో వ్యతిరేకించిన అంశాలేమిటి?**

జ 1. సంప్రదాయక మతాలలో మార్పుల అవసరాన్ని గురించి ప్రస్తావించడం.
2. మత పరమైన చాంధస భావలను.
3. ఆచార వ్యవహారాలను, కర్మకాండలను వ్యతిరేకించడం.

**2. 19వ శతాబ్ధంలోని సంస్కర్తలు నూతన ఉద్యమాలకు పిలుపు నివ్వడానికి గల కారణాలేమిటి?**

జ. 1. సంప్రదాయాన్ని నిరసించడం.
2. నూతన భావాలను, శాస్త్రీయ దృష్టిని అలవర్చుకోవడం.
3. భారత దేశాన్ని మారుతున్న ప్రపంచానికి సన్నిహితం చేసి, ఆధునిక భావాలను ఆకళింపు చేసుకొని, ప్రగతి పథంలో పయనింప చేయాలన్న ఉద్దేశ్యాలు.

**3. బ్రహ్మ సమాజపు ఉద్దేశ్యాలు ఏమిటి?**

1. మానవ గౌరవ ప్రతిష్టల ప్రాధాన్యాన్ని వివరించడం
2. విగ్రహారాధనను గర్హించటం
3. ఏకేశ్వరారాధనను విశ్వసించటం

**4. రాజా రామమోహన్‌రాయ్ ప్రవేశపెట్టిన అనేక మార్పులలో ఏవైనా మూడింటిని తెలపండి?**

1. సతీ సహగమనం రూపుమాపటం.
2. కుల వ్యవస్థను వ్యతిరేకించటం.
3. ఏకేశ్వరోపాసన విశ్వసించడం.



Hamaara Gareeb Private Institute Telegram Group

4. బహుదేవతారాధన, విగ్రహారాధన వ్యతిరేకించడం.
5. అన్ని మతాలకు దైవం ఒక్కడే.
6. నైవేధ్యాలు సమర్పించడం బలులు ఇవ్వడం నిరసించారు.

**5. ప్రార్థనా సమాజం ఏ ఆశయాలతో పనిచేసిందో తెలపండి?**

1. హేతుబద్ధమైన ఆరాధనా పద్ధతి.
2. సామాజిక సంస్కరణలు చేపట్టడం.
3. వివిధ కులాల సహపంక్తి భోజనాలుచేయడం.
4. కులాంతర.
5. వితంతు వివాహాలు ప్రోత్సహించడం.
6. స్త్రీ పరిస్థితులు మెరుగు పరచటం.
7. దళితులు ఉద్దరణ.

**6. ఆర్య సమాజం నమ్మిన సిద్ధాంతాలను తెలుపండి?**

1. బ్రాహ్మణుల ఆధిపత్యం నిరసించుట.
2. వివిధ కర్మకాండలు వ్యతిరేకించుట.
3. విగ్రహారాధన పట్ల అభ్యంతరం.
4. స్త్రీ, పురుష సమానత్వంకై ఉద్యమించుటం.
5. స్త్రీ విద్య కై కృషి.
6. కుల వ్యవస్థ నిరాకరించడం.
7. అస్పృశ్యతకు విరుద్ధంగా పోరాడడం.
8. కులాంతర వివాహాలు ప్రోత్సహించటం.

**7. భారతీయుల పట్ల వివేకానంద దృక్పథం ఏమిటి?**

1. భారతీయులు బాగా వెనుకబడినవారు.
2. భారతీయులు దోపిడీకి గురి అవుతున్నారు.
3. ఈ దుస్థితికి వారే కారణము.
4. సమాజంలో నెలకొన్న స్థబ్దత ఈ దుస్థితికి కారణం.
5. ప్రపంచ దేశాలతో సంబంధం నెల కొల్పుకోవడం ద్వారా భారతీయుల దుస్థితి మెరుగుపరచుకోవచ్చు.

**8. వివేకానంద సమాజిక తత్వం యొక్క ముఖ్య లక్షణం వివరించండి?**

1. సర్వమత సమానత్వం.
2. దీన జనోద్ధరణ.
3. దరిద్ర నారాయణులకు సేవ చేయడం.
4. భారతీయ ఆధ్యాత్మిక వారసత్వం దృష్ట్యా భారతీయుడైనందుకు గర్వపడటం.
5. ఇతర జాతులతో సంబంధం లేకుండా ఏ జాతీ మనలేదని విశ్వసించడం.

**9. వివేకానంద ఏయే విషయాలను వ్యతిరేకించినాడు?**

1. కుల వ్యవస్థను.
2. కఠినమైన కర్మకాండను.
3. అంధ విశ్వాసాలను.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**10. రామకృష్ణ మిషన్ చేస్తున్న సేవలేమిటి?**

1. జాతీయ విపత్తు సమయంలో బాధితులను ఆదుకోవడం.
2. సహాయం చేయటం.
3. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం.
4. దేశంలో కరువు, కాటకాలు, వరదలు, సాంకేతిక రుగ్మతల సమయాల్లో ఆదుకోవడం.

**11. దివ్యజ్ఞాన సమాజ ఉద్దేశ్యాలు తెలుపండి?**

1. ప్రాచీన మతాలను పునరుద్ధరించడం.
2. ప్రాచీన మతాలను బలోపేతం చేయడం.
3. నూతన ఆత్మగౌరవం పెంపొందించటం.
4. గత వైభవం పట్ల గర్వం కల్గచేయటం.
5. భవిష్యత్ పట్ల విశ్వాసం పెరగడం.
6. దేశాభిమానం పెంపొందింపచేయడం.
7. జాతి పునర్నిర్మాణాన్ని ప్రారంభింపచేయటం.

**12. థియోసాఫికల్ సొసైటీ 3 ప్రధాన లక్ష్యాలు ఏమిటి?**

జ. 1. ప్రాచీన మతాలు, తత్వశాస్త్రాల అధ్యయనాలను ప్రోత్సహించటం
2. మానవునిలో నిక్షిప్తంగా ఉన్న దివ్యశక్తిని వెలికిదీయడం
3. సార్వజనీనమైన భాతృత్వాన్ని మానవుల్లో కల్పించడం

**13. థియోసాఫికల్ సొసైటీ భారతదేశానికి ఎప్పుడు పరిచయం జరిగింది? దీని ప్రధాన కార్యాలయం ఎక్కడుంది? స్థాపకులు ఎవరు?**

జ. 1. 1879లో భారతదేశానికి పరిచయం చేయడం జరిగింది.
2. (మద్రాసు సమీపంలోని) అడయార్‌లో.
3. హెచ్.పి. బ్లవెట్స్కీ, హెచ్.యస్. ఓల్‌కాట్.

**14. మహ్మదన్ లిటరల్ సొసైటీ ఏ విషయాలను ప్రోత్సహించింది?**

జ. 1. మత, సామాజిక, రాజకీయ అంశాలను పరిశీలించడానికి, చర్చించడం.
2. ఉన్నతవర్గ ముస్లిమ్‌లను పాశ్చాత్య విద్య పట్ల ఆసక్తిని ప్రోత్సహించడం.
3. ఆధునిక భావాల నేపథ్యంలో ముస్లిం సమాజాభివృద్ధికై కృషి చేయడం.

**15. షావలియుల్లా ప్రారంభించిన ఉద్యమ ఉద్దేశ్యాలు తెలుపండి?**

జ. 1. సంప్రదాయ వ్యతిరేక మత ఆచారాలను వ్యతిరేకించడం.
2. షియా శాఖను పునరుద్ధరించడం.
3. ఏకేశ్వరాధనను సమర్థించడం.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**16. సయ్యద్ అహ్మద్‌కు ముస్లింల పట్ల గల ఆలోచనలను రాయండి**

జ. 1. బ్రిటిష్ పాలనకు అనుకూలంగా లేకపోతే ముస్లిములు అనేక అవకాశాలను కోల్పోవడం.

2. సామాజిక అంతస్థు, సౌభాగ్యాలను సాధించలేక పోవడం జరుగుతుందని,

3. ముస్లిం ప్రజల విశాల దృక్పథం, సహనశీలురుగా మెలగాలనీ,

4. సామాజిక, మతపర జీవితం ఆధునిక పాశ్చాత్య శాస్త్రీయ జ్ఞానం వల్లనే మెరుగువుననీ,

5. ముస్లింలు ఆధునిక విద్య అభ్యసించి తమ జీవితాలు మెరుగుపరచుకోవాలని.

**17. ముస్లిమ్‌ల పునరుద్ధరణకు అలిఘడ్ ఉద్యమమే కీలకమైంది 3 కారణాలతో సమర్ధించండి**

జ. 1. నేడు వివిధ ప్రాంతంలోని ముస్లింలకు ఈ కళాశాల కేంద్రంగా పనిచేయడం.

2. అందరు ముస్లిమ్‌లకు భావ సంపదను, ఒకే భాషను ఏర్పాటు చేయడం.

3. ఉర్దూ భాషా గ్రంధాల ముద్రణకు ముస్లిం ప్రెస్‌ను ఏర్పాటు చేయడం.

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. ప్రార్ధనా సమాజాన్ని ఎవరు స్థాపించినారు?
2. ప్రార్ధనా సమాజాన్ని ఎక్కడ స్థాపించినారు?
3. ప్రార్ధనా సమాజాన్ని ఏ సం॥లో స్థాపించినారు?
4. ప్రార్ధనా సమాజ లక్ష్యం ఏమిటి?
5. ప్రార్ధనా సమాజంలోని ప్రముఖుల పేర్లేమిటి?
6. యం.జి.రానడే స్థాపించిన రెండు సంస్థలేమిటి?
7. పూనా సార్వజనిక సభను ఏర్పాటు చేసిందెవరు?
8. ప్రార్ధనా సమాజం నమ్మిన ప్రగాఢ విశ్వాసమేమిటి?
9. ఆర్య సమాజాన్ని స్థాపించింది ఎవరు?
10. దయానంద సరస్వతి పూర్వపు పేరేమిటి?
11. దయానంద సరస్వతి రచించిన ప్రాముఖ్యమైన గ్రంథమేది?
12. దయానందుడు రాంమోహన్‌రాయ్ వలెనే ఏ విశ్వాసాలను విశ్వసించే వ్యక్తి?
13. ఆంగ్లో వైదిక కాలేజీని స్థాపించిందెవరు?
14. బ్యాక్‌టూ వేదాస్ ఎవరు రాసినారు?
15. గంగాధర్ ఛటోపాధ్యాయ తర్వాత కాలంలో ఏ పేరుతో ప్రసిద్ధుడయినాడు?
16. స్వామి వివేకానంద పూర్వపు పేరుమిటి?
17. నరేంద్రుని జీవిత కాలం తెలియజేయండి?
18. 19వ శతాబ్దంలోని ఎవరైనా ఇద్దరు సంఘ సంస్కర్తల పేర్లు రాయండి?
19. ఏ శతాబ్దం ప్రారంభంలో సంస్కర్తలు భారతీయులను జాగృతం చేశారు?
20. ఏ సంవత్సర అనంతరం మతంలో సంస్కరణలు అవసరమన్న వాదం వచ్చింది?
21. బుద్ధిజీవులు సాంప్రదాయక మతాలలోని వ్యతిరేకించిన రెండు విషయాలు తెలుపండి?
22. 19వ శతాబ్దంలోని విప్లవాత్మక మార్పులకు ఏ ఉద్యమాలు తోడ్పడ్డాయి?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

23. 19వ శతాబ్దం నాటి ప్రముఖంగా పేర్కొనదగిన సంస్కర్త ఎవరు?
24. సతీసహగమనాన్ని వ్యతిరేకించినది ఎవరు?
25. బ్రిటీష్ ప్రభుత్వం సతీసహగమనాన్ని ఏ సం॥లో నిషేధించింది?
26. రాజా రామమోహన్ రాయ్ ఏ భాషల్లో రచనలు చేశాడు.
27. రాజా రామమోహన్ తన తొలి రచనలను ఏ భాషలో ప్రచురించాడు?
28. బ్రహ్మ సమాజంలోని వారు వేటిని అనుమతించే వారు కాదు?
29. రాజా రామ్మోన్‌రాయ్ తర్వాత బ్రహ్మ సమాజానికి నేతృత్వం వహించినది ఎవరు?
30. ఠాగూర్ తర్వాత బ్రహ్మసమాజానికి ఎవరు నిర్వహణా బాధ్యతలు తీసుకొన్నారు?
31. థియోసాఫికల్ సొసైటి ప్రధాన లక్ష్యాలేమిటి?
32. థియోసాఫికల్ సొసైటి స్థాపించింది ఎవరు?
33. థియోసాఫికల్ పరమోద్దేశ్యం ఏమిటి?
34. థియోసాఫికల్ ఎవరివల్ల విస్తరించింది?
35. అనిబీసెంట్ స్థాపించిన స్కూల్ పేరేమిటి?
36. 1916లో హోంరూల్ లీగ్ స్థాపించింది ఎవరు?
37. థియోసాఫికల్ సొసైటీ ప్రారంభించిన పత్రిక ఏది?
38. మహ్మదన్ లిటరల్ సొసైటీ ఎక్కడ ఉంది?
39. పరమహంస ప్రియ శిష్యుడెవరు?
40. వివేకానంద తత్వ చింతనలోని మూల సూత్రం ఏది?

## IV. ఖాళీలు పూరించండి

1. ______________ శతాబ్దం ప్రారంభంలో సంస్కర్తల అభిప్రాయాలు భారతీయులను జాగృతం చేశాయి.
2. రాజా రామమోహన్‌రాయ్ ______________ శతాబ్దంలో సంఘ సంస్కర్త.
3. ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ______________ శతాబ్దపు సంస్కర్త.
4. ______________ సం॥పు అనంతర కాలంలో మత సంస్కరణలు అవసరమనే వాదం పుంజుకుంది ______________
5. 19వ శతాబ్దంలో ఏర్పడిన విప్లవాత్మక మార్పులకు ______________ ఉద్యమాలు తోడ్పడినాయి.
6. దేవేంద్రనాథ్ ఠాగూర్ ______________ సం॥లో జన్మించాడు.
7. దేవేంద్రనాథ్ ఠాగూర్ ______________ సం॥లో మరణించాడు.
8. రాజారామమోహన్ రాయ్ తర్వాత ______________ బ్రహ్మ సమాజానికి నేతృత్వం వహించినాడు.
9. కేశర చంద్రసేన్ ______________ సం॥లో జన్మించినాడు.
10. కేశర చంద్రసేన్ ______________ సం॥లో మరణించినాడు.
11. ______________ సం॥లో ప్రార్థనా సమాజాన్ని స్థాపించినారు.
12. ప్రార్థనా సమాజాన్ని ______________ స్థాపించినాడు.
13. ప్రార్థనా సమాజాన్ని ______________ పట్టణంలో స్థాపించినారు.
14. బ్యాక్‌టు వేదాస్ ______________ బోధనల సారం.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

15. దీనజనోద్ధారణే పరమావధిగా పెట్టుకొన్నాడు ______________ .
16. వివేకానందుడు 1897లో ______________ స్థాపించాడు.
17. రామక్రిష్ణ ప్రియ శిష్యుడు ______________ .
18. ______________ సేవే ఉత్తమ మోక్షమార్గం అన్నాడు పరమహంస
19. ముస్లిం సంస్కర్త సయ్యద్ అష్మన్ ______________ ప్రాంతానికి చెందినవాడు.
20. మహమ్మదన్ లిటరరీ సొసైటీ ______________ ప్రాంతానికి చెందినది.
21. ఆంగ్లో-ఓరియంటల్ కళాశాల తర్వాత ______________ గా మారింది.
22. ______________ సంస్కర్త పరదా పద్ధతి తొలగించాలని ప్రచారం చేశాడు.

## V. జతపరచండి

**1**

| | | |
|---|---|---|
| 1. బ్రహ్మసమాజం | ( ) | ఎ. ఆత్మారాం పాండురంగ |
| 2. ప్రార్థనా సమాజం | ( ) | బి. దయానంద సరస్వతి |
| 3. ఆర్య సమాజం | ( ) | సి. వివేకానందుడు |
| 4. రామక్రిష్ణ మిషన్ | ( ) | డి. రాజా రామమోహన్ రాయ్ |
| 5. థియోసాఫికల్ సొసైటి | ( ) | ఇ. బ్లవెట్సకీ - ఓల్‌కాట్ |

**2**

| | | |
|---|---|---|
| 1. ఆంగ్లో వైదిక కాలేజీ | ( ) | అ. యం.జి.రానడే |
| 2. సత్యార్థ ప్రకాష్ | ( ) | ఆ. మూల్‌శంకర్ |
| 3. మహ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీ | ( ) | ఇ. అనిబీసెంట్ |
| 4. సెంట్రల్ హిందూ స్కూల్ | ( ) | ఈ. దయానంద్ |
| 5. దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ | ( ) | ఉ. సయ్యద్ అహ్మద్ ఖాన్ |

**3**

| | | |
|---|---|---|
| 1. రామక్రిష్ణ మిషన్ | ( ) | అ. 1863 |
| 2. థియోసాఫికల్ సొసైటీ | ( ) | ఆ. 1876 |
| 3. బ్రహ్మసభ | ( ) | ఇ. 1828 |
| 4. ప్రార్థనా సమాజం | ( ) | ఈ. 1875 |
| 5. మహమ్మదన్ లిటరరీ సొసైటీ | ( ) | ఉ. 1897 |

## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. రాజా రామమోహన్‌రాయ్ ______________ విద్య ప్రోత్సహించాడు
   ఎ. ఇంగ్లీషు బి. సంస్కృత
   సి. బెంగాలి
2. రాజా రామమోహన్ ______________ వ్యతిరేకించినాడు
   ఎ. ఏకేశ్వరారాధన బి. బహుదేవతారాధన
   సి. వేదాల ఆరాధన
3. రాజా రామమోహన్ ______________ వాది
   ఎ. మానవతా బి. హింసా
   సి. తీవ్ర డి. అతి



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

4. బ్రిటీష్ ప్రభుత్వం ______________ సం॥న సతీసహగమనాన్ని నిషేధించింది.
ఎ. 1829 బి. 1830
సి. 1947 డి. 1857

5. రాజా రామమోహన్‌రాయ్ ______________ నెలకొల్పాడు.
ఎ. బ్రహ్మసభ బి. బ్రహ్మ సమాజం
సి. ఆర్య సమాజం

6. బ్రహ్మ సభ ఈ ______________ సం॥లో బ్రహ్మ సమాజంగా మారింది.
ఎ. 1828 బి. 1829
సి. 1830 డి. 1831

7. దేవేంద్రనాథ్ ఠాగూర్ జననం______________
ఎ. 1817 బి. 1818
సి. 1819 డి. 1905

8. దేవేంద్రనాథ్ ఠాగూర్ మరణం
ఎ. 1905 బి. 1817
సి. 1906 డి. 1818

9. కేశవ చంద్రసేన్ జననం______________
ఎ. 1838 బి. 1839
సి. 1884 డి. 1885

10. కేశవ చంద్రసేన్ మరణం ______________
ఎ. 1884 బి. 1838
సి. 1885 డి. 1839

11. 1858 తదుపరి మతంలోని ______________ భావాలను వ్యతిరేకించినారు.
ఎ. చాంధస బి. నవీన
సి. పురాతన డి. ఆధ్యాత్మిక

12. 19వ శతాబ్ధంలో సంస్కర్తలు ______________ దృష్టిని అలవరచుకోవడానికి కృషి చేసినారు.
ఎ. శాస్త్రీయ బి. అశాస్త్రీయ
సి. నూతన డి. చాందస

13. 19వ శతాబ్ధంలో సంస్కర్తలు, భారతదేశం ______________ భావాలు భారతదేశ ప్రగతికి దోహదపడతాయన్నారు.
ఎ. ప్రాచీన బి. పురాతన
సి. ఆధునిక డి. అశాస్త్రీయ

14. థియోసాఫికల్ సొసైటీ ప్రధాన కేంద్రం?
ఎ. అడయార్ బి. మద్రాస్
సి. హైద్రాబాద్ డి. యు.యస్.ఏ

15. ధియోసాఫికల్ సొసైటీ ఇక్కడ స్థాపితమైంది
ఎ. యుయస్ఏ బి. యు.యస్.యస్.ఆర్
సి. ఇండియా డి. ఇంగ్లాండు



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

16. థియాసఫిస్ట్ అనేది ఒక ______________ పేరు

ఎ. పత్రిక　　　　బి. సమాజసేవకుడు

సి. సంస్థ　　　　డి. నమ్మకం

17. ఈ తిరుగుబాటు తర్వాత మత సంస్కరణల ఉద్యమం ప్రారంభమయింది

ఎ. 1857　　　　బి. 1912

సి. 1935　　　　డి. 1947

18. ఆంగ్లో ఓరియంటల్ కళాశాల ఈ సం॥లో ప్రారంభించబడింది.

ఎ. 1875　　　　బి. 1857

సి. 1875　　　　డి. 1876

**జవాబులు :**

## III

1. ఆత్మారామ్ పాండురంగ.
2. బొంబాయిలో.
3. 1876.
4. హేతుబద్ధ ఆరాధనా పద్ధతి / సామాజిక సంస్కరణ చేపట్టడం.
5. ఆర్.సి.భండార్కర్, మహదేవ్ గోవింద్‌రానడే.
6. వితంతు పునర్వివాహ సమాజం, దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ.
7. యం.జి.రానడే.
8. మత సంస్కరణను సామాజిక సంస్కరణ నుంచి వేరు చేయడం సాధ్యం కాదు.
9. మూల్ శంకర్ లేక దయానంద సరస్వతి.
10. మూల్ శంకర్.
11. సత్యార్ధ ప్రకాశ్.
12. వేదాలు ప్రమాణికమైనవి., అమోఘమైనవి, జ్ఞానబండారాలు.
13. దయానంద సరస్వతి.
14. దయానంద సరస్వతి.
15. రామక్రిష్ణ పరమహంస.
16. నరేంద్రనాథ్ దత్తా.
17. 1863-1902.
18. రాజారామ్మోహన్, విద్యాసాగర్, రానడే, దయానంద, వివేకానంద.
19. 19వ.
20. 1858.
21. సాంప్రదాయక మతాల్లో మార్పులు అవసరం, మతచాంధస భావాలు, ఆచార వ్యవహారాలు, కర్మకాండలు.
22. సంస్కరణోద్యమాలు.
23. రాజా రామమోహన్‌రాయ్.
24. రాజా రామమోహన్ రాయ్.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

4 F

25. 1829.
26. బెంగాలీ, ఇంగ్లీషు.
27. పర్షియన్.
28. నైవేద్యాలు సమర్పించడం, బలులు ఇవ్వడం.
29. దేవేంద్రనాథ్ ఠాగూర్.
30. కేశవ చంద్రసేన్.
31. ప్రాచీన మతాలు, తత్వశాస్త్రం, శాస్త్రాల అధ్యయనం.
32. హెచ్.పి బ్లవెట్స్కీ, హెచ్.యస్. ఓల్కాట్.
33. మానవునిలో నిక్షిప్తంగా ఉన్న దివ్యశక్తి, వెలికితీయడం, సార్వజనీన భాతృతత్వాన్ని మానవుల్లో కల్పించడం.
34. అనీబిసెంట్.
35. సెంట్రల్ హిందూ స్కూల్.
36. అనిబీసెంట్.
37. థియాసఫిస్ట్.
38. కలకత్తా.
39. వివేకానంద / నరేంద్రుడు.
40. సర్వమత సమానత్వం.

**IV.**

1. 19 వ
2. 19వ
3. 19వ
4. 1858
5. సంస్కరణ
6. 1817.
7. 1905.
8. దేవేంద్రనాథ్ ఠాగూర్.
9. 1838.
10. 1884.
11. 1876.
12. ఆత్మారం పాండురంగ.
13. బొంబాయి.
14. దయానంద సరస్వతి.
15. వివేకానంద.
16. రామక్రిష్ణ మిషన్.
17. వివేకానందుడు / నరేంద్రుడు.
18. మానవ.
19. రాయబరేలి.
20. కలకత్తా.
21. అలిఘఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం.
22. సయ్యద్ అహ్మద్ ఖాన్.

**V. 1** 2, 3, 4, 1, 5

**V. 2** 5, 2, 4, 1, 3

**V. 3** 5, 4, 3, 2, 1

**VI.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. ఎ | 2. బి | 3. ఎ | 4. ఎ | 5. ఎ | 6. ఎ |
| 7. ఎ | 8. ఎ | 9. ఎ | 10. ఎ | 11. ఎ | 12. ఎ |
| 13. సి | 14. ఎ. | 15. ఎ | 16. ఎ | 17. ఎ | 18. ఎ |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యుల్-5.1

# భారతీయ చిత్రలేఖనము

## I. 5 మార్కుల ప్రశ్నలు

**1. ప్రాచీన కాలంనందు "భారతీయ చిత్రేఖనం" కళ గూర్చి వివరించండి?**

జ. 1. చరిత్ర పూర్వ కాలం నాటి మానవుల కళానైపుణ్యాన్ని, ఇండన్‌లోయ, మధ్యప్రదేశ్‌లలో సాగించిన తవ్వకాలలో బయటపడ్డ కుడ్యచిత్రాలు. మట్టి పాత్రలపై గీచిన ఆలంకారిక చిత్రలేఖనం ద్వారా విశదమైనది.

2. బ్రహమనికల్, బుద్ధిస్టు సాహిత్యం ద్వారా ఆ కలంలో గల వివిధ రకాల చిత్రలేఖనాలు, సాంకేతిక పద్ధతులు ప్రపంచానికి తెలిసినది. ఉదా: లేప్యచిత్రాలు, రేఖా చిత్రాలు దులిత్ చిత్రాల ప్రసక్తి ఈ సాహిత్యం ద్వారా తెలిసినది.

3. పశ్చిమదక్కన్ ప్రాంతంలోని అజంతా గుహలలో తొలి కుడ్య చిత్రాలను చూడవచ్చు. గుహల పైకప్పుపై, స్థంభాలపై చిత్రించిన జాతక కథలు, బుద్ధునికి సంబంధించిన విషయాలు కానవచ్చును. దక్షిణభారతదేశంలోను మన ఇతిహాసాలు, పౌరాణిక కథా విశేషాలను కుడ్యచిత్రాలుగా చిత్రించి ఉండడం కనిపిస్తుంది.

4. ఈ కాలంలో కళాకారులు వృక్ష, జంతువుల ఆకారాలను కూడా చిత్రాలుగా వేశారు.

**2. 13వ శతాబ్దం తరువాత భారతీయ చిత్రలేఖనంలో జరిగిన మార్పులు విశదీకరించండి?**

జ. 1. 13వ శతాబ్దం నుండి ఉత్తర భారతదేశానికి చెందిన టర్కీ సుల్తానుడు పర్షియా రాజప్రసాదాలలోని సంస్కృతిని భారతదేశానికి తీసుకొని వచ్చారు.

2. 15,16 శతాబ్దాలలో పర్షియన్ ప్రభావం వున్న చిత్రాలు, వ్రాత ప్రతులను మనదేశంలో తయారు చేయడం జరిగింది.

3. భారత పర్షియా దేశాల చిత్రలేఖన కళాకారుల పరస్పర సంపర్కం ద్వారా 16వ శతాబ్దంలో మార్పుచెందిన కళాఖండాలు వెలుగుచూసాయి.

4. ఢిల్లీ సుల్తానుల పాలన కాలం తొలిరోజుల్లో జైన్ సముదాయం చిత్ర లేఖనకు చేసిన సేవలు ప్రశంసనీయమైనది. ఈ కాలంలో జైన పవిత్రగ్రంధాలను, సచిత్ర వ్రాత ప్రతులను దేవాలయ గ్రంధాలయమునకు సమర్పించడం జరిగింది.

5. గ్రంధాలలో చిత్రాలను చేర్చడం మొఘలుల కాలంలో నూతన రూపం సంతరించుకొన్నది. ఈ కాలంలో చిత్రలేఖనంతో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయి. సచిత్ర గ్రంధాలు వ్యక్తిగత సూక్ష్మరూపాలు కుడ్య చిత్రాల స్థానాన్ని ఆక్రమించాయి.

6. జహంగీర్ కాలంలో చిత్రాలకు త్రీడైమెన్షనల్ ప్రభావాన్ని కల్పించగలిగారు. ఔరంగజేబు కాలంలో చిత్రకారులకు రాజ పోషణ లేనందున వారు వివిధ ప్రాంతాలకు తరలిపోవుట వలన ప్రత్యేక కళారీతులు ఏర్పడ్డాయి.

7. 15,16, శతాబ్దాలలో ప్రారంభమైన భక్తి ఉద్యమం కూడా చిత్ర లేఖనకు మంచి ప్రోత్సాహం అందించింది.

**3. ఆధునిక కాలంలో చిత్రలేఖన కళలో సంభవించిన మార్పులు వివరించండి?**

జ. 1. 18వ శతాబ్దం చివరలోను 19వ శతాబ్దంలోను పాశ్చాత్య కళారీతుల ప్రభావానికి గురి అయిన మన కళారూపాలను బ్రిటిషువారు, సందర్శకులు ప్రోత్సహించారు.

2. ఈ కాలంలో ఈ కళ మొఘలుల సాంప్రదాయాన్ని సూచించెడివి.



Hamaara Gareeb Private Institute Telegram Group

3. 19వ శతాబ్దం చివరికి ఐరాపాలోని ఆర్ట్‌స్కూల్స్ తరహాలోనే భారతదేశంలోని కొన్ని ప్రముఖ పట్టణాలలో స్థాపించడం జరిగింది.
4. రాజా రవివర్మగారి తైలవర్ణ చిత్రాలు ఆ కాలంనాటి ప్రముఖ కళాసంపదగా చెప్పుకొనవచ్చును.
5. ఆంగ్ల విద్య నభ్యసించిన మధ్యతరగతి భారతీయుల నూతన భావాలు వారి చిత్రాలలో ప్రతిబింబించాయి. బ్రిటిషువారి దుష్టపరిపాలనకు సంబంధించిన వారి ఆలోచనలకు జాతీయ భావం తోడై చిత్రలేఖనకు భిన్నమైన కళారీతులు సృష్టించడానికి తోడ్పడ్డాయి.
6. 1940 దశాబ్దంలో కళాకారులు గ్రూపులుగా ఏర్పడి స్వతంత్ర భారతదేశ కళారీతిని ప్రారంభించారు.
7. 1970 దశకంలో పర్యావరణాన్ని, నిత్యజీవిత సమస్యలు విమర్శనాత్మక చిత్రలేఖనంలో కనిపించెడిది. చిత్రలేఖనం, సంగీతాలను ప్రోత్సహించే ఉద్దేశంతో రెండు ప్రభుత్వ సంస్థలను నెలకొల్పడం జరిగింది.

**4. అలంకార ప్రాయమైన చిత్రాల గూర్చి వివరిస్తూ, మధుబనీ కళను విశదీకరించండి?**

జ. 1. శుభప్రదమని భావించిన సమయాలలో ఇంటిముందు రంగువల్లులు వేయడం తరతరాల నుండి వస్తున్న సంప్రదాయం ఈ రకమైన చిత్రాలనే ఇంటిగోడలు పూరిళ్ళలో సైతం గీయడం పురాతన సంప్రదాయంగా చెప్పుకొనవచ్చు. ఈ చిత్రాలే అలంకార ప్రాయమైన చిత్రాలుగా చెప్పుకొనవచ్చు.
2. ఈ కోవకు చెందిన మధుబనీ జానపద కళగా ప్రసిద్ధమైన మైన మైథిలి పెయింటింగ్.
3. ఇది బీహార్‌కు చెందిన సంప్రదాయం. దీన్ని స్త్రీలు నాలుగు రకాల మట్టిరంగులు ఉపయోగించి గీయడం, చివరికి నల్లని గీతలతో దానికి మెరుగులు దిద్దడం కనిపిస్తుంది. మన ఇతిహాసాలు, మన దేవతలను చిత్రించడం ఆనవాయితీగా కనిపించును.
4. ఈ చిత్రాలలోని మూర్తులు వాస్తవ ఆకృతులను పోలి ఉండకపోవచ్చును. వేడుకల సందర్భంలో పూరిళ్ళ గోడలపై ఇలాంటి చిత్రాలు దర్శనమిస్తాయి.
5. ఆడపిల్లల వివాహాలలో వారికి బహుమతి ఇచ్చు ఉద్దేశంతో తల్లులు శ్రద్ధతో వీటిని తయారుచేయడం జరుగుతుంది. వైవాహిక జీవితం ఎలా గడపవలెనో ఈ చిత్రాల ద్వారా తెలియజేయడం జరుగుతుంది.
6. వాడిన రంగులను బట్టి ఏ సమూహం వారు గీసారో కనిపెట్టవచ్చును

**5. కాళీఘాట్ పెయింటింగ్ గూర్చి వివరిస్తూ వాటి తయారీలు తీసుకొన్న ఇతివృత్తాలను వాటి ఆదరణకు కారణాలను వివరించండి?**

జ. 1 కలకత్తాలోని కాళీమాత ఆలయ సమీపంలోని బజారునే కాళీఘాట్ అంటారు. బెంగాల్ గ్రామీణ ప్రాంతాల నుంచి 'పట్న' చిత్రకారులు కలకత్తాలో స్థిరపడి దేవీ దేవతామూర్తులను తయారు చేయడం ప్రారంభించారు.
2. వాటర్ కలర్సులో కాగితం మీద గీసిన చిత్రాలు మెరిసే రంగులనుపయోగించి గీసిన లైన్ డ్రాయింగ్ కంటే ఆకర్షణీయంగా ఉంటాయి.
3. వీరు కాళీ, లక్ష్మి, కృష్ణుడు, గణేష్, శివుడు మొదలైన దేవతామూర్తులను ఇతివృత్తంగా ఈ పెయింటింగ్స్‌ను గీస్తారు. ఇలాంటి పెయింటింగ్స్ ఒరిస్సాలో కూడా కానవచ్చును.
4. ఇటువంటి దేవతల పెయింటింగ్స్ ఆదరణ ఎక్కువ అగుటవలన పూర్వపు దేవతామూర్తులకు బదులు సమకాలీన సామాజిక సంఘటనలను ఇతివృత్తంగా తీసుకొని చిత్రీకరించడం మొదల్యింది.
5. బ్రిటీష్ పరిపాలన వ్యవస్థ, ధనికవర్గాల ప్రభావం వల్ల మారిన సాంస్కృతిక, సౌందర్యారాధన ఇతివృత్తంగా గీసిన కాళీఘాట్ పెయింటింగ్స్, సంప్రదాయంగా వస్తున్న దేవీ, దేవతా మూర్తుల స్థానంలో నటీమణులు, నాయకులు, ఆడంబర బాబులు మొదలైప ప్రతిమలను విలాసవంతమైన దుస్తులు పొగతాగడానికి ఉపయోగించే పైపులపై గీయడం మొదలయింది. ఈ మార్పుల కారణంగా ఈ చిత్రాలపై ఆదరణ పెరిగిందని చెప్పుకొనవచ్చు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**6. గ్రామీణ ప్రాంతాలలో అలంకార ప్రాయమైన వివిధ చిత్రాల గూర్చి వ్రాయండి?**

జ. 1. భారతీయుల కళాత్మక భావాల వ్యక్తీకరణ కేవలం చిత్రలేఖనానికే కాక గ్రామీణ ప్రాంతాలలో ఇంటి గోడలపై అందమైన చిత్రాలు గీయడం సర్వసాధారణమైనది.

2. ప్రతినిత్యము రంగవల్లులు ఇంటిముందు వేయడం ఈనాటికి జరుగుతూనే ఉంది. ఇది తరతరాల నుండి వస్తున్న సంప్రదాయం.

3. ఈ రకమైన ముగ్గులను ఉత్తర భారతంలో రంగోళీ బెంగాలీలో అల్పన, ఉత్తరాంచల్‌లో ఐపన్ కర్ణాటకలో రంగవల్లి, తమిళనాడులో కొల్లాం, మధ్యప్రదేశ్‌లో మెండ అని వివిధ పేర్లతో పిలవడం జరుగుతుంది.

4. ఆంధ్రప్రదేశ్‌లో ముగ్గు అని పిలుస్తారు

5. ఇంటి గోడలు పూరిళ్ళలో సైతం అలంకరణ ప్రాయమైన చిత్రాలను గీయడం సాంప్రదాయమని చెప్పవచ్చును. ఈ కోవకు చెందిన కొన్ని జానపద కళలను 'మధుబనీ' ఒక ముఖ్యమైన జానపదకళ ఇది బీహార్‌కు చెందినటువంటి సాంప్రదాయం.

**7. కలంకారీ పెయింటింగ్ గూర్చి వివరించండి?**

జ. 1. కలం అంటే పెన్ బ్రష్ కరి అంటే సాంకేతిక పద్ధతి అని అర్థం.

2. ఈ పెయింటింగ్‌లు ఆంధ్రప్రదేశ్‌లో విరివిగా తయారవుతాయి.

3. దీనియందు వెజిటబుల్ డైస్‌ను వాడుతారు

4. ఈ కళకు శ్రీకాళహస్తి ముఖ్య కేంద్రం

5. దేవాలయాలలో ఈ రకమైన పెయింటింగ్‌తో తయారుచేసిన బట్టలను వాడటం జరిగేది.

6. ఈ కళకు విజయనగర రాజుల కాలంలో మంచి ఆదరణ లభించినది

7. ఈ కళానైపుణ్యం వంశపారంపర్యంగా వస్తున్న కళ

8. ఈ చిత్రాలను బట్టపై వేయడం జరుగుతుంది.

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. బ్రహమనికల్, బుద్ధిస్టు సాహిత్యమందు వివిధ తరహాల చిత్రలేఖనాలను గూర్చి వివరించండి?**

జ. 1. బ్రహమనికల్, బుద్దిస్టు సాహిత్యాల యందు 3 రకాల చిత్రముల గురించిన ప్రస్తావన గలదు.

2. లేప్యచిత్రాలు: ఇవి జానపద సాహిత్యమును సూచిస్తుంది.

3. లేఖాచిత్రాలు: ఇది బట్టలపైన గీసిన లైన్‌డ్రాయింగ్ పెయింటింగ్‌లను సూచిస్తుంది.

4. ధులిత్ చిత్రాలు: ఇది నేలపై గీసిన చిత్ర లేఖనం

5. బ్రహమనికల్, బుద్ధిస్టు సాహిత్యంలో చిత్రశాలలు, శిల్పశాస్త్ర ప్రస్తావన కూడా కానవచ్చును.

**2. పశ్చిమదక్కన్ ప్రాంతంలోని అజంత గుహల విశేషాలను వివరించండి?**

జ. 1. ఈ గుహలలో తొలి కుడ్య చిత్రాలను చూడవచ్చు.

2. ఈ గుహలు శిలలను తొలిచి నిర్మించినవి

3. ఇవి బుద్ధిస్టు రాక్ గుహలు

4. గుహల పైకప్పు, గుహల స్తంభాలపై జాతక కథలను చిత్రించడం కనబడును

5. కళాకారులు ఎంచుకొన్న ఇతర ఇతివృత్తాలు ప్రకృతిలోని వృక్ష, జంతువుల రకరకాల చిత్రాలను చూడవచ్చును.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**3. భారతదేశానికి చెంది జైన్ సముదాయం చిత్రలేఖనకు చేసిన సేవలు వివరించండి?**

జ. 1. ఢిల్లీ సుల్తానుల పాలనకాలం తొలిరోజుల్లో పశ్చిమ భారతదేశానికి చెందిన జైన్ సముదాయం చిత్ర లేఖనకు చేసిన సేవలు ప్రశంసనీయమైనది అవి.

2. జైన పవిత్ర గ్రంథాల సచిత్ర రాత ప్రతులను దేవాలయ పుస్తక భాండాగారానికి (గ్రంథాలయం) సమర్పించడం జరిగింది.

3. ఈ రాత ప్రతులు జైన తీర్థంకారుల జీవిత విశేషాలను, వారు నిర్వహించిన కార్యక్రమాలను పొందుపరచడం జరిగింది.

4. గ్రంథాలలో చిత్రాలను చేర్చడం ఈ కాలంలో నూతన రూపం సంతరించుకొన్నది.

**4. అక్బర్, అతని తరువాత మొఘల్ చక్రవర్తులు చిత్ర లేఖనంలో ప్రవేశపెట్టిన మార్పులను వివరించండి?**

జ. 1. అక్బర్, అతని తరువాత మొఘల్ చక్రవర్తుల కాలంలో నుండి పవిత్ర గ్రంథాలు వెలువరించడం మొదలైనది.

2. వ్యక్తిగత సూక్ష్మరూపాలను కుడ్య చిత్రాల స్థానాన్ని ఆక్రమించాయి.

3. అక్బర్ చక్రవర్తి కాశ్మీర్, గుజరాత్‌లకు చెందిన కళాకారులను పోషించారు

4. శాసనాలలో చిత్రకారుల పేర్లు చేర్చడం అప్పటి నంచే మొదలయింది.

5. బాబర్ నామా, అక్బర్ నామాలలో కొన్ని పుటల్లో అందమైన చిత్రాలు చోటుచేసుకున్నాయి.

6. కొద్ది కాలంలోనే పర్షియన్ భారతీయ కళాశైలుల సంశ్లేషణం, స్వతంత్ర మొఘల్ చిత్రలేఖన శైలి ప్రాముఖ్యంలోకి వచ్చాయి.

**5. జహాంగీర్ కాలంలో చిత్రలేఖనం యొక్క అభివృద్ధి వివరించండి?**

జ. 1. జహంగీర్ కాలంలో చిత్రలేఖనం ఉచ్ఛస్థితికి చేరుకొన్నది.

2. జహంగీర్ స్వతహాగా మంచి చిత్రకారుడు. మరియు చిత్ర కళాభిమాని కావడం వలన చిత్రలేఖనం మరింత అభివృద్ధిని సాధించినది.

3. ఆనాటి కళాకారులు పికాక్ బ్లూ (నెమలి నీలంరంగు) వాడడం ద్వారా చిత్రాలకు త్రిడైమెన్షనల్ ప్రభావాన్ని కల్పించారు.

4. ప్రసిద్ధ చిత్రకారుడైన అబుల్‌హసన్ ప్రతిమను రూపొందించిన మనోహర్ జహంగీర్ కాలంనాటి వాడే.

**6. మినేచర్ పెయింటింగ్స్ అంటే ఏమిటి?**

జ. 1. ఔరంగజేబు కాలంలో కళాకారులకు లభిస్తున్న రాజపోషణ నిలిపి వేయడంతో కళాకారులు దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలి వెళ్ళేవారు.

2. ఈ వలసల వల్ల రాజస్థాన్, పంజాబ్‌లలో ప్రత్యేక కళారీతులు ఏర్పడినాయి.

3. ఈ వలసల ఫలితంగా రాజస్థాన్ పహరీ సంప్రదాయాలు ప్రారంభమయ్యాయి

4. ఈ సంప్రదాయంలోని చిత్రాలను 'మినివెచర్ పెయింటింగ్స్' అంటారు.

5. ఈ పెయింటింగ్స్ నందు మన ఇతిహాసాలలోని గాధలు, పౌరాణిక గాధలను ఇతివృత్తంగా తీసుకొని చిత్రలేఖనం చేసేవారు.

**7. బెంగాలీ స్కూల్ ఆఫ్ ఆర్ట్‌ను గూర్చి వివరించండి?**

జ. 1. రబీంద్రనాద్ ఠాగూర్, అబానీనంద్రనార్ ఠాగూర్ ఇ.బి.హవెల్, ఆనంద్ కెహతీష్ కుమార్ స్వాముల కృషి ఫలితంగా బెంగాలీ స్కూల్ ఆఫ్ ఆర్ట్ ప్రారంభమయినది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

2. ఈ శాంతినికేతన్‌లో బాగుగా అభివృద్ధి చెందినది
3. ఇచటనే రవీంద్రనాథ్ ఠాగూర్ కళాభవన్‌ను నెలకొల్పాడు.

**8. వర్లీ పెయింటింగ్ గురించి వివరించండి?**

జ. 1. మహారాష్ట్రకు చెందిన గిరిజన చిత్ర లేఖనాన్ని 'వర్లీ పెయింటింగ్" అంటారు.
2. ఇవి గోండ్, కోల్ గిరిజన తెగల గృహాలలో ప్రార్ధనా స్థలాలలో నేలపై వేసే పెయింటింగ్‌లు
3. వీటిని సాధారణంగా స్త్రీలే వేయుదురు
4. ఈ చిత్రాల ఇతివృత్తం మతపరమైన అంశాలే ప్రధానమైనది
5. ఇవి సాధారణంగా నలుచద రంగాను, త్రికోణాకారంలోను వృత్తాలుగాను ఉండును.

**8. కాళీఘాట్ పెయింటింగ్ గురించి క్లుప్తంగా వివరించండి?**

జ. 1. కలకత్తాలోని కాళీమాత ఆయలం సమీపంలోని బజార్‌ను కాళీఘాట్ అని అంటారు.
2. వాటర్ కలర్స్‌తో కాగితం మీద గీసిన చిత్రాలు
3. ఆకర్షణీయమైన మెరిసే రంగులను ఉపయోగించి గీసిన లైన్ డ్రాయింగ్‌ల కంటే అద్భుతంగా కనబడును
4. ఇటువంటి పేయింటింగ్స్ ఒరిస్సాలోను కనిపిస్తాయి.
5. బ్రిటిష్ పరిపాలన వ్యవస్థ, బెంగాల్ బాబు సంస్కృతి ధనిక వర్గాల ప్రభావం ఈ కాళీఘాట్ పెయింటింగ్ పై పడి మార్పును సంతరించుకొన్నది.

**9. హస్తకళలు అనగా నేమి? ఉదాహరణలు వ్రాయండి?**

జ. 1. అతి సామాన్య వస్తువును తీసుకొని అత్యంత నేర్పుతో డిజైన్‌లతో కళాత్మకంగా సృష్టించడాన్నే 'హస్తకళలు' అంటారు.
2. భారత దేశమునందు వివిధ రాష్ట్రాలలో వివిధ హస్తకళా రూపాలు ఉన్నాయి
3. ఉదా: కాశ్మీర్ నందు ఎంబ్రాయిడరీ చేసిన షాల్స్‌కు ప్రసిద్ధి
4. తివాచీలు, నామ్‌దార్, సిల్క్, వాల్‌నట్ ఉడ్ ఫర్నిచర్‌లకు శ్రీనగర్ ప్రసిద్ధి
5. ఆంధ్రప్రదేశ్ బిద్రీ వస్తువులకు, పోచంపల్లి చీరలకు, కంచు వస్తువులకు తమిళనాడు, మైసూర్ చందనం వస్తువులకు సిల్క్ వస్త్రాలకు ప్రసిద్ధి.

**10. వర్లీ పెయింటింగ్ కాళీఘాట్ పెయింటింగ్‌కు బేధాలు వ్రాయండి.**

| వర్లీ పెయింటింగ్ | కాళీఘాట్ పెయింటింగ్ |
|---|---|
| 1. మహారాష్ట్రకు చెందిన గిరిజన చిత్రలేఖనం బజారునే | 1. కలకత్తాలోని కాళికామాత ఆలయం సమీపంలోని కాళిఘాట్ అంటారు. |
| 2. నేలపై వేసే పెయింటింగ్‌లు | 2. కాగితం మీద గీసిన చిత్రాలు |
| 3. తెల్లరంగు, రైస్‌పేస్ట్ | 3. వాటర్ కలర్స్‌నే వాడుదురు. |

**11. హస్తకళలకు, చిత్రలేఖనమునకు పెయింటింగ్‌లకు, బేధాలు వ్రాయండి**

| హస్తకళలు | పెయింటింగ్ |
|---|---|
| 1. సామాన్య వస్తువును తీసుకొని నేర్పుతో డిజైన్‌లలో కళాత్మకంగా సృష్టించడం | 1. ఒక చిత్రమును గోడపైన గాని వస్త్రముపైన గాని గీసి రంగులు వేయుట |
| 2. ఉపయోగ యోగ్యమైనవి | 2. ఇవి ముఖ్యంగా అలంకార ప్రాయము |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## సంక్షిప్త ప్రశ్నలు

### III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. లేప్యచిత్రాలు దేనిని సూచిస్తాయి?
2. రేఖా చిత్రాలు దేనిని సూచిస్తాయి?
3. ధులిత్ చిత్రలు దేనిని సూచిస్తాయి?
4. తొలి కుడ్య చిత్రాలను ఎక్కడ చూడవచ్చు?
5. కుడ్య చిత్రాలు అనగానేమి?
6. టర్కీ సుల్తానులు ఏ సంస్కృతిని భారతదేశానికి తీసుకుని వచ్చారు?
7. మొఘలుల కాలంలో చిత్రలేఖనంలో జరిగిన మార్పు ఏది?
8. ఏ రంగు వాడటం ద్వారా చిత్రాలకు త్రిడైమెన్షల్ ప్రభావాన్ని కల్పించారు?
9. రాజస్థాన్ పహారీ సంప్రదాయంలో చిత్రాలను ఏమందురు?
10. రాజారవివర్మ చిత్రకళాసంపద ఏ చిత్రాలకు ఉదాహరణ?
11. రవీంద్రనాథ్ ఠాగూర్, ఇ.బి హవెల్ మొదలగు వారి కృషి ఫలితంగా ఏ స్కూల్ ప్రారంభం అయినది?
12. బెంగాలీ స్కూల్ ఎచట అభివృద్ధి చెందినది?
13. 1948లో ప్రోగ్రేసివ్ ఆర్టిస్టు గ్రూప్ ఎవరి ఆధ్వర్యంలో నెలకొల్పబడింది?
14. ఇంటిముందు వేసే రంగువల్లులను బెంగాలీలో ఏమందురు?
15. మధబనీ జానపదకళకు ఇంకొక పేరు ఏమిటి?
16. మధుబనీ ఏ రాష్ట్రానికి చెందిన కళ?
17. మధుబనీ తయారీకి ఎన్ని రకాల మట్టిరంగులు వాడుదురు?
18. 'కలంకారీ' అనగా నేమి?
19. కలంంకారీ కళకు ముఖ్య కేంద్రం ఏది?
20. వర్లీ పెయింటింగ్ ఏ రాష్ట్రమునకు చెందిన కళ?
21. ఏ గిరిజన తెగల గృహాలలో ఈ పెయింటింగ్‌లు కానవచ్చును?
22. వర్లీ పెచింటింగ్‌ను సాధారణంగా ఎవరు గీయుదురు?
23. వర్లీ పెయింటింగ్ గీయుటకు ఉపయోగించు రంగు, వస్తువులేవి?
24. ఈ చిత్రాలు ఏ ఆకారంలో ఉండును?
25. కలకత్తాలోని కాళీమాత ఆలయ సమీపంలోని బజారు పేరు ఏమి?
26. కాళీఘాట్ పెయింటింగ్స్‌లో ఏ రంగులు ఉపయోగించెదరు?
27. హస్తకళలు అనగా నేమి?
28. కాశ్మీర్ దేనికి ప్రసిద్ధి?
29. శ్రీనగర్ ఏ హస్త కళారూపానికి ప్రసిద్ధి?
30. బిశ్రీ వస్తువులకు ఏ రాష్ట్రం పేరెన్నిక కలిగింది?
31. కేశ్ ఫర్నిచర్‌కు అగ్రస్థానం ఏ రాష్ట్రానిది?
32. బెంగాల్ రాష్ట్రం ఏ వస్తువులకు పేరు?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## IV. ఖాళీలు పూరించండి

1. అజంతా గుహలలో తొలి ______________ చూడవచ్చు.
2. అజంతా గుహలు ______________ తొలిచి నిర్మించినవి.
3. ఢిల్లీ సుల్తాన్‌ల పాలనలో ______________ సముదాయం చిత్రలేఖనం చేసిన సహాయ ప్రశంసనీయమైనవి.
4. ______________ చేర్చడం అనేది మొఘలుల కాలంలో నూతన రూపం సంతరించుకొన్నది.
5. మొఘల్ చక్రవర్తుల కాలం నుండి వ్యక్తిగత సూక్ష్మ రూపాలు ______________ స్థానాన్ని ఆక్రమించాయి.
6. బాబర్ నామా అక్బర్ నామాలలో ______________ చోటు చేసుకొన్నాయి.
7. నెమలి నీలంరంగు వాడటం ద్వారా చిత్రాలకు ______________ ప్రభావాన్ని కల్పించగలిగారు.
8. రాజస్థాన్ పహరీ సంప్రదాయం లోని చిత్రాలను ______________ పెయింటింగ్స్ అంటారు.
9. ______________ చిత్రాలు రాజారవివర్మగారి ప్రముఖ కళాసంపద
10. ఫ్రాన్సిస్ న్యూటన్ సౌజువ నేతృత్వంలో బొంబాయిలో ______________ గ్రూపు నెలకొల్పడం జరిగింది.
11. స్వాతంత్ర్యానంతరం భారతంలో దేబీప్రసాద్‌రాయ్, కె.సి.యస్ ఫణిక్కరల నేతృత్వంలో ______________ ప్రారంభమైనది

## V. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. మొఘల్ పాలకులలో ఎవరు స్వతహాగా కళాకారుడు
   ఎ. అక్బర్ బి. జహంగీర్
   సి. బాబరు డి. షాజహాను
2. భారతీయ చిత్రలేఖనలో పర్షియన్ సంప్రదాయాన్ని ప్రవేశపెట్టింది
   ఎ. టర్కీ సుల్తానులు బి. మొఘల్ చక్రవర్తులు
   సి. ఢిల్లీ సుల్తానులు
3. మైథిలి పెయింటింగ్స్ ఏ ప్రాంతానికి చెందినది
   ఎ. బెంగాల్ బి. తమిళనాడు
   సి. బీహార్ డి. ఆంధ్రప్రదేశ్
4. కలంకారీ కళా కేంద్రం ఎక్కడ గలదు
   ఎ. ఆదిలాబాద్ బి. శ్రీకాళహస్తి
   సి. పోచంపల్లి డి. విజయవాడ
5. పోచంపల్లి దేనికి ప్రసిద్ధి
   ఎ. కంచు వస్తువులు బి. చందనం వస్తువులు
   సి. చీరలు డి. షాల్స్

**జవాబులు :**

1. లేప్య చిత్రాలు జానపద సాహిత్యాన్ని సూచిస్తాయి.
2. బట్టలపై గీసిన లైన్ డ్రాయింగ్‌ను సూచిస్తాయి.
3. నేలపై గీసిన చిత్రలేఖనం.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

4. పశ్చిమ దక్కన్ ప్రాంతంలోని అజంతా గుహలలో చూడవచ్చును.
5. గోడలపై గీసిన చిత్రాలు.
6. పర్షియన్ రాజప్రాసాదాలలోని సంస్కృతి.
7. పవిత్రగ్రంథాలను వెలువరించడం, కుడ్యచిత్రాల స్థానంలో వ్యక్తిగత సూక్ష్మరూపాలు కావడం.
8. పికాక్ బ్లూ (నెమలిరంగు).
9. మినిఏచర పెయింటింగ్స్ .
10. తైలవర్ణ చిత్రాలకు.
11. బెంగాల్ స్కూల్ ఆఫ్ ఆర్ట్.
12. శాంతినికేతన్.
13. ఫ్రాన్సిస్ న్యూటన్ సోజవ.
14. అల్పన.
15. మైధిలి పెయింటింగ్.
16. బీహార్.
17. నాలుగు రకాల మట్టిరంగులు.
18. కలం అనగా పెన్ బ్రష్, కరి అనగా సాంకేతిక పద్ధతి అనిఅర్థం.
19. శ్రీకాళహస్తి.
20. మహారాష్ట్రకు చెందిన గిరిజన కళ.
21. గోండ్, కోల్ గిరిజన గృహాలు.
22. గిరిజన స్త్రీలు గీయుదురు.
23. తెల్లరంగు, రైస్‌పేస్టు, వెజిటబుల్ గ్లూన్.
24. నలచదరంగాను, త్రికోణాకారంగాను, వృత్తాలుగాను ఉండును.
25. కాళీఘాట్.
26. వాటర్ కలర్స్.
27. అతి సామాన్యమైన వస్తువులను కళాత్మకంగా సృష్టించడం.
28. కాశ్మీర్ ఎంబ్రాయిడరీ చేసిన షాల్స్‌కు ప్రసిద్ధి.
29. తివాచీలు, నామ్‌దార్, సిల్క్, వాల్‌నట్ ఉడ్ ఫర్నీచర్‌లకు ప్రసిద్ధి.
30. ఆంధ్రప్రదేశ్.
31. అస్సాం.
32. బంకురా, టెర్రాకొట్టా.

**IV**
1. కుడ్య చిత్రాలు.
2. శిలలను.
3. జైన.
4. గ్రంధాలలో చిత్రాలు.
5. కుడ్య చిత్రాలు.
6. అందమైన చిత్రాలు.
7. త్రిడైమెన్షనల్.
8. మిని ఏచర్.
9. తైలవర్ణ.
10. ప్రోగ్రెసివ్ ఆర్టిస్టు.
11. మెడ్రాస్ స్కూల్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్

**V**
1. జహంగీర్ (బి)
2. టర్కీ సుల్తానులు(ఎ)
3. బీహార్ (ఎ)
4. శ్రీకాళహస్తి (బి)
5. చీరెలు (సి)



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యుల్-5.2

# ప్రదర్శన కళలు - సంగీతం, నాట్యం, నాటకం

## I. 5 మార్కుల ప్రశ్నలు

**1. భారతీయ సంస్కృతిలో ప్రదర్శన కళ ఔన్నత్యాన్ని వివరించండి?**

జ. 1. భారతీయ సంస్కృతిలో ప్రదర్శన కళలు అంతర్భాగాలు గానే ఉంటువస్తున్నాయి

2. మొదట్లో ఈ కళలను మత, సామాజిక భావాల ప్రచారానికే పరిమతం చేయడం జరిగింది.

3. మతబోధకుల సందేశాలను ప్రజలకు చేయవేడానికి నాటకాలను ఉపయోగించెడివారు. ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి ఈ నాటకాలకు సంగీతం, నాట్యం జోడించారు.

4. ఈ రకమైన కళలే ప్రదర్శనకళలు. వీటిని జనులను జాగృతం చేయదానికి, విద్యాబోధన చేయడానికి ఒక ప్రముఖ మాద్యంగా ఉపయోగించడం జరిగింది.

5. క్రమంగా ఈ ప్రదర్శన కళలు జనాన్ని రంజింపచేసే సాధనాలుగా మారాయి. శతాబ్దాల గడిచాక ఈ కళారూపాలు ఆధ్యాత్మిక, మానసిక, కళాత్మక భావాల ప్రపంచానికి, విలువల వ్యాప్తికి ఉపకరణాలుగా రూపొందాయి.

**2. వేదకాలం నుండి మధ్యయుగాల కాలంనాటి భారతీయ సంగీత అభివృద్ధిని వివరించండి?**

జ. 1. భారతీయ సంగీతమునకు మూలం సామవేదం. "సామవేదం" లోని శ్లోకాలను నియమబద్ధం చేసి గానం చేయటం జరిగేది. నిర్ధారించిన స్వరం, స్థాయిలను అనుసరించే వేదఋక్కులు గానం నేటికి అనుసరించెదరు.

2. క్రీ.పూ 2వ శతాబ్దం క్రీ.శ 2వ శతాబ్దాల మధ్యకాలంలో రచించిన భరతుని "నాట్యశాస్త్రం"లో భారతీయ సంగీతానికి 6 అధ్యాయాలు కేటాయించుట జరిగింది.

3. 8,9వ శతాబ్దానికి మధ్యకాలంలో రచింపబడిన మతంగుడి "బృహద్దేశి"లో రాగాలను గురించిన చర్చ ప్రప్రధమంగా కానవచ్చును. 13వ శతాబ్దంలో సారంగదేవుని సంగీత రత్నాకరంలో 264 రాగాలను ప్రస్థావించుట జరిగెను. ఈ కాలంలోనే రకరకాల వాద్యాలను కనుగొనడం జరిగింది.

4. గీతగోవిందం ప్రజల ముందుకు ఈ కాలంలోనే వచ్చుట జరిగింది.

5. మధ్యయుగంలో సూఫీ, భక్తి ఉద్యమకారులు సంగీతాన్ని ప్రజలలోకి కవ్వాలీల రూపంలో కీర్తనలు, భజనల రూపంలో తీసుకొని వెళ్ళిరి. కొత్తకొత్త రాగాలను కనిపెట్టారు. ఈ మధ్యయుగ కాలంలోనే భారతీయ సంగీతం కర్ణాటక సంగీతంగాను, హిందుస్థాని సంగీతంగాని విడిపోయి అభివృద్ధి చెందింది.

**3. హిందుస్థానీ సంప్రదాయ సంగీతం గూర్చి వివరించండి?**

జ. 1. ఢిల్లీ సుల్తానులు, అమీర్ ఖుస్రో (1253-1325) ఎడిల కాలం నాటి సంగీత సంప్రదాయం హిందుస్థాని సంగీతమునకు ప్రారంభ రూపంగా భావించవచ్చు.

2. ఈ కాలంలో అమీర్‌ఖుస్రో సితార్‌ను, తబలాను కనుగొని హిందుస్థాని గానానికి సహకార వాద్యాలుగా ప్రవేశపెట్టడం జరిగింది.

3. అమీర్‌ఖుస్రో ఎన్నో కొత్త రాగాలను ప్రవేశపెట్టం జరిగిందని ప్రతీతి.

4. హిందుస్థాని సంగీతంలో వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ సంప్రదాయాలను "ఘరానాలు" అంటారు. హిందుస్థాని సంగీత విద్యాంసులు ఏదో ఒక ఘరానాకు చెందిన వారై ఉంటటారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

5. ఘరానాలు అనగా సంగీత సంప్రదాయ కుటుంబాలని అర్థం. ఒకొక్క కుటుంబానికి దాని ప్రత్యేక లక్షణాలుంటాయి. గురుశిష్య పరంపర పద్ధతిలో పనిచేస్తాయి. ముఖ్యమయిన ఘరానాలు: గ్వాలియర్, కిరానాఘరానా, జయపూర్ ఘరాన.

**4. కర్ణాటక సంగీతము గూర్చి వివరించండి?**

జ. 1. క్రీ.శ 1700 నుండి 1850 మధ్యకాలం కర్ణాటక సంగీతమునకు సువర్ణ కాలముగా చెప్పవచ్చును.

2. ఈ కాలంలోని వారే సంగీతత్రిమూర్తులు

1. త్యాగరాజు 2. శ్యామశాస్త్రి 3. ముత్తుస్వామి దీక్షితులు

3. పురంధరదాసు కూడా కర్ణాటక సంగీత విద్యాంసులలో ముఖ్యుడు. వీరిని కర్ణాటక సంగీత పితామహుదు అని పిలుచుదురు. త్యాగరాజును ఒక మునిపుంగవునిగా కర్ణాటక సంగీత ప్రధాతగా మన్నలను పొందినాడు.

4. సంగీత త్రిమూర్తుల రచనలను కృతులు అంటారు. ఇవి భక్తి ప్రధానమైనవి. వీరు సంగీతములో ఎన్నో ప్రయోగాలు చేసినారు.

5. కర్ణాటక సంగీత సంప్రదాయంలో వీణ, మృదంగము, ఘటం వంటివి సహకార వాద్యలుగా ఉపయోగించుదురు.

**5. బ్రిటిష్ పరిపాలన ఫలితంగా భారతీయ సంగీతము నందు వచ్చిన మార్పును వివరించండి?**

జ. 1. బ్రిటిష్ పాలన ఫలితంగా మనదేశంలో పాశ్చాత్యా సంగీతం కాలుమోపింది.

2. మన సంగీతానికి సహకార వాద్యాలుగా వయోలిన్, క్లారినెట్ వాద్యాలను ఉపయోగించడం మొదలుపెట్టారు.

3. రంగస్థలం మీద సంగీత విభావరుల సందర్భంలో ఆర్కెస్ట్రాను వాడటం మొదలయింది.

4. క్యాసెట్ రూపంలో సంగీతం శ్రోతలకు వినిపించడం జరిగింది.

5. సామన్య జనం కూడా సంగీతాన్ని ఆలకించి అనుభూతి పొందే అవకాశం కలిగింది.

**6. "జానపత సంగీతము" గురించి తెలుపండి?**

జ. 1. సామాన్య ప్రజల గుండె చప్పుళ్ళను వినిపించేది జానపద సంగీతం వారి భావోద్వేగానికి అక్షరరూపం ఇచ్చి వీనులకు విందు చేస్తుంది.

2. మనిషి జీవితంలోని సంఘటనలను ఇతివృత్తంగా తీసుకొని అత్యంత సరళమైన పదాలలో పాడిన సంగీతమే జానపద సంగీతం

3. జానపద సంగీతమునక ఒక అర్థం, ఒక సందేశము ఉంటుంది.

4. చారిత్రక సంఘటనలను మతపరమైన కార్యాకలాపాలను వర్ణించడానికి మాధ్యంగా ఇది ఉపయోగపడుతుంది.

5. మన దేశంలో వివిధ రకాలైన జానపద సంగీతం ప్రాంతాల వారిగా చలామణిలో ఉన్నది. అవి.

1. 'మండ్' – రాజస్థానీ 2. 'భట్టిలి' – బెంగాలి 3. గుల్‌రాజ్ – కాశ్మీర్ 4. 'పాండ్యన్' – మధ్యప్రదేశ్ జానపద సంగీతము

**7. భారతదేశ ముఖ్యనాటక కళారీతులను వివరించండి?**

జ. 1. మనదేశములో ముఖ్య నాట్య కళారీతులు 1. కథక్ 2. మణిపురి 3. భరతనాట్యం 4.ఒడిస్సి 5. మోహిని అట్టం 6. కథాకళి

2. దక్షిణ భారతంలో భరతనాట్యం, మోహిని అట్టమ్ దేవాలయ ప్రదర్శన కోసమే ఎక్కువగా ఉపయోగించడం జరిగింది.

3. కేరళలో కథాకళి యక్షగాన రూపంలో రామాయణ మహాభారతములను వివరించగా, కథక్, మణిపురి నాట్యకళ కృష్ణుని రాసక్రీడలను ప్రదర్శించడానికి ఉపయోగ పడుచున్నది



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

4. ఒడిస్సి నృత్యం జగన్నాథుని కీర్తించడానికి ఉపయోగించుదురు.
5. కథక్ సంగీతానికి మధ్యయుగం నాటి రాజస్థాన్‌లలో హిందుస్థాని సంగీతానికి సంబంధించిన ట్రిమి గజల్స్‌లో కనిపించే ప్రణయ అంగవిక్షేపనలు ప్రదర్శించేవారు.

**8. భరతుని నాట్యశాస్త్రంలో 'నాటకకళ' వివరించండి?**

1. ప్రదర్శన కళల సంగీతం, నాట్యం, నాటక కళలకు భరతుని నాట్యశాస్త్రం ఒక ప్రామాణిక గ్రంథం.
2. నాట్యశాస్త్రం ప్రధానంగా నాటక కళను గూర్చి వివరించండి.
3. అయితే నాట్యం, నాటకం అవిభాజ్యములని భరతుని అభిప్రాయం
4. అసుర పరాజయ' 'అమృత మథన' అనే నాటకాలను తయారుచేసారు.
5. నాటకానికి సంబంధించి నటుడు, నటి, సంగీతం, నాట్యం, సంగీత వాద్యమలు, సంభాషణలు, ఇతివృత్తాలు, రంగస్థలం వంటి అంశాలను ప్రస్తుతించాడు.
6. నాటకానికి ఒక ఆవరణం అవసరం సూచించాడు.
7. భరతుని కాలంలోనే నాటకకళ ఎంతో ఉచ్ఛస్థితిలో ఉండేదని స్పష్టమవుతుంది.

**9. భరతుని కాలం తరువాత నాటక కళ యందు సంభవించిన మార్పులు వ్రాయండి?**

1. ప్రాచీన కాలం నుండి 10వ శతాబ్దం వరకు విద్యావంతుల భాష సంస్కృతమలోనే ఉండెడిది. అందువల్ల నాటకములన్ని సంస్కృతములోనే ఉండెడివి.
2. క్రింది వర్గాలకు చెందిన పాత్రల సంభాషణలు ప్రాకృతములో ఉండెడివి. ఈ భాషను పాత్రోచితము ఉపయోగించెడి వారు.
3. కౌటిల్యుని అర్థశాస్త్రం, కాళిదాసు 'అభిజ్ఞాన శాకుంతలం' వాత్సాయన 'కామసూత్రం' సంస్కృతములోనే రచించడం జరిగింది.
4. 10వ శతాబ్దం నాటికి ప్రాకృతనాటకాలు లోక ప్రియం అయ్యాయి
5. 14వ శతాబ్దంలో విద్యాపతి ప్రసిద్ధి నాటక రచయిత హిందీ ఇతర భాషలను కూడా ప్రవేశపెట్టాఉ. పాటల రూపంలో నాటకాలు ఇదే కాలంలో అభివృద్ధి చెందాయి.
6. ఆ తర్వాత కాలం మేధావులు, సామాన్య ప్రజలు వలనె నాటకాలు కూడ రెండు రకాలుగా అభివృద్ధి చెందింది.

**10. బ్రిటిష్ పాలనలో నాటక కళలోని మార్పు వివరించండి?**

1. 18వ శతాబ్దంలో ఒక ఆంగ్లేయుడు కలకత్తాలో ఒక నాటక ప్రదర్శనకు అనువైన థియేటర్ నెలకొల్పాడు
2. ఈ కాలంలో షేక్స్పియర్ నాటకాలు భారత నాటక రంగాన్ని ఎంతో ప్రభావితం చేసాయి.
3. సంప్రదాయ రంగస్థలానికి, విద్యావంతులు ఏర్పాటు చేసిన నాటికి ఎంతో తేడా కనిపించును.
4. ఈ కాలం థియేటర్‌ను వ్యాపార ప్రయోజనాలకు ఎలా వాడుకొనవచ్చునో ఒక ఫార్సీ తన థియేటర్ ద్వారా చూపాడు.
5. ఈ కాలంలో నాటకాలు మనిషి జీవితంలోని సంఘనలను ఇతివృత్తంగా చేసుకొని రచించడం ప్రారంభమైనది
6. ఈ కాలంలో జానపద కళా రూపాలను నాటకాలతో మేళవించి ప్రదర్శించడం ప్రారంభమైనది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. కర్ణాటక సంగీతం, హిందుస్థానీ సంగీతంతేడాలు వ్రాయండి?**

| కర్ణాటక సంగీతం | హిందుస్థానీ సంగీతం |
|---|---|
| 1. ఇది భారతదేశ దక్షిణప్రాంత సంగీతము | 1. ఇది ఉత్తరప్రాంతీయ సంగీతము |
| 2. గురుశిష్య పరంపర ద్వారా అభివృద్ధి చెందింది | 2. ఘరానాలు, గురుశిష్య పరంపర ద్వారా అభివృద్ధి సాధించింది. |
| 3. మృదంగం, వయోలిను మొదలగు వాద్యములు సహాకార వాద్యములుగా ఉపయోగించుదురు | 3. తబలా, హార్మోనియం మొదలగు వాద్యములు సహాకర వాద్యములుగా ఉపయోగించుదురు |

**2. భారతీయ ప్రసిద్ధ జానపద సంగీత కళారూపాల పేర్లను వ్రాయండి. వాటి ప్రదర్శనలో ఇతివృత్తాలను తెల్పండి?**

జ. 1. "మండ్ రాజస్థానీ జానపద సంగీతం

2. "భటైలి" బెంగాలిబ జానపద సంగీతం

3. 'గుల్‌రాజ్' కాశ్మీర్ జానపద సంగీతం

4. "పాండ్యని' మధ్యప్రదేశ్ జానపద సంగీతం

చలైలి, 'మండ్' జీవితంలోని సంఘటనల ఆధార ఇతివృత్తంతో ప్రదర్శించబడును.

వివాహాలు, పండుగలు, పబ్బాలు వంటివే వీరి ప్రదర్శనల ఇతివృత్తాలు.

'గుల్‌రాజ' యొక్క ఇతివృత్తం సంప్రదాయంగా వచ్చు నమ్మకములు

'పాండ్యనీ' యొక్క ఇతివృత్తం యధార్థ ఘటనలు.

**3. ఆధునిక భారతదేశ నాట్యకళాకారుల పేర్లు ఐదింటిని, వారి నాట్య సంప్రదాయమును వివరించండి?**

జ. 1. పండిట్ బిరు మహరాజ్ – కథక్ సాంప్రదాయము

2. స్వప్నసుందరి – కూచిపూఇడి సాంప్రదాయము

3. కీలూచరన్ మహాపాత్ర – ఒడిస్సి

4. డాక్టర్ పద్మాసుబ్రమణ్యం – భరతనాట్యం

5. మాధవిమద్గల్ – ఒడిస్సి

6. పండిట్ గోపికృష్ణ – కథక్

**4. గడచిన కొద్ది దశాబ్దాల నుంచి నాట్యకళాకారుల స్థాయి మార్పులను వివరించండి?**

జ. 1. పూర్వకాలంలో స్త్రీ నాట్య కళాకారులను సమాజం చిన్నచూపు చూసేది

2. గడిచిన కొన్ని దశాబ్దాల కాలంనుండి గౌరవనీయ కుటుంబాల యువతీయువకులు తమ మూర్తిమత్వ లక్షణాలను, స్థాయిని మెరుగు పరచుకొనే ఉద్దేశంతో నాట్యంలో అమిత ఆసక్తి చూపుతున్నారు.

3. కొన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో నాట్యవిభాగాలు కూడా ఉన్నాయి. కళాకారులకు జాతీయ అవార్డులు, పురస్కారాలు ఇవ్వడం జరుగుతోంది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**5. శాస్త్రీయ నాటకాలు, జానపద నాటకాలకు బేధాలు వ్రాయండి?**

జ.

| శాస్త్రీయ నాటకాలు | జానపద నాటకాలు |
|---|---|
| 1. నాటక లక్షణములు ముఖ్యము | 1. స్వచ్ఛంద భావ ప్రకటన ముఖ్యము |
| 2. వీటిభాష సంస్కృతం | 2. వీటి భాష మాండలీకం |
| 3. మేధావి వర్గాల నాటకాలు | 3. సామాన్య ప్రజల నాటకాలు |

**6. వివిధ రకాల నాటిక పద్ధతుల పేర్లను వ్రాయండి?**

జ. 1. స్టేజ్ థియేటర్
2. రేడియో థియేటర్
3. నుక్కర్ లేదా వీధి నాటకాలు
4. మోనోడ్రామ
5. సంగీత థియేటర్
6. షార్ట్‌స్కిట్స్
7. ఏకాంక నాటికలు మొదలగునవి

**7. ప్రదర్శన కళలు ప్రస్తుత స్థితిని వివరించండి?**

జ. 1. ప్రస్తుతం మూడు రకాల కళలు సుప్రతిష్టమౌతున్నాయి
2. గాంధర్వ విద్యాలయం మొ॥ సంగీత సంస్థలు సంగీత నాట్యకళలలో శిక్షణనిస్తున్నాయి. ఈ స్కూళ్ళు కాలేజీలు, విశ్వవిద్యాలయాలలో, శిక్షణా సౌకర్యం, అధ్యయనం సౌకర్యం కల్పించడం జరుగుతోంది.
2. ఈ కళలలో సంగీత సమ్మేళనాలు, ఉపన్యాసములు, ప్రదర్శనలు విద్యాసంస్థలలో, అకాడమీలలో సంస్థలలో ఏర్పాటు చేస్తు ఈ కళల ప్రచార్యానికి ప్రగతికి తమవంతు కృషి చేస్తున్నాయి.
3. భారత ప్రభుత్వం గూడ ఈ కళల ప్రచార్యానికి దేశ విదేశాలలో ప్రదర్శనలు మొ॥నవి ఏర్పాటు చేస్తు, కళల ఉన్నతికి చేయూతను కల్పించుచున్నది.

**8. మానవ మూర్తిమత్తం ఈ కళల వలన పెరుగును. వివరించండి?**

జ. 1. కళలు మానవుని ఆత్మ గౌరవాన్ని ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టిస్తాయి.
2. కళల పట్ల నిబద్ధత, ఆరాధన భావం ఉంది మంచి ఫలితాలు లభిస్తాయి. ఈ కళను అభ్యసించేవారికి మనశ్శాంతి స్వయం నియంత్రణ ఇతరులపట్ల ప్రేమాభిమానాలు ఏర్పడతాయి. ఈ కళలతో ప్రతికూల భావాలు పోవును.
3. ఈ కళారూపాలతో పరిచయము, సంబంధమున్న వారు తప్పనిసరిగా వారి మూర్తిమత్వం పెంచుకొని, ఉత్తమ మానవులుగా చెలామణి అవుదురు.

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. తొలి భారతీయ సంగీత మూలం ఏది?
2. మతంగుని సంగీత గ్రంధము పేరు?
3. అక్బర్ కోర్టులోనని అత్యంత ప్రసిద్ధి చెందిన విధ్వాంసుడు?
4. కర్ణాటక సంగీత ప్రధాత ఎవరు?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

5. భారతీయ సంగీతంలో ఉపయోగించి పాశ్చాత్య విద్యలు ఏవి?
6. నాట్యకళలోని 3 భాగాలు ఏవి?
7. భరతుడు రచించిన నాటకాలు ఏవి?
8. మేఘ దూతమ్ రచయిత ఎవరు?
9. పండిట్ గోపికృష్ణ ఏ నాట్యరీతికి చెందిన కళాకారుడు?
10. కూచిపూడి ఏ రాష్ట్రానికి చెందిన నాట్యకళ
11. నాటక కళలో హిందీ ఇతర భాషలను ప్రవేశపెట్టిన రచయిత ఎవరు?
12. ప్రసిద్ధ సంగీత సంస్థలు ఏవి?

## IV. ఖాళీలు పూరించండి

1. ప్రదర్శన కళలకు సంబంధించిన తొలిగ్రంధం ________
2. జయదేవుడు ________ రాగ కావ్యాన్ని రచించాడు.
3. అక్బర్ కాలంలో ________ అనే సంగీత విద్యాంసుడు కూడా ప్రసిద్ధి చెందినవాడు
4. హిందుస్థాని సంగీత విద్వాంసులు ఏదో ఒక ________ కు చెందినవాడై ఉంటారు
5. సంగీత త్రిమూర్తుల రచనలను ________ అంటారు.
6. ________ అనే విషాద గీతాన్ని మొహర్రం సందర్భంగా ముస్లింలు ఆలపించుదురు
7. పంటలు కోతల సందర్భంలో ________ నాట్యాన్ని అస్సాం ప్రజలు ప్రదర్శించుదురు.
8. మధ్య యుగకాలంలో రాజస్థాన్‌లలో ప్రదర్శించే నాట్య కళారూపం ________
9. భరతుని గ్రంధంలో ________ అనే కమ్యూనిటిని గురించిన ప్రస్తావన ఉన్నది.

## V. జతపరచండి

| | | |
|---|---|---|
| ఎ. గీత గోవిందం | ( ) | 1. తంత్రీవాద్యము |
| బి. మృదంగము | ( ) | 2. సితార్ విద్యాంసుడు |
| సి. వీణ | ( ) | 3. బెంగాలి జానపద సంగీతము |
| డి. పండిట్ రవిశంకర్ | ( ) | 4. చర్మవాద్యము |
| ఇ. భటైలి | ( ) | 5. జయదేవుడు. |

## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

22. హిందుస్థానీ సంగీతానికి ఆద్యుడు

ఎ. గోపాల్ నియక్     బి. స్వామి హరిదాస్

సి. అమీర్ ఖుస్రో     డి. ఆన్‌సెన్

23. సంగీత రత్నాకరమును రచించినది

ఎ. భరతుడు     బి. సారంగదేవుడు

సి. బృహద్దేశి     డి. జయదేవుడు

24. 'ద్రుపద్' ధమర్ అనునది



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

ఎ. కర్ణాటక సంగీత సాంప్రదాయం   బి. హిందుస్థానీ సాంప్రదాయం
సి. జానపద సాంప్రదాయం   డి. పాశ్చాత్య సంగీత సాంప్రదాయం

25. భారతీయ సంగీతములో ఉపయోగించే పాశ్చాత్య వాయిద్యము
ఎ. డ్రమ్స్   బి. సాక్సోఫోను
సి. వయోలిను   డి. ఫ్లూటు

26. హర్షచరితం నాటకము రచించినది
ఎ. కాళిదాసు   బి. బానభట్ట
సి. జయశంకర్‌ప్రసాద్   డి. మధుసూధన్

**జవాబులు :**

**III.**
1. సామవేదం
2. బృహద్దేశి
3. తాన్‌సేన్
4. త్యాగరాజు
5. వయోలిన్ లేదా క్లారినెట్
6. నృత్య, నృత్య నాట్య
7. అసుర పరాజయ, అమృతమధన
8. కాళిదాసు
9. కథక్
10. ఆంధ్రప్రదేశ్
11. విద్యాపతి
12. గాంధర్వ మహావిద్యాలయ లేదా ప్రయోగ సంగీత సమితి

**IV.**
1. నాట్యశాస్త్రం
2. గీత గోవిందం
3. బైజు బావర
4. ఘరానాకు
5. కృతులు
6. సోజ్‌క్వాని
7. బిహూ నాట్యం
8. కథక్
8. 'సహిటాష్'

**V.** ఎ, బి, సి, డి, సి

**VI.**
1. సి
2. బి
3. బి
4. సి
5. బి



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యుల్-5.3

# భారతీయ భవన నిర్మాణకళ

## I. 5 మార్కుల ప్రశ్నలు

**1. భారతీయ దృక్పధ భవన నిర్మాణ కళా మూలాలను వివరించండి?**

జ.
1. గుహలనే ఆవాసంగా చేసుకొని మానవుడు చేపట్టిన నిర్మాణాలలోనే భవన నిర్మాణకళ ప్రారంభమైనది.
2. ప్రకృతినుండి, మృగకీట కాదులనుండి రక్షణ మేరకు ప్రారంభమైనది,
3. విశాలమైన ఇళ్ళ నిర్మాణంలో కళాత్మకంగాను, నయనానంద కరంగాను భవన నిర్మాణకళ అభివృద్ధి చెందింది.
4. మానవుని ఆకాంక్షల, అవసరాల ననుసరించి మార్పులు చెందుతూ వచ్చింది.
5. ఊహాశక్తి, వనరుల అందుబాటు, నైపుణ్యాలు, నిర్మాతల శక్తి యుక్తులు, శ్రామికుల నైపుణ్యం వంటి వివిధ అంశాలు భవన నిర్మాణ కళలో భారతీయత పరిణితి చెందింది.

**2. హరప్పా శిధిలాల ప్రముఖ లక్షణాలను తెల్పండి?**

జ.
1. జనవాసాల నిర్మాణ నైపుణ్యం క్రీ॥పూర్వం 3వ శతాబ్దంలోనే ప్రారంభమైనట్లు తెలుస్తుంది.
2. జనవాసాలను నదీ తీరప్రాంతములో ఏర్పరచుకొనటం వలన నీటివనరుల లభ్యత, రవాణా సౌలభ్యం, కట్టుదిట్టమైన రక్షణ సౌకర్యాల కల్పనకు అనువుగా భావించడం జరిగింది.
3. నదీ ప్రవాహం లేని ప్రాంతాల్లో గృహలన్నింటికి ఎత్తైన ప్రహరీ గోడలు నిర్మించుటకు కన్పిస్తుంది.
4. నగరాలలో దీర్ఘచతురస్రాకారంలోని గ్రిడ్ నమూనా లే ఔట్ ఉండటం
5. బాగా కాల్చిన బంకమట్టి ఇటుకలను భవన నిర్మాణ సామగ్రిగా ఉపయోగించడం
6. విశాలమైన భవనాలు నిర్మించి పాలన మరియు వాణిజ్య కేంద్రాలుగా ఉపయోగించడం
7. పాలన మరియు వాణిజ్య కేంద్రాలలో ధాన్యసేకరణ మరియు పంపిణీ వ్యవస్థలున్నట్లుగా స్పష్టమౌతుంది.
8. హరప్పా ప్రజలు నిర్మించుకొన్న స్నానవాటికలను 'గ్రేట్‌బాత్'లని అంటారు. ఇవి ఆనాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకలు.
9. నగరపాలనకు ఒక రాజకీయ అధికార వ్యవస్థ ఉన్నట్లుగా దాని కొరకు దుర్గం(కోటను) నిర్మించినట్లు తెలుస్తుంది.
10. తీరప్రాంతాలలో ఓడరేవులు ఉన్నట్లు ప్రస్ఫుటమౌతుంది.

**3. బౌద్ధ స్థూపాల నిర్మాణం గూర్చి వ్రాయండి?**

జ.
1. బుద్ధుడి అవశేషాలను భద్రపరచిన స్థలాలలో బౌద్ధ స్థూపాల నిర్మాణం జరిగింది.
2. బుద్ధుని జీవతంలో ప్రధాన ఘట్టాలు జరిగిన ప్రదేశంలో కూడ స్థూపాల నిర్మాణం జరిగింది.
3. బుద్ధుని జన్మస్థలమైన 'లుంబిని'లో మొదటి స్థూపం నిర్మించబడింది.
4. గయలోని బోధివృక్షం క్రింద జ్ఞానోదయం పొందిన స్థలంగా రెండవ స్థూపం నిర్మించబడింది.
5. బుద్ధుడు ప్రవచనాలు చేసిన మొదటి ప్రదేశం "సారానాధ్" లో మూడవ స్థూపం నిర్మించడం జరిగింది.
6. బుద్ధుని నిర్యాణ స్థలమైన "కుషినగర్'లో నాల్గవ స్థూపం నిర్మించబడింది.
7. ఈ స్థూపనిర్మాణాలు మట్టి దిబ్బలతో నిర్మించబడినవి



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**4. భవన నిర్మాణంలో 'మొఘలు'ల విశిష్టతలను తెల్పండి?**

జ. 1. మొఘలుల రాకతో స్వదేశీ, విదేశీ కళల సంశ్లేషణం అత్యున్నత స్థాయికి చేరుకొంది.

2. మొఘలుల మొట్టమొదటి నిర్మాణం హుమాయున్ సమాధి(ఢిల్లీ) ఎర్రరాతితో నిర్మించబడింది.

3. అక్బర్ ఆగ్రా, ఫతేపూర్ సిక్రీలలో కోటలు, బులం దర్వాజా మొఘల్ సామ్రాజ్య వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది.

4. మొఘల్ చక్రవర్తులలో షాజహాన్ గొప్ప నిర్మాత. చలువరాతితో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన తాజ్‌మహల్‌ను ఆగ్రాలో నిర్మించారు.

5. ఢిల్లీలోని ఎర్రకోట, జమ్మామసీద్‌లు షాజహాన్ కల నిర్మాణాలే.

**5. భారతదేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రముఖ నిర్మాణాల గూర్చి తెల్పండి?**

జ. 1. ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌ను డిజైన్ చేసింది. ఒక ఆస్ట్రియన్ ఆర్కిటెక్ట్ 'స్ప్రియన్'

2. ఢిల్లీలోని ఎస్.సి.ఓ.పి. సముదాయాన్ని, జవహర్ వ్యాపార భవనాన్ని డిజైన్ చేసింది రాజరావల్

3. ఢిల్లీలోని సి.ఐ.ఇ.టి. భవనాన్ని స్థానిక వనరులు వినియోగించి డిజైన్ చేసినవాడు స్టిప్స్

4. ఛండీఘడ్‌లోని భవనాలను డిజైన్ చేసింది ఒక ఫ్రెంచ్ ఆక్కిటెక్ట్

5. ఢిల్లీలోని తనాబ్ ప్యాలెస్‌లో ఎల్.ఐ.సి. భవనాన్ని డిజైన్ చేసింది బొంబాయి(ముంబాయి)కి చెందిన లార్ల్యకొర్రియా

6. హరప్పా నాగరికత నేటి ఆధునిక నాగరికతలలో భవన నిర్మాణ వైవిధ్యాలను చెప్పండి?

| జ. హరప్పానాగరికత | ఆధునిక నాగరికత |
|---|---|
| 1. నీటివనరులున్నచోటుల్లో ఆవాసాలు ఏర్పరచుకోవడం | 1. నీటివనరులు లేకపోయినప్పటికీ ఆవాసాలు ఏర్పరచుకోవడం |
| 2. నదీ ప్రవాహాలు లేనిప్రాంత గృహాలన్నింటికీ ఎత్తైన ప్రహరీ గోడలు నిర్మించడం | 2. ఎత్తైన ప్రహరీ గోడల నిర్మాణం లేకపోవడం |
| 3. నగరాలలో దీర్ఘచతురస్రాకార గ్రిడ్ నమూనా లేఅవుట్‌లు ఉండటం | 3. నగరాలలో దీర్ఘచతురస్రాకార పాటించని లే అవుట్ ఉండటం |
| 4. పాలనాయంత్రాంగ భవనాలు కేంద్రీకృతంగా ఉండటం | 4. పాలనాయంత్రాంగ భవనాలు విడివిడిగా వుండటం |
| 5 రవాణాకు ఓడరేవులను నిర్మించుకొనే పద్ధతి మార్గాల | 5. రవాణాకు ఓడరేవులే కాకుండా భూ, వాయు రవాణా వ్యవస్థలను నిర్మించుకొనడం |

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. ప్రాచీన భవన నిర్మాణదశ ఆవశ్యకత, ఉనికిని గూర్చి తెల్పండి?**

జ. 1. గుహలనే ఆవాసంగా చేసుకొన్న మానవుడు చేపట్టిన నిర్మాణాలలోనే భవన నిర్మాణ కళ ప్రారంభమైంది.

2. ప్రకృతి నుంచి, మృగ కీటకాల నుండి రక్షణ పొందదానికి నిర్ణయించుకొన్న ఆదిమానవుని ప్రయత్నంలోనే ఈకళకు అంకురార్పణ జరిగింది.

3. విశాలమైన, నయనానందకరమైన ఇండ్లను నిర్మించుకొనడం జరిగినపుడు ఈ కళ అభివృద్ధి చెందింది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**2. భవన నిర్మాణ కళారూపాల గూర్చి తెల్పండి?**

జ. 1. వివిధ కాలాల్లోనే మత సాంప్రదాయాలు నుంచి అనేక అంశాలను దృష్టిలో ఉంచుకొని భారతీ భవన నిర్మాణం చేపట్టడం జరిగింది.

2. భవనాలపై చెక్కిన బొమ్మలు, ప్రతీకలు వంటివి మనదేశంలోని సాంస్కృతిక వైవిధ్యాన్ని స్పష్టం చేస్తున్నాయి,

3. భవన నిర్మాణ కళపై అనేక చారిత్రక సంఘటనలు ప్రభావం, బాహ్య శక్తుల ప్రభావం కూడా చెరగని ముద్ర వేసింది.

**3. కేవ్ ఆర్కిటెక్చర్ (గృహ నిర్మాణం) గూర్చి తెల్పండి?**

జ. 1. భారతీయ వాసెత నిర్మాణంలో క్రీ.పూ 2వ శతాబ్దం, 10వ శతాబ్ధం మధ్యకాలంలో 1000కి పైగా గుహలను నిర్మించడం జరిగిందది.

2. మహారాష్ట్రలోని అజంతా, ఎల్లోరా గుహలు, ఒరిస్సాకు చెందిన ఉదయగిరి గుహలు ప్రసిద్ధి చెందిన భారతీయ గుహనిర్మాణాలు.

3. ఈ గుహలలో బౌద్ధ విహారాలు, చిత్రాలను, మండపాలను, స్థంబాలపై హిందూ దేవతామూర్తులను చెక్కి ఉండటం చూడవచ్చు.

**4. 'నాగరశైలి' గూర్చి వ్రాయండి?**

జ. 1. ఉత్తర, తూర్పు భారతదేశంలో ఆలయ నిర్మాణంలో పాటించే ఒక ప్రత్యేక శైలినే 'నాగరశైలి' అంటారు.

2. 'నాగరశైలి' లో నిర్మించే ఆలయాలన్నింటిలో శిఖరాలు, గర్భగృహం, మంటపాలు నిర్మితమై ఉంటాయి.

3. ఈ రకమైన మూస నిర్మాణాలు ఉండే ఆలయ నిర్మాణ శైలిని 'నాగరశైలి'

**5. ఢిల్లీలోని కుతుబ్‌మీనార్ గూర్చి వ్రాయండి?**

జ. 1. ఢిల్లీలోని కుతుబ్‌మీనార్ టవర్ ఎత్తు 70 మీటర్లు

2. పైకి పోను పోను సన్నగా ఉండి, 5 అంతస్థులను కలిగి ఉంటుంది.

3. ఇందులో అందమైన చెక్కడాలు, రాతలు కన్పిస్తాయి

**5. ఒరిస్సాలోని ప్రసిద్ధ ఆలయాలు ఎక్కడెక్కడ నిర్మించబడ్డాయో పేర్కొనండి?**

జ. 1. ఒరిస్సాలోని గంగపాలకులు లింగేశ్వర ఆలయాన్ని నిర్మించారు

2. భువనేశ్వర్‌లోని ముక్తేశ్వర ఆలయం, పూరీలోని జగన్నాధ ఆలయం, జగత్ప్రసిద్ధిగాంచిన ఆలయాలు

3. 'కోణార్క్'లో సూర్యదేవ ఆలయాన్ని మొదటి నరశింహదేవ నిర్మించాడు.

**7. రధాకృతి ఆలయాలుగూర్చి వ్రాయండి?**

జ. 1. రాష్ట్ర రాజులు నిర్మించిన రథాలయాలు మహబలిపురంలో ఉన్నాయి

2. కోణార్క్ మొదటి నరశింహాదేవ రధాకృతిలో సూర్యదేవ ఆలయాన్ని నిర్మించారు.

3. వీటిని రాన్‌కట్ ఆలయాలుగా పేర్కొనటం జరిగింది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. చుట్టూ ఎత్తైన గోడలున్న నగరాలను నిర్మించుకొనడానికి కారణమేమి?
2. ప్రాచీన భారతదేశంలో నగర నిర్మాణాలలో చక్కటి డ్రైనేజి వ్యవస్థ దేనికి ప్రత్యేక లక్షణంగా పేర్కొనవచ్చు?
3. హరప్పా కాలంనాటి భవన నిర్మాణంలో ఏప్రత్యేక లక్షణం కన్పిస్తుంది?
4. నాట్యం చేస్తున్న అమ్మాయి రూపాన్ని చెక్కిన కంచుప్రతిమ ఏ ప్రాంత త్రవ్వకాలలో బయల్పడింది?
5. బుద్ధునికి జ్ఞానోదయమైన ప్రాంతమేది?
6. సామాన్య ప్రజలు, బౌద్ధ సన్యాసుల మధ్య చర్చలకోసం వేటిని నిర్మించారు?
7. ఎవరి యొక్క కళలను పర్షియన్, గ్రీకు కళల సమ్మిశ్రమంగా చెబుతారు?
8. చంద్రగుప్తుని రాజ ప్రసాదంలోని 'రాజభవంతి' మొత్తం దేనితో తయారు చేయబడిందని చరిత్రకారులు పేర్కొన్నారు
9. ఆంధ్రప్రాంతంలో ఏ కళా సాంప్రదాయం శాతవాహనుల ఆదరణ, ప్రోత్సాహంతో అభివృద్ధి చెందింది.
10. ఒరిస్సాలోని గుహనిర్మాణం (కేవ్ ఆర్కిటెక్చర్)కు ఉదాహరణ ఏది?
11. సముద్రతీరంలో తీర ఆలయాలను నిర్మించిన ప్రాచీన పాలకులెవరు?
12. బనారసి (కాశీ) లోని ప్రముఖ ఆలయమేది?
13. ఒరిస్సాలోని జగత్ప్రసిద్ధ గాంచిన జగన్నాధ ఆలయం ఎక్కడుంది?

## IV. ఖాళీలు పూరించండి

1. అశోకుని కాలంలో ఏకశిలా స్థంభాలపై ______________ బోధనలను ప్రవచనాలను చెక్కడం జరిగింది
2. సాంచీ స్థూపం గేట్‌లపై అందమైన శిల్ప నిర్మాణాలు ______________ కథలను తెలియజేస్తాయి
3. అజంతా, ఎల్లోరా గుహల నిర్మాణం ______________ ఆర్కిటెక్చర్‌గా ఉదాహరింపవచ్చు
4. మహాబలిపురంలోనని రథాలయం ______________ రకమైన నిర్మాణశైలికి ప్రతీక
5. కాంచీపురం కైలాసనాధ్ ఆలయం ______________ ఆలయాలకు ఉదాహరణగా పేర్కొనవచ్చు
6. ఖెండెల్లా పాలకులు మధ్య మధ్యప్రదేశ్‌లోని ______________ ఆలయాలను నిర్మించారు.
7. రాజస్థాన్‌లోని మౌంటాబు, దిల్‌వారా ఆలయాల______________ పాలకుల కాలంలో జరిగింది
8. కోల్‌కత్తాలోని సుప్రసిద్ధ ఆలయం ______________ ఆలయం
9. ఢిల్లీ సుల్తానుల కట్టడాలు______________ దాసులకు తట్టుకొని నిలబడగలిగాయి
10. ఎర్రరాతినుపయోగించి నిర్మించిన అద్భుతభావన నిర్మాణము______________
11. ప్రపంచాద్భుతాలలో ఒకటైన తాజ్‌మహల్‌ను కట్టించినది______________
12. ఢిల్లీలోని భవన నిర్మాణ శిక్షణ కేంద్రం పేరు______________
13. ఢిల్లీలోని ఎల్.ఐ.సి భవన్ డిజైన్______________
14. పదమూడో శతాబ్ధంలో______________ లు భారతదేశం రావడంతో భవన నిర్మాణ కళలో అనేక నూతన పోకడలు ప్రారంభమైనాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## V జతపరచండి

| ఎ | | బి |
|---|---|---|
| ఎ. ఆంధ్రప్రదేశ్ | ( ) | 1. అజంతా ఎల్లోరాగుహలు |
| బి. గుజరాత్ | ( ) | 2. ఖజరహో ఆలయాలు |
| సి. మధ్యప్రదేశ్ | ( ) | 3. ఉదయగిరి గుహలు |
| డి. ఒరిస్సా | ( ) | 4. సొమనాథ్ ఆలయం |
| ఇ. మహరాష్ట్ర | | |

## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. భారతీయ భవన నిర్మాణశైలిని మతపరంగా ఎన్నిరకాల కళలుగా విభజించవచ్చును.
   ఎ. 10 బి.3
   సి. 7డి. 2
2. గుహలనే ఆవాసంగా చేసుకొన్న మానవుడు చేపట్టిన నిర్మాణాలతోనే క్రింది కళ ప్రారంభమైనదని చెప్పవచ్చు.
   ఎ. చిత్రకళ బి. నాట్యకళ
   సి. భవననిర్మాణ కళ డి. సంగీతకళ
3. హరప్పా, మొహంజదారో ప్రాంత త్రవ్వకాలలో ఏ నాగరికత కన్పిస్తుంది?
   ఎ. సింధునాగరికత బి. గ్రీకు నాగరికత
   సి. చీలీనాగరికత డి. పర్షియన్ నాగరికత
4. ప్రాచీన భవన నిర్మాణ కళా సంస్కృతిలో మురుగునీటి పారుదల సౌకర్యాల కల్పన క్రింది శతాబ్దికాలంలో ప్రారంభమైనట్లు తెలుస్తుంది.
   ఎ. క్రీ.పూ 1వ శతాబ్దం బి. క్రీ.పూ. 10వ శతాబ్దం
   సి. క్రీ.పూ 5వ శతాబ్దం డి. క్రీ.పూ 3వ శతాబ్దం
5. బుద్ధుని నిర్యాణస్థలమైన క్రింది ప్రదేశములో నాల్గవ స్థూపం నిర్మించబడింది
   ఎ. తొట్ల కొండలో బి. గయలో
   సి. సారానాద్‌లో డి. కుషినగర్‌లో
6. ఆలయ నిర్మాణ ప్రారంభం ఈ కాలంలోనే జరిగింది
   ఎ. గుప్తులు బి. శాతవాహనులు
   సి. పల్లవులు డి. చోళులు
7. చంద్రగుప్త మౌర్యుని ఆస్థానాన్ని సందర్శించిన గ్రీకు రాయబారి
   ఎ. వాస్కోడిగామా బి. మెగస్తనీస్
   సి. అలగ్జాండర్ డి. ఖుస్రో
8. గ్రీకు, భారతీయ కళారీతుల మేళవింపు ఫలితంగా ఏర్పడిన కళాశైలి పేరు
   ఎ. రాక్‌కట్ బి. నాగర
   సి. గాంధారకళ డి. ద్రవిడశైలి



Hamaara Gareeb Private Institute Telegram Group

**జవాబులు**

**III**

1. శత్రువులను రక్షణకు
2. నాగరికతకు
3. నగర నిర్మాణ కౌశలం
4. హరప్పా
5. గయ
6. చైత్యాలను
7. మౌర్యుల కళలు
8. కలపతో
9. అమరావతి కళాసాంప్రదాయం
10. ఉదయగిరి గుహలు
11. పల్లవులు
12. విశ్వనాధ ఆలయం
13. పూరీ

**IV**

1. ధమ్మ
2. జాతక
3. కేవ్ ఆర్కిటెక్చర్ (గుహ నిర్మాణం)
4. రాక్‌కట్
5. ఫ్రీ స్టాండింగ్
6. ఖజురహో
7. సెలంకీ
8. కాళీ
9. మంగోలుల
10. హుమాయున్ సమాధి(ఢిల్లీ)
11. షాజహాన్
12. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్
13. లార్డ్స్ కొర్రియా
14. టర్క్

**V** ఇ, సి, డి, బి

**VI**

| | | |
|---|---|---|
| 1. బి | 2. సి | 3. ఎ |
| 4. డి | 5. డి | 6. ఎ |
| 7. బి | 8. సి | |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యుల్-6.1

# భారతదేశంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానం

## I. 5 మార్కుల ప్రశ్నలు

**1. ఖగోళ శాస్త్రంలోని మౌళిక సమస్యలను పరిష్కరించడానికి ఆర్యభట్ట 499ఎ.డిలో ప్రయత్నించిన ఫలితాలను వివరించండి?**

జ. 1. ఇతని ఆర్యభట్టీయ గ్రంధంలోని 121 కవితల ద్వారా ఖగోళానికి సంబంధించిన లెక్కలు చర్చించడానికి వేర్వేరు విభాగాలు ఏర్పరచాడు.

2. గ్రహణాలు ఏర్పడడానికి కారణాలను కూడా ఈ గ్రంధంలో పొందుపరిచాడు.

3. భూమి గోళాకారంలో ఉండి దాని అక్షంలోనే పరిభ్రమిస్తూ ఉంటుందని వివరించాడు

4. భూమి నీడ చంద్రునిపై పడడం వల్ల గ్రహణం ఏర్పడునని వివరించాడు.

5. వైదిక ఖగోళ శాస్త్ర ప్రతిపాదనలతోయ విభేదించి దానిని శాస్త్రీయ దృక్పధంతో విశ్లేషించి వివరించాడు.

**2. ప్రాచీన భారతదేశంలోనే గణిత శాస్త్రం ఎంతో అభివృద్ధి సాధించిందని ఎట్లు చెప్పగలవు?**

జ. 1. క్రీ.పూ 2వ శతాబ్ధంలో ఆపస్తంబ ఆచరణ సాధ్యమైన రేఖాగణితాన్ని ప్రవేశపెట్టాడు

2. దీనిలో లఘుకోణం, గురుకోణం, లంబకోణాలను చేర్చడం జరిగింది.

3. గణిత శాస్త్రంలో చెప్పుకోదగ్గ ఆవిష్కృణ సంకేత వ్యవస్థ, దశాంత పద్ధతి, '0'ను ఉపయోగించడం

4. '0'ను క్రీ.పూ 2వ శతాబ్ధంలోనే కనుగొనడం జరిగింది

5. ఆర్యభట్ట "బీజగణితాన్ని" కనుగొన్నాడు

6. ఇతడు త్రికోణం ఏరియాను కనుగొనడం వల్ల త్రికోణమితి శాస్త్రం ప్రారంభమైంది.

**3. ' 'చరక సంహిత" గూర్చి వ్రాయుము?**

జ. 1. చరకుడు "చరకసంహిత" అనుగ్రంధాన్ని రచించాడు

2. ఔషధాలు తయారీలో మొక్కలను, ఓషధులను ఉపయోగించడం గూర్చి ఈ గ్రంధం వివరిస్తుంది.

3. ఔషధాలకు సంబంధించి 760 మందు మొక్కలను తెలియజేశాడు

4. మొక్కల వేళ్ళు, బెరడు, పువ్వులు, ఆకులను ఔషధాల తయారీలో ఉపయోగించవచ్చునని తెలిపాడు

5. తీసుకోవల్సిన ఆహారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది.

**4. మధ్యయుగంలో జంతువులు, మొక్కలు వినియోగం ద్వారా జీవశాస్త్రానికి కలిగిన లాభమేమి?**

జ. 1. హంసదేవ అనునతడు మృ-పక్షి శాస్త్ర విషయాల సంకలన గ్రంధాన్ని సిద్ధం చేశాడు.

2. రాజుల సైన్యానికి తోడుగా గుర్రాలు, కుక్కలు, చీతాలు, దేగజాతి పక్షుల పెంపకం జరిగింది.

3. జంతువుల ప్రజననేనం, సంకర జాతుల ఉత్పత్తికి సంబంధించి చేపట్టిన ప్రయోగాలను గురించి జహంగీర్ తన "తుజుక్-ఇ-జహంగీర్‌లో పేర్కొన్నాడు.

4. ఇతడు 36 జాతులకు చెందిన జంతువులను వర్ణించాడు

5. ఇతడు 57 రకాల మొక్కలను అతని ఆస్థాన చిత్రకారులచే చిత్రింపచేశాడు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**5. మధ్యయుగం తొలికాలంలోయ వెలువడ్డ రెండు గణితశాస్త్ర గ్రంధాలను గూర్చి వ్రాయుము?**

జ. 1. "గణితసారం' అను గ్రంధాన్ని శ్రీధర్ రచించారు

2. "లీలావతి' అను గ్రంధాన్ని భాస్కరాచార్యులు రచించారు.

3. గణితసారంలో హెచ్చవేత, భాగాహారం, సంఖ్యలు, ఘనాలు, వర్గమూలాలు, పొడవు, వైశాల్యం కొలవడానికి సూత్రాలను వివరించారు

4. "లీలావతి" గ్రంధంపై బుద్ధి విలాసిని అనువ్యాఖ్యాన గ్రంధాన్ని గణేశ్ దైవజ్ఞ వ్రాసారు.

5. "లీలావతి" గ్రంధాన్ని ఫైదీ అనే రచయిత పర్షియన్ భాషలోకి అనువదించారు.

**6. మధ్యయుగంలో ఔషధ, చికిత్సా రంగాలు ఏవిధంగా అభివృద్ధి చెందాయి?**

జ. 1. వివిధ రకాల జబ్బులకు సంబంధించి ప్రత్యేక ప్రామాణిక గ్రంధాలను వెలువరించడం రోగ నిర్ధారణ కోసం పల్స్, యూరిన్ పరీక్షలు నిర్వహించడం మొదలైంది.

2. "సారంగధర సంహిత" ఔషధంలో నల్లమందు వినియోగాన్ని సమర్ధించండి

3. ఖనిజాలు, లోహపు ఔషధాలున్న "రసచికిత్సా" వ్యవస్థ ప్రారంభించబడింది

4. "యునానీ తిబ్బీ" అనే ప్రత్యేక చికిత్సా విధానం బాగా అభివృద్ధి చెందింది

5. 'తిబ్బీ ఔరంగజేబ్' అను గ్రంధం ఆయుర్వేద వైద్యవిధానంపై ఆధారపడి రచించబడింది.

6. "ముసలాజాతి-దార్షి కొహి" అను గ్రంధం గ్రీకు వైద్య విధానానికి సంబంధించిన వివరాలు తెలియజేస్తుంది.

**7. "భారత అణుశక్తి"ని గూర్చి వ్రాయుము.**

జ. 1. అణుశక్తిని "శాంతి ప్రయోజనాలకే" ఉపయోగించాలనేది భారతదేశ లక్ష్యం

2. 1948లో అటామిక్ ఎనర్జీ కమీషన్ స్థాపించబడింది

3. 1957లో ట్రాంబేలో "బాబా అణు పరిశోధనా సంస్థ" స్థాపించబడింది

4. దేశమంతటిలోకి ఇదే అతిపెద్ద శాస్త్ర సాంకేతిక సంస్థ

5. తారాపూర్, కోట, కల్పకమ్, నరోరా, కకర్‌పారాలలో అణువిద్యుత్ కేంద్రాలు స్థాపించబడ్డాయి.

6. సొంత పరిజ్ఞానం సహాయంతోని న్యూక్లియర్ రియాక్టర్ల నిర్మాణం, నిర్వహణలు చేసుకుంటున్న దేశాలలో భారతదేశం ఒకటిగా నిలిచింది.

**8. ఆధునిక భారతదేశంలో అంతరిక్ష రంగంలో జరిగిన అభివృద్ధిని వివరించండి?**

జ. 1. 1975లో అంతరిక్షంలోకి "ఆర్యభట్ట" ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంతో భారత అంతరిక్ష రంగ అభివృద్ధి ప్రారంభమైంది.

2. సోవియట్ నుండి భాస్కర-1, భాస్కర-2 లను ప్రయోగించింది

3. సొంత ఎస్ఎల్వి-3 రాకెట్ సాయంతో "రోహిణి" ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

4. ఐరోపా అరియాని రాకెట్ సహాయంతో "ఆపిల్" ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

5. ఉపగ్రహం ద్వారా విద్యా కార్యక్రమాలు అందివ్వడం ప్రారంభమైంది.

6. 1983లో ఇన్‌శాట్-1బిని ప్రయోగించడం ద్వారా రేడియో, టెలివిజన్ టెలికమ్యూనికేషన్, వాతావరణ విశేషాలు సేవలు అందివ్వడం జరిగింది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. ప్రాచీన భారతదేశంలో 'ఆర్యభట్ట' ప్రతిపాదనలకు, సాంప్రదాయ సిద్ధాంతాలకు ఉన్న వైవిధ్యాన్ని పేర్కొనండి?**

జ.

| ఆర్యభట్టు ప్రతిపాదనలు | సాంప్రదాయ సిద్ధాంతం |
|---|---|
| 1. భూమినీడ చంద్రునిపై పడడం వలన గ్రహణం ఏర్పడుతుందని వివరించాడు | ఒక రాక్షసి గ్రహన్ని మింగివేడం |
| 2. శాస్త్రీయ అన్వేషణలే ఆధారం | జ్యోతిష్యానికి విశ్వాసం ప్రాతిపదిక |
| 3. గ్రహాల కదలికలను నిశితంగా పరిశీలించడం జరిగింది | గ్రహాల కదలికలపై జ్యోతిష్యం, జాతక చక్రాధ్యనం జరిగింది. |

**2. ప్రాచీన భారతదేశములో గణిత శాస్త్రంలోని చెప్పుకోదగ్గ ఆవిష్కరణ లేవి? వివరించండి.**

జ. 1. సంకేత వ్యవస్థ, దశాంశ పద్ధతి '0'ను ఉపయోగించడం.

2. సంకేత వ్యవస్థ, సంఖ్యలను అరబ్బులు పశ్చిమదేశాలకు చేరవేశారు.

3. క్రీ.పూ। 2వ శతాబ్దంలో '0'ను కనుగొనడం జరిగింది.

**3. శుశృతుడు శస్త్రచికిత్సను గూర్చి వివరించండి?**

జ. 1. శస్త్ర చికిత్సారంగంలో శుశృతుడు ఆద్యుడు.

2. శస్త్రచికిత్స బాధా నివారణలో అత్యుత్తమమైనదని, పొరపాట్లు జరిగే అవకాశాలు లేవని పేర్కొన్నాడు

3. ఆపరేషన్ విధానము గురించి బోన్‌సెట్టింగ్, కంటి శుక్లాలను తీసివేయు విధానము వివరించాడు.

**4. వరాహమిహిరుని గూర్చి వ్రాయుము.**

జ. 1. ఖగోళ శాస్త్రవేత్త

2. 'బృహత్ సంహిత' అను గ్రంధాన్ని రచించాడు

3. చంద్రుడు భూమిచుట్టూ, భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుంటుందని ప్రతిపాదించాడు.

**5. మధ్య యుగంలోని ప్రముఖ గణిత శాస్త్ర గ్రంథం 'లీలావతి' గూర్చి వ్రాయండి?**

జ. 1. భాస్కరాచార్యులు దీనిని రచించారు.

2. గణేశ్ దైవజ్ఞ 'లీలావతి' పై 'బుద్ధి విలాసిని' అనే వ్యాఖ్యాన గ్రంధాన్ని వెలువరించాడు.

3. 'లీలావతి' గ్రంధాన్ని 'పైదీ" అనే రచయిత పర్షియన్ భాషలోకి అనువదించాడు

**6. "జహంగీర్ ప్రకృతి ప్రియుడు" అని ఎట్లు చెప్పగలవు?**

జ. 1. తుజుక్-ఇ-జహంగీర్ అనే తన గ్రంధంలో జంతువుల ప్రజననం, సంకరజాతుల ఉత్పత్తికి చేపట్టిన ప్రస్తావనను పేర్కొన్నాడు.

2. 36 జాతులకు చెందిన జంతువులను వివరించాడు.

3. ఆస్థాన చిత్రకారులచే జంతువులను చిత్రింపచేశాడు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**7. మధ్యయుగంలో రసాయన శాస్త్రం విస్ఫోటకాల తయారీకి తోడ్పడింది?**

జ. 1. తుపాకీ మందు తయారుచేసి, ఉపయోగించడం భారతీయులు నేర్చుకున్నారు.

2. సల్ఫేట్, సల్ఫర్, బొగ్గు మొ॥న రసాయనాలతో తుపాకీ మందు తయారుచేశారు

3. వీటితో రాకెట్‌లను, స్పార్క్‌లను, వివిధ రంగులు చిమ్మే విస్ఫోటకాలను తయారుచేశారు.

**8. మధ్యయుగంలో అబ్జర్వేటరీలను ఎవరు ఎక్కడ నెలకొల్పారు?**

జ. 1. ఫిరోజ్‌షా తుగ్లక్ - ఢిల్లీలో

2. ఫిరోజ్ షా బహ్మనీ - దౌలతాబాద్‌లో

3. జయపూర్ మహరాజు సవాయి జైసింగ్ - ఢిల్లీ, ఉజ్జయిని, వారణాసి, మధుర, జయపూర్‌లలో

**9. మధ్యయుగ భారతదేశంలో నీటి పారుదలకు సంబంధించిన పద్ధతులేవి?**

జ. 1. బావులు, చెరువులు, కాలవలు, రహత్‌లు, ఛరస్‌ల నుంచి నీటిని తోడడానికి తోలుతో చేసిన బకెట్లు ఉపయోగించేవారు.

2. ఇలా తోడడానికి ఎడ్లను ఉపయోగించేవారు

3. ఆగ్రా, దాని పరిసర ప్రాంతాలలో పర్షియన్ వీల్‌లు ఉపయోగించేవారు.

**10. ఐసిఎఆర్ సంస్థ వ్యవసాయదారులకు ఏవిధంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నది?**

జ. 1. 73 వ్యవసాయ కళాశాలలు, 8 వ్యవసాయ ఇంజనీరింగ్ కాలేజీలు స్థాపించింది.

2. 2 పశుగణాభివృద్ధి కాలేజీలు, ఒక డైరీ కాలేజీని స్థాపించిందది.

3. వ్యవసాయదారులకు సాంకేతిక పద్ధతుల ఆవశ్యకతను వివరిస్తుంది.

**11. సి.యస్.ఐ.ఆర్ సంస్థ నుండి వెలువడిన ఉత్పత్తులేవి?**

జ. దేశ వ్యవసాయ యంత్రాలు, రసాయనాలు, ఔషధాలు, క్రిమిసంహారకాలు, ఫుడ్ టెక్నాలజీకి సంబంధించిన వస్తువులు, పూర్తిగా తయారైన తోలు వస్తువులు గాజు, పింగాణీ సామాగ్రి, కలర్ టెలివిజన్‌లు, రిసీవర్‌సెట్లు మొ॥నవి. (ఏవైనా 6 ఉత్పత్తులు)

**12. దేశమంతటికి అతిపెద్ద శాస్త్ర సాంకేతిక సంస్థ ఏది? ఏవైనా 4 భారత అణువిద్యుత్ కేంద్రాలను పేర్కొనుము.**

జ. 1. ట్రాంబేలోని అణుపరిశోధనా సంస్థ మనదేశమంతటికి అతిపెద్ద శాస్త్ర సాంకేతిక సంస్థ

2. తారాపేర్; కోట,కల్పకమ్, నరోరా, కకర్‌పారాలు అణువిద్యుత్ కేంద్రాలు.

**13. అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన సంస్థ భాతర ఉపగ్రహాలేవి? ఇన్‌శాట్ 1బి ఎందుకు ప్రయోగించబడింది.**

జ. 1. ఆర్యభట్ట, భాస్కర్-1, భాస్కర-2, రోహిణి, ఆపిల్, ఇన్‌సాట్1బి. (ఏవైనా 4)

2. ఇన్‌శాట్1బి ప్రయోగించడం ద్వారా అందివ్వడం సులభసాధ్యమైంది.

**14. 'ఓషన్ డెవలప్‌మెంట్ సంస్థ' గురించి వ్రాయండి?**

జ. 1. ఐఓఆర్‌వి సాగరకన్య, ఎఫ్ఓఆర్‌వి సంపద అనే రెండు నౌకలను కలిగివున్నది.

2. నీటిలో భౌతిక, రసాయనిక, జౌలిక, భూగర్భ, భూభౌతిక ఓషనోగ్రఫీకి, మెటలర్జీకి అవసరమైన పరిశోధనావకాశాలున్నాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

3. సీబెడ్‌మైనింగ్, అంటార్కిటికా ప్రాంతంలోని "దక్షిణ గంగోత్రి" అనే రీసెర్చ్ స్టేషన్ నెలకొల్పడం ఈ సంస్థ సాధించిన కొన్ని విజయాలు.

## III. 1 లఘు ప్రశ్నలు 1 మార్కు

1. ఆర్యభట్టీయ గ్రంధంలో ఎన్ని కవితలు(పద్యాలు) ఉన్నాయి?
2. ఏ గ్రంథం ఖగోళశాస్త్రంలోని వివిధ భాగాలను స్పష్టంగా పేర్కొంటుంది?
3. భూమి గోళాకారంలో ఉండి, దాని అక్షంలో పరిభ్రమిస్తూ ఉంటుందని వివరించిన వారెవరు?
4. గ్రహణం ఎట్లు ఏర్పడుతుందని ఆర్యభట్టు వివరించారు?
5. సంప్రదాయ సిద్ధాంతం ప్రకారం గ్రహణం ఎట్టు ఏర్పడుతుందని భావించేవారు?
6. వైదిక గోళశాస్త్ర ప్రతిపాదనలతో విభేదించి, దానిని శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించి వివరించిన వారెవరు?
7. జ్యోతిషానికి ప్రాతిపదిక విశ్వాసం కాగా ఆర్యభట్ట సిద్ధాంతాలకు ఆధారమేది?
8. హరప్పా నాగరికత కాలంనాటి టౌన్‌ప్లానింగ్‌లో వారియొక్క ఏ పరిజ్ఞానం విశిష్టమైనదని తెలుస్తుంది?
9. ఏ శతాబ్ధం నాటికి గణిత శాస్త్రోధ్యయనం ఒక స్వతంత్ర అధ్యయనాంశంగా రూపొందింది?
10. భారతీయ గణిత శాస్త్రం ఏ సూత్రాల ఆధారంగా అభివృద్ధి చెందిందని భావిస్తున్నారు?
11. క్రీ.పూ 2వ శతాబ్దంలో ఆచరణ సాధ్యమైన రేఖా గణితాన్ని ప్రవేశపెట్టిన వారెవరు?
12. లంబ, లఘు, గురు కోణాలను అపస్తంబు ఏ గణిత భాగంలో చేర్చారు?
13. గణిత శాస్త్రానికి సంబంధించిన రేఖాగణితంలో ఆపస్తంబచే చేర్చబడిన అంశాలేవి?
14. బీజగణితాన్ని ఎవరు కనుగొన్నారు?
15. త్రికోణమిత శాస్త్ర ప్రారంభానికి దారితీసిన అంశమేది?
16. సంకేత వ్యవస్థ, సంఖ్యలను పశ్చిమదేశాలకు చేరవేసిన వారెవరు?
17. '0' ఎప్పుడు కనుగొనబడింది?
18. 'బృహత్ సంహిత' రచయిత ఎవరు?
19. వరాహమిహిరుడు రచించిన బృహత్ సంహిత ఏ శాస్త్రపు ప్రముఖ రచన?
20. కాలం, విశ్వశాస్త్రం ఆసక్తిని ప్రేరేపించిన శాస్త్రాలేవి?
21. చంద్రుడు భూమిచుట్టూ తిరుగుతాడని, భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుందని ప్రతిపాదించిన వారెవరు?
22. రోగాలు, చికిత్స, ఔషధం అనువాటిని ప్రథమంగా గుర్తించిన వేదమేది?
23. హేతుబద్ధమైన శాస్త్రాలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి?
24. వైద్యరంగం అభివృద్ధికి ప్రముఖ కేంద్రాలుగా అవతరించచిన పట్టణాలేవి?
25. ఔషధరంగంలో ప్రముఖ గ్రంధాలేవి? వాటి రచయిత లెవరు?
26. శస్త్రచికిత్సా రంగములో ఆద్యుడెవరు?
27. "చరక సంహిత" ఏ విషయం గూర్చి వివరిస్తుంది?
28. "శుశృసంహిత" ఏ విషయం గూర్చి వివరిస్తుంది?
29. "ఆపరేషన్ విధానం" గూర్చి ఏ గ్రంధంలో వివరించబడింది?
30. "బోన్‌సెట్టింగ్", కంటి శుక్లాలు తీసివేయడం గూర్చి ఏ గ్రంధంలో వివరించబడింది?
31. భవిష్యత్ బారతీయ వైద్యశాస్త్ర ప్రగతికి చక్కని బాటలు వేసిన రచన లేవి?
32. "శస్త్రచికిత్స" గురించి ఏ గ్రంధంలో వివరించబడింది?
33. ఔషధాలకు సంబంధించి ఎన్నిమందు మొక్కలను గుర్తించారు?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

34. ఏ భావన మధ్యయుగ ప్రారంభంలో శస్త్రచికిత్స దెబ్బతినడానికి కారణమైంది?
35. సింధులోయ తవ్వకాలలో బయటపడిన వస్తువులేవి?
36. భారతదేశంలో నాణ్యమైన మిశ్రమలోహాల తయారీ అత్యున్నత స్థితికి చేరుకున్నదని ఋజువు పరచే నిర్మాణమేది?
37. అజంతాలోని చిత్రాలు వేటి నాణ్యతకు నిదర్శనాలు?
38. భారతదేశంలో ఈనాటికీ చెక్కు చెదరకుండా నిలచిన గొప్ప పేరుపొందిన చిత్రాలేవి?
39. భూగోళ శాస్త్ర అధ్యయనం అనివార్యమగుటకు కారణమేమి?
40. వేటి ద్వారా భౌగోళిక విశేషాలను పుష్కలంగా పోగు చేయడమైనది?
41. ఏ సమాచారం ఆధారంగా పురాణాల సంకలనం జరిగింది?
42. వరాహమిహిరు డెవరు?
43. ఆర్యభట్టు ఎవరు?
44. ఖగోళ శాస్త్రానికి సంబంధించి "ఆర్యభట్టు"ని రచనలలో ప్రసిద్ధమైనదాన్ని తెలపండి?
45. ఏ కాలంలో గణిత శాస్త్రం ప్రత్యేక అధ్యయనాంశంగా రూపొందింది?

## III.2. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. ఏయే శతాబ్దాల మధ్యకాలాన్ని "మధ్యయుగం" అంటారు?
2. మక్తాబ్‌లు, మదర్సాలు ఎవరి ప్రధావ ఫలితంగా ఏర్పడ్డయి?
3. మధ్యయుగ భారతదేశంలో శాస్త్రీయమైన విద్యా ప్రణాళికలను అనువదించిన సంస్థలేవి?
4. మధ్యయుగ భారతదేశంలో రేషనల్ సైన్సెస్‌లో నిష్ణాతులైన వారెవరు?
5. మృగ-పక్షి-శాస్త్ర విషయాలను సంకలన గ్రంధుగా వ్రాసిన వారెవరు?
6. మధ్యయుగ భారతదేశంలో జీవశాస్త్రానికి సంబంధించినంత వరకు అక్బరుకు వేటిపై మంచి ఆసక్తి ఉండేది?
7. "తుజుక్-ఇ-జహంగీర్" రచయిత ఎవరు?
8. ఏ గ్రంధంలో జహంగీర్ "జంతువుల ప్రజననం", సంకర జాతుల ఉత్పత్తి గురించి ప్రస్తావించాడు?
9. మధ్యయుగ భారతదేశంలో ప్రకృతి ప్రియుడైన రాజెవరు?
10. జహంగీర్ ఆస్థాన చిత్రకారులు ఎన్ని రకాల మొక్కలను చిత్రీకరించారు?
11. గణిత సార రచయిత ఎవరు?
12. భాస్కరాచార్యుల చే రచించబడిన గణితశాస్త్ర గ్రంధమేది?
13. గణేశ్ దైవజ్ఞ రచించిన వ్యాఖ్యాన గ్రంధమేది?
14. "బుద్ధి విలాసిని" అనునది ఏ గ్రంధంపై చేసిన వాఖ్యాన గ్రంధం.
15. భాస్కరాచార్యులు రచించిన "లీలావతి" గ్రంధం పై చేసిన వ్యాఖ్యాన గ్రంధమేది?
16. "బుద్ధి విలాసిని" అనునది ఏ గ్రంధంపై చేసిన వ్యాఖ్యాన గ్రంధం.
17. "లీలావతి" గ్రంధాన్ని పర్షియన్ భాషలోకి అనువదించిన వారెవరు?
18. అటుల్లా రష్ది ఎవరి కాలం వాడు?
19. షాజహాన్ కాలంలో బీజ గణితాన్ని అనువదించిన వారెవరు?
20. నీలకాంత జ్యోతిర్యిద్ ఎవరి ఆస్థానంలో ఉండేవాడు?
21. "తాజిక్"ను సంకలనం చేసిన వారెవరు?
22. రాతకోసం కాగితాన్ని ప్రవేశపెట్టడానికి పూర్వం దక్షిణ భారత దేశీయులు తమ రచనలను వేటిపై వ్రాసేవారు?
23. రాతకోసం కాగితాన్ని ప్రవేశపెట్టాడానికి పూర్వం ఉత్తర భారత దేశీయులు తమ రచనలను వేటిపై వ్రాసేవారు?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

24. ఏ యుగంలో కాగితాన్ని ఉపయోగించడం మొదలైంది?
25. ఎవరి కాలంలో కాగితపు పరిశ్రమ మైసూరులో ప్రారంభమైంది?
26. మొగలులకు తెలిసిన ఏ సాంకేతిక విషయాన్ని అవగాహన చేసుకొని భారతీయులు విస్ఫోటకాలను తయారుచేయడం మొదలుపెట్టారు?
27. మధ్యయుగ భారతదేశంలో ఫిరంగులను తయారు చేయాడాన్ని గురించి పేర్కొన్నదెవరు?
28. నూర్జహాన్ తల్లి కనిపెట్టినట్లు ప్రతీతి పొందిన అత్తరు ఏది
29. దౌలతాబాద్‌లోని అబ్జర్వేటరీని ఎవరు నెలకొల్పారు?
30. ఢిల్లీలోని ఒక “ఆబ్జర్వేటరీ పోస్ట్”ను నెలకొల్పిన వారెవరు?
31. ఫిరోజ్‌షా ఆస్థానంలోని ఖగోళ శాస్త్రవేత్త ఎవరు?
32. “యంత్రజ” అనే ఆస్ట్రనామికల్ పరికరాన్ని కనిపెట్టినదెవరు?
33. మధ్యయుగ భారతదేశంలో ఆర్యభట్టపై వ్యాఖ్యాన గ్రంధం రచించిన దెవరు?
34. ఖగోళ శాస్త్ర విషయంలో ఇస్లామ్ భావాలను అధ్యయనం చేసిన వారెవరు?
35. 5 ఖగోళ శాస్త్రశాలలను ఏర్పాటుచేసిన జయపూర్ మహారాజెవరు?
36. ఔషధంలో నల్లమందు వినియోగాన్ని సమర్ధించిన గ్రంధమేది?
37. మధ్యయుగంలో అభివృద్ధి చెందిన ప్రత్యేక చికిత్సా విధానమేది?
38. యునానీ వైద్య విధానాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టిన వారెవరు?
39. “మజనీ-ఇ-దియా” అనే వైద్య గ్రంధ సంకలనాన్ని వెలువరించిన వారెవరు?
40. “తిబ్బీ ఫిరోజ్ షాహీ” అనే గ్రంధ రచయిత ఎవరు?
41. “తిబ్బీ ఔరంగజేబ్” అనుగ్రంధం వైవిధ్య విధానంపై ఆధారపడి రచించబడింది?
42. “ముసలాజాతి-దార్‌షికొహి” అను గ్రంధ రచయిత ఎవరు?
43. మధ్యయుగంలో రచించబడిన ఏగ్రంధం గ్రీకు వైద్య విధానాన్ని వివరిస్తుంది?
44. కుంకుమ పువ్వు పండే ప్రాంతమేది?
45. మధ్యయుగంలో నల్లమందుకు ప్రఖ్యాతి చెందదిన ప్రాంతాలేవి?
46. మధ్యయుగంలో ఏ ప్రాంతంలో పర్షియన్ వీల్ ఉపయోగించేవారు?
47. ఏ విధానాలను వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టి జెసువైట్ మంచి ఫలితాలు సాధించాడు?
48. మధ్యయుగం తొలిరోజుల్లో వెలువడిన ప్రముఖ గణిత శాస్త్ర గ్రంధాలను తెలపండి?

## III.3 ఒక మార్కు ప్రశ్నలు

1. సైన్స్ అంటే టెక్నాలజీ అని సంస్థను భారత ప్రభుత్వం ఎప్పుడు ఏర్పాటు చేసింది?
2. శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి సాదించే లక్ష్యంతో భారతప్రభుత్వం 1971లో ఏర్పాటు చేసిన సంస్థ ఏది?
3. ఏ లక్ష్యంతో భారతప్రభుత్వం సైన్సు అండ్ టెక్నాలజీ అను సంస్థను ఏర్పాటు చేసింది?
4. ఐడిఎఆర్ ను విస్తరించండి?
5. పౌరుల ప్రయోజనాలు, రక్షణ అవసరాలను దృష్టి యందుంచుకొని పరిశోధనలు చేస్తున్న సంస్థ లేవి?
6. ఐసిఎఆర్ ను విస్తరించండి?
7. డిఆర్‌డిఓను విస్తరించండి?
8. ఏ ప్రయోజనాలకు అణుశక్తిని ఉపయోగించాలనేది భారత లక్ష్యం?
9. “ఆటమిక్ ఎనర్జీ కమిషన్” ఎప్పుడు స్థాపించబడింది?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

10. “బాబా అణుపరిశోధనా సంస్థ” ఎప్పుడు, ఎక్కడ స్థాపించబడింది?
11. భారతదేశంలోని రెండు అణువిద్యుత్ కేంద్రాలను తెలపండి?
12. భారతదేశపు మొట్టమొదటి అంతరిక్ష ఉపగ్రహమేది?
13. ఆర్యభట్ట ఉపగ్రహం అంతరిక్షంలోకి ప్రవేశించబడిన సం။ము తెలపండి?
14. సోవియట్ దేశం ప్రయోగించిన రెండు భారత ఉపగ్రహాలను తెలపండి?
15. భారతదేశపు ఏ రాకెట్ ద్వారా రోహిణి ఉపగ్రహం ప్రయోగించబడింది?
16. ఇన్‌శాట్1బి ఎప్పుడు ప్రయోగించబడింది?
17. ఏ పథకం ద్వారా శిశుమరణాలు రేటు బాగా తగ్గింది?
18. ఏ సం။లో “ఓషన్ డెవలప్‌మెంట్ సంస్థ” స్థాపించబడింది?
19. అంటార్కిటికా ప్రాంతంలో భారత ప్రభుత్వంచే స్థాపించబడిన రీసెర్చ్ పేరేమి?
20. ఓఆర్‌వి సాగరకన్య, ఎఫ్ఓఆర్‌వి సాగర్ సంపదలు వేటి పేర్లు?

## IV.1. ఖాళీలు పూరించండి

1. ఆర్యభట్టీయ గ్రంథంలోని కవితలు(పద్యాల) సంఖ్య ____________
2. ఖగోళ శాస్త్రంలోని వివిధ విభాగాలను ____________ అనుగ్రంథం స్పష్టంగా పేర్కొంటుంది.
3. భూమి గోళాకారంలో ఉండి దాని ____________ లోనే పరిభ్రమిస్తున్నదని ఆర్యభట్ట వివరించాడు.
4. భూమి నీడ ____________ పై పడడం వల్ల చంద్రగ్రహణం ఏర్పడుతుందని ఆర్యభట్ట వివరించాడు.
5. ఒక రాక్షసి ____________ ను మింగడంవల్ల గ్రహణం ఏర్పడుతుందని సాంప్రదాయం సిద్ధాంతం తెలియజేస్తుంది.
6. ఆర్యభట్ట ప్రతిపాదనలు ____________ ప్రతిపాదనలకు భిన్నమైనది
7. జ్యోతిషానికి విశ్వాసం ప్రాతిపదిక, ఆర్యభట్ట సిద్ధాంతాలకు ____________ ఆధారం.
8. క్రీ.శ ____________ వ శతాబ్దం గణిత శాస్త్రాధ్యనం స్వతంత్ర అధ్యయనాంశంగా రూపొందింది.
9. సుల్వ సూత్రాల ఆధారంగా అభివృద్ధి చెందిన భారతీయ శాస్త్రం ____________
10. ఆచరణ సాధ్యమైన రేఖాగణితాన్ని ప్రవేశపెట్టిన వాడు ____________
11. గణితశాస్త్రంలో చెప్పుకోదగ్గ ఒక ఆవిష్కరణ ____________
12. ‘0’ను కనుగొనబడిన శతాబ్దం ____________
13. బీజగణితాన్ని కనుగొనిన వాడు ____________
14. త్రికోణం ఏరియాను కనుగొనినవాడు ____________
15. త్రికోణ ఏరియాను కనుగొనడం ____________ శాస్త్ర ప్రారంభానికి దారితీసింది.
16. బృహత్ సంహిత ____________ శాస్త్రంలో ప్రముఖమైన రచన
17. బృహత్ సంహిత రచయిత ____________
18. చంద్రుడు ____________ చుట్టూ తిరుగుతుంటాడని వరాహమిహిరుడు ప్రతిపాదించెను.
19. భూమి ____________ చుట్టూ తిరుగుతుంటుందని వరాహమిహిరుడు ప్రతిపాదించాడు.
20. రోగాలు, చికిత్స, ఔషధం అనేవాటిని గురించి ____________ వేదంలో పేర్కొనడం జరిగింది.
21. దగ్గు, డయేరియా వంటి వ్యాధులను గురించి ____________ వేదంలో పేర్కొనడం జరిగింది.
22. హేతుబద్ధమైన శాస్త్రాలు క్రీ.పూ ____________ నుండి ప్రారంభమయ్యాయి
23. ప్రాచీన భారతదేశంలోని ____________ పట్టణం వైద్యరంగం అభివృద్ధికి ప్రముఖమైనది
24. “చరక సంహిత” రచయిత ____________
25. “శుశృ సంహిత” రచయిత ____________



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

26. ఔషధాల తయారీలో మొక్కలను, ఔషధాలను ఉపయోగించడాన్ని వివరించిన గ్రంథం ______________
27. ప్రాచీన భారతదేశంలో శస్త్రచికిత్స ఒక ప్రత్యేక విభాగంగా క్రీ.శ ______________ శతాబ్దంలో ప్రారంభమైది.
28. శస్త్ర చికిత్సకు ఆద్యుడు ______________
29. ఆపరేషన్ విధానం గూర్చి వివరించబడిన ప్రాచీన భారతదేశ ప్రసిద్ధ గ్రంథం ______________
30. ఔషధాలకు సంబంధించి చరకసంహితలో తెలియజేసిన మందు మొక్కల సంఖ్య ______________
31. కుతుబ్‌మీనార్ సముదాయంలోని స్థంభాలు నాణ్యమైన __________ లోహాల తయారీకి ఒక గొప్ప ఋజువు.
32. అజంతాలోని చిత్రాలు ప్రాచీన భారతదేశంలో వాడిన ______________ నాణ్యతకు నిదర్శనాలు
33. తీర్థ అనే భావన ______________ యుగం తొలిదశలో తెరపైకి వచ్చింది.

**IV.2.**

1. 11వ శతాబ్ధం నుండి 18వ శతాబ్ధం వరకు ఉన్న కాలాన్ని ______________ యుగం అంటారు
2. షేక్ అబ్దుల్లా, షేక్ అజీజుల్లాలు ______________ సైన్సెస్‌లో నిష్ణాతులు
3. మృగ-పక్షి-శాస్త్ర విషయాల సంకలన గ్రంధ రచయిత ______________
4. జహంగీర్ ఆస్థానంలోని చిత్రకారులు చిత్రించిన మొక్కల చిత్రాల సంఖ్య ______________
5. “గణితసారం” రచయిత ______________
6. ‘లీలావతి రచయిత ______________
7. “బుద్ధి విలాసిని” రచయిత ______________
8. “గణిత సారం”, “లీలావతి” గ్రంధాలు ______________ శాస్త్రానికి సంబంధించినవి
9. “లీలావతి” అను గ్రంధంపై చేసిన వ్యాఖ్యాన గ్రంథం ______________
10. “లీలావతి” అనుగ్రంధాన్ని ______________ అనే రచయిత పర్షియన్ భాషలోకి అనువదించాడు
11. షాజహాన్ కాలంలో బీజగణితాన్ని అనువదించిన రచయిత ______________
12. “తాజిక్”ను సంకలనం చేసినవాడు ______________
13. నీలకాంత జ్యోతిర్విద్ ______________ ఆస్థానానికి చెందినవాడు
14. “మార్గా నక్షత్ర గణితశాల” నిర్మాత ______________
15. కాగితాన్ని ఉపయోగించడం మొదలైన యుగం ______________
16. మైసూరులో కాగితపు తయారీ పరిశ్రమ స్థాపకుడు ______________
17. ఫిరంగులను తయారు చేయడాన్ని గురించి పేర్కొన్నవాడు ______________
18. నూర్జహాన్ తల్లి కనిపెట్టినట్లు ప్రతీతి పొందిన సుగంధం ______________
19. దౌలతాపూర్‌లో ______________ ఒక అబ్జర్వేటరీని నెలకొల్పాడు
20. ‘యంత్రజ” అనే ఆస్ట్రనామికల్ పరికరాన్ని ______________ అను ఖగోళ శాస్త్రవేత్త కనుగొన్నాడు.
21. “మహేంద్ర సూరి” అనే ఖగోళశాస్త్రవేత్త ______________ ఆస్థానికి చెందినవాడు
22. ఆర్యభట్టపై వ్యాఖ్యాన గ్రంథం రచించినవాడు ______________
23. 5 ఖగోళ శాస్త్ర శాలలను ఏర్పాటు చేసిన జయపూర్ మహరాజు ______________
24. ఔషదంలో నల్లమందును వినియోగించడాన్ని ______________ అనుగ్రంధం సమర్ధించింది
25. మధ్యయుగంలో అభివృద్ధిచెందిన ప్రత్యేక చికిత్సా విధానం ______________
26. ______________ వ శతాబ్ధంలో యునానీ వైద్యవిధానం భారతదేశంలో ప్రవేశపెట్టబడింది.
27. యునానీ వైద్య విధానాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టిన వారు ______________
28. ఆయుర్వేద వైద్య విధానంపై ఆధారపడి రచించబడి, ఔరంగజేబుకు అంకిత మీయబడిన గ్రంధము ______________



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

29. ముసలాజాతి, దార్షికోహి ______________ వైద్య విధానానికి సంబంధించిన వివరాలు తెలియజేస్తుంది.
30. మధ్యయుగంలో భారతదేశంలోని మాల్వా, బీహార్ ప్రాంతాలు ______________ కు ప్రఖ్యాతి చెందాయి.
31. పంటలకు అంట్లు, మడి కట్టడాన్ని ప్రవేశపెట్టి మధ్యయుగంలో మంచి ఫలితాలను సాధించిన వాడు ______________

## IV. 3 ఖాళీలు పూరించండి

1. భారతదేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థను ______________ సం॥లో ఏర్పాడు చేశారు
2. భారతదేశ శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఏర్పాటైన సంస్థ ______________
3. వ్యవసాయదారులకు శాస్త్ర సాంకేతిక పద్ధతుల ఆవశ్యకతను తెలిపే సం౹ ______________
4. భారత దక్షిణ అవసరాల కోసం ఏర్పాటుచేయబడిన పరిశోధనా సంస్థ ______________
5. అణుశక్తిని ______________ ప్రయోజనాలకే ఉపయోగించాలనేది భారతదేశ లక్ష్యం
6. “అటామిక్ ఎనర్జీ కమీషన్” స్థాపించబడిన సం॥ము ______________
7. భారతదేశమంతటికి ______________ అతిపెద్ద శాస్రప్త సాంకేతిక సంస్థ
8. బాబా అణు పరిశోధనా సంస్థ ______________ సం॥లో ఏర్పాడు చేయబడింది
9. కల్పకం అణువిద్యుత్ కేంద్రం ______________ రాష్ట్రంలో ఉంది.
10. మొట్టమొదటి భారతీయ అంతరిక్ష ఉపగ్రహం ______________
11. భాస్కర–1, భాస్కర–2 భారతీయ ఉపగ్రహాలను ప్రయోగించిన దేశం ______________
12. రోహిణి ఉపగ్రహాన్ని ______________ రాకెట్ సహాయంతో అంతరిక్షంలోకి ప్రవేశపెట్టారు
13. ఇన్‌శాట్ 1బి ______________ సం॥లో ప్రయోగించబడింది
14. గ్రామీ ప్రాంతాలలో ______________ ద్వారా ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారు
15. ‘ఓషన్ డెవలప్‌మెంట్ సంస్థ’ స్థాపించబడిన సం॥ము ______________
16. అంటార్కిటికా ప్రాంతంలో భారతప్రభుత్వం ______________ అనే రీసెర్చ్‌స్టేషన్ నెలకొల్పింది
17. గంగాజలాలు ______________ ప్లాంట్‌ల ద్వారా శుద్ధి చేస్తున్నారు.

## V. జతపరచండి

**1**

| ఎ | | బి |
|---|---|---|
| 1. ఆర్యభట్ట | (   ) | ఎ. ఆచరణ సాధ్య రేఖాగణితము |
| 2. వరాహమిహిరుడు | (   ) | బి. ఆర్యభట్టీయ గ్రంధం |
| 3. శుశృతుడు | (   ) | సి. చరక సంహిత |
| 4. చరకుడు | (   ) | డి. శుశృ సంహిత |
| 5. ఆపస్తంబ | (   ) | ఇ. బృహత్ సంహిత |

**3**

| | | |
|---|---|---|
| 1. హంసదేవ | (   ) | ఎ. లీలావతి |
| 2. శ్రీధర్ | (   ) | బి. బుద్ధి విలాసిని |
| 3. భాస్కరాచార్యులు | (   ) | సి. బీజగణితం |
| 4. గణేష్ దైవజ్ఞ | (   ) | డి. మృగ–పక్షి శాస్త్ర విషయాల సంకలనం |
| 5. ఆర్యభట్ట | (   ) | ఇ. గణితసారం |



Hamaara Gareeb Private Institute Telegram Group

**3** విద్యుత్ కేంద్రం — రాష్ట్రము

| | | |
|---|---|---|
| 1. తారాపూర్ | ( ) | ఎ. రాజస్థాన్‌ఔ |
| 2. కోట | ( ) | బి. తమిళనాడు |
| 3. కల్పకమ్ | ( ) | సి. మహారాష్ట్ర |
| 4. నరోరా | ( ) | డి. గుజరాత్ |
| 5. కకర్‌పారా | ( ) | ఇ. ఉత్తరప్రదేశ్ |

**4**

| | | |
|---|---|---|
| 1. 1948 | ( ) | ఎ. బాబా అణు పరిశోధనా సంస్థ |
| 2. 1957 | ( ) | బి. ఓషన్ డెవలప్‌మెంట్ సంస్థ |
| 3. 1971 | ( ) | సి. ఆర్యభట్ట ఉపగ్రహ ప్రయోగం |
| 4. 1975 | ( ) | డి. అటామిక్ ఎనర్జీ కమీషన్ |
| 5. 1981 | ( ) | ఇ. సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ |



## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ఆర్యభట్టీయ గ్రంధంలోని కవితలు(పద్యాల) సంఖ్య
   ఎ. 131 బి. 121
   సి. 141 డి. 151
2. భూమి నీడ---పై పడడం వల్ల చంద్రగ్రహణం ఏర్పడుతుందని ఆర్యభట్ట వివరించారు,
   ఎ. సూర్యునిపై బి. బుధ గ్రహంపై
   సి. చంద్రునిపై డి. శని గ్రహంపై
3. గ్రహణాలు ఏర్పడడానికి కారణాలను ప్రాచీన భారతదేశంలో వివరించిన వాడు
   ఎ. ఆర్యభట్ట బి. చరకుడు
   సి. శుశృతుడు డి. ఆపస్తంబ
4. ఈ శతాబ్దం నాటికి గణిత శాస్త్రాయధ్యనం ఒక స్వతంత్ర అధ్యయనాంశంగా రూపొందింది
   ఎ. 11వ బి. 2వ
   సి. 9వ డి. 3వ
5. సుల్వ సూత్రాల ఆధారంగా అభివృద్ధి చెందిన భారతీయ శాస్త్రం
   ఎ. జంతు శాస్త్రం బి. గణితశాస్త్రం
   సి. భౌతిక శాస్త్రం డి. ఖగోళశాస్త్రం
6. క్రీ.పూ 2వ శతాబ్దంలో ఆచరణ సాధ్యమైన రేఖాగణితాన్ని ప్రవేశపెట్టినవాడు
   ఎ. ఆపస్తంబ బి. ఆర్యభట్ట
   సి. శుశృతుడు డి. చరకుడు
7. '0' ఈ శతాబ్దంలో కనుగొనబడింది
   ఎ. క్రీ.పూ 2వ బి. క్రీ.శ 2వ
   సి. క్రీ.పూ 3వ డి. క్రీ.శ 3వ



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

8. "బృహత్ సంహత" రచయిత ఎవరు?
ఎ. ఆర్యభట్ట బి. చరకుడు
సి. ఆపస్తంబ డి. వరాహమిహిరుడు
9. "భృహత్ సంహిత" ఈ శాస్త్రానికి చెందిన ప్రముఖ రచన
ఎ. భౌతిక శాస్త్రం బి. జంతు శాస్త్రం
సి. వృక్ష శాస్త్రం డి. ఖగోళ శాస్త్రం
10. చంద్రుడు భూమి చుట్టూ, భూమి సూర్యుని చుట్టూ తిరుగునని ప్రతిపాదించినవాడు
ఎ. వరాహమిహిరుడు బి. ఆర్యభట్ట
సి. చరకుడు డి. శుశృతుడు
11. "బీజ గణితాన్ని" కనుగొన్నవాడు
ఎ. చరకుడు బి. శుశృతుడు
సి. వరాహమిహిరుడు డి. ఆర్యభట్ట
12. త్రికోణం ఏరియాను కనుగొన్నవారు
ఎ. మహేంద్రసూరి బి. ఆర్యభట్ట
సి. అటుల్లా రష్దీ డి. హంసదేవ
13. రోగాలు, చికిత్స, ఔషధం అనువాటిని గురించి ప్రధమంగా పేర్కొన్న వేదమేది?
ఎ. ఋగ్వేదం బి. యజుర్వేదం
సి. సామవేదం డి. అధర్వణవేదం
14. ఔషధాల తయారీలో మొక్కలను, ఓషధులను ఉపయోగించడాన్ని ఈ గ్రంథం వివరిస్తుంది.
ఎ. ఆర్యభట్టీయ గ్రంథం బి. బృహత్ సంహిత
సి. చరక సంహిత డి. శుశృసంహిత
15. ప్రాచీన భారతదేశంలో శస్త్ర చికిత్స గురించి వివరించబడిన గ్రంథం
ఎ. చరక సంహిత బి. లీలావతి
సి. శుశృ సంహిత డి. విలాసిని
16. చరకుడు ఔషధాలకు సంబంధించి----మందు మొక్కలను తెలియజేసాడు
ఎ. 365 బి. 1000
సి. 700 డి. 760
17. "శరీర భాగాన్ని కోయడాన్ని మంగలి చేయడమే అని ప్రాచీన భారతదేశములో భావించబడిన చికిత్స---
ఎ. అస్త్ర చికిత్స బి. శస్త్ర చికిత్స
సి. ఆయుర్వేద చికిత్స డి. యునానీ చికిత్స
18. ప్రాచీన భారతదేశంలో చిత్రాలకు వాడిన రంగులు ఇక్కడ ఈ నాటికి చెక్కు చెదరలేదు
ఎ. బొర్రాగుహలు బి. కాశ్మీర్ గుహలు
సి. నీలగిరి గుహలు డి. అజంతా గుహలు
19. క్రీ.శ 11వ శతాబ్దం నుండి 18వ శతాబ్దం వరకు ఉన్న కాలాన్ని ----అంటారు.
ఎ. ప్రాచీన యుగం బి. మధ్యయుగం
సి. నవీనయుగం డి. వేదయుగం



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

20. మృ-పక్షి శాస్త్ర విషయాల సంకలన గ్రంధాన్ని మధ్యయుగంలో వ్రాసినదెవరు?
ఎ. హంసదేవ బి. జహంగీర్
సి. గణేశ్ దైవజ్ఞ డి. శ్రీధర్

21. జహంగీర్ _______________ జాతకులకు చెందన జంతువుల చిత్రాలను గీయించాడు
ఎ. 63 బి. 68
సి. 38 డి. 36

22. జహంగీర్ ఆస్థాన చిత్రకారుడు చిత్రించిన రకరకాల మొక్కల సంఖ్య _______________
ఎ. 36 బి. 57
సి. 63 డి. 75

23. మధ్యయుగ కాలంలో శ్రీధర్‌చే రచింపబడిన గణిత శాస్త్ర గ్రంధం _______________
ఎ. గణిత సారం బి. లీలావతి
సి. బుద్ధి విలాసిని డి. తాజిక్

24. మధ్యయుగ కాలంలో భాస్కరాచార్యులచే రచింపబడిన గణిత శాస్త్ర గ్రంధం _______________
ఎ. బుద్ధి విలాసిని బి. తాజిక్
సి. గణిత సారం డి. లీలావతి

25. "బుద్ధివిలాసిని" అను వ్యాఖ్యాన గ్రంధ రచయిత _______________
ఎ. శ్రీధర్ బి. భాస్కరాచార్యులు
సి. గణేశ్ దైవజ్ఞ డి. అటుల్లారష్దీ

26. లీలావతి గ్రంధాన్ని పర్షియన్ భాషలోకి అనువదించినవాడు _______________
ఎ. అటుల్లా రష్దీ బి. ఫైదీ
సి. గణేశ్ దైవజ్ఞ డి. భాస్కరాచార్యులు

27. అక్బర్ ఆస్థానంలోని నీలకాంత జ్యోతిర్విద్ _______________ ను సంకలనం చేసాడు
ఎ. తాజిక్ బి. వేదాలు
సి. బీజగణితం డి. మృ-పక్షి శాస్త్ర విషయాలు

28. మార్గ-నక్షత్ర గణితశాల నిర్మాత
ఎ. నసీరుద్దీన్ తుసీ బి. నీలకాంత జ్యోతిర్విద్
సి. అటుల్లారష్దీ డి. ఫైదీ

29. వీరి కాలంలో కాగితపు తయారీ పరిశ్రమ మైసూరులో ప్రారంభమైంది
ఎ. అక్బరు బి. బాబరు
సి. టిప్పు సుల్తాను డి. సవాయిజైసింగ్

30. తుజుకి-ఇ-బాబరీ వీటిని తయారు చేయడాన్ని పేర్కొన్నాడు
ఎ. నౌకలు బి. ఫిరంగులు
సి. తుపాకులు డి. భారీ నౌకలు

31. నూర్జహాన్ తల్లి కనిపెట్టినట్లు ప్రతీతి పొందిన సుగంధం
ఎ. గంధము బి. గులాబీ ఎసన్సు
సి. గులాబీ అత్తరు డి. రోజ్‌వాటర్



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

32. మధ్యయుగంలో ఢిల్లీలో ఒక అబ్జర్వేటరీ పోస్ట్‌ను నెలకొల్పినవాడు---
ఎ. ఫిరోజ్ షా తుగ్లక్ బి. ఫిరోజ్ షా బహ్మనీ
సి. హకీమ్ హుస్సేన్ డి. ఆర్యభట్ట

33. ఫిరజ్‌షా బహ్మనీ ఇక్కడ ఒక అబ్జర్వేటరీని నెలకొల్పాడు
ఎ. ఢిల్లీ బి. ఛండీఘడ్
సి. ముంబాయి డి. దౌలతాబాద్

34. మహేంద్రసూరి కనిపెట్టిన ఆస్ట్రనామికల్ పరికరం పేరు ________
ఎ. యంత్రజ బి. మంత్ర
సి. ధృవ డి. భూమిజ

35. 5 ఖగోళ శాస్త్రశాలలను ఏర్పాటుచేసిన సవాయిజైసింగ్ మహారాజు ________ కు చెందినవాడు
ఎ. సంబల్పూరు బి. జబల్పూరు
సి. వేల్పూరు డి. జయపూరు

36. ఔషధంలో నల్లమందు వినియోగాన్ని సమర్థించిన గ్రంథం
ఎ. చరక సంహిత బి. శుశృ సంహిత
సి. సారంగధర సంహిత డి. తిబ్బీఔరంగజేబ్

37. "యునానీ" వైద్య విధానాన్ని 11వ శతాబ్దంలో భారతదేశంలో ప్రవేశపెట్టిన వారు ________
ఎ. ఆంగ్లేయులు బి. ముస్లిములు
సి. ఫ్రెంచివారు డి. అరబ్బులు

38. ఔరంగజేబ్‌కు అంకితమీయబడిన ఈ గ్రంథం ఆయుర్వేద వైద్య విధానంపై ఆధారపడి రచించబడింది
ఎ. తిబ్బీ ఔరంగజేబ్ బి. సారంధర సంహిత
సి. తుజుకి-ఇ-బాబరీ డి. చరక సంహిత

39. మధ్యయుగంలో బాగా అభివృద్ధి చెందిన ప్రత్యే చికిత్సా విధానం ________
ఎ. రసచికిత్స బి. ఆయుర్వేదం
సి. యునాని తిబ్బీ డి. శస్త్ర చికిత్స

40. మధ్యయుగ కాలంలో వ్యవసాయ పద్ధతులలో "మడి, అంట్లు" విధానాన్ని ప్రవేశపెట్టినవాడు.
ఎ. జెసువైట్ బి. మహేంద్రసూరి
సి. నీలకంఠ సోమసుత్వన్ డి. ఫైదీ

41. ఈసం॥లో భారత ప్రభుత్వం "సైన్స్ అండ్ టెక్నాలజీ" సంస్థను ఏర్పాటు చేసింది

42. వ్యవసాయ దారులకు శాస్త్ర సాంకేతిక పద్ధతుల ఆవశ్యకతను వివరిస్తున్న సంస్థ ________
ఎ. డిఆర్‌డిఓ బి. సియస్ఐఆర్
సి. యస్ఐటిఇ డి. ఐసిఎఆర్

43. రక్షణ అవసరాలను దృష్టి యందుంచుకొని పరిశోధన సాగిస్తున్న సంస్థ
ఎ. డిఆర్‌డిఓ బి. సియస్ఐఆర్
సి. యస్ఐటిఇ డి. ఐసిఎఆర్

44. భారతదేశంలో "ఆటమిక్ ఎనర్జీ కమిషన్" స్థాపించబడిన సం॥ము
ఎ. 1950 బి. 1949
సి. 1967 డి. 1977



Hamaara Gareeb Private Institute Telegram Group

45. బాబా అణుపరిశోధనా సంస్థ ఏర్పాటుచేయబడిన సం॥ము

ఎ. 1947 బి. 1957

సి. 1967 డి. 1977

46. ఈ సం॥ములో భారతదేశము తొలిసారిగా అడుగువేసింది

సి. 1976 డి. 1978

47. ఆర్యభట్ట ఉపగ్రహం ప్రయోగించబడిన సం॥ము

ఎ. 1975 బి. 1976

సి. 1977 డి. 1978

48. అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిబడిన భారత ప్రథమ ఉపగ్రహము

ఎ. భాస్కర-1 బి. రోహిణి

సి. భాస్కర-2 డి. ఆర్యభట్ట

49. "రోహిణి" ఉపగ్రహాన్ని ప్రయోగించిన భారత రాకెట్ ______________

ఎ. ఎస్ఎల్వి-1 బి. ఎస్ఎల్వి-2

సి. ఎస్ఎల్వి-3 డి. ఎస్ఎల్వి-4

50. భారతదేశపు భాస్కర-1, భాస్కర-2లను ప్రయోగించిన దేశం

ఎ. అమెరికా బి. సోవియట్

సి. చైనా డి. ఫ్రాన్స్

51. ఇన్సాట్-1బి ప్రయోగించబడిన సం॥ము

ఎ. 1980 బి. 1981

సి. 1982 డి. 1983

52. "సెమికండక్టర్ లిమిటెడ్" ఇక్కడ నెలకొల్పబడింది

ఎ. ఢిల్లీ బి. చండీగర్

సి. ముంబాయి డి. శ్రీనగర్

53. ఈ వ్యాధి భారతదేశంనుండి పూర్తిగా తొలగించబడింది

ఎ. క్షయ బి. మలేరియా

సి. స్మాల్‌ఫాక్స్ డి. స్వైన్ ఫ్లూ

54. "ఓషన్ డెవలప్‌మెంట్ సంస్థ" స్థాపించబడిన సం॥ము

ఎ. 1981 బి. 1982

సి. 1983 డి. 1984

55. "దక్షిణ గంగోత్రి" అను రీసెర్చ్ స్టేషను భారతప్రభుత్వం ఇక్కడ నెలకొల్పింది

ఎ. ఆస్ట్రేలియా బి. దక్షిణ అమెరికా

సి. దక్షిణ ఆఫ్రికా డి. అంటార్కిటికా

56. తారాపూర్ అణువిద్యుత్ కేంద్రం ఈ రాష్ట్రంలో ఉంది

ఎ. రాజస్థాన్ బి. మహారాష్ట్ర

సి. గుజరాత్ డి. తమిళనాడు

57. రాజస్థాన్ లోని అణువిద్యుత్ కేంద్రం ఇక్కడ ఉంది

ఎ. కల్పకమ్ బి. నరోరా

సి. తారాపూర్ డి. కోట



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**జవాబులు :**

**III. 1**

1. 121
2. ఆర్యభట్టీయగ్రంథం
3. ఆర్యభట్ట
4. భూమి నీడ చంద్రునిపై పడడం వల్ల
5. గ్రహాన్ని రాక్షసి మింగడం వల్ల
6. ఆర్యభట్ట
7. శాస్త్రీయ అన్వేషణ
8. రేఖాగణితం, కొలతలు
9. క్రీ.శ. 3వ శతాబ్దాంతం నాటికి
10. సుల్వ సూత్రాలు
11. ఆపస్తంబ
12. రేఖా గణితం
13. లంబ, లఘు, గురు కోణాలు
14. ఆర్యభట్ట
15. త్రికోణం ఏరియా కనుగొనబడడం
16. అరబ్బులు
17. క్రీస్తు పూర్వం 2వ శతాబ్ధం
18. వరాహ మిహిరుడు
19. ఖగోళశాస్త్రం
20. గణితం, ఖగోళశాస్త్రాలు
21. వరాహ మిహిరుడు
22. అధర్వణ వేదం
23. క్రీ.పూ 600
24. తక్షశిల, వారణాసి
25. చరక సంహిత, శుశృ సంహిత
26. శుశృతుడు
27. ఔషధాల తయారీలో మొక్కలను, ఓషధులను ఉపయోగించుట
28. శస్త్రచికిత్స
29. శుశృ సంహిత
30. శుశృ సంహిత
31. చరక సంహిత, శుశృ సంహిత
32. శుశృ సంహిత
33. 760
34. "శరీర భాగాన్ని కోయడమంటే మంగలి చేయడమే" అనుభావన
35. తళతళ మెరిసే పాత్రలు, కంచు, రాగి వస్తువులు
36. కుతుబ్‌మీనార్ సముదాయంలోని ఇనుప స్థంబాలు
37. ఆనాడు వాడిన రంగుల నాణ్యత
38. అజంతా చిత్రాలు
39. ప్రకృతి, మనిషి మధ్య ఎడతెగకుండా సాగే ప్రతిచర్య
40. తీర్థయాత్రల ద్వారా
41. తీర్థయాత్రల ద్వారా పోగుచేసిన భౌగోళిక విశేషాల సమాచారం
42. ఖగోళ శాస్త్రవేత్త
43. ఖగోళ శాస్త్రవేత్త
44. ఆర్యభట్టీయ గ్రంధం
45. క్రీ.శ. 3వ శతాబ్ధం

**III.2**

1. 11వ, 18వ
2. ఇస్లామిక్, యూరోపియన్ల ప్రభావం
3. మక్తాబ్‌లు, మదర్సాలు
4. షేక్ అబ్దుల్లా, షేక్ అజీజుల్లా
5. హంసదేవ
6. మంచిజాతి పశువులు, ఏనుగులు, గుర్రాలు
7. జహంగీర్
8. తుజుక్-ఇ-జహంగీరి
9. జహంగీర్
10. 57
11. శ్రీధర్
12. "లీలావతి"
13. "బుద్ధి విలాసిని"
14. గణేశ్ దైవజ్ఞ
15. బుద్ధి విలాసిని
16. "లీలావతి"



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

17. ఫైదీ
18. షాజహాన్
19. అటుల్లారష్టి
20. అక్బర్
21. నీలకాంత జ్యోతిర్విద్
22. తాటాకులపై
23. భోజ పత్రాలపై
24. మధ్యయుగం
25. టిప్పు సుల్తాన్
26. తుపాకీ మందు తయారీ, వినియోగం 27. తుజుకి-ఇ-బాబరి
28. గులాబీ
29. ఫిరోజ్ షా బహ్మనీ
30. ఫిరోజ్ షా తుగ్లక్
31. మహేంద్ర సూరి
32. మహేంద్ర సూచి
33. నీలకంఠ సోమసుత్వన్
34. కమలాకర్
35. సవాయ్ జై సింగ్
36. సారంగధర సంహిత
37. యునానీ తిబ్బీ
38. ముస్లింలు / మహ్మదీయులు
39. హకీమ్ దియా మొహమ్మద్
40. ఫిరోజ్ షా తుగ్లక్
41. ఆయుర్వేద వైద్య విధానం
42. నసీరుద్దీన్ మొహ్మద్
43. ముసలాజాతి-దార్షి కొహి
44. కాశ్మీర్
45. మల్వా, బీహార్ ప్రాంతాలు
46. ఆగ్రా పరిసర ప్రాంతాలు
47. మడి, అంట్లు కట్టడం
48. గణితసారం, లీలావతి

**III. 3**

1. 1971
2. సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ
3. శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించే లక్ష్యంతో
4. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్
5. సియస్ఐఆర్, డిఆర్డిఓ
6. కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్
7. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్
8. శాంతి
9. 1948
10. 1957లో ట్రాంబేలో
11. తారాపూర్ / కోట / కల్పకం / నరోరా / కకర్ పారా
12. ఆర్యభట్ట
13. 1975
14. భాస్కర-1, భాస్కర -2
15. యస్.యల్.వి -3
16. 1983
17. ఇమ్యునైజేషన్ పథకం
18. 1981
19. "దక్షిణ గంగోత్రి"
20. నౌకలు

**IV.1.**

1. 121
2. ఆర్యభట్టీయ గ్రంథం
3. అక్షం
4. చంద్రుని
5. గ్రహము
6. జ్యోతిష
7. శాస్త్రీయ అన్వేషణలు
8. మూడవ / 3
9. భారతీయ గణిత శాస్త్రం
10. ఆపస్తంబ
11. సంకేత వ్యవస్థ / దశాంశ పద్ధతి / '0' ను ఉపయోగించడం
12. క్రీ.శ 2
13. ఆర్యభట్ట
14. ఆర్యభట్ట
15. త్రికోణమితి
16. ఖగోళ
17. వరాహమిహిరుడు



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

| | | |
|---|---|---|
| 18. భూమి | 19. సూర్యుని | 20. అధర్వణ |
| 21. అధర్వణ | 22. క్రీ.పూ 600 | 23. తక్షశిల / వారణాసి |
| 24. చరకుడు | 25. శుశృతుడు | 26. చరక సంహిత |
| 27. 4వ / నాలుగవ | 28. శుశృతుడు | 29. శుశృతుడు |
| 30. 760 | 31. మిశ్రమ | 32. రంగుల |
| 33. మధ్య | | |

**IV.2.**

| | | |
|---|---|---|
| 1. మధ్య | 2. రేషనల్ | 3. హంసదేవ |
| 4. 57 | 5. శ్రీధర్ | 6. భాస్కరాచార్యులు |
| 7. గణేశ దైవజ్ఞ | 8. గణిత / మధ్యయుగపు గణిత | 9. బుద్ధి విలాసిని |
| 10. ఫైదీ | 11. అటుల్లా రష్టీ | 12. నీలకాంత జ్యోతిర్విద్ |
| 13. అక్బర్ | 14. తుసీ | 15. మధ్యయుగం |
| 16. టిప్పు సుల్తాను | 17. తుజుకి–ఇ–బాబరీ | 18. గులాబీ అత్తరు |
| 19. ఫిరోజ్ షా బహ్మనీ | 20. మహేంద్ర సూరి | 21. ఫిరోజ్ షా |
| 22. నీలకంఠ సోమసుత్వన్ | 23.సవాయ్ జైసింగ్ | 24. సారంగధర సంహిత |
| 25. యునానీ సంహిత | 26. 11 | 27. ముస్లింలు |
| 28. తిబ్బీ ఔరంగజేబ్ | 29. గ్రీకు | 30. నల్లమందు |
| 31. జెసువైట్ | | |

**IV.3.**

| | | |
|---|---|---|
| 1. 1971 | 2. సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ | 3. ఐ సి ఎ ఆర్ |
| 4. డి ఆర్ డి ఓ | 5. "శాంతి" | 6. 1948 |
| 7. బాబా అణు పరిశోధనా సంస్థ | 8. 1957 | 9. తమిళనాడు |
| 10. ఆర్యభట్ట | 11. సోవియట్ | 12. యస్‌యల్‌వి -3 |
| 13. 1983 | 14. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | 15. 1981 |
| 16. "దక్షిణ గంగోత్రి" | 17. సీవేజ్ ట్రీట్‌మెంట్ | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **V.1** | 1.బి | 2. ఇ | 3. డి | 4.సి | 5.ఎ |
| **V.2** | 1.డి | 2.ఇ | 3.ఎ | 4.బి | 5.సి |
| **V.3** | 1.సి | 2.ఎ | 3.బి | 4.ఇ | 5.డి |
| **V.4** | 1.డి | 2.ఎ | 3.ఇ | 4.సి | 5.బి |

**V.1**

| | | |
|---|---|---|
| 1. బి | 2. సి | 3. ఎ |
| 4. బి | 5. బి | 6. ఎ |
| 7. ఎ | 8. డి | 9. డి |
| 10. ఎ | 11. డి | 12. బి |
| 13. డి | 14. సి | 15. సి |
| 16. డి | 17. బి | 18. డి |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

| | | |
|---|---|---|
| 19. బి | 20. బి | 21. ఎ |
| 22. డి | 23. బి | 24. ఎ |
| 25. డి | 26. సి | 27. బి |
| 28. ఎ | 29. ఎ | 30. సి |
| 31. బి | 32. సి | 33. ఎ |
| 34. డి | 35. ఎ | 36. డి |
| 37. సి | 38. బి | 39. ఎ |
| 40. సి | 41. ఎ | 42. సి |
| 43. డి | 44. ఎ | 45. సి |
| 46. బి | 47. బి | 48. ఎ |
| 49. డి | 50. సి | 51. బి |
| 52. డి | 53. బి | 54. సి |
| 55. ఎ | 56. డి | 57. బి |
| 58. డి | | |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## మాడ్యుల్-6.2

# ఆధునిక భారతదేశ శాస్త్రవేత్తలు

### I. 5 మార్కుల ప్రశ్నలు

**1. జగదీశ్ చంద్రబోస్ కనుగొన్న సాధనాలను పేర్కొనుము.**

జ. 1. విద్యుత్ తరంగాల ధర్మాలన్నిను అధ్యయనం చేయడానికి ఒక పరికరాన్ని తయారుచేశాడు.
2. మొక్కల పెరుగుదల, చలనాలను కొలవడానికి "క్రిస్కోగ్రాఫ్"ను కనుగొన్నాడు.
3. "బోస్ ఇన్‌స్ట్రుమెంట్" అనే పరికరాల ద్వారా బయటిప్రేరకాలకు లోహాలు కూడా ప్రతిస్పందిస్తాయని నిరూపించాడు.
4. వైర్‌లెస్ కొహెరర్‌ను కొనుగొన్నాడు
5. విద్యుత్ తరంగాల వక్రీకరణను సూచించే పరికరాన్ని కనుగొన్నాడు.

**2. "రామన్ ఇఫెక్ట్" గురించి వ్రాయండి.**

జ. 1. ఒకే రంగున్న కాంతిపుంజం పారదర్శకమైన పదార్థం గుండా ప్రసరించేటప్పుడు అది చెల్లా చెదురవుతుంది.
2. ఈ విధంగా విచ్ఛిన్నమయ్యే కాంతిని రామన్ అధ్యయము చేశాడు
3. తక్కువసాంద్రత గల 2 ప్రత్యేక లైన్‌లు, ఒకే రంగున్న కాంతికి సమాంతరంగా ఉండడం కనుగొన్నాడు.
4. చెల్లా చెదురైన కాంతి రేఖలు "రామన్ రేఖలు"గా వ్యవహరిస్తున్నారు.
5. కాంతి తరంగాలుగా ఉంటుందా, పార్టికల్స్‌గా ఉంటుందా అన్న శాస్త్రవేత్తలు సమస్యను కాంతి అనేది "ఫోటాన్స్"" అనే పార్టికల్స్ వల్ల ఏర్పడినటువంటిదని రామన్ ఇఫెక్ట్ పరిష్కరించింది.

**3. డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాంగారు అణు, అంతరిక్ష రంగాలకు చేసిన కృషిని వివరించండి**

జ. 1. సారాభాయ్ స్పేస్ సెంటర్లో శాటిలైట్ లాంచింగ్ వెహికల్ (యస్‌యల్‌వి-3) ని రూపకల్పన చేశారు.
2. దీని ద్వారా "రోహిణి" ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టారు.
3. డిఆర్‌డిఓ డైరక్టరుగా ఇంటిగ్రేటిడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ బాధ్యతలను తీసుకున్నారు
4. రక్షణ దళాలకు సంబంధించి 15 ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు.
5. పృధ్వి, త్రిష్ణూల్, ఆకాశ్, నాగ్, అగ్ని మొదలగు అగ్నిక్షిపణులను తయారుచేసి భారతదేశాన్ని బాగా అభివృద్ధి చెందిన దేశాల సరసన చేర్చాడు.
6. అగ్ని క్షిపణికోసం తయారుచేసిన తేలికపాటి కార్బన్‌తో వైద్యరంగంలో (పోలియో మరియు హృద్రోగులకు) కొన్ని సాధనాలను తయారుచేశారు.

**4. "డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం జీవితం భారతీయ స్ఫూర్తికి నిజమైన ప్రతీక" దీనిని నీవెట్లు సమర్థిస్తావు?**

జ. 1. భారతీయ సంస్కృతి, మతాలను తూ.చ తప్పక అవలంభించిన వ్యక్తి ఇతడు
2. శాస్త్రాన్ని మతం, తత్వచెంతనలతో అనుసంధానం చేసిన వ్యక్తి
3. ఆత్మ ప్రభోదాన్ని అనుసరించి విధులు నిర్వహిస్తారు.
4. నిస్వార్ధంగా కర్తవ్యాన్ని నిర్వహిస్తారు.
5. ఆత్మబోధనలపై ఎక్కువగాను, బయటి సంకేతాలపై తక్కువగాను ఆధారపడే వ్యక్తి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

6. “లౌకికమైనవి నాకు ఏవీ లేవు, నేనేమి సంపాదించుకోలేదు, కట్టలేదు, నాదగ్గర ఏమీలేదు. కుటుంబంగాని, కొడుకులు, కూతుళ్ళుగాని ఎవరూ లేరు” అని పలికే వ్యక్తి.

**5. “రామన్ ఒక మంచి అధ్యాపకుడు, మంచి మార్గదర్శి, ఆయన జీవితం మనందరికి స్ఫూర్తిదాయకం’ దీనిని నీవెట్లు సమర్థిస్తావు?**

జ. 1. ఒక విద్యార్థి తనకు 1 కిలోవాట్ పవరున్న “ఎక్సరే” పరికరముందని, ఇంగ్లండులోని విద్యార్థికి 10కిలోవాట్ పవరున్న ఎక్స్‌రే సంకరం అందుబాటులో ఉందని బాధపడుతూ, నిరుత్సాహానికి గురైనపుడు, నీ 10 కిలోవాట్ మేధస్సునుపయోగించి ప్రయోగం చెయ్యమని చెప్పి అతనిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాడు.

2. భారతదేశం బ్రిటిష్ పాలనలో ఉండి, ప్రయోగాలకు సరైన సౌకర్యాలు లేని సమయంలో తన మేధస్సునే ప్రయోగశాలగా ఉపయోగించి అద్భుత విజయాలను సాధించేవారు.

3. “మన పూర్వీకులు తమబుద్ధి కుడలతతోనే ఎన్నో సిద్ధాంతాలను రూపొందించారు. అనే దాన్నుంచి స్ఫూరితని తన పరిశోధనను కొనసాగించాడు.

**6. శ్రీనివాస రామానుజంగారు మద్రాసు పోర్టుట్రస్టులో చిన్నఉద్యోగిగా ఉన్నప్పటినుండి “ఫెలో ఆఫ్ రాయల్ ట్రినిటి కాలేజి”గా ఎన్నిక కాబడే వరకు జరిగిన సంఘటనలను వివరించండి?**

జ. 1. జి.హెచ్.హార్డీ రాసిన “ఆర్డర్ ఆఫ్ ఇన్ఫినిటి” గ్రంధాన్ని చూడడం తటస్థించింది.

2. ఆయనకు ఒక లేఖ వ్రాసాడు. అందులో 120 సిద్ధాంతాలను, సూత్రాలను గూర్చి వ్రాసాడు

3. ఆయన రామానుజంగారిని లండన్ పంపి బి.యస్.సి చదివించాడు.

4. హార్డీ, జె.ఇ.లిటిల్ ఉడ్స్‌తో కలిసి రామానుజం విశేష కృషి చేశారు.

5. లండన్‌లో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించాడు.

**7. ఇండియన్ న్యూక్లియర్ సైన్స్ పితామహుడెవరు? అతడు భారతదేశాన్ని అణుముగంవైపు నడిపించిన విశేషాలను తెలపండి?**

జ. 1. హోమి జహంగీర్ బాబాను ఇండియన్ నూక్లియర్ సైన్స్ పితామహుడు అంటారు.

2. నూక్లియర్ ఎనర్జీ రంగంలో ఒక పరిశోధనా సంస్థ ఏర్పాటుకు కృషి చేశాడు.

3. ఫలితంగా “టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌య ఫండమెంటల్ రీసెర్చ్” ఏర్పడింది.

4. భారతదేశ తొలి అటమిక్ రియాక్టర్ “అప్సర”ను నెలకొల్పాడు.

5. అటమిక్ ఎనర్జీ రంగంలో బాబా చేసిన అధ్యయనాలు ప్రపంచ శాస్త్రవేత్తల మననకు పాత్రమైనాయి.

6. ఐక్యరాజ్యసమితి సహాయంతో, శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తిని వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పడిన అంతర్జాతీయ సమావేశానికి అధ్యక్షత వహించి భారత కీర్తిని ఇనుమడింప చేశారు.

**8. భారతదేశం పారిశ్రామిక అంతరిక్ష రంగాలలో అభివృద్ధిని సాధించడానికి డాక్టర్ విక్రం సారాభాయ్ చేసిన కృషిని తెలపండి.**

జ. 1. భారత దేశానికి కోట్ల రూపాయల విదేశీ మారకాన్ని ఆదా చేయడం కోసం సారాభాయ్ కెమికల్స్, సారాభాయ్ గ్లాస్, సారాభాయ్ గెమ్‌గీ లిమిటెడ్, సారాభాయ్ మెర్క్ లిమిటెడ్, మిలిటరీ హార్డ్‌వేర్ తయారీ మొదలగు పరిశ్రమలను స్థాపించాడు.

2. యాంటీ బయాటిక్స్, పెన్సిలిన్ వంటి వానిని దేశంలోనే, ఉత్పత్తి అయ్యేటట్లు చర్యలు తీసుకున్నారు.

3. శాటిలైట్ కమ్యూనికేషన్స్ ద్వారా విద్యను అందుబాటులో ఉంచడానికి ప్రయత్నం చేశారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

4. తుంబా ఈక్విటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి కారకుడయ్యాడు.
5. ఇండియన్ నేషనల్ కమిషన్ ఫర్ స్పేస్ రీసెర్చ్‌కు ఆటమిక్ ఎనర్జీ కమీషన్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేశారు.

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. శ్రీనివాస రామానుజం గారు లండన్‌లోని ట్రినిటి కాలేజీలో చేరిన తరువాత వారిని గురించి నీకు తెలిసిన విషయాలు వ్రాయుము?**

జ. 1. రెండేళ్ళ కాలంలో బి.యస్.సి డిగ్రీ సంపాదించాడు
2. రామానుజం హార్డీ, జె.యి.లిటిల్ ఉడ్స్‌తో కలిసి గణిత శాస్త్ర రంగంలో విశేష కృషి చేశాడు.
3. లండన్‌లో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించాడు
4. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ ఫెలోగా, ఫెలో ఆఫ్ ట్రినిటి కాలేజిగా ఎన్నికైనాడు

**2. ఏ జర్నల్‌లో వ్రాసిన వ్యాసం వలన శ్రీనివాస రామానుజం గారికి శాస్త్రవేత్తగా ఖ్యాతి లభించింది? ఆహ్వనం పేరేమిటి? ఎప్పుడు వ్రాయబడింది?**

జ. 1. "జర్నల్ ఆఫ్ ఇండియన్ మేథమెటికల్ సొసైటీ" లో వ్రాసిన వ్యాసము వలన
2. బెర్‌నౌలీ నంబర్‌లపై వ్రాసిన వ్యాసము
3. క్రీ.శ 1911లో వ్రాయబడింది.

**3. "చంద్రశేఖర వి.రామన్ గారి జీవితం మనకందరికి స్ఫూర్తిదాయకం" అని ఎట్లు చెప్పగలవు?**

జ. 1. బ్రిటిష్ పాలనలో భారతదేశం ఉండగా ప్రయోగాలకు సరియగు సౌకర్యాలు లేని సమయంలో తన మేధస్సునే ప్రయోగశాలగా ఉపయోగించి అద్భుత విజయాలు సాధించాడు.
2. మన పూర్వీకులు తమ బుద్ధి కుశలతోనే ఎన్నో సిద్ధాంతాలను రూపొందించారో అన్న దాన్నుంచి స్ఫూర్తి పొంది తన పరిశోధనలను కొనసాగించాడు.

**4. చంద్రశేఖర వి. రామన్ గారు "మాలిక్యుల్ స్కాటరింగ్ ఆఫ్ లైట్" పై ఒక పత్రం వ్రాయడానికి దారితీసిన పరిస్థితులను గూర్చి వార్యుము?**

జ. 1. లండన్ వెళ్ళుతున్నప్పుడు సముద్రజలాలు నీలంగా ఉండడమనేది రామన్‌గారిని అధికంగా ఆకర్షించింది.
2. సూర్యకాంతిని నీటి మాలిక్యూల్స్ విచ్ఛిన్నం చేయడం వల్లే సముద్ర జలాలకు నీలివర్ణం ఏర్పడిందని భావించాడు.
3. తీవ్ర పరిశోధన ప్రారంభించి "మాలిక్యూల్ స్కాటరింగ్ ఆఫ్ లైట్" అను అంశంపై ఒక పత్రం రాసి రాయల్ సొసైటీకి సమర్పించాడు.

**5. సి.వి.రామన్‌గారు "ఫెలోఆఫ్ రాయల్ సొసైటీ"ని పొందడానికి దారి తీసిన పరిస్థితులను గూర్చి వ్రాయుము?**

జ. 1. సంగీతం పట్ల సి.వి.రామన్ గారికి అపారమైన ఆసక్తి ఉండేది.
2. ఫలితంగా వీణ, వయోలిన్, తబల, మృదంగం వంటి వాయిద్యాలపై పరిశోధన చేశాడు.
3. 'థియరీ ఆఫ్ స్ట్రింగ్డ్ ఇన్‌స్ట్రుమెంట్స్'పై ఒక పత్రాన్ని రాయల్ సొసైటీ ఆఫ్ లండన్‌కు సమర్పించి ఫలోఆఫ్ రాయల్ సొసైటీని పొందాడు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**6. సి.వి.రామన్‌గారు ఎప్పుడు జన్మించారు? రామన్ ఇఫెక్ట్ ఏ విషయాన్ని ఋజువు చేసింది?**

జ. 1. సి.వి.రామన్ గారు 1888 నవంబరు 7వ తేదీన జన్మించారు.

2. కాంతి తరంగాలుగా ఉంటుందా, పార్టికల్‌గా ఉంటుందా అని శాస్త్రవేత్తలు తర్జనబర్జన పడుతున్న సమయంలో కాంతి అనేది "ఫోటాన్స్" అనే పార్టికల్స్ వల్ల ఏర్పడినటువంటిదని రామన్ ఇఫెక్ట్ రుజువు చేసింది.

**7. "సి.వి.రామన్ ఒక మంచి అధ్యాపకుడే కాక, మంచి మార్గదర్శి కూడా" - దీనిని నీవెట్లు సమర్థిస్తావు?**

జ. 1. తన విద్యార్థులలో ఎంతో ఆత్మవిశ్వాసం కలిగించేవాడు

2. తనకు 1 కిలోవాట్ పవరున్న 'ఎక్స్‌రే' పరికరముందని, ఇంగ్లండ్‌లోని విద్యార్థికి 10 కిలోవాట్ పవరున్న 'ఎక్స్‌రే' పరికరం అందుబాటులో ఉందని బాధపడుతూ, నిరుత్సాహానికి గురైనపుడు నీ 10కిలోవాట్ "మేధస్సు"ను ఉపయోగించి ప్రయోగం చెయ్యమని చెప్పి అతని ఆత్మవిశ్వాసాన్ని పెంచాడు.

**8. "క్రైట్" అనే బిరుదును పొందిన శాస్త్రవేత్త ఎవరు? ఏ విషయమై ఆయనకు ఆ బిరుదు లభించింది?**

జ. 1. జగదీశ్‌చంద్రబోస్ గారు "క్రైట్" అను బిరుదును పొందారు

2. విద్యుత్ తరంగాల ధర్మాలను అధ్యయనం చేయడానికి అనుకూలంగా ఒక పరికరాన్ని తయారు చేశాడు.

3. "ఎలక్ట్రోమేగ్నెటిక్ రేడియేషన్ అండ్ పోలరైజేషన్ ఆఫ్ ఎలక్ట్రిక్ రే" అన్న అంశాన్ని వివరిస్తూ రాసిన పత్రం మూలంగా ఈ బిరుదు వచ్చింది.

**9. జగదీశ్‌చంద్రబోస్ కనుగొన్న సాధనాలేవి?**

జ. 1. విద్యుత్ తరంగాల ధర్మాలను అధ్యయనం చేయడానికి ఒక పరికరాన్ని తయారేచేశారు.

2. మొక్కల పెరుగుదల, చలనాలను కొలవడానికి "క్రిస్కోగ్రాఫ్"ను కనుగొన్నాడు.

3. "బోస్ ఇన్‌స్ట్రుమెంట్స్" అనే పరికరాల ద్వారా బయటి ప్రేరకాలకు లోహాలు కూడా ప్రతిస్పందిస్తాయని నిరూపించాడు.

4. వైర్‌లెస్ కొహెరర్‌ను కనుగొన్నాడు

5. విద్యుత్ తరంగాల వక్రీకరణ సూచించే పరికరాన్ని కనుగొన్నాడు.

**10. "బోస్ ఇన్స్ట్రుమెంట్స్" గూర్చి వ్రాయండి?**

జ. 1. బోస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయి

2. ఈ పరికరాల ద్వారా లోహాలు కూడా బయట ప్రేరకాలకు ప్రతిస్పందిస్తాయని నిరూపించాడు.

3. యంత్రాలు కూడా అలసిపోతాయని, కొంతకాలం విశ్రాంతి తర్వాత పూర్వపు సామర్థ్యం పొందుతాయని రుజువు చేశాడు

**11. "ఇండియన్ న్యూక్లియర్ సైన్స పితామహుడు" అని ఎవరిని అంటారు? ఆయన విద్యాభ్యాసం గూర్చి వ్రాయండి?**

జ. 1. హోమీ జహంగీర్ బాబాను "ఇండియన్ న్యూక్లియర్ సైన్స్ పితామహుడు" అంటారు.

2. విద్యభ్యాసం ముంబయ్‌లో ప్రారంభమైంది.

3. కేంబ్రిడ్జ్ నుండి మెకానికల్ ఇంజనీరింగ్ పట్టా పొందాడు

4. అక్కడే పరిశోధనా పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందాడు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**12. భారతదేశాన్ని అణేయుగంవైపు నడిపించిన గొప్ప శాస్త్రవేత్త ఎవరు? ఆయన విధ్యాభ్యాసం గూర్చి వ్రాయండి?**

జ. 1. హమీ జహంగీర్ బాబా భారతదేశాన్ని అణుయుగం వైపు నడిపించాడు.
2. విధ్యభ్యాసం ముంబయ్‌లో ప్రారంభమైంది.
3. కేంబ్రిడ్జ్ నుండి మెకానికల్ ఇంజనీరింగ్ పట్టా పొందాడు
4. అక్కడే పరిశోధనా పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందాడు.

**13. భౌతిక శాస్త్రంలోని వివిధ విభాగాల పరిశోధన కోసం ఏర్పాటు చేయబడిన సంస్థ ఏది? ఇది ఎప్పుడు, ఎవరి సహకారంతో ఏర్పాటే చేయబడింది?**

జ. 1. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ అనుసంస్థ భౌతికశాస్త్రంలో వివిధ విభాగాల పరిశోధన కోసం ఏర్పాటు చేయబడింది.
2. 1945లో ఏర్పాటు చేయబడింది2.
3. సర్ దొరాబ్జి టాటా గారి సహకారంతో ఏర్పాటు చేయబడింది.

**14. "భారత ఆటమిక్ ఎనర్జీ కమిషన్" మొదటి ఛైర్మన్ ఎవరు? ఛైర్మన్‌గా వారు చేసిన కృషి ఏమిటి?**

జ. 1. డాక్టర్ విక్రం సారాబాయి గారు "భారత అటమిక్ ఎనర్జీ కమిషన్"కు మొదటి ఛైర్మన్
2. శాటిలైట్ కమ్యూనికేషన్ ద్వారా విద్యను పల్లె ప్రజలకు అందుబాటులో ఉంచడానికి ప్రయత్నం చేశాడు.
3. తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశాడు
4. భారత దేశపు మొదటి ఉపగ్రహం "ఆర్యభట్ట" ప్రయోగానికి ముఖ్యకారకుడు.

**15. అణు, అంతరిక్ష రంగాలకు డాక్టర్ విక్రం సారాబాయి చేసిన కృషి ఏమి?**

జ. 1. శాటిలైట్ కమ్యూనికేషన్ ద్వారా విద్యను పల్లె ప్రజలకు అందుబాటులో ఉంచడానికి ప్రయత్నం చేశాడు.
2. తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశాడు
3. భారత దేశపు మొదటి ఉపగ్రహం "ఆర్యభట్ట" ప్రయోగానికి ముఖ్యకారకుడు.

**16. డాక్టర్ విక్రం సారాబాయి ఎవరివద్ద కాస్మిక్ రేస్‌ను గురించి అధ్యయనం చేశారు? కాస్మిక్‌రేస్ గురించి ఏయే విషయాలను పేర్కొన్నారు?**

జ. 1. సి.వి.రామన్ వద్ద కాస్మిక్ రేస్ గురించి అధ్యయనం చేశాడు.
2. కాస్మిక్ కిరణాలు ఎనర్జీ పార్టికల్స్ ప్రవాహమని, అవి అంతరిక్షం నుంచి వస్తుంటాయని, భూమికి చేరేమార్గంలో సూర్యుడు, భూమి, భూమి పర్యావరణం, ఆకర్షణ శక్తివంటి వాని వల్ల ఇవి ప్రభావితమౌతాయని పేర్కొన్నాడు.

**17. భారతదేశానికి కోట్లాది రూపాయలు విదేశీ మారకాన్ని ఆదాచేసిన గొప్ప పారిశ్రామిక వేత్త ఎవరు? ఆయన స్థాపించిన అసోసియేషన్‌లు తెలపండి?**

జ. 1. డాక్టర్ విక్రం సారాబాయి
2. అహమ్మదాబాద్ టెక్స్‌టైల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్
3. అహమ్మదాబాద్ మనీ అసోసియేషన్



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**18. డాక్టర్ విక్రమ్ సారాబాయితో స్థాపించబడి, భారతదేశానికి కోట్లాది రూపాయిల విదేశీ మారకాన్ని ఆదాచేయగలిగిన పరిశ్రమలను పేర్కొనండి?**

జ. 1. సారాబాయి కెమికల్స్, సారాబాయి గ్లాస్, సారాబాయి గెమ్గి లిమిటెడ్,. సారాబాయి మెర్క్ లిమిటెడ్, మిలిటరీ హార్డ్‌వేర్ తయారీ, యాంటీ బయాటిక్స్, పెన్సిలిన్

**19. పదకొండవ భారత రాష్ట్రపతి ఎవరు? వారి విద్యాభ్యాసం గూర్చి వ్రాయండి?**

జ. 1. డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలామ్
2. ప్రాథమిక విద్య రామేశ్వరంలో జరిగింది
3. రామంతపురంలోని స్టార్జ్ స్కూల్‌లో 10వ తరగతి
4. మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ విద్య

**20. "అగ్ని" క్షిపణి కోసం డిజైన్ చేయబడిన తేలికైన కార్బన్ వైద్యరంగంలో ఏవిధంగా ఉపయోగపడుతున్నదో వివరించండి?**

జ. 1. పోలియో వ్యాధితో బాధపడుతున్న వారికి అవసరమైన కాలిపర్స్ తయారీలో ఉపయోగిస్తారు.
2. ఈ కార్బన్ వాడడం వల్ల క్యాలిపర్స్ బరువును 4 కేజీల నుండి 400గ్రా॥లు తగ్గించవచ్చు.
3. ఈ కార్బన్‌తో హృద్రోగులకు బెలూన్ ఆంజియోప్లాస్టీలో వాడే స్టెంట్స్‌ను తయారుచేస్తారు.

**21. క్రింది వానిని వివరించండి.**

ఎ. పోలియో వ్యాధిగ్రస్థుల "క్యాలిపర్స్""
బి. హృద్రోగుల "స్టెంట్స్"

జ. 1. పోలియో వ్యాధిగ్రస్తులకు క్యాలిపర్స్ ఉపయోగిస్తారు. ఇవి సుమారు 4కేజీల బరువు ఉంటాయి.
2. హృద్రోగులకు స్ప్రింగ్ లాంటి కాయిల్స్ అమరుస్తారు. వీటినే స్టెలట్స్ అంటారు. వీటిని బెలూన్ ఆంజియోప్లాస్టీ విధానంలో వాడుతారు.
3. ప్రస్తుతం వీటిని తేలికపాటి కార్బన్‌తో తయారుచేస్తున్నారు.

**22. డా॥ అబ్దుల్ కలాం గారి క్షిపణి సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రస్తుతం వైద్యరంగంలో ఏవిధంగా ఉపయోగిస్తున్నారు?**

జ. 1. పోలియో వ్యాధితో బాధపడుతున్న వారికి అవసరమైన కాలిపర్స్ తయారీలో ఉపయోగిస్తారు.
2. ఈ కార్బన్ వాడడం వల్ల క్యాలిపర్స్ బరువును 4 కేజీల నుండి 400గ్రా॥లు తగ్గించవచ్చు.
3. ఈ కార్బన్‌తో హృద్రోగులకు బెలూన్ ఆంజియోప్లాస్టీలో వాడే స్టెంట్స్‌ను తయారుచేసి వాడుతున్నారు.

**23. క్రింది వానిని విస్తరించండి.**

ఎ. టిఐఎఫ్ఆర్ బి. ఐయన్‌సిఓఎస్‌పిఎఆర్ సి. యస్.యల్.వి

ఎ. టిఐఎఫ్ఆర్ : టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్
బి. ఐయన్‌సిఓఎస్‌పిఎఆర్ : ఇండియన్ నేషనల్ కమీషన్ ఫర్ స్పేస్ రీసెర్చ్
సి. యస్.యల్.వి : శాటిలైట్ లాంచ్ వెహికల్



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**24. క్రింది వానిని విస్తరించండి**

ఎ. టిఇఆర్‌యల్‌ఎస్ బి. ఐ౦ఎ౦డిపి సి. బిఎఆర్‌సి

జ. ఎ. టిఇఆర్‌యల్‌ఎస్ : తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్

బి. ఐ౦ఎ౦డిపి : ఇండిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

సి. బిఎఆర్‌సి : బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్

**25. ' 'క్రిస్కోగ్రాఫ్'ను గూర్చి వ్రాయుము.**

జ. 1. ఇది జగదీశ్ చంద్రబోస్ చే కనుగొనబడింది.

2. ఇది మొక్కల పెరుగుదల, చలనాలను కొలవడానికి ఉపయోగపడుతుంది

3. దీని సహాయంతో మొక్కలకు కూడా సర్క్యులేటరీ సిస్టమ్ ఉంటుందని, మొక్కలలోని సారం పైకి కదలడానికి సజీవకణాలు కదలికేనని నిరూపించవచ్చు.

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. శ్రీనివాస రామానుజం గారు ఏ శాస్త్రంలో విశిష్ట ప్రతిభ కనబరిచారు?
2. శ్రీనివాస రామానుజం గారిని అయస్కాంతం వలె ఆకర్షించినవేవి?
3. శ్రీనివాస రామానుజం గారిని గణితశాస్త్రానికి పరిచయం చేసిన పుస్తకమేది?
4. ఏ వ్యాస ప్రచురణతో రామానుజం గారికి గణితశాస్త్రవేత్తగా ఖ్యాతి లభించింది?
5. "ఐఆర్‌డిఇఆర్ ఆఫ్ ఇన్‌ఫినిటీ" గ్రంధ రచయిత ఎవరు?
6. రామానుజం గారు లండన్ వెళ్ళడానికి అవసరమైన ఏర్పాటు చేసిన వారెవరు?
7. "రాయల్ ఆఫ్ సొసైటీ ఆఫ్ లండన్ ఫెలో"గా ఎన్నికైన రెండవ భారతీయుడెవరు?
8. "ఫెలో ఆఫ్ ట్రినిటి కాలేజి"గా ఎన్నికైన మొదటి భారతీయుడెవరు?
9. నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియా శాస్త్రవేత్త ఎవరు?
10. సి.వి. రామన్ గారికి ఏ శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది?
11. ఏ విషయంపై పత్రం సమర్పించడం ద్వారా సి.వి.రామన్ గారు ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీగా ఎన్నికైనారు?
12. ఏకారణం వలన సముద్ర జలాలకు నీలివర్ణం ఏర్పడిందని సి.వి.రామన్ భావించారు?
13. "మాలిక్యూల్ స్కాటరింగ్ ఆఫ్ లైట్" పై పత్రాన్ని రాయల్ సొసైటీకి సమర్పించిన వారెవరు?
14. చెల్లా చెదురైన కాంతి రేఖల మరియొక పేరేమి?
15. వేటివలన కాంతి ఏర్పడినదని 'రామన్ ఇఫెక్ట్" రుజువు చేసింది?
16. "మన పూర్వీకులు తమ బుద్ధి కుశలతతోనే ఎన్నో సిద్ధాంతాలను రూపొందించారు. దీనిని స్ఫూర్తిగా పొంది పరిశోధన కొనసాగించిన శాస్త్రవేత్త ఎవరు?
17. మన పూర్వీకులు శాస్త్రరంగంలో సాధించిన కీర్తి ప్రతిష్టలను తానూ పొందాలనుకొని ఒక శాస్త్రవేత్తగా స్థిరపడిన వాడెవరు?
18. 'క్నైట్' అనే బిరుదును పొందిన శాస్త్రవేత్త ఎవరు?
19. భౌతికశాస్త్రంలో ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ ఆఫ్ లండన్‌గా గౌరవం పొందిన తొలి భారతీయుడెవరు?
20. మొక్కల పెరుగుదల, చలనాలను కొలవడానికి ఉపయోగపడే సాధనమేది?
21. క్రిస్కోగ్రాఫ్‌ను కనుగొన శాస్త్రవేత్త ఎవరు?
22. "వైర్‌లెస్ కొహెరర్" ను మొదటిగా కనిపెట్టిన శాస్త్రవేత్త ఎవరు?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

23. విద్యుత్ తరంగాల వక్రీకరణను సూచించి పరికరాన్నికనుగొన్నదెవరు?
24. "ఒక గొప్ప విషయాన్ని కనిపెట్టిన వాడికంటే, అది మానవజాతికి ఉపయోపడుటమే ప్రధానము" అని పలికిన శాస్త్రవేత్త ఎవరు?
25. భారతదేశాన్ని అణుయుగంవైపు నడిపిన గొప్ప శాస్త్రవే ఎవరు?
26. "ఇండియన్ న్యూక్లియర్ సైన్స్ పితామహు"డెవరు?
27. టిఐఎఫ్ఆర్ ను విస్తరించండి.
28. టిఐఎఫ్ఆర్ ను స్థాపించిన సంవత్సరమేది?
29. భారతదేశపు మొదటి అణుపరిశోధనా సంస్థ ఎక్కడ స్థాపించబడింది?
30. భారతదేశపు మొదటి అణుపరిశోధనా సంస్థను ప్రస్తుతం ఏమని పిలుస్తున్నారు?
31. భారతదేశపు తొలి ఆటమిక్ రియాక్టర్ పేరేమి?
32. భారతదేశపు ఆటమిక్ ఎనర్జీ కమీషన్‌కు మొదటి ఛైర్మన్ ఎవరు?
33. హోమ్ జహంగీర్ బాబా భారత ప్రభుత్వంచే ఏ బిరుదుతో సత్కరించబడ్డారు?
34. కాస్మిక్ కిరణాలు భూమికి చేరునపుడు వేటివలన ప్రభావితమవుతాయి?
35. భారతదేశం ప్రయోగించిచ ఏ ఉపగ్రహం విషయంలో విక్రమ్ సారాబాయి హస్తమున్నది?
36. ఇన్‌స్కాన్‌పర్ ను విస్తరించండి.
37. శాటిలైట్ కమ్యూనికుషన్‌ను విద్యను పల్లెప్రజలకు అందుబాటులో ఉంచడానికి ప్రయత్నించిన శాస్త్రవేత్త ఎవరు?
38. తుంబ ఈక్విటోరియల్ లాంచింగ్ స్టేషను ఏర్పాటుకు కారకుడు ఎవరు?
39. డాక్టర్ విక్రం సారాబాయిని భారతప్రభుత్వం ఏయే బిరుదులతో సత్కరించింది?
40. పదకొండవ భారత రాష్ట్రపతి ఎవరు?
41. "యస్.యల్.వి ని విస్తరించండి.
42. 'ఐజియండిపి ని విస్తరించండి
43. రక్షణ దళాలకు సంబంధించి డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం ఎన్ని ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు?
44. భూ ఉపరితలం నుండి ఉపరితలానికి ప్రయోగించడానికి వీలున్న క్షిపణి పేరేమి?
45. కార్బన్ వాడడం వల్ల క్యాలిపర్స్ బరువు ఎంత వరకు తగ్గే అవకాశం ఏర్పడింది?
46. హృద్రోగులకు బెలూన్ ఆంజియోప్లాస్టీలో వాడే స్ప్రింగులాంటి కాయిలును ఏమంటారు?
47. టిఇఆర్‌యల్‌ఎస్ ను విస్తరించండి.
48. బిఎఆర్‌సి ను విస్తరించండి.
49. ఎస్.యల్.వి-3 ఏ, ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది?
50. శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించాలనే ఉద్దేశ్యంతో ఏర్పడిన అంతర్జాతీయ సమావేశం ఎవరి అధ్యక్షతన జరిగింది?
51. లోహాలు కూడా బయటి ప్రేరకాలకు ప్రతిస్పందిస్తాయని నిరూపించిన వారెవరు?
52. మార్కోనీకి ముందే బోస్ దేనిని కనిపెట్టాడు?
53. భారతదేశాన్ని ఒక న్యూక్లియర్ పవర్‌గా చేయాలన్న డా॥బాబాగారి కలలను సాకారం చేయడానికి స్థాపించిన సంస్థను తెలపండి?
54. సి.వి.రామన్‌కు ఏ సంవత్సరములో నోబెల్ బహుమతి లభించింది?
55. మరణాంతరం భారత ప్రభుత్వం చేత పద్మ విభూషణ్ బిరుదును పొందిన పారిశ్రామికవేత్త ఎవరు?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## IV. ఖాళీలు పూరించండి

1. శ్రీనివాస రామనుజం ______________ శాస్త్రంలో విశిష్ట ప్రతిభ కనబరిచారు.
2. శ్రీనివాస రామానుజాన్ని అయస్కాంతంలా ఆకర్షించినవి ______________
3. "సినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ మాథమాటిక్స్" రచయిత ______________
4. రామనుజాన్ని గణిత శాస్త్రానికి పరిచయం చేసిన పుస్తకము ______________
5. రామానుజం ______________ నంబర్లపై వ్రాసిన వ్యాసం అతనికి శాస్త్రవేత్తగా ఖ్యాతి తెచ్చిపెట్టింది.
6. జె.యి.లిటిల్ ఉడ్స్ మరియు ______________ కలిసి రామానుజం గణిత శాస్త్ర రంగంలో విశిష్ట కృషి చేశారు.
7. "రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ ఫెలోగా" ఎన్నికైనా రెండవ భారతీయుడు ______________
8. "ఫెలో ఆఫ్ ట్రినిటి కాలేజ్"గా ఎన్నికైన మొట్టమొదటి భారతీయుడు ______________
9. నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియవాసి ______________
10. 1930లో భౌతికశాస్త్ర నోబెల్ బహుమతి గ్రహీత ______________
11. థియరీ ఆఫ్ స్ట్రింజ్ ఇన్‌స్ట్రుమెంట్స్ పై పత్రం సమర్పించిన వాడు ______________
12. మాలిక్యూల్ స్కాటరింగ్ ఆఫ్ లైట్‌పై పత్రాన్ని సమర్పించినవాడు ______________
13. "సముద్ర జలాలకు నీలివర్ణం ఏర్పడడానికి కారణం సూర్యకాంతిని ______________ విచ్ఛిన్నం చేయడమే" అని సి.వి.రామన్ తెలిపారు.
14. చెల్లాచెదురైన కాంతి రేఖలను ______________ రేఖలుగా వ్యవహరిస్తున్నారు.
15. కాంతి అనునది ______________ అను పార్టికల్స్ వల్ల ఏర్పడిందని "రామన్ ఇఫెక్ట్" ఋజువు చేసింది.
16. జగదీశ్ చంద్రబోస్ కలకత్తాలోని ______________ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితుడయ్యాడు.
17. క్నైట్ అనే బిరుదును పొందిన శాస్త్రవేత్త ______________
18. ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ ఆఫ్ లండన్‌గా భౌతిక శాస్త్రంలో ఈ గౌరవం దక్కిన తొలిభారతీయుడు ______________
19. క్రిస్కోగ్రాఫ్‌ను కనుగొనిన శాస్త్రవేత్త ______________
20. మొక్కల పెరుగుదల, చలనాలను కొలవడానికి ఉపయోగించే పరికరము ______________
21. వైర్‌లెస్ కొహెరర్‌ను మొట్టమొదట కనిపెట్టిన వాడు ______________
22. విద్యుత్ తరంగాల వక్రీకరణను సూచించు పరికరాన్ని కనిపెట్టినవాడు ______________
23. భారత దేశాన్ని అణుయుగం వైపు నడిపిన గొప్ప శాస్త్రవేత ______________
24. ఇండియన్ న్యూక్లియర్ సైన్స్ పితామహుడు ______________
25. భారత దేశపు మొట్టమొదటి అణుపరిశోధనా సంస్థను ఇప్పుడు ______________ అని పిలుస్తున్నారు.
26. భారతదేశపు తొలి ఆటమిక్ రియాక్టర్ పేరు ______________
27. భారతదేశపు ఆటమిక్ ఎనర్జీ కమీషన్‌కు మొదటి ఛైర్మన్ ______________
28. శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఏర్పడిన అంతర్జాతీయ సమావేశానికి అధ్యక్షుడు ______________
29. భారత ప్రభుత్వం "హోమీజహంగీర్ బాబా"ను ______________ అను బిరుదుతో సత్కరించింది.
30. 'ఆర్యభట్ట" ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి ముఖ్య కారకుడు ______________
31. భారతదేశాన్ని ఒక న్యూక్లియర్ పవర్గా చేయాలన్న డా॥ బాబా కలను సాకారం చేయడానికి స్థాపించిన సంస్థ ______________
32. భారతదేశ పదకొండవ రాష్ట్రపతి ______________



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

33. తుంబా ఈక్వెటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి కారకుడు ______________
34. బిఎఆర్‌సి యొక్క విస్తరణ రూపము ______________
35. యస్‌యల్‌వి-3 ద్వారా ______________ అను ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టారు
36. డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాంగారు రక్షణ దళాలకు సంబంధించి ______________ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు.
37. "అగ్ని" క్షిపణిలోని భూమి ఉపరితం నుండి ______________ కు ప్రయోగిస్తారు.
38. తేలికైన కార్బన్‌ను ______________ అనుక్షిపణి కోసం తయారు చేశారు.
39. కార్బన్ వాడడం వల్ల క్యాలిపర్స్ బరువు 4 కేజీల నుండి ______________ గ్రాములకు తగ్గింది.
40. హృద్రోగులకు ఉపయోగించే స్ప్రింగ్ లాంటి కాయిల్ పేరు ______________ .
41. 'స్టెంట్'ను హృద్రోగులకు ______________ విధానంలో వాడతారు.
42. శాస్త్రాన్ని మతం, తత్వ చింతనలతో అనుసంధానం చేసిన వ్యక్తి ______________ .

## V. 1 జతపరచండి

| 1. పుట్టిన తేది | | శాస్త్రవేత్తలు |
|---|---|---|
| 1. 1887-డిసెంబరు - 22 | ( ) | ఎ. చంద్రశేఖర వి.రామన్ |
| 2. 1888-నవంబరు - 7 | ( ) | బి. డా॥ ఎ.పి.జె అబ్దుల్ కలాం |
| 3. 1858-నవంబరు - 30 | ( ) | సి. శ్రీనివాస రామానుజం |
| 4. 1909-అక్టోబరు - 30 | ( ) | డి. జగదీశ్ చంద్రబోస్ |
| 5. 1931-అక్టోబరు - 15 | ( ) | ఇ. హోమి జహంగీర్ బాబా |

2.

| | | |
|---|---|---|
| 1. ఆర్డర్ ఆఫ్ ఇన్‌ఫినిటి | ( ) | ఎ. హోమీ జహంగీర్ బాబా |
| 2. బెర్‌నౌలీ నెంబర్లపై వ్యాసం | ( ) | బి. జి.హెచ్ హార్డీ |
| 3. కాస్మిక్ రేడియేషన్ పై పరిశోధన | ( ) | సి. జగదీశ్ చంద్రబోస్ |
| 4. యస్‌యల్‌వి-3 రూపకల్పన చేసెను | ( ) | డి. శ్రీనివాస రామానుజం |
| 5. వైర్‌లెస్ కహరర్‌ను కనిపెట్టెను | ( ) | ఇ. డా॥ ఎ.పి.జె అబ్దుల్ కలాం |

3.

| | | |
|---|---|---|
| 1. జగదీశ్ చంద్రబోస్ | ( ) | ఎ. భారతదేశ తొలి ఆటమిక్ రియాక్టర్ |
| 2. డా॥ విక్రం సారాబాయి | ( ) | బి. ఫోటాన్స్ |
| 3. సి.వి.రామన్ | ( ) | సి. రోహిణి ఉపగ్రహ ప్రయోగం |
| 4. డా॥ ఎ.పి.జె అబ్దుల్ కలాం | ( ) | డి. క్రిస్కోగ్రాఫ్ |
| 5. హోమీ జహంగీర్ బాబా | ( ) | ఇ. ఆర్యభట్ట ఉపగ్రహ ప్రయోగం |

## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. క్రిందివానిలో గణితశాస్త్రంలో ప్రతిభ కనపరిచిన శాస్త్రవేత్త
   ఎ. జగదీశ్ చంద్రబోస్ బి. శ్రీనివాస రామానుజం
   సి. సి.వి.రామన్ డి. విక్రం సారాబాయి
2. బెన్‌నౌటీ నెంబర్‌లపై వ్యాసం వ్రాయడం ద్వారా శాస్త్రవేత్తగా గుర్తింపు పొందినవాడు
   ఎ. సి.వి.రామన్ బి. జగదీశ్ చంద్రబోస్
   సి. శ్రీనివాస రామానుజం డి. విక్రం సారాబాయి



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

3. రామానుజం బి.యస్.సి డిగ్రీ సంపాదించడానికి పట్టిన సమయం
   ఎ. 2 సం॥లు        బి. 4 సం॥లు
   సి. 6 సం॥లు        డి. 61/2 సం॥లు
4. సి.వి.రామన్ గారు నోబెల్ బహుమతి పొందిన సంవత్సరము
   ఎ. 1930        బి, 1947
   సి. 1935        డి. 1945
5. ఏ శాస్త్రానికి సంబంధించి సి.వి.రామన్ గారికి నోబెల్ బహుమతి వచ్చింది.
   ఎ. రసాయన శాస్త్రం        బి. జీవశాస్త్రం
   సి. భూగోళ శాస్త్రం        డి. భౌతిక శాస్త్రం
6. నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియావాసి ఎవరు?
   ఎ. శ్రీనివాస రామానుజం        బి. హోమీ జహంగీర్ బాబా
   సి. సి.వి.రామన్        డి. డా॥ఎ.పి.జె అబ్దుల్ కలాం
7. శాస్త్ర పరిజ్ఞానంతో పాటు సి.వి.రామన్ గారికి ______________ పట్లకూడా అపారమైన ఆసక్తి ఉంది
   ఎ. నృత్యము        బి. చిత్రకళ
   సి. సంగీతం        డి. జంతు శాస్త్రం
8. “రామన్ ఇఫెక్ట్” ప్రకారం కాంతి అనేది ______________ అనే పార్టికల్స్ వల్ల ఏర్పడింది.
   ఎ. ఎలక్ట్రానులు        బి. ప్రోటానులు
   సి. ఫోటానులు        సి. న్యూట్రానులు
9. “మాలిక్యూల్ స్కాటరింగ్ ఆఫ్ లైట్” పై పత్రం వ్రాసి సమర్పించిన వారు
   ఎ. శ్రీనివాస రామానుజం        బి. సి.వి.రామన్
   సి. జగదీశ్ చంద్రబోస్        డి. విక్రం సారాబాయి
10. చెల్లాచెదురైన కాంతి రేఖలను ______________ గా వ్యవహరిస్తున్నారు
   ఎ. రామన్ రేఖలు        బి. లక్ష్మణ రేఖలు
   సి. సరళ రేఖలు        డి. వక్రరేఖలు
11. క్నైట్ అనే బిరుదును పొందినవాడు
   ఎ. హోమి జహంగీర్ బాబా        బి. జగదీశ్ చంద్రబోస్
   సి. సి.వి.రామన్        డి. ఎ.పి.జె అబ్దుల్ కలాం
12. ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ ఆఫ్ లండన్'గా గౌరవం పొందిన తొలిభారతీయుడు
   ఎ. సి.విరామన్        బి. డా॥ ఎ.పి.జె అబ్దుల్ కలాం
   సి. జగదీశ్ చంద్రబోస్        డి. హోమీ జహంగీర్ బాబా
13. క్రింది వానిలో జగదీశ్ చంద్రబోస్ కనిపెట్టబడి సాధనము
   ఎ. స్టెతస్కోప్        బి. బయోస్కోపు
   సి. క్రిస్కోగ్రాఫ్        డి. టెలిగ్రాఫ్
14. 'వైర్‌లెస్ కొహెరర్'ను మొట్టమొదటగా కనిపెట్టినవాడు
   ఎ. డా॥ఎ.పి.జె అబ్దుల్ కలాం        బి. సి.వి.రామన్
   సి. మార్కొని        డి. జగదీశ్ చంద్రబోస్



Hamaara Gareeb Private Institute Telegram Group

15. మొక్కల పెరుగుదల, చలనములను కొలవడానికి ఉపయోగపడే జగదీశ్ చంద్రబోస్‌చే కనుగొనబడిన సాధనము
ఎ. క్రిస్కోగ్రాఫ్ బి. టెలిగ్రాఫ్
సి. బయోస్కోప్ డి. స్టెతస్కోప్

16. కొన్ని పరికరాలనుపయోగించి "లోహాలు కూడా బయటి ప్రేరకాలకు ప్రతిస్పందిస్తా"యని నిరూపించిన శాస్త్రవేత్త
ఎ. హోమ్ జహంగీర్ బాబా బి. జగదీశ్ చంద్రబోస్
సి. డా॥ఎ.పి.జె అబ్దుల్ కలాం డి. సి.వి.రామన్

17. భారత దేశాన్ని అణుయుగం వైపు నడిపించిన గొప్ప శాస్త్రవేత్త
ఎ. జగదీశ్ చంద్రబోస్ బి. డా॥ఎ.పి.జె అబ్దుల్ కలాం
సి. శ్రీనివాస రామానుజం డి. హోమీ జహంగీర్ బాబా

18. ఇండియన్ న్యూక్లియర్ సైన్స్ పితామహుడు
ఎ. శ్రీనివాస రామానుజం బి. సి.వి.రామన్
సి. జగదీశ్ చంద్రబోస్ డి. హోమి జహంగీర్ బాబా

19. భారతదేశంలో న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో పరిశోధన నిమిత్తం ఒక సంస్థను నెలకొల్పుటకు పూనుకొన్నవాడు
ఎ. సి.వి.రామన్ బి. హోమి జహంగీర్ బాబా
సి. శ్రీనివాస రామానుజం డి. డా॥ఎ.పి.జె అబ్దుల్ కలాం

20. భారతదేశపు తొలి అణు రియాక్టర్ పేరు
ఎ. అప్సర బి. రోహిణి
సి. కల్పకం డి. తుంబా

21. భారత ప్రభుత్వం హోమి జహంగీర్ బాబాను ఏ బిరుదుతో సత్కరించింది
ఎ. పద్మవిభూషణ్ బి. పద్మభూషణ్
సి. శౌర్యచక్ర డి. పరమవీర చక్ర

22. ఆర్యభట్ట ఉపగ్రహం ప్రయోగంలో ప్రముఖ పాత్ర వహించిన వాడు
ఎ. సి.వి.రామన్ బి. డా॥ఎ.పి.జె అబ్దుల్ కలాం
సి. డాక్టర్ విక్రం సారాబాయి డి. శ్రీనివాస రామానుజం

23. మరణానంతరం భారత ప్రభుత్వంచేత పద్మ విభూషణ్ బిరుదు పొందిన శాస్త్రవేత్త
ఎ. శ్రీనివాస రామానుజం బి. డా॥ విక్రం సారాబాయి
సి. హోమీ జహంగీర్ బాబా డి. జగదీశ్ చంద్రబోస్

24. శాటిలైట్ కమ్యూనికేషన్ ద్వారా విద్యను పల్లెప్రజలకు అందుబాటులో ఉంచడానికి ప్రయత్నం చేసిన వాడుజౌ
ఎ. డా॥ విక్రం సారాబాయి బి. హోమీ జహంగీర్ బాబా
సి. జగదీశ్ చంద్రబోస్ డి. శ్రీనివాస రామానుజం

25. డా॥ ఎ.పి.జె అబ్దుల్ కలాం భారతదేశపు ఎన్నోవ రాష్ట్రపతి
ఎ. 8వ బి. 9వ సి. 10వ డి. 11వ

26. రక్షణ దళాలకు సంబంధించి డా॥ఎ.పి.జె అబ్దుల్ కలాం ఎన్ని ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు?
ఎ. 20 బి. 15 సి. 10 డి. 5

27. "అగ్ని" క్షిపణి కోసం డిజైన్ చేసిన తేలికైన పదార్థము ______________
ఎ. ఇనుము బి. అల్యూమినియం
సి. కర్బనము డి. స్టెంట్



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

28. తేలికైన కార్బన్ వాడడం వలన కాలిపర్స్ బరువు ______________ నుండి 400గ్రాములకు తగ్గింది

ఎ. 7 కేజీలు
బి. 6కేజీలు
సి. 5 కేజీలు
డి. 4 కేజీలు

39. బెలూన్ ఆంజియోప్లాస్టీలో వాడే స్ప్రింగ్ లాంటి సాధనం పేరు

ఎ. స్టెంట్
బి. కాయిల్
సి. వాల్వ్
డి. ఇంట్రా ఆరిక్యులార్ లెన్స్

30. భారతీయ స్ఫూర్తికి వీరి జీవితం నిజమైన ప్రతీక అని చెప్పవచ్చు

ఎ. శ్రీనివాస రామానుజం
బి. డా॥ ఎ.పి.జె అబ్దుల్ కలాం
సి. జగదీశ్‌చంద్రబోస్
డి. హోమీ జహంగీర్ బాబా

**జవాబులు**

**III.**

1. గణిత శాస్త్రంలో
2. నంబర్‌లు
3. "సినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ మాథమాటిక్స్
4 బెర్‌నౌలీ నంబర్‌లపై వ్రాసిన వ్యాసం
5. జి.హెచ్.హార్డీ
6. జి.హెచ్.హారీ
7. శ్రీనివాస రామానుజం
8. శ్రీనివాస రామానుజం
9. చంద్రశేఖర వి.రామన్ / సి.వి.రామన్
10. భౌతిక శాస్త్రం
11. థీరి ఆఫ్ స్ట్రింజ్ ఇన్‌స్ట్రుమెంట్స్
12. నీటి మాలిక్యూల్స్‌ను సూర్యకాంతి విచ్ఛిన్నం చేయడం వల్ల
13. చంద్రశేఖర వి.రామన్ / సి.వి.రామన్
14. రామన్ రేఖలు
15. ప్రొటాన్స్ అనే పార్టికిల్స్ వలన
16. చంద్రశేఖర వి.రామన్ / సి.వి.రామన్
17. జగదీశ్ చంద్రబోస్
18. జగదీశ్ చంద్రబోస్
19. జగదీశ్ చంద్రబోస్
20. క్రిస్కోగ్రాఫ్
21. జగదీశ్ చంద్రబోస్
22. జగదీశ్ చంద్రబోస్
23. జగదీశ్ చంద్రబోస్
24. జగదీశ్ చంద్రబోస్
25. హోమీ జహంగీర్ బాబా
26. హోమీ జహంగీర్ బాబా
27. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్
28. క్రీ.శ 1945
29. ట్రాంబే
30. బిఎఆర్‌సి : బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్
31. హోమీ జహంగీర్ బాబా
32. హోమీ జహంగీర్ బాబా
33. పద్మభూషణ్
34 సూర్యుడు, భూమి పర్యావరణం, ఆకర్షణ శక్తి
35. ఆర్యభట్ట
36. ఇండియన్ నేషనల్ కమీషన్ ఫర్ స్పేస్ రీసెర్చ్
37. డాక్టర్ విక్రం సారాబాయి
38. డాక్టర్ విక్రం సారాబాయి
39. పద్మభూషణ్, పద్మవిభూషణ్
40. డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం
41. శాటిలైట్ లాంచింగ్ వెహికల్
42. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం
43. 15
44 అగ్ని
45. 4 కేజీల నుండి 400 గ్రాములకు
46. స్టెంట్
47. తుంబా ఈక్విటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్
48. బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్
49. రోహిణి
50. హోమీ జహంగీర్ బాబా



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

51. జగదీశ్ చంద్రబోస్
52. వైర్‌లెస్ కొహెరర్
53. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్
54. 1930
55. డాక్టర్ విక్రం సారాబాయి

**IV**

1. గణిత
2. నంబర్‌లు
3. జి.యస్.కార్
4. సినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ మేథమేటిక్స్
5. బెర్‌నౌలీ
6. హార్డీ
7. శ్రీనివాస రామానుజం
8. శ్రీనివాస రామానుజం
9. చంద్రశేఖర్ వి.రామన్ / సి.వి.రామన్
10. సి.వి.రామన్ / చంద్రశేఖర్ వి.రామన్
11. చంద్రశేఖర్ వి.రామన్ / సి.వి.రామన్
12. సి.వి.రామన్ / చంద్రశేఖర్ వి.రామన్
13. నీటి మాలిక్యూల్స్
14. రామన్ రేఖలు
15. "ఫోటాన్స్"
16. ప్రెసిడెన్సీ
17. జగదీశ్ చంద్రబోస్
18. జగదీశ్ చంద్రబోస్
19. జగదీశ్ చంద్రబోస్
20. క్రెస్కోగ్రాఫ్
21. జగదీశ్ చంద్రబోస్
22. జగదీశ్ చంద్రబోస్
23. హోమి జహంగీర్ బాబా
24. హోమి జహంగీర్ బాబా
25. బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్
26. "అప్సర"
27. హోమి జహంగీర్ బాబా
28. హోమి జహంగీర్ బాబా
29. పద్మభూషణ్
30. డాక్టర్ విక్రం సారాబాయి
31. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంట్ రీసెర్చ్
32. డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం
33. డాక్టర్ విక్రం సారాబాయి
34. బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్
35. 'రోహిణి'
36. 15
37. భూమి ఉపరితం
38. అగ్ని
39. 400
40. స్టెంట్
41. బెలూన్ ఆంజియోప్లాస్టి
42. డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం

**V**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | 1. సి | 2. ఎ | 3. డి | 4. ఇ | 5. బి |
| 2. | 1. బి | 2. డి | 3. ఎ | 4. ఇ | 5. సి |
| 3. | 1. డి | 2. ఇ | 3. బి | 4. సి | 5. ఎ |

**VI**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. బి | 2. సి | 3. ఎ | 4. ఎ | 5. డి | 6. సి |
| 7. సి | 8. సి | 9. బి | 10. ఎ | 11. బి | 12. సి |
| 13. సి | 14. డి | 15. ఎ | 16. బి | 17. డి | 18. డి |
| 19. బి | 20. ఎ | 21. బి | 22. సి | 23. బి | 24. ఎ |
| 25. డి | 26. బి | 27. సి | 28. డి | 29. ఎ | 30. బి |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యుల్-7

# భారతదేశంలో విద్య

## I. 5 మార్కుల ప్రశ్నలు

**1. ప్రాచీన కాలంలో వ్యాపారులు ఏర్పాటు చేసిన గిల్డ్‌లు విద్యను ఏ విధంగా ప్రోత్సహించాయి?**

జ. మౌర్యుల తదనంతరం కాలంలో వ్యాపార వర్గాల ప్రాభల్యం పెరిగింది.
దీని ఫలితంగా వ్యాపార సమూహాలు విద్యనందివ్వడంలో ప్రముఖ పాత్రను పోషించసాగాయి
వీరు నెలకొల్పిన సంస్థలు విద్యాకేంద్రాలుగా మారాయి.
ఈ కేంద్రాలలో గనుల తవ్వకం, లోహ సంగ్రహణ శాస్త్రం వడ్రంగం, నేత, అద్దకం వంటి వీటిలో శిక్షణ ఇచ్చేవారు.
ఖగోళ శాస్త్రం, నక్షత్రాల ఉనికిని సంబంధించిన అధ్యయనాన్ని ప్రోత్సహించాయి.

**2. గుప్తుల కాలంలో జైన, బౌద్ధ విద్యావ్యవస్థలో ప్రారంభమైన నూతన పోకడలేవి?**

జ. బౌద్ధారామాలలో విద్యార్థులు 10సం॥ల అధ్యయనం చేసేవారు
సాహిత్య గ్రంథ పఠనం ప్రారంభించారు.
బౌద్ధాశ్రమాలలో గ్రంథాలయాలు నెలకొల్పారు. ముఖ్యమైన రాత ప్రతుల నకళ్లు తయారుచేసి భద్రపరచడం జరిగేది.
చైనా, అగ్నేయాసియాలనుండి విద్యార్థులు ఈ ఆశ్రమాలకు వచ్చేవారు.
ఆశ్రమాలకు రాజులు, వ్యాపార వర్గాల ధన సహాయం చేసేవారు.
జైనులు సంస్కృత సాహిత్య గ్రంథాలైన ఆది పురాణం, యక్షతిలక్ వంటి వాటిని పఠన గ్రంథాలుగా వాడేవారు.
విద్యను ఒనప్రియ కావటానికి ప్రాకృతం, తమిళం, కన్నడం మొదలైన భాషలను మాధ్యమంగా వాడేవారు.

**3. ప్రాచీన కాలంలో అధ్యనాంశాలను వివరించండి.**

జ. ప్రాచీన కాలంలో వైద్యశాస్త్రమును అభివృద్ధి చేయడం జరిగింది. దీనిని తక్షశిల, వారణాసి వంటి కేంద్రాలలో బోధించేవారు.
గణిత శాస్త్రంలో సామాన్య గణితం, రేఖాగణితం, బీజగణితం, ఖగోళ శాస్త్రం, జ్యోతిష శాస్త్రం లను బోధించేవారు.
అనువర్తిత శాస్త్రాలైన లోహ సంగ్రహణ శాస్త్రం, కాల్చిన ఇటుకల తయారీ, నిగనిగ మెరిసేటట్లు చేయడంలో శిక్షణ
వైశాల్యాలను కొలవడం, ఘన పరిమాణం మొదలగు అంశాలలో శిక్షణ

**4. మధ్యయుగంలో ఇస్లామిక్ విద్యా వ్యవస్థ నిర్వహణ గూర్చి వ్రాయండి.**

జ. ఇస్లామిక్ విద్యావ్యవస్థలో ప్రాథమిక విద్యాకేంద్రాలను "ముఖ్తాబ్"లు అని, ఉన్నత విద్యాకేంద్రాలను "మదరసాలు" అని అనేవారు.
ప్రాథమిక పాఠశాలలు ప్రజల విరాళాలతో నడిచేవి.
ఉన్నత విద్యాసంస్థలకు రాజుల పోషణ లభించేది.
ఆనాడు 6 రకాల విద్యాసంస్థలుండేవి అవి
1. పాలకులు కులీనులు నిర్వహించేవి
2. మసీదులకు అనుబంధంగా ఉండేవి
3. గోరీలకు అనుబంధంగా ఉండేవి



Hamaara Gareeb Private Institute Telegram Group

4. విద్వాంసుల అధ్వర్యంలో నడిచేవి
5. సూఫీలు నిర్వహించేవి
6. ప్రభుత్వ సహాయంతో పండితులు నడిపేవి.

**5. మధ్యయుగంలో ముస్లిం విద్యావిధానంలో విద్యాప్రణాళికను వివరించండి.**

జ. ముస్లిం విద్యావిధానం ప్రధానంగా సాంప్రదాయ బద్ధమైనది. మరియు ధర్మశాస్త్రాన్ని సంబంధించినవి. పాఠ్య విషయాలను రెండు బాగాలుగా విభజించారు. అవి. 1. సాంద్రాయ బద్ధమైనది 2. హేతుబద్ధమైనది. సాంప్రదాయబద్ధమైన శాస్త్రాలుగా న్యాయశాస్త్రం, చరిత్ర, సాహిత్యంలను, హేతుబద్ధమైనవిగా తర్కం, తత్వం, వైద్యం, గణితశాస్త్రం, ఖగోళశాస్త్రం లను పరిగణించారు.
ఇల్‌టుటుమిష్ కాలంనుండి సికిందర్ లోడీ వరకూ సాంప్రదాయ పాఠ్య ప్రణాళికకు ప్రాధాన్యతనిచ్చారు.
సికందర్ లోడీ కాలం నుండి తత్వశాస్త్రం, తర్కశాస్త్రాలను విద్యా ప్రణాళికలో చేర్చారు.
మొఘల్ చక్రవర్తి హుమాయూన్ గణితం, ఖగోళశాస్త్రం, భూగోళశాస్త్రంలను మద్రసాలలో పఠనీయాంశాలుగా ప్రవేశపెట్టి హేతుబద్ధమైనవిగా చేసాడు.
అక్బరు అకౌంటెన్సీ, ప్రభుత్వ పాలన, రేఖాగణితం వంటి ఆధునిక పాఠ్యాంశాలను ప్రవేశపెట్టారు.

**6. 1854 ఉడ్స్ డిస్పాచ్ లోని సూచనలు పేర్కొనండి?**

జ. బొంబాయి, మద్రాసు, కలకత్తా నగరాలలో విశ్వ విద్యాలయాలు నెలకొల్పాలి
విద్యారంగంలో ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించి గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవ్వాలి
పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణను ఏర్పాటు చేయాలి.
స్త్రీ విద్యావ్యాప్తికి చర్యలు చేపట్టాలి.
ఐరోపా ఖండానికి చెందిన కళలు, విజ్ఞాన శాస్త్రాలు, తత్వశాస్త్రం, సాహిత్యం వంటి వాటిని ఇంగ్లీషు మాద్యమం. గాని భారతీయ భాషల మాధ్యమంలో గాని అభ్యసించేటట్లు చేయాలి.

**7. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో సెకండరీ విద్య పరిస్థితిని విశ్లేషించండి.**

జ. 1950-51, 1985-86 మధ్యకాలంలో ఈ రంగం లో అత్యధిక అభివృద్ధిని సాధించిందని చెప్పవచ్చును.
1950-51 లో ఉన్న ఉన్నత పాఠశాలల సంఖ్య 7,288 1985-86 నాటికి 61,314 కు పెరిగింది.
సార్వజనీన విద్యా లక్ష్యాన్ని అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతూ ఉన్నది.
14-17 సంవత్సరాల పిల్లలు 9,10 తరగతులలో 32% మంది వున్నారు.
పాఠశాలలో నియత విధానంలో చదవటాన్కి వీలులేని వార్కి ఓపెన్‌స్కూల్ విధానం అవకాశం కల్పిస్తుంది.

**8. స్వాతంత్ర్యానంతరం ఉన్నత విద్య పరిస్థితిని వివరించండి?**

జ. స్వాతంత్ర్యానంతరం ఉన్నత విద్యలో విద్యార్థుల సంఖ్య మొదటలో చాలా తక్కువగా ఉంది.
ముఖ్యంగా స్త్రీలు ఎస్.సి, ఎస్.టి, తెగలలో ఉన్నత విద్యలో చాలా తక్కువగా వున్నారు.
గ్రామలలో ఉన్నత విద్యా ప్రమాణాలు నామమాత్రంగానే వున్నాయి. అన్ని ప్రాంతాలలో కళాశాలలో వసతులు సమానంగా లేవు.
పై కారణాల దృష్ట్యా ఉన్నత విద్యలో అంతటా యునీలీనియర్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యాబోధన జరగాలని .
ఉన్నత విద్యలో ప్రవేశపెట్టిన కోర్టులు నిజజీవితానికి సన్నిహితంగా ఉండాలని.
విద్యార్థి మూర్తి మత్వాన్ని తోడ్పడేదిగా ఉండాలి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

విద్యార్థుల తార్కికశక్తిని, అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేదిగా ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

**9. 1968 నాటి నూతన విద్యావిధానము యొక్క ఆశయాలను తెలపండి.**

దేశ పౌరులలో తామంతా ఒకే సంస్కృతి గల వారమని, ఉమ్మడి పౌరసత్వ భావనను పెంపొందించడం.
జాతీయ ప్రగతికి దోహదం చేయడం.
జాతీయ సమైఖ్యతను పెంపొందించడం.
విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తేవడం.
సాంకేతిక అభివృద్ధి, నైతిక విలువల పెంపుదల, విద్యకూ, నిజజీవితానికి మధ్య సంబంధం ఉండేవిధంగా ప్రణాళిక రూపొందించడం.

**10. 1986 జాతీయ విద్యా విధానంవల్ల విద్యావ్యవస్థలో చేసిన సంస్కరలు ఏవి?**

జ. జాతీయ అక్షరాస్యతా మిషన్‌ను ఏర్పాటు చేయడం
15-35 మధ్య వయస్సు గల వారికి అక్షరజ్ఞానం కల్పించడానికి అనియత విద్యావిధానం అనుసరించడం.
టి.వి, రేడియోల ద్వారా ఉపగ్రహ సేవలను వినియోగించుకొని బోధన అధ్యయనాలలో విప్లవాత్మకమైన మార్పులు తేవడం
నియత విద్యా సౌకర్యాల పెంపుదల దేశంలోని ప్రతీ జిల్లాలో ఒక నవోదయ స్కూలును ఏర్పాటు చేయడం ద్వారా ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యనందివ్వడం
నియత విద్యా విధానంలో విద్య కొనసాగించలేని వారికి దూర విద్యావిధానం ద్వారా సార్వత్రిక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసారు.

**11. పాఠశాల విద్యావ్యాప్తికి ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఏవిధంగా దోహదం చేస్తుంది?**

జ. 1991లో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ నియత పాఠశాలలో చదువును కొనసాగించ వీలులేని వారు 10వతరగతి వరకూ ఓపెన్ స్కూల్ విధానం ద్వారా చదవచ్చు.
దీనిలో భాగంగా ప్రతీజిల్లాలో విద్యార్థులకు దగ్గర ఉండే ఉన్నత పాఠశాలలో అధ్యయన కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది.
అధ్యయన కేంద్రాలలో విద్యార్థులకు, సంవత్సరానికి 40రోజులు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు.
విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు పాఠ్య పుస్తకములు, పాఠ్యాంశముల సి.డి.లు సరఫరా చేయుచున్నారు.
గత 20సం॥లుగా 9.43 లక్షలకు పైగా విద్యార్థులను నమోదు చేయడమైనది.

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. వేదకాలంలో విద్యా విధానం ఏవిధంగా ఉండేది?**

జ. వేదకాలంలో విద్య సమాజంలోని ఉన్నత కులాల వారి ప్రత్యేక హక్కుగా ఉండేది.
వేదకాలంలో నియత విద్యను ఆశ్రమాలలో గడిపేవారు.
అభ్యాసం గురు శిష్యుల మధ్య సన్నిహిత సంబంధ రూపంలో ఉండేది.
విద్యాభ్యాసం 'ఉపనయనం' తో మొదలయ్యేది
విద్య మౌఖికంగానే సాగేది.
(సూచన: ఏ మూడింటికైనా 3 మార్కులు)



Hamaara Gareeb Private Institute Telegram Group

**2. ప్రాచీన కాలంలో ప్రజలు బ్రాహ్మణవిద్యకు ఎందుకు దూరమయ్యారు?**

జ. ఘటికాలు అనే విద్యాసంస్థలలో సంస్కృతంను మాధ్యమంగా పాడేవారు.
వీటిలో ఉన్నత కులాల వారికి, ద్విజులకు మాత్రమే ప్రవేశ అర్హత ఉండటం

**3. ప్రాచీన కాలంలో విద్యాలక్ష్యాలను తెలపండి?**

జ. విద్య విద్యార్థి మూర్తిమత్వ వికాసాన్ని దోహదం చేయడం
విద్యాబోధన వైయుక్తిక భేధాలకు అనుగుణంగా ఉండటం.
సముపార్జించిన జ్ఞానం, విద్యార్థి సృజనాత్మక శక్తి అభివృద్ధి చేసేదిగా ఉండాలి.

**4. ప్రాచీన కాలంలో స్త్రీల స్థాయి ఏవిధంగా ఉండేది?**

జ. ప్రాచీన కాలంలో స్త్రీలను పెళ్లి అయ్యేవరకూ తండ్రి ఆస్థిగానూ, పెళ్ళి అయిన తరువాత భర్త ఆస్థిగా పరిగణించేవారు.
స్త్రీలకు చట్టపరమైన హక్కులు ఉండేవి కావు.
విద్యాభ్యాసాన్ని ఆడపిల్లలను గడపదాటనిచ్చే వారు కాదు.
ఇంటిపనులు, నేర్చుకోవడం, భర్తను, పిల్లలను చూసుకోవడమే స్త్రీల పని అని భావించేవారు.
(గమనిక: ఏ మూడు పాయింట్లకయినా 3 మార్కులు)

**5. లార్డ్ కర్జన్ విద్యారంగంలో చేసిన సంస్కరణలు ఏవి?**

1904 యూనివర్సిటీల చట్టాన్ని ఆమోదించడం జరిగింది.
విశ్వ విద్యాలయాలు బోధనతో బాటు వివిధ కళాశాలను పర్యవేక్షించాలి.
ఉన్నత విద్యను మెరుగు పర్చడాన్ని అవసరమైన చర్యలు తీసుకున్నారు.

**6. బ్రిటిష్ పాలన అందరికీ సమాన విద్యావకాశాలు కల్పించడంలో విఫలమయిందని ఎట్లు చెప్పగలవు?**

జ. విద్యావ్యాప్తి గ్రామాలలో కంటే పట్టణాలు, నగరాలలో ఎక్కువగా జరిగింది.
ఇంగ్లీషు విద్యావిధానము అంతటా సమానంగా అందివ్వబడలేదు.
విశ్వ విద్యాలయాల్లోనూ, పాఠశాలల్లోనూ పరీక్షా విధానమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది.
పాలకులు, పాలితుల మధ్య సంధానకర్తలుగా ఉపయోగపడటాన్ని నగరాలలో విద్యావంతుల వర్గాన్ని తయారు చేయడానికి బ్రిటిష్ పాలన ప్రయత్నించింది.

**7. బ్రిటిష్ వారి కాలంలో ఆంగ్ల విద్యావిధానము భారతీయ, స్వాతంత్ర్యోద్యమాన్ని ఏవిధంగా ఉపయోగపడింది?**

జ. నగరాలలో విద్యావంతులైన నాయకులు, సంఘ సంస్కర్తలు తయారు కావడంలో ఉపయోగ పడింది.
పాశ్చాత్య సాహిత్యం విద్యావంతులను ఆలోచింపచేసింది. తద్వారా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనేటట్లు చేసింది.
వార్తాపత్రికలు, కరపత్రాల ప్రచురణ ద్వారా ప్రజలను స్వాతంత్ర్యోధ్యమాన్ని పురిగొలిపేటట్లు చేసింది.

**8. 1986 నాటి జాతీయ విద్యావిధానము గుర్తించిన ప్రాధమిక విద్యకు సంబంధించిన ముఖ్య రంగాలు ఏవి?**

జ. సార్వజనీన విద్యావకాశాలు కల్పించాలి.
6-14సం।ల మధ్య గల పిల్లలను పాఠశాలలోనే ఉండేటట్లు చేయాలి.
అవసరమైన అభ్యసన స్థాయి అందుకొనే విధంగా విద్యా ప్రమాణాలను మెరుగు పర్చడం.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**9. "బ్రెయిన్ డ్రెయిన్"కు కారణాలు తెలపండి?**

జ. చురుకైన శక్తి సామర్థ్యాలున్న ఇంజనీరింగ్ మరియు ఇతర కోర్సులలో ఉన్న విద్యార్థులకు తాము చేసే పనిలో సంతృప్తి పొందే అవకాశాలు మనదేశంలో తక్కువ.
తమ రంగంలో విజయం సాధించే అవకాశాలు తక్కువ.
పని చేయడాన్కి అనుకూలమైన వాతావరణం లేకపోవటం.
పై కారణాల వల్ల బాగా చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు మంచిజీతం కోసం, చక్కని పని వాతావరణం కొరకు విదేశాలకు వలస పోవుచున్నారు.

**10. స్వాతంత్ర్యానంతర సెకండరీ విద్యలో సాధించిన ప్రగతిని తెలపండి?**

జ. సెకండరీ విద్యారంగంలో 1959-51లో 7288 ఉన్న పాఠశాలల సంఖ్య 1985-86 నాటికి 61,314కు పెరిగింది.
ఉపాధ్యాయుల సంఖ్యను పెంచడం జరిగింది.
రెసిడెన్షియల్, నవోదయ, సాంఘిక సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేయడమైనది.
పదవ తరగతిలోపు బడి మానివేసిన వార్కి ఓపెన్ స్కూల్ విధానం ద్వారా పదవ తరగతి పూర్తి చేయడానికి అవకాశాలు కల్పించారు.

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. ప్రాచీన కాలంలో విద్యార్థులు ఎన్ని సంవత్సరాలు అధ్యయనం చేయవలసి ఉండేది?
2. ప్రాచీన కాలంలో దేవాలయాలకు అనుబంధంగా ఉండే విద్యాకేంద్రాలను ఏమని పిలిచేవారు?
3. చరక సంహిత అనుగ్రంథం ఏ శాస్త్రాన్ని సంబంధించింది?
4. శుశృసంహిత అనుగ్రంథం ఏ శాస్త్రానికి సంబంధించినది?
5. "ఆర్యభట్టీయం" అను గ్రంథ రచయిత ఎవరు?
6. అశోకుని శాసనాలలో వాడిన భాష ఏది?
7. బౌద్ధమత సూత్రాలు ఏయే భాషలలో ఉండేవి?
8. భారతదేశంలో ఇస్లామిక్ విద్య ఎవరి పరిపాలనా కాలంలో ప్రారంభమైంది?
9. ఇస్లామిక్ విద్యావ్యవస్థలో ఉన్నత విద్యాకేంద్రాలను ఏమని పిలిచేవారు?
10. ఇస్లామిక్ విద్యావ్యవస్థలో ప్రాథమిక విద్యాకేంద్రాలను ఏమని పిలిచేవారు?
11. మధ్యయుగంలో సికిందర్ లోడి కాలంలో ముల్తాన్‌నుండి ఢిల్లీకి రప్పించబడిన విద్యావేత్తలు ఎవరు?
12. అమీర్ ఖుస్రో దేనిలో ప్రసిద్ధి గాంచిన వ్యక్తి?
13. మధ్యయుగంలో మద్రసాలలో విద్యాబోధన ఏ పద్ధతిలో ఉండేది?
14. మధ్యయుగంలో ప్రసిద్ధిగాంచిన మదరసాకు ఉదాహరణనివ్వండి?
15. కలకత్తాలో మొదటిసారిగా మదరసాను నెలకొల్పిన బ్రిటిష్ గవర్నర్ జనరల్ ఎవరు?
16. మెకాలె మినిట్స్ ఏ సంవత్సరములో రూపొందించారు?
17. భారతదేశంలో ఇంగ్లీషు భాషను అధికార భాషగా ప్రవేశపెట్టిన బ్రిటిష్ గవర్నర్ జనరల్ ఎవరు?
18. ఆంగ్ల విద్యనభ్యసించిన భారతీయులకు ప్రభుత్వఉద్యోగాలు కల్పించిన మొదటి గవర్నర్ జనరల్ ఎవరు?
19. ఉడ్స్ డిస్పాచ్‌ను ఏ సంవత్సరములో రూపొందించారు?
20. భారతదేశంలో విద్యను ప్రోత్సహించడాన్కి మొట్టమొదటిసారిగా లక్షరూపాయలు కేటాయించడాన్కి అవకాశం కల్పించిన చట్టం ఏది?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

21. బొంబాయి, మద్రాసు, కలకత్తాలలో విశ్వ విద్యాలయాలు నెలకొల్పాలని సలహా ఇచ్చిన కమిటీ ఏది?
22. బొంబాయి, మద్రాసు, కలకత్తాలలో విశ్వ విద్యాలయాలు ఏ సంవత్సరములో స్థాపించారు?
23. పంజాబ్ విశ్వ విద్యాలయాన్ని ఏ సంవత్సరంలో స్థాపించారు?
24. అలహాబాద్ విశ్వ విద్యాలయాన్ని ఏ సంవత్సరంలో స్థాపించారు?
25. యూనివర్శిటీల చట్టం బ్రిటీష్ ప్రభుత్వం ఎప్పుడు ఆమోదించింది?
26. విద్యను ఉమ్మడి జాబితాలలో ఏ సంవత్సరంలో చేర్చారు?
27. 6-14 సంవత్సరాల మధ్యగల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను నిర్దేశించిన ఆర్టికల్ ఏది?
28. 1951 నాటికి భారతదేశంలో అక్షరాస్యతా శాతం ఎంత?
29. 2001 నాటికి భారతదేశంలో అక్షరాస్యతా శాతం ఎంత?
30. 2001 నాటికి పురుషుల అక్షరాస్యత ఎంత?
31. 2001 నాటికి స్త్రీల అక్షరాస్యత ఎంత?
32. మంచి జీతం, మంచి పని వాతావరణం కోసం విదేశాలకు మేధావులు వలస వెళ్ళడాన్ని ఏమంటారు?
33. జాతీయ విద్యావిధానము ఏ సంవత్సరములో ప్రవేశపెట్టారు?

## IV. ఖాళీలు పూరించండి :

1. విద్యాభ్యాసం మతపరమైన ______________ కార్యక్రమంతో మొదలయ్యేది.
2. వేదకాలంలో నియత విద్యను గడిపే స్థలం ______________
3. ప్రాచీన కాలంలో ఘటికాలలో ______________ భాష మాధ్యమంగా ఉండేది
4. అశోకుని శాసనాలను ______________ భాషలో వ్రాయించాడు.
5. మధ్యయుగంలో భారతీయ విద్యావిధానాన్ని ______________ నమూనాలో రూపొందించడం జరిగింది.
6. ప్రాచీన కాలంలో విద్యాభివృద్ధి తోడ్పడిన వ్యాపార సంస్థ ______________
7. చరకుడు ______________ రంగంలో ప్రసిద్ధుడు
8. శుశృతుడు ______________ రంగంలో ప్రసిద్ధుడు
9. ప్రాచీన కాలంలో బౌద్ధారామాలలో విద్యార్థుల అధ్యయన కాలం ______________ సం॥లు
10. ప్రాచీన కాలంలో దేవాలయాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన విద్యాసంస్థలు ______________ అంటారు.
11. చరక సంహితలను రచించిన వ్యక్తి ______________
12. శుశృసంహితలను రచించిన వారు ______________
13. ఆర్యభట్టీయం గ్రంధకర్త ______________
14. ఇస్లామిక్ విద్యావ్యవస్థ ______________ వారి పరిపాలనతో ప్రారంభమైంది.
15. ప్రాచీన కాలంలో ప్రాథమిక విద్యాకేంద్రాలను ______________ అని పిలిచేవారు.
16. ప్రాచీన కాలంలో ఉన్నత విద్యా కేంద్రాలను ______________ అని పిలిచేవారు.
17. ప్రాచీన కాలంలో ప్రాథమిక విద్యాసంస్థలు(ముక్తాబ్) ______________ యొక్క సహకారంతో నడిచేవి.
18. ప్రాచీన కాలంలో ఉన్నత విద్యాసంస్థలు ______________ యొక్క సహకారంతో నడిచేవి
19. 1781లో కలకత్తాలో మదరసాను స్థాపించిన బ్రిటిష్ గవర్నర్ జనరల్ ______________
20. మెకాలె మినిట్స్ రూపొందించిన సం॥ ______________
21. ఇంగ్లీషును అధికార భాషగా నిర్ణయించిన బ్రిటిష్ గవర్నరు జనరల్ ______________
22. ఉడ్స్ డిస్పాచ్‌ను రూపొందించిన సం॥ ______________
23. బొంబాయి, మద్రాసు, కలకత్తా నగరాలలో విశ్వవిద్యాలయాలు స్థాపించిన సం॥ ______________



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

24. పంజాబ్ విశ్వ విద్యాలయం స్థాపించిన సం॥ ______________
25. అలహాబాద్ విశ్వవిద్యాలయంను స్థాపించిన సం॥ ______________
26. యూనివర్శిటీల చట్టం ఆమోదించిన సం॥ ______________
27. విద్యను రాజ్యాంగం లోని ఉమ్మడి జాబితాలోనికి చేర్చిన సం॥ ______________
28. 6-14 సం॥రాల మధ్య పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించాలని నిర్దేశించిన ఆర్టికల్ ______________
29. 1951 నాటికి భారతదేశపు అక్షరాస్యత శాతం ______________
30. 2001 నాటికి భారతదేశ అక్షరాస్యత శాతం ______________
31. జాతీయ అక్షరాస్యతా మిషన్ ______________ కమీషన్ ఆధారంగా ప్రవేశపెట్టడం జరిగింది.

## V. 1 జతపరచండి

| | | |
|---|---|---|
| 1. గిల్డులు | ( ) | ఎ. ఇస్లామిక్ విద్యావ్యవస్థలో ప్రాథమిక పాఠశాలలు |
| 2. ఘటికాలు | ( ) | బి. బౌద్ధ విద్యాకేంద్రాలు |
| 3. ముక్తాబ్‌లు | ( ) | సి. బ్రాహ్మణ విద్యాకేంద్రాలు |
| 4. మదరసాలు | ( ) | డి. వ్యాపారస్తుల సంస్థలు |
| 5. బౌద్ధారామాలు | ( ) | ఇ. జైన్ విద్యాకేంద్రాలు |
| | | ఎఫ్. ఇస్లామిక్ విద్యావ్యవస్థలో ఉన్నత విద్యాకేంద్రాలు |

## V. 2

| | | |
|---|---|---|
| 1. ఈస్ట్ ఇండియా కంపెనీ చార్టర్ యాక్టు | ( ) | ఎ. 1968 |
| 2. ఉడ్స్ డిస్పాచ్ | ( ) | బి. 1904 |
| 3. యూనివర్శిటీల చట్టం | ( ) | సి. 1986 |
| 4. నూతన విద్యాసంవత్సరం | ( ) | డి. 1813 |
| 5. జాతీయ విద్యావిధానం | ( ) | ఇ. 1835 |
| | | ఎఫ్. 1854 |

## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ప్రాచీన కాలంలో విద్యాబోధన---రూపంలో సాగేది.
   ఎ. లిఖిత రూపం   బి. ప్రయోగ
   సి. మౌఖిక   డి. కృత్యరూపం
2. చరకుడు ---- రంగంలో ప్రఖ్యాతి గాంచారు.
   ఎ. చికిత్స   బి. శస్త్రచికిత్స
   సి. ఖగోళశాస్త్రం   డి. జ్యోతిషశాస్త్రం
3. శుశ్రుడు -----రంగంలో ప్రఖ్యాతి గాంచాడు.
   ఎ. చికిత్స   బి. శస్త్ర చికిత్స
   సి. ఖోగోళశాస్త్రం   డి. జ్యోతిష శాస్త్రం
4. ఘటికాలలో బ్రహ్మణ విద్యను క్రింది ఏ భాషలో బోధించేవారు.
   ఎ. ప్రాకృతం   బి. సంస్కృతం
   సి. తమిళం   డి. తెలుగు



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

5. ఆర్యభట్టీయం గ్రంథ రచయిత---

ఎ. భాస్కరాచార్యులు    బి. రామానుజన్

సి. ఆర్యభట్ట    డి. చరకుడు

6. అశోకుడు శిలా శాసనాలలో----భాషను వాడారు

ఎ. సంస్కృతం    బి. ప్రాకృతం

సి. కన్నడం    డి. తమిళం

7. ఇస్లామిక్ విద్యావ్యవస్థ----- వారి పరిపాలనలో ప్రారంభమైంది.

ఎ. బ్రిటిష్ వారు    బి. మొఘలులు

సి. మౌర్యులు    డి. ఢిల్లీ సుల్తానులు

8. ఇస్లామిక్ విద్యావ్యవస్థలో ప్రాథమిక పాఠశాలలును---అని పిలిచేవారు

ఎ. ముక్తాబ్    బి. మదరసా

సి. ఘటికాలు    డి. ఆరామాలు

9. ఇస్లామిక్ విద్యా విధానములో ఉన్నత విద్యాకేంద్రాలను---అని పిలిచేవారు

ఎ. ముక్తాబ్    బి. మదరసా

సి. ఘటికాలు    డి. ఆరామాలు

10. కలకత్తాలో తొలిసారిగా మదరసాను స్థాపించిన బ్రిటిష్ గవర్నరు జనరల్---

ఎ. విలియం బెంటిక్    బి. డల్హౌసీ

సి. వారెన్ హేస్టింగ్స్    డి. హార్డింగ్

11. "ఈస్ట్ ఇండియా కంపెనీ చార్టర్ యాక్ట్" ప్రవేశపెట్టబడిన సంవత్సరం----

ఎ. 1800    బి. 1803

సి. 1810    డి. 1813

12. విద్యారంగంలో "మెకాలె మినిట్స్" ఏ సంవత్సరంలో రూపొందించారు.

ఎ. 1813    బి. 1835

సి. 1844    డి. 1854

13. ఇంగ్లీషు భాషను అధికార భాషగా నిర్ణయించిన బ్రిటిష్ గవర్నరు జనరల్----

ఎ. విలియం బెంటిక్    బి. డల్హౌసీ

సి. కర్జన్    డి. వారెన్ హేస్టింగ్స్

14. ఉడ్స్ డిస్పాచ్ ప్రవేశపెట్టిన సం॥---

ఎ. 1813    బి.1835

సి. 1844    డి. 1854

15. యూనివర్శిటీల చట్టం ఆమోదింపబడిన సం॥---

ఎ. 1854    బి. 1857

సి. 1904    డి. 1901

16. 6-14 సం॥ల మధ్య వయస్సు గల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను నిర్దేశించిన రాజ్యాంగంలోని ఆర్టికల్---

ఎ. 40    బి. 41

సి. 42    డి. 45



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

17. 2001 సంవత్సరం నాటికి భారతదేశ అక్షరాస్యతా శాతం---
ఎ. 57.3 బి. 60.3
సి. 65.3 డి. 63.3

18. "నేషనల్ లిటరసీ మిషన్" ఏ కమిటీ ఆధారంగా ప్రవేశపెట్టారు.
ఎ. 1968 నూతన విద్యావిధానం బి. 1986 జాతీయ విద్యావిధానం
సి. మొదలియార్ కమీషన్ డి. కొఠారి కమీషన్

**జవాబులు :**

**III**

10 సం॥రాలు
2. ఘటికాలు
3. వైద్యశాస్త్రం
4 వైద్యశాస్త్రం
5 ఆర్యభట్ట
6. ప్రాకృతం
7. ప్రాకృతం, పాలి
8. ఢిల్లీ సుల్తానులు
9. మదరసాలో
10. ముక్తాబ్‌లు
11. షేక్ అబ్దుల్లా, షేక్ అజీబుల్లా
12. వచన రచన, కవిత్వం చెప్పడం
13. కంఠతా చేయడం, చర్చించడం
14. ముయిజీ, నాసరీ షిరుజ్జీ
15. వారెన్ హేస్టింగ్స్
16. 1835
17. విలియం బెంటిక్
18. లార్డ్ హార్డింగ్
19. 1854
20. 1813 నాటి ఈస్ట్ ఇండియా బార్టర్ యాక్ట్
21. 1854 ఉడ్స్ డిస్పాచ్
22. 1857
23. 1882
24. 1887
25. 1904
26. 1976
27. ఆర్టికల్ 45
28. 16.6%
29. 65.3%
30. 75.85%
31. 54.16%
32. బ్రెయిన్ డ్రెయిన్
33. 1986

**IV**

1. ఉపనయనం
2. ఆశ్రమం
3. సంస్కృతం
4. ప్రాకృతం
5. బాగ్దాద్ అబ్బాసిడ్స్
6. గిల్డ్‌లు
7. చరకుడు
8. శుశృతుడు
9. 10సంవత్సరాలు
10. ఘటికాలు
11. చరకుడు
12. శుశృతుడు
13. ఆర్యభట్ట
14. ఢిల్లీ సుల్తానులు
15. ముఖ్తాబ్‌లు
16. మదరసాలు
17. ప్రజలు
18. రాజులు, కులీనులు
19. వారెన్ హేస్టింగ్స్
20. 1835
21. విలియం బెంటిక్
22. 1854
23. 1857
24. 1882



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

25. 1887
26. 1904
27. 1976
28. 45
29. 16.6%
30. 65.3%
31. నూతన విద్యావిధానం 1986

6 F

**V. 1** 1.డి 2.సి 3.ఎ 4.ఎఫ్ 5.బి

**V. 2** 1.డి 2.ఎఫ్ 3. బి 4.ఎ 5.సి

**VI.** 1.సి 2. ఎ 3. బి 4. సి 5. సి 6. బి 7. డి 8. ఎ 9. బి 10. సి
11. డి 12. బి 13. ఎ 14. డి 15. సి 16. డి 17. సి 18. బి



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యుల్-8 .1

# భారతీయ సామాజిక వ్యవస్థ

## I. 5 మార్కుల ప్రశ్నలు

**1. "తెగ" అనగా నేమి? తెగను గుర్తించడానికి ఏయే లక్షణాలు కావాలి?**

జ. తెగ అనేది గుర్తించటానికి వీలున్న తొలినాటి సామాజిక వ్యవస్థగా చెప్పవచ్చును.

క్రింది ప్రత్యేక లక్షణాలను బట్టి తెగలను గుర్తించవచ్చును. అవి:

1. ఆ సమూహములోని వారందరి మధ్య రక్తసంబంధం వుంటుంది.
2. తాము అందరము ఒకే పూర్వీకుల సంతతి వారమనే విశ్వాసము వుండటము
3. అందరిస్థాయి సమానమని భావించటము.
4. లభ్యమవుతున్న వనరులు వుపయోగించుకునే హక్కు అందరికీ వుండటము
5. ప్రయివేటు ఆస్తిభావన లేకపోవటము
6. వయసు, లింగం ఆధారంగానే సమాజములో తేడాలుంటాయి.

**2. వేదకాలంనాటి సమాజములో వర్ణవ్యవస్థ ప్రాముఖ్యము తెలుపుము?**

జ. వేదకాలం నాటి సమాజములో బురతులు, యాదులు, తుణ్వసులు, ద్రుహ్యులు, పురులు, అనులు, అనే తెగలు వుండేవి.

వేదకాలములో తెగ అధినాయకుడిని "రాజు" లేదా రాజ అందురు.

వేదకాలమునకు చెందిన తెగలను "దాసవర్ణము" అనేవారు. వీరి శరీరఛాయ నలుపు, వీరి భాష వేరు, వేరు రకరకాల దేవతలను పూజించేవారు.

వేదకాలంలో జరిగిన పరిణామాల వలన తెగకు బదులు సమాజ సభ్యులను బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా వర్గీకరించటము మొదలయినది.

బ్రాహ్మణ వర్గానికి చెందిన వారు పూజారులుగాను, క్షత్రియులు రాజకీయ కార్యకలాపాలను, వైశ్యులు వ్యవసాయ రంగముకు పరిమితయ్యేవారు.

శూద్రులు బానిసలుగా వుండేవారు. వీరు మిగతా వర్ణాల వారిచేత దోపిడీకి గురికాబడేవారు.

మొదటి మూడు వర్ణాల వారికే ఉపనయన సంస్కారము పొందే హక్కు వుండేది. ఈ వర్ణాల వారిని "ద్విజులు" అనేవారు.

పైన తెలిపిన ప్రకారము వేదకాలములో వర్ణవ్యవస్థ ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

**3. వేదకాలం తరువాత కాలంలో కులవ్యవస్థలో జరిగిన పరిణామాలను వివరించండి?**

జ. వేదకాలంలో జరిగిన వర్ణవ్యవస్థ కులవ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి.

క్రీ.పూ 500,క్రీ.శ 500 మధ్యకాలములో కులవ్యవస్థకు ఒక నిర్దిష్టమైన స్పష్టమయిన రూపము ఏర్పడిందని తెలుస్తున్నది.

దేశ జనాభాలో క్రొత్తవారు వచ్చిచేరటము, చేతివృత్తులు పెరగటము కులాంతర వివాహాలు జరగటము వలన కులాల సంఖ్య పెరిగినది.

బెంగాల్, దక్షిణ భారతదేశము, కొన్ని సరిహద్దు ప్రాంతాలలో కులవ్యవస్థలో రెండు కులాలు, బ్రహ్మణులు, మరియు శూద్రులు మాత్రమే ప్రముఖంగా వుండేవి.



Hamaara Gareeb Private Institute Telegram Group

క్రీ.శ 7వ శతాబ్ధం నుంచి ఉత్తర భారతదేశములో "రాజపుత్రులు" ఒక బలమైన వర్గంగా అవతరించారు.
దక్షిణ భారతదేశములో కులాలను కుడి(వెలంటై), ఎడమ (ఇడంగై) కులాలుగా వర్గీకరించారు.
మను 61 కులాలను పేర్కొన్నాడు. తరువాత 100 సంఖ్యలోని మిశ్రమ కులాలను పేర్కొనటము జరిగినది.
వేదకాలంలో జరిగిన పరిణామాల వలన తెగకు బదులు సమాజ సభ్యులను బ్రహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్రులుగా వర్గీకరించటము మొదలయినది.
బ్రహ్మణ వర్గానికి చెందిన వారు పూజారుగాను, క్షత్రియులు రాజకీయ కార్యకలాపాలను, వైశ్యులు వ్యవసాయ రంగముకు పరిమితమయ్యేవారు.
శూద్రులు బానిసలుగా వుండేవారు. వీరు మిగతా వర్ణాల వారిచేత దోపిడీకి గురికాబడేవారు.
మొదటి మూడు వర్ణాల వారికే ఉపనయన సంస్కారము పొందేహక్కు వుండేది. ఈ వర్ణాల వారిని "ద్విజులు' అనేవారు.
పైన తెలిపిన ప్రకారము వేదకాలములో వర్ణవ్యవస్థ ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

**4. భారతీయ సమాజంలోని అంటరానితనమును గూర్చి వివరింపుము?**

జ. వేదకాలము చివరిదశలో అంటరానితనమనే అస్పృశ్యభావన మొదలై, అది ఒక మహా వటవృక్షములాగా వేళ్లూనుకుపోయింది.
బుద్ధుడి కాలంములో వీరిని ఒక కడజాతి వారుగాను, పంచములు (5వర్ణంవారు)గాను పరిగణించేవారు.
అనేక అంటరాని కులాలను "చండాలులు" అనేవారు. వారు ఊరుచివర నివాసాలేర్పరచుకొనాలనే నిబంధన ఉండేది.
ఈ కులాల వారి ప్రధానవృత్తి చనిపోయిన పశుకళేబరాలను ఖననము చేయుట, వారు ఖననం చేసిన పశువుల చర్మాలతో తయారుచేసిన దుస్తులనే ధరించాలి.
వీరు విరిగిపోయిన పాత్రలలోనే భోజనము చేయాలని, ఇనుప ఆభరణాలను ధరించాలని,నిర్దేశించటము కూడా జరిగినది.
వేటగాళ్ళు, చేపలు పట్టేవారు, చర్మకారులు, బుట్టలల్లేవారు మొదలగు కులాల వారిని అంటరానివారుగా పరిగణించేవారు.
దోంబ్ రాజులు కూడా అంటరానివారితో సంబంధం కట్టిన తరువాత వారు కూడా అంటరానివారయ్యారు.
మ్లేచ్ఛులను కూడా అంటరానివారిగా మధ్యకాలము వరకు పరిగణించేవారు.

**5. మధ్యకాలములో పురుషార్థ, ఆశ్రమ, సంస్కారాలు మనిషి జీవితమును ఏవిధంగా ప్రభావితం చేసాయి?**

జ. మానవుని జీవిత కాలములో పురుషార్థములు, ఆశ్రమాలు, మరియు సంస్కారాలు తప్పక పాటించవలెను.
పురుషార్థములు ధర్మ, అర్థ, కామ, మోక్షాలు
ఇందులో పురుషార్థము అనగా "జీవిత ఆశయము" అని అర్థము. దీనిని 4 ఆశ్రమాలుగా విభజించటము జరిగినది. అవి.

1. బ్రహ్మచర్యము
2. గృహస్థాశ్రమము
3. వానప్రస్థాశ్రమము
4. మరియు సన్యాసాశ్రమము

బ్రహ్మచర్యాశ్రమములో వ్యక్తి విద్యాభ్యాసము చేయటముతో పాటు క్రమశిక్షణను అలవర్చుకొని, ఆత్మనిగ్రహము పెంపొందించుకొనును.
గృహస్తాశ్రమములో మనిషి అర్థ, కామాలను ధర్మమార్గములో అనుసరిస్తాడు.
వానప్రస్తాశ్రమములో మనిషి కుటుంబమును వదిలి అరణ్యవాసము చేస్తాడు. ప్రాపంచిక బంధాలను వదలిపెడతాడు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

వానప్రస్థాశ్రమములో మరణం ప్రాప్తిస్తే ఆ వ్యక్తి మోక్షము పొందుతాడు. లేకుంటే సన్యాసాశ్రమంలోకి ప్రవేశిస్తాడు. ఇందులో తను సర్వసంగ పరిత్యాగిగా మారి, మోక్షసాధన చేస్తాడు.

ఆశ్రమ వ్యవస్థ దృష్టా చూస్తూ ఒక మనిషి జీవితము భౌతికంగా జన్మించటంతో మొదలుకాక, "ఉపనయనము" సంస్కారముతోనే ప్రారంభమవుతుంది.

ఇలాంటి సంస్కారాలు పుట్టుట మొదలు గిట్టుట వరకు '40' వరకు వున్నాయి. అందులో కొన్ని ముఖ్యమైనవి. 1. గర్భదానం 2. పుంసవనం 3. నిస్కర్మణ 4. అన్నప్రాసన 5. సమవర్తన 6. వివాహము మొదలగునవి

పై సంస్కారాలన్నీ కూడా శూద్రులకు, అంటరానివారికి కాక మిగతా వర్ణాల వారికి ఇవి వర్తిస్తాయి.

**6. "భారతదేశ సంస్కృతిలో "జాజ్ మానీ వ్యవస్థ" ఒక అంతర్భాగము -విశదీకరించండి?**

జాజ్‌మాని వ్యవస్థ అనగా "ప్రభావము గల రైతు కుటుంబాలు, వ్యవసాయ కూలీలు, ఇతర కార్మికుల మధ్య నెలకొన్న సంబంధాలను ఈ వ్యవస్థ సూచించును.

ఈ వ్యవస్థలో సేవలందించే ప్రజాసమూహాలు, భూకామంతులకు, ఉన్నతకులాల వారికి సేవలందించాలి.

వీరి సేవలకు ప్రతిఫలముగా పండిన పంటలో కొంతభాగము, కొంతమేర భూమి లభించేది.

ఈ వ్యవస్థ ఫలితముగా చర్మకానులు, క్షురకులు, వివిధ రకాల చేతివృత్తుల వారు భూకామంతులకు ఊడిగం చేయాలనే నిబంధన ఉండేది.

అయితే సేవలు అందించే వారు తాము తయారుచేసిన వస్తువులను మార్కెట్‌లో అమ్ముకునే స్వేచ్ఛ వుండేది.

కానీ మారుతున్న కాలములో ద్రవీకరణ, నగరీకరణ, పారిశ్రామికరణలు మూలముగా పాత పద్ధతులు అదృశ్యమయి, జాజ్‌మానీ వ్యవస్థ విచ్ఛిన్నమవుతున్నదని చెప్పవచ్చును.

ఈ వ్యవస్థ ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు, సంభవించిన సమయాలలో నిరుపేదలకన్నా ఎక్కువ కష్టాలు అనుభవించాల్సి వచ్చేది.

**7. "కుటుంబ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను వివరించుము?**

జ. సంప్రదాయ భారతీయ కుటుంబము "బంధుత్వము" ఆధారముగా ఏర్పడిన సముదాయము. దీనిని కుటుంబవ్యవస్థగా పిలుస్తారు.

కుటుంబము సామాన్యముగా "పితృస్వామ్యము" అయివుంటుంది.

అనగా కుటుంబంలోని తండ్రిగాని, వయోవృద్ధుడుగాని, కుటుంబ పెద్దగా వుండి, ఆస్తిపాస్తులను కాపాడటము చేస్తుంటాడు.

మనదేశములోని కొన్ని ప్రాంతాలలో "మాతృస్వామిక" కుటుంబాలు కేరళ, నాగాలాండ్, మేఘాలయా వంటి రాష్ట్రాలలో వుంది.

ఒక కుటుంబంలోని సభ్యుల మధ్య నెలకొన్ని సంబంధము సభ్యులకు భద్రత కల్పిస్తుంది. వారిలో అభద్రతా భావమును పోగొట్టును.

సంప్రదాయసిద్ధంగా భారతీయ కుటంబాలు రెండు రకాల పద్ధతులను కట్టుబడి వుంటాయి. అవి. 1. మితాక్షరి 2. దయభాగా

మితాక్షరి పద్ధతి అనగా పెద్దపెద్ద ఉమ్మడి కుటుంబాలు విడిపోవటానికి ఈపద్ధతి వీలుకల్పించును. ఇలాంటి కుటుంబ ఆస్తిలో వ్యక్తుల సొంతఆస్తి కలసి వుండదు.

స్వాతంత్ర్యము తరువాత ప్రతి మత వర్గము దాని సొంత న్యాయము ఆధారంగా ఆస్తివిభజనను అనుమతిస్తూ రాజ్యాంగమును రూపొందించటం జరిగినది.

దీనిననుసరించి హిందువులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు 1955 నాటి హిందూచట్టము పరిధికి లోబడి వుంటున్నాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**8. భారతీయ సమాజంలోని వివిధ తరహాల వివాహ సంప్రదాయాలను వివరించండి?**

జ. వివాహమనే అతిముఖ్యమైన సంస్కారము ఫలితముగా ఏర్పడినదే కుటుంబాలు. ఈవివాహాలు స్వభావమును బట్టి రకరకాలుగా వుంటాయి. అవి.

1. అనులోమ వివాహము
2. ప్రతిలోమ వివాహము

అనులోమవివాహము అనగా ఉన్నత కుటుంబము, నిమ్న కుటుంబం అమ్మాయిని వివాహమాడటము, ప్రతిలోమ వివాహమనగా వివిధ వర్ణాల వారు వివాహమాడటము.

ప్రతిలోమ వివాహము, ఏకపత్నీత్వం, బహువివాహము, బహుభర్తృత్వము, వంటివి వివిధ రకాల సంప్రదాయాలు. తల్లిదండ్రులు సంబంధాలు నిర్ణయించటము భారతీయ సంప్రదాయము. ఈ జంటలు ఒకే కుటుంబానికి చెందినవై వుంటాయి. కానీ గోత్రాలు, ప్రవరలు మాత్రము వేరువేరుగా వుంటాయి.

1955 నాటి హిందూ వివాహ చట్టము ప్రకారము వివాహాలు చట్టబద్ధమైనవి.మరియు సమాజము ఆమోదము పొందినవిగా పరిగణింపబడుతోంది.

చంద్రగుప్తుడు, అక్బరు వివాహ సంబంధాలు, బహు వివాహాలకోవలోకి వస్తాయి. అయితే ఈనాటి చట్టము బహు వివాహాలను నిషేధించింది. ముస్లింలే 4మార్లు వివాహము చేసుకోవచ్చు

ద్రౌపది 5 మంది పాండవులను వివాహమాడిన విషయము మనందరికీ తెలిసినదే. ఈ రకమైన వివాహమును బహుభర్తృత్వ వివాహమంటారు.

**9. భారతీయ సమాజములో స్త్రీ స్థానమును విమర్శనాత్మకంగా పరీక్షించండి?**

జ. భారతదేశములోని స్త్రీల చరిత్ర క్రమపతనముగా పరిగణించవచ్చును. వేదకాలంలో కూడా స్త్రీలు యుద్ధంలో తప్ప అన్ని విధి విధానాలలో పాలుపంచుకొనేవారు.

తొలినాటి న్యాయశాస్త్ర గ్రంధాలు స్త్రీలను శూద్రులుగా పరిగణించాయి. స్త్రీ ధృక్పధముపైన తప్ప, మిగతా ఆస్తిపాస్తులపై వారికి ఎలాంటి హక్కులేదని ఆ గ్రంధాలు నిర్దేశించాయి.

స్త్రీలు వేదవిద్యను అభ్యసించడము నిషిద్ధమైంది. కాని మధ్యయుగం నాటి తాంత్రికశాఖలు వారి మతవిధానంలో స్త్రీలకు స్థానము కల్పించారు.

మధ్యయుగంలో స్త్రీలు బౌద్ధిక కార్యకలాపాలలో పాల్గొనటాన్ని ప్రోత్సహించలేదు. వివాహము చేసుకొని సంతానమును కనడమే వారి ప్రధాన కర్తవ్యంగా వుండేది.

ఉన్నత కులాలకు చెందిన స్త్రీలు విద్యాభ్యాసము చేసి కవయిత్రులుగా, నాటకకర్తలుగా పేరు సంపాదించారు.

మధ్యయుగంలో ఉన్నత కులాల స్త్రీలు సంగీతము, నాటకము, వంటి వాటిని అభ్యసించటానికి నిమ్నకులాల వారే అర్హులని భావించేవారు.

బాల్యవివాహాలను, సతీసహగమనములను ప్రోత్సహించేవారు. వితంతు వివాహాలను ప్రోత్సహించేవారు కాదు.

అరబ్‌లు, టర్క్‌లు, ఇరాన్ వారి నుంచి తెచ్చుకున్న "మేలిముసుగు" సంస్కృతి ఉన్నత కులాల స్త్రీలు పాటించేవారు.

రాజారామ్మోహన్‌రాయ్, భవానీ చరణ్ ఛటర్జీ వంటి వారి కృషి ఫలితముగా 1829లో సతీదురాచారాన్ని నిషేధించారు. 1856లో ఈశ్వర్‌చంద్ర విద్యాసాగర్ కృషి ఫలితముగా మొట్టమొదటి వితంతు వివాహము జరిగినది.

ఈ మధ్యకాలంలో కుమార్తెలకు, స్త్రీలకు ఆస్తిభాగమము వుండాలని సుప్రీంకోర్టు తీర్మానించింది. అంతేకాక పార్లమెంట్‌లో మహిళారిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టబోవటము కూడా జరుగుచున్నది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**10. వర్ణం, జాతి మధ్య గల తేడాను తెలపండి?**

జ. వర్ణము: తెగలు పరిణామక్రమములో 4 వర్ణాలుగా మారాయి. అవి. బ్రహ్మణ, క్షత్రియ, వైశ్య మరియు శూద్రులు. (తెగ : వర్ణ)

జాతి: వర్ణాలు కాలక్రమములో అనేక జాతులుగా ఏర్పడ్డాయి. అందులో ముఖ్యమైనవి "గిల్డ్"లు మరియు "షెర్నీలు" (వర్ణం:జాతి)

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. వర్ణమును, జాతికి మధ్యగల బేధమేమి?**

జ. వర్ణము:– తెగలు పరిణామక్రమములో 4 వర్ణాలుగా మారాయి. అవి. బ్రహ్మణ, క్షత్రియ, వైశ్య మరియు శూద్రులు. (తెగ : వర్ణ)

జాతి:– వర్ణాలు కాలక్రమములో అనేక జాతులుగా ఏర్పడ్డాయి. అందులో ముఖ్యమైనవి "గిల్డ్"లు మరియు "షెర్నీలు" (వర్ణం:జాతి)

**2. అర్థశాస్త్రము ప్రకారము బానిసత్వము ఎన్ని రకాలు? అవిఏవి?**

జ. అర్థశాస్త్రము బానిసత్వము పలురకాలుగా పేర్కొన్నారు.

1. జన్మతః బ్సా కావటము
2. వేరొకరికి స్వచ్ఛంధంగా అమ్ముడు పోవటము
3. యుద్ధ సమయములో బందీగా చిక్కటము
4. లేదా న్యాయ వ్యవస్థ శిక్షించటము వలన కావచ్చును.

**3. సంస్కారాలు ఎన్ని రకాలు? అవిఏవి?**

జ. సంస్కారాలు దాదాపుగా 40 దాకా వున్నాయి.

అవి:– ముఖ్యమైనవి:– 1. ఉపనయనము 2. గర్భాదానము 3. పుంసవనము 4. నిష్కర్మణ 5. అన్నప్రాసన 6. సమవర్తన 7. వివాహము 8. అంతేష్టి మొదలగునవి.

**4. జాజ్‌మానీ వ్యవస్థ విచ్ఛిన్నమవటానికి కారణమేమి?**

జ. జాజ్‌మాని వ్యవస్థ అనగా "ప్రభావము గల రైతు కుటుంబాలు, వ్యవసాయ కూలీలు, ఇతర కార్మికుల మధ్య నెలకొన్న సంబంధాలను ఈ వ్యవస్థ సూచించును.

ఈ వ్యవస్థలో సేవలందించే ప్రజాసమూహాలు, భూకామంతులకు, ఉన్నతకులాల వారికి సేవలందించాలి.

వీరి సేవలకు ప్రతిఫలముగా పండిన పంటలో కొంతభాగము, కొంతమేర భూమి లభించేది.

ఈ వ్యవస్థ ఫలితముగా చర్మకారులు, క్షురకులు, వివిధ రకాల చేతివృత్తుల వారు భూకామంతులకు ఊడిగం చేయాలనే నిబంధన ఉండేది.

**5. మితాక్షరీ, దయాభాగ అనే కుటుంబ పద్ధతులు అనగానేమి?**

జ. సంప్రదాయసిద్ధంగా భారతీయ కుటంబాలు రెండు రకాల పద్ధతులను కట్టుబడి వుంటాయి. అవి. 1. మితాక్షరి 2. దయభాగా

మితాక్షరి పద్ధతి అనగా పెద్దపెద్ద ఉమ్మడి కుటుంబాలు విడిపోవటానికి ఈపద్ధతి వీలుకల్పించును. ఇలాంటి కుటుంబ ఆస్తిలో వ్యక్తుల సొంతఆస్తి కలసి వుండదు.



Hamaara Gareeb Private Institute Telegram Group

**6. వివాహాలు సంప్రదాయాలు ఎన్ని రకాలు? అవి ఏవి?**

జ. వివాహమనే అతిముఖ్యమైన సంస్కారము ఫలితముగా ఏర్పడినదే కుటుంబాలు. ఈవివాహాలు స్వభావమును బట్టి రకరకాలుగా వుంటాయి. అవి.

1. అనులోమ వివాహము
2. ప్రతిలోమ వివాహము

**7. స్త్రీ జనోద్ధారణకు తోడ్పడిన వారి గూర్చి తెలుపుము?**

జ. 1829సం॥లో రాజారామ్మోహన్‌రాయ్, రాధాకాంత్‌దేబ్, భవాని చరణ్ బెనర్జీ వంటివారు సతీసహగమన దురాచారాన్ని నిషేధించారు.

1955 నాటి హిందూ మ్యారేజ్ యాక్టు మగవారి వివాహ వయస్సు 18సం॥లుగా ఆడవారి వివాహ వయస్సు 15సం॥గా పేర్కొంది.

1856లో ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా మొదటి వితంతు వివాహము జరిగినది.

1860లో పండిట్ విష్ణుశాస్త్రి విడో మ్యారేజ్ అసోసియేషన్‌ను స్థాపించాడు.

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. తెగ అనగానేమి?
2. ఏ తెగలు సాధారణముగా ఒకే గోత్రికుడై వుంటారు?
3. ఏ వర్ణము వారు బానిసలుగా చెలామణి అయ్యేవారు?
4. ఎవరు అంటరానివారిని హరిజనులు అని చెప్పారు?
5. ఆశ్రమాలను ఎన్ని దశలుగా విభజించారు? అవిఏవి?
6. భారతీయ గ్రామాలలో తొలిదశలో ప్రారంభమై, ఆధునిక కాలం వరకు అమలులో వుంటూ వచ్చిన వ్యవస్థ ఏది?
7. జాజ్‌మానీ వ్యవస్థ విచ్ఛిన్నం కావటానికి ప్రధాన కారణము ఏమి?
8. భార్య, భర్త, మరియు పిల్లలు మాత్రము వుండే కుటుంబాలను ఏమంటారు?
9. మనదేశంలో ఎక్కడెక్కడ మాతృస్వామిక కుటుంబాలు వున్నాయి?
10. సంప్రదాయ కుటుంబాన్ని శాసించే రెండు న్యాయసాంప్రదాయాలను పేర్కొనండి?
11. అనులోమ, ప్రతిలోమ వివాహాలకు ఆధారం ఏది?
12. ఎవరి మధ్య వివాహ బంధము ఏర్పరచుకోవటము నిషిద్ధము?
13. బహుభర్తృత్వ వివాహమునకు వుదాహరణ ఇవ్వండి?
14. ఏ చట్టము వివాహమును ధృవీకరిస్తుంది?
15. పరదా పద్ధతిని ఎందుకు ఆచరించేవారు?

## IV. ఖాళీలు పూరించండి

1. 1856లో ______________ కృషి ఫలితముగా మొట్టమొదటి వితంతు వివాహము జరిగినది
2. 1955 నాటి హిందూ వివాహ చట్టము ప్రకారము మగవాడి వివాహవయస్సు ______________ సంవత్సరాలు మరియు ఆడవారి వివాహ వయస్సు ______________ సంవత్సరాలు
3. అరబ్‌లు, టర్క్‌లు ______________ నుంచి మేలిముసుగు సంస్కృతిని తెలుసుకుని దానిని భారతదేశములో ఆచరింపచేశారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

4. ______________ సంవత్సరమలో సతీసహగమన దురాచార్ని నిషేధించారు.
5. కేరళ యందు ______________ కుటుంబ వ్యవస్థ అమలులో ఉంది.
6. సంప్రదాయ సిద్ధముగా భారతీయ కుటుంబాలు ________ మరియు ________ పద్ధతులకు కట్టుబడి ఉంటాయి.
7. జాజ్‌మానీ వ్యవస్థ ______________ వలన విచ్ఛిన్నము చెందినది
8. గోవాలో జరుగుతున్న బానిస వ్యాపారాన్ని గురించి ______________ తెలియజేశాడు
9. బానిస అనే పదానికి సంస్కృతములో ______________ అంటారు.
10. మహాత్మాగాంధి అంటరాని వారిని ______________ అని పిలిచారు.

## V. 1 జతపరచండి

| | | | |
|---|---|---|---|
| 1. | బహుజనితమైన వ్యవస్థ | ( ) | ఎ. గిల్డ్‌లు మరియు షేర్న్‌లు |
| 2. | ఉత్తరోత్తర కులాలు | ( ) | బి. అంటరాని వారు |
| 3. | దక్షిణ భారతదేశము | ( ) | సి. గోత్రము |
| 4. | పంచములు | ( ) | డి. తెగ |
| 5. | బానిసకు మరోపేరు | ( ) | ఇ. దాస |
| | | | ఎఫ్. వెలంగై, ఇడంగై కులాలు |
| 6. | మెగస్థనీస్ | ( ) | జి. మొదటి వితతు వివాహం జరిపించారు |
| 7. | మాలిక్‌కాఫర్ | ( ) | హెచ్. వితంతు వివాహ సంఘ స్థాపన |
| 8. | రాజారామ్మోన్‌రాయ్ | ( ) | ఐ. ఢిల్లీ సుల్తాను సైన్యంలోయ ఒక బానిస |
| 9. | ఈశ్వరచంద్ర విద్యాసాగర్ | ( ) | జె. భారతదేశంలో బానిసత్వంలేదని చెప్పాడు |
| 10. | పండిట్ విష్ణుశాస్త్రి | ( ) | కె. బాల్య వివాహాలను ప్రోత్సహించారు |
| | | | యల్. సతీ సహగమనమును నివారించారు. |

## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ఈ క్రింది వారిలో ఎవరు పూజారులుగా పరిగణింపబడేవారు
   ఎ. వైశ్యులు　　బి. శూద్రులు
   సి. బ్రాహ్మణులు　　డి. క్షత్రియులు
2. వేదకాలంలో వైశ్యులు దీనిమీద ఆధారపడేవారు
   ఎ. పారిశ్రామిక రంగం　　బి. వ్యవసాయ రంగం
   సి. సేవా రంగము　　డి. వ్యాపార రంగము
3. ఉపనయన సంస్కారము పొందే హక్కు ఎవరికి వుండేది కాదు
   ఎ. శూద్రులు　　బి. బ్రాహ్మణులు
   సి. క్షత్రియులు　　డి. వైశ్యులు
4. ఏ శతాబ్ధమునుంచి ఉత్తర భారతదేశములో రాజపుత్రులు ఒక బలమైన వర్గంగా అవతరించారు
   ఎ. క్రీ.వ 7వ శతాబ్ధం　　బి. క్రీ.పూ 7వ శతాబ్ధం
   సి. క్రీ.పూ 14వ శతాబ్ధం　　డి. ఏదీకాదు
5. 16వ శతాబ్ధం నాటి విజయనగర సామ్రాజ్యములో ఏ మార్కెట్‌లు వుండేవి
   ఎ. చేపల మార్కెట్‌లు　　బి. కూరగాయల మార్కెట్‌లు
   సి. బానిస మార్కెట్‌లు　　డి. ఏదీకాదు



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

6. ఆ ఆశ్రమములో మనిషి ప్రాపంచిక బాధలను విడిచి అరణ్యవాసం చేస్తాడు?
   ఎ. సన్యాసము  బి. వానప్రస్తము
   సి. బ్రహ్మచర్యము  డి. గృహస్తము

7. మానవుడు ఉపనయన సంస్కారము తరువాత ఏ ఆశ్రమంలోకి ప్రవేశిస్తాడు
   ఎ. బ్రహ్మచర్యము  బి. గృహస్తము
   సి. వానప్రస్తము  డి. సన్యాసము

8. ఏ సంస్కారము తరువాత ఒక బాలుడు సంపూర్ణ సమాజ సభ్యుడు కాబడతాడు.
   ఎ. సమవర్తన  బి. వివాహము
   సి. ఉపనయనము  డి. గర్భదానము

9. ఉన్నత కుటుంబము నిమ్న కుటంబ అమ్మాయిని వివాహమాడటము ఈ క్రింది వివాహరకమునకు చెందినది
   ఎ. ప్రేమ వివాహము  బి. బాల్యవివాహము
   సి. అనులోమ వివాహం  డి. ప్రతిలోమవివాహము

10. హిందూ వివాహ చట్టమును ఏ సంవత్సరములో చేశారు
   ఎ. 1938  బి. 1955
   సి. 1966  డి. 1944

**జవాబులు :**

## III.

1. గుర్తించటానికి వీలున్న తొలినాటి సామాజిక వ్యవస్థగా చెప్పవచ్చు.
2. గిరిజన తెగలు
3. శూద్రులు
4. మహాత్మాగాంధి
5. 4 దశలు అవి. 1. బ్రహ్మచర్యము 2. గృహస్తము 3. వానప్రస్తము మరియు 4. సన్యాసము
6. జాజ్మానీ వ్యవస్థ
7. ద్రవ్యీకరణ
8. వ్యష్టి కుటుంబాలు
9. కేరళ, నాగాలాండ్, మరియు మేఘాలయా
10. మితాక్షరి మరియు దయాభాగా
11. వివాహమనే అతిముఖ్యమైన సంస్కారమే ఆధారము
12. ఒకే పూర్వికుల సంతతికి చెందిన వారి మధ్య
13. ద్రౌపది 5 మంది పాండవులను వివాహము చేసుకోవటము
14. 1955 నాటిహిందూ వివాహ చట్టము
15. హిందూ స్త్రీలకు పరరాజులు బందీలుగా తీసుకుంటారనే భయంతోను మరియు స్త్రీల ఔన్నత్యమునకు చిహ్నంగా కూడా, ఆచరించేవారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**IV**

1. ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2. 18సం॥ మరియు 15సం॥
3. ఇరాన్ వారి
4. 1829వ సం॥
5. మాతృస్వామిక
6. మితాక్షరీ, దయాభాగ
7. ద్రవ్యీకరణ
8. లించ్‌హాటన్
9. దాస
10. హరిజనులు

**V** 1.సి. 2.ఎ 3.ఎఫ్ 4.బి 5.ఇ 6.జె 7.ఐ 8.యల్ 9.జి 10.హెచ్

**VI** 1.సి 2.బి 3.ఎ 4.ఎ 5.సి 6.బి 7.ఎ 8.సి 9.సి 10.బి



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యుల్-8 .2

## కొన్ని సమకాలిక సామాజిక సమస్యలు

### I. 5 మార్కుల ప్రశ్నలు

**1. వరకట్న దురాచారమును పరీక్షించి, దీన్ని ఎలా నిర్మూలించవచ్చో తెలుపుము?**

జ. వరకట్న ఆచారమనేది మన సమాజం ఈనాటికి ఎదుర్కొంటున్న ఒక సామాజిక సమస్య.

కట్నము ఇవ్వటము, మరియు తీసుకోవటము రెండూ నేరమే కావున భారత ప్రభుత్వము దీని '1961'లో నిషేధించి, చట్టాన్ని రూపొందించింది.

వరకట్న చావులు, ఇళ్ళల్లో స్త్రీలను హింసించటము, మానసికంగా కానీ, శారీరకంగా కానీ స్త్రీలను హింసించటము రోజురోజుకు అధికమవుతూనే వున్నాయి.

కానీ కొందరు యువతులు చదువుకొని, ఉద్యోగము చేస్తూ ధైర్యంగా ఈ సమస్యను ఎదుర్కొని తమకాళ్లపై తాము నిలబడుచున్నారు.

ఇప్పుడు ప్రభుత్వము తల్లిదండ్రులు ఈ సమస్యలో వున్నవారికి సహాయము చేయాలి. దీనికొరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, పాలనాపరమైన చర్యలు చేపట్టాలి.

**2. "డ్రగ్ అబ్యూస్" (మాదక పదార్థాల దురుపయోగము) అనగా నేమి? దానికి కారణాలు మరియు నివారణోపాయాలు తెలపండి?**

జ. డాక్టర్ నిర్దేశించిన విధముగా కాక మందులను దురుపయోగము చేయడాన్నే "డ్రగ్ అబ్యూస్" అందురు.

ఒకరు, రెండు డ్రగ్స్ పైనే ఆధారపడే వారిని మందుకు బానిసలు "డ్రగ్ అబ్యూస్" అందురు.

ముఖ్యంగా ఈమధ్యకాలములో యువత వీటిని వాడకుండా వుండలేని పరిస్థితుల్లో వున్నారు.

ఈ పదార్థాలను మితిమీరి వాడటానికి ప్రధానకారణము సమవయస్కుల ఒత్తిడి కుటుంబ వాతావరణము సరిగాలేక పోవటము, మరియు ఒత్తిడి వంటివి ప్రధాన కారణము.

చాలా పదార్థాల దురుపయోగము చేసేవారిని వైద్య, మానసిక నిపుణుల సహాయము అవసరము.

పెద్దలు పిల్లలపట్ల ఎంతో ప్రేమాభిమానాలు చూపాలి. ముఖ్యంగా కౌమారదశలో పెద్దల పర్యవేక్షణ చాలా అవసరము. పాఠశాల స్థాయి, కళాశాల స్థాయి నందు, పాఠ్యాంశాలలో, సహ పాఠశాలలో ఇలాంటి వాటిమీద చర్చలు, ఉపన్యాసాలు, డిబేట్ వంటివి ప్రోత్సహించి, విద్యార్థులలో ఈ విషయాలపై సరియైన అవగాహన కల్పించాలి.

**3. లింగవివక్ష గూర్చి క్లుప్తంగా వివరింపుము?**

జ. ప్రపంచబ్యాంక్ యొక్క నివేదిక ప్రకారము అభివృద్ధి చెందుతున్న దేశాలలోని స్త్రీలకు వారి బాల్యంనుంచే పోషకాహారం తగినంతగా లభించుట లేదు.

మగపిల్లలో పోలిస్తే, ఆడపిల్లలకు అందించే ఆహారము, ఆరోగ్యము చదువు, మొదలగు అంశాలలో నాణ్యత లోపము కనిపిస్తుంది.

నేటికి దాదాపుగా 24.5% (85 మిలియన్‌లు) ఆడపిల్లలు పాఠశాల విద్యకు నోచుకోవటం లేదు. కానీ బాలురలో ఇది 16.4.1(65మి॥) గావుంది.

భారతదేశంలో చాలా కుటుంబాలు ఆడశిశువు యొక్క జననాన్ని ఆహ్వానించటము లేదు. గర్భములోనే వారిని అబార్షన్‌ల పేరిట చంపేస్తున్నారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

కనీస అవసరాల విషయములో కూడా "కడపంక్తిలో", హక్కులను తిరస్కరించుటలో, "ప్రథమపంక్తిలో" వున్నారు.

ఆడిపిల్లల భద్రత హక్కు బాధల నుండి, స్వేచ్ఛ, దోపిడీ వంటి వాటిని నిరాకరించుటం జరుగుతోంది. వారి వికాసానికి అడ్డంకుటు కల్పించటం జరుగుతోంది.

ఉదాహరణకు 2001 జనాభా లెక్కల ప్రకారము, ప్రతి 1000 మంది పురుషులకు 927 మంది స్త్రీలు వున్నారు. ఈ నిష్పత్తి 927:1000గా వుంది.

**4. పేదరికము మరియు నిరుద్యోగ సమస్యకు కారణాలను తెలిపి, ఈసమస్యను ఎలా ఎదుర్కొనవచ్చో తెలపండి?**

జ. దేశ జనాభాలో దాదాపు 28% మంది దారిద్ర్యరేఖకు దిగువన వుంటున్న నేపథ్యంలో చాలా సమస్యలు ఈ సమాజమును పట్టి పీడిస్తున్నాయి.

ఎస్.సి, ఎస్.టి వంటి కులాలకు చెందిన జనాభాలో దాదాపు 25% మంది దారిద్ర్యరేఖకు దిగువనే జీవిస్తున్నారు.

పేదరికముతో పాటు నిరుద్యోగ సమస్య ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి లక్ష్యాలకు విఘాతము కలిగిస్తుంది.

దీర్ఘకాలిక నిరుద్యోగము, దానివల్ల కలిగే పేదరికము అనేవి మానవ విలువలకు గొడ్డలిపెట్టుగా పరిణమించాయి.

ఈ సమస్యలను తగ్గించటానికి ప్రభుత్వము దారిద్ర్యరేఖలో వున్న వారికి పునరావాస కేంద్రాలను, మరియు నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోర్సులను, తగిన పెట్టుబడులను, బ్యాంకు ఋణాలను, ప్రోత్సహకాలు అందించాలి.

జనాభా సమస్యను అధిగమించి అక్షరాస్యతను అన్ని వర్గాల ప్రజలకు చేరువచేస్తే పై సమస్యలను అధిగమించవచ్చు.

**5. వ్యక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటకు సమాజము కుటుంబము తమవంతు బాధ్యతగా ఏమి చేయాలి?**

జ. కుటుంబము నూతన విలువలను ప్రోత్సహిస్తూ వ్యక్తుల హక్కులకు అనుగుణమైన ప్రవర్తనను ప్రోత్సహించటములో కుటుంబము ఒక శక్తివంతమైన మాధ్యమముగా రూపొందించాలి.

గృహనిర్వహణ బాధ్యతలు పంచుకోవటము, పెద్దలకు పిల్లలు సహాయపడటం, సమర్థులు, అసమర్థులకు అండగా నిలబడటం, పిల్లలకు పెద్దలు మార్గదర్శకులుగా ప్రవర్తించటము చేయాలి.

పిల్లల విద్య, ఆరోగ్యము, ఇతర అవసరాల కోసము కొంత సమయం కేటాయించే ప్రయత్నము చేయాలి.

చేస్తున్న పని, కుటుంబ బాధ్యతల మధ్య సమతూకము వుండేటట్లు చూడాలి.

ప్రభుత్వము ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డ వారికి, భద్రత కల్పించటానికి చర్యలు చేపట్టాలి.

పెద్దలు వారి అనుభవమును సమాజాభివృద్ధికి వుపయోగించటానికి ప్రయత్నించాలి.

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. వృద్ధుల దయనీయస్థితికి వృష్టి కుటుంబము వ్యవస్థ ఎలా కారణమవుతుంది?**

జ. 1950లో వయోవృద్ధులు 8%వుండగా, 2000లో 10%, 2050 నాటికి 21.% పెరుగుతుందని అంచనా.

1961లో మనదేశంలో వయోవృద్ధులు 5.8% వుండేవారు. 1991నాటికి ఇది 6.7% పెరిగింది, 2001 నాటికి ఇది 8.1%వుంటే, 2021 నాటికి 137 మిలియన్లకు చేరవచ్చు.

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నము కావటము, నగరాలలోని కుటుంబాలు ఏకకేంద్రక కుటుంబాలఉగా మారటము వలన వయోవృద్ధులు భారంగా మారుతున్నారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**2. శిశువు అంటే ఎవరు? ఏ అంతర్జాతీయ సంస్థ వేలాదిమంది బాలకట్టుబానిసలను రక్షించింది?**

జ. 6-14 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలను శిశువులుగా పరిగణిస్తూ వీరికి పాఠశాల విద్యలో వుండే వయస్సుగా చెబుతారు.

ఒక స్వచ్ఛంధ సంస్థ అంచానల ప్రకారము ఈవయస్సు పిల్లలు 60మిలియన్ల వున్నారు. వీరిలో 2,00000మంది ఇళ్ళల్లో పనివారుగా వున్నారు అంతేమంది కట్టుబానిసలుగా వున్నారు.

సౌత్ ఏషియన్ యాక్షన్ ఆన్ చైల్డ్ సర్వీటెడ్ అనే ఒక అంతర్జాతీయ సంస్థ ఒక్కటే 15 సంవత్సరాల కాలంలో 45,00 మంది బాలకట్టుబానిసలను నుండి రక్షించింది.

**3. వరకట్నము అంటే ఏమిటి? దీనివల్ల బాధననుభవించేదెవరు?**

వివాహ సందర్భంగా ఆడపిల్ల తల్లిదండ్రులు, వరుడికి సమర్పించుకునే ద్రవ్య, వస్తు రూప సేవలను "వరకట్నము" అందురు.

దీనివలన ఆడిపిల్లలు, వారి తల్లిదండ్రులు, సమాజము, దేశము ఇలా ఎందరో ఎన్నో విధాలుగా బాధను అనుభవించుచున్నారు.

స్వతంత్ర భారతదేశము 1961లో వరకట్నమును నిషేధించే చట్టమును అమలులో వుంచారు.

**4. వర్తమాన సమాజము మహిళలను ఏవిధముగా చూస్తోంది?**

అభివృద్ధి చెందుతున్న దేశాలలోని స్త్రీలకు వారి బాల్యం నుంచే పోషకాహారము, మాంసకృత్తులు తగినంతగా వుండటము లేదని పేర్కొనటము జరిగింది.

స్త్రీలకు, ఆడపిల్లలకు ఇచ్చే ఆహారము తక్కువ నాణ్యత కలదిగా వుంటోంది.

వీరు అనారోగ్యానికి గురిఅయినపుడు మంచి వైద్యము చేయించటము కానీ, వారి పట్ల శ్రద్ధ చూపటము కానీ జరగటం లేదు.

**5. నాణ్యమైన జీవితానికి దారిద్ర్యము వలన కలిగే హాని ఏమిటి?**

ప్రపంచములో 1/6 వంతు జనాభా అమానుషమైన దారిద్ర్యస్థితిలో బ్రతుకుతుండటము ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తుంది.

దారిద్ర్యము వలన ప్రపంచ వ్యాప్తముగా అనేక అభివృద్ధి వృద్ధిరేటుకు, లక్ష్యాలకు విఘాతము కల్గుతోంది.

దారిద్ర్యము కారణముగా తల్లిదండ్రులు తమ పిల్లలను కార్మికులుగా చేయటము తప్పనిసరి అయినది. దీనివలన వారు బాల్యమునకు దూరమయి బ్రతకాల్సి వస్తోంది. వారు నిరక్షరాస్యులుగా, అజ్ఞానులుగా మిగిలిపోతున్నారు.

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. వరకట్నము అంటే ఏమి?
2. డ్రగ్ అబ్యూస్‌ను నిర్వచించండి?
3. "శిశువు" అంటే ఎవరు?
4. ఏ అంతర్జాతీయ సంస్థ వేలాదిమంది బాల కట్టుబానిసలను రక్షించింది?
5. "లింగవివక్షకు" గురి అయినదెవరు?
6. పిల్లలు ఎందుకు నిరక్షరాస్యులుగా అజ్ఞానులుగా వుంటున్నారు?
7. 2001 జనాభా లెక్కల ప్రకారము స్త్రీ, పురుషుల నిష్పత్తి?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

8. వయోవృద్ధుల సమస్యలేవి?
9. పిల్లలకు పెద్దలు మార్గదర్శకులుగా ప్రవర్తించే వ్యవస్థ ఏది?
10. "డ్రగ్స్ అడిక్ట్" (మందుకు బానిసలు) అంటే ఎవరు?

## IV. ఖాళీలు పూరించండి

1. దేశ జనాభాలో దాదాపు ______________ మంది దారిద్ర్యరేఖకు దిగువవున్నారు.
2. చేస్తున్నపని, కుటుంబ బాధ్యతల మధ్య ______________ వుండేటట్లు చూడాలి
3. ______________ కుటుంబ వ్యవస్థ వలన వృద్ధుల నిరాదణకు గురవుతున్నారు
4. 2021 నాటికి ప్రపంచ వృద్ధుల సంఖ్య ______________ కు పెరగవచ్చని అంచనా
5. 2001 జనాభా లెక్కల ప్రకారము స్త్రీ, పురుష నిష్పత్తి ______________
6. ఆడపిల్లలు ఈ ప్రపంచము అతివ్యయము చేసిన ______________
7. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యస్థితి సంబంధించి స్త్రీ పురుషులలో చాలా ______________ వుంటుంది.
8. ______________ విద్య, సంప్రదాయం, ఆచారాలు, సామాజిక సేవలు వంటి రంగాలలో బాలురకంటే మెరుగ్గా వున్నారు.
9. డాక్టరు నిర్దేశించిన విధాంగాకాక మందులను దురుపయోగం చేయుటను ______________ అందురు.
10. వధువు తల్లిదండ్రులు, వరుడు తల్లిదండ్రుల కిచ్చేది ______________ .

## V. 1 జతపరచండి

| | | | |
|---|---|---|---|
| 1. | వరకట్న నిషేధం | (   ) | ఎ. దారిద్ర్యరేఖను దిగువవారు |
| 2. | శిశువుల వయస్సు | (   ) | బి. 1961వ సంవత్సరములో |
| 3. | స్త్రీ, పురుష నిష్పత్తి | (   ) | సి. 6-14సం॥ల వయస్సు |
| 4. | వృష్టి కుటుంబాలు | (   ) | డి. 927:1000 |
| 5. | పేదవారు | (   ) | ఇ. 917:1000 |
| | | | ఎఫ్. భార్య-భర్త-పిల్లలు |

## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. వరకట్న నిషేధము చట్టమును రూపొందించిన సంవత్సరము?
   ఎ. 1971 బి, 1961
   సి. 1951 డి. 1981
2. శిశువు అనేవారు ఈ వయస్సువారు
   ఎ. 2-3 సం॥మధ్య బి. 4-5 సం॥మధ్య
   సి. 6-14సం।మధ్య డి. 6-18సం॥మధ్య
3. ప్రపంచము మొత్తము మీద పాఠశాల విద్యకు నోచుకోని ఆడపిల్లల శాతము సుమారుగా
   ఎ. 24.5% బి. 44.5%
   సి. 14.5% డి. 34.5%
4. 2001 జనాభా లెక్కల ప్రకారము స్త్రీ, పురుషుల నిష్పత్తి
   ఎ. 927:1000 బి. 967:1000
   సి. 937:1000 డి. 947:1000



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

5. 2021 నాటికి ప్రపంచ వృద్ధుల సంఖ్య దాదాపుగా

ఎ. 115మిలియన్లు | బి. 117 మిలియన్లు
సి. 127మిలియన్లు | డి. 137 మిలియన్లు

**జవాబులు**

## III.

1. వధువు తల్లిదండ్రులు, వరుడి తల్లిదండ్రులకు ఇచ్చే సంపదను వరకట్నము అంటారు.
2. వైద్యుడు నిర్ణయించిన అవసరానికి కాక ఇతర విధాలుగా డ్రగ్స్‌ను వుపయోగించటము.
3. 6 నుంచి 14 సంవత్సరాల వయోవర్గ పిల్లలను "శిశువు" అంటారు.
4. ద సౌత్ ఏషియన్ యాక్షన్ ఆఫ్ చైల్డ్ సర్వీట్యూడ్ అనే సంస్థ.
5. బాలికలు.
6. దారిద్ర్యము లేదా పేదరికము వలన.
7. దాదాపుగా 927:1000
8. వారి కుటుంబ సభ్యులే వారిని నిరాదరించటము మరియు వయసు పెరిగేకొద్దీ వచ్చే ఆరోగ్యసమస్యలు.
9. కుటుంబ అంతర్గత సహాయక వ్యవస్థ
10. ఒకటి, రెండు డ్రగ్స్‌పైనే ఆధారపడితే వారిని "మందుకు బానిసలు" అందురు

## IV.

1. 28% | 2. సమతూకము
3. వృష్టి కుటుంబాల వలన | 4. 137 మిలియన్‌లు
5. 927:1000 | 6. బహుమతులు
7. వ్యత్యాసము | 8. ఆడపిల్లలు
9. డ్రగ్ అబ్యూస్ | 10. వరకట్నము

## V

1.బి 2.సి 3.డి 4.ఎఫ్ 5.ఎ

## VI

1.బి 2.సి 3.ఎ 4. ఇ 5.డి



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# మాడ్యుల్-9

# విదేశాలలో భారతీయ సంస్కృతి వ్యాప్తి

## I. 5 మార్కుల ప్రశ్నలు

**1. థాయిలాండ్ భారతీయ సంస్కృతి మూలాల గురించి చర్చించండి?**

జ. థాయ్‌లాండ్ రాజ్యాలకు సంస్కృతంలో వుండే పేర్లు పెట్టడం

ఉదా: ద్వారవతి, విజయ

2. థాయ్‌లాండ్‌లోని నగరాలు కూడా భారతీయ సంస్కృతి వల్ల ప్రభావితమైనవి

| | | |
|---|---|---|
| ఉదా: కాంచనబురి | మనదేశం | కాంచనపురి |
| రాజబురి | మనదేశం | రాచపురి |

3. నగరవీధుల పేర్లు ఉదా: రాజారామ్, రాజారాణి, మహజయనందిని

4. బ్రాహ్మణ సంప్రదాయ మూర్తులను, బౌద్ధ ఆలయాలను 3,4 శతాబ్దాల కాలంలోనే నిర్మించడమైనది

5. థాయ్‌లాండ్‌లో లభ్యమైన ప్రాచీన విగ్రహాలు ముఖ్యమైనవి శ్రీమహావిష్ణు విగ్రహాలే.

6. ప్రస్తుత థాయ్‌లాండ్ రాజధాని “బ్యాంకాక్” నగరంలో 400 ఆలయాలు వున్నాయి.

**2. భారత్-అరబ్ నాగరికతల సంబంధాలను చర్చించండి?**

జ. భారత్–అరబ్ దేశాల మధ్య సంబంధాలు భూ, జల మార్గాల ద్వారా ఏర్పడ్డాయి.

వాణిజ్యపరంగ ఆర్థిక సంబంధాలు ఏర్పడ్డాయి

సంస్కృతికి సంబంధం 8వ శతాబ్దం నుండే నెలకొన్నట్లు తెలుస్తుంది.

భారతీయ గ్రంధాలు అరబ్బీలోకి అనువదించారు

ఖగోళశాస్త్రంలో ఆర్యభట్ట, వరాహమిహిరుడు రచించిన గ్రంధాలను అరబ్బులు తమశాస్త్ర సాహిత్యంలో కలుపుకొన్నారు.

భారతీయ వైద్యగ్రంధాలు అరబ్బీ భాసలోనికి అనువాదం అయ్యాయి.

**3. భారతీయ సంస్కృతి ఇతరదేశాలలో ఏఏ పద్ధతుల్లో వ్యాప్తిచెందిందో వివరించండి?**

జ. వ్యాపారులు, అధ్యాపకులు, మిషనరీల ద్వారా భారతీయ సంస్కృతి వ్యాప్తి పొందింది.

వ్యాపారులు వెళ్ళిన ప్రతిచోట స్థానికులతో సాంస్కృతికి సంబంధాలను ఏర్పరచుకొన్నారు.వారు మన సాంస్కృతిక రాయబారులుగా వ్యవహరించారు.

విశ్వవిద్యాలయాలు సాంస్కృతిక సంబంధానికి, భావాలను ఇచ్చిపుచ్చుకోవడానికి ప్రముఖ కేంద్రాలుగా వుండేవి.

విదేశాల నుంచి వచ్చిన విద్యార్థులు మనదేశంలోని నలంద, ఒడంతపూమిత్రమశిల తక్షశిల లను సందర్శించారు.

అలాగే మన ఆచార్యులు ఆయా దేశాలను సందర్శించారు.

చైనాకు చెందిన హుమాన్‌బ్యాంగ్, మనదేశానికి చెందిన ఆచార్య కమలసీల, జ్ఞానభద్రుడు, బోధధర్మ తదితరులు సాంస్కృతిక వ్యాప్తికి కృషిచేశారు.

అశోకచక్రవర్తి ఇతర దేశాలకు రామాచారులను పంపార.

కొంతమంది సంచార జాతులుగా సమూహాలుగా విదేశాలకు వెళ్ళారు. వారు తమ జీవనవిధానం, ఆచార వ్యవహారాలు, వృత్తుల్లో చెక్క చెదరకుండా కొనసాగించారు.

నౌకలు, విదేశీ వ్యాపారం భారతీయ సంస్కృతి విస్తరణలు ప్రముఖ పాత్ర పోషించాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

3వ శతాబ్ధంలోనే ఈజిప్టు, మెసపుటోమియా నాగరికతలలో భారతదేశానికి సాంస్కృతిక సంబంధాలున్నట్లు స్పష్ట పరుస్తున్నాయి.

**4. నౌకలు, విదేశా వ్యాపారం భారతీయ సంస్కృతీ వాప్తిలు పోషించు పాత్ర చర్చించుము?**

జ. భారతీయ సంస్కృతి వ్యాప్తిలో వర్తక, వాణిజ్యాలు 1వ శతాబ్ధం నుండీ ప్రముఖపాత్ర పోషించారు.

అతిపురాతన కాలంలోనే మనదేశ నౌకలు సముద్రాలు దాటి సుదూర ప్రాంతాలతో వర్తక వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకొన్నాయి.

ఆయా దేశాల సంస్కృతి, నాగరికతలపై భారతీయ సంస్కృతి ప్రభావం సుస్పష్టమవుతుంది

అమెరికా తరానికి దూరంలో వున్న సురినామ్, కరేబియన్ ద్వీపాలలోను ప్రాచీన భారతీయ సంస్కృతి ప్రభావం కన్పించింది.

హర్షచక్రవర్తి కాలంలో చోళరాజులు నౌకదళాన్ని బలోపేతంచేసి సముద్రాంతర దేశాలపై దండయాత్రలు కూడా చేశారు.

టాన్స్‌గాంజటిక్ పీఠభూమి, మలయా ద్వీప సముదాయాలలోని శాసనాలు గుప్తయుగంలోని మన నౌక కార్యకలాపాలు తెలుపుతుంది.

సింధునాగరికత అవశేషాలు, 3వ శతాబ్ధంలో ఈజిప్టు మెసపటోమియా నాగరికతలతో భారతదేశానికి సాంస్కృతిక సంబంధమున్నట్లు స్పష్టమవుతుంది.

ప్రాచీన పర్షియా, రోమ్‌లతో కూడ భారతదేశం సంబంధాలు ఏర్పరచుకొన్నట్లు ఆధారాలు లభ్యమవుతున్నాయి.

ఈ విషయమును రోమన్ చరిత్రకారుడు 'ప్లిని' దృవీకరించారు.

**5. భారత్-రోమ్ సాంస్కృతిక సంబంధాలపై చర్చించండి?**

జ. పశ్చిమదేశాలలో ముఖ్యంగా రోమ్ సామ్రాజ్యంతో భారతదేశానికి సన్నిహిత సంబంధం ఏర్పడింది.
దీనికి సాక్ష్యాలుగా సాహిత్యగ్రంధాలు నాణేలు నిలిచేయి
మనదేశంలో గోల్డ్‌కరెన్సీ ప్రవేశపెట్టుటకు మూలకారణం రోమన్‌ల వ్యాపారమే
భారతదేశం నుండి రాయభారులు రోమ్‌కు వెళ్ళడం, అక్కడ నుండి మనదేశానికి రావడం పెద్ద ఎత్తున జరిగినట్లు స్పష్టమవుతుంది.
రోమన్ చక్రవర్తి అగస్టన్ ఆస్థానానికి ఒక పాండ్యరాజు దూతను పంపాడు.
రోమ్‌తో గల వాణిజ్యం వల్ల ఓడరేవుల నిర్మాణం జరిగింది.
రోమన్‌లు ఆంధ్ర ప్రాంతంతో కూడా విదేశీ వ్యాపారం జరిపినట్లు ఆధారాలు వున్నాయి.

**6. భారత్-మలేషియా సాంస్కృతిక సంబంధాలపై చర్చించుము?**

జ. రామాయణ, జాతక కథలు, మలింద పన్హా, రఘువంశం వంటి అనేక వాటిలో మలేషియా ప్రస్థావన ఉంది.
ఖేడా, వెలెస్లీ రాష్ట్రాలలో శైవం వున్నట్లు దాఖలాలు వున్నాయి
క్రీ.శ 7,8 శతాబ్దాలకు చెందిన నల్లరాతిలో చేసిన నంది విగ్రహం, దుర్గ ప్రతిమ, గణేష్ విగ్రహం, శివలింగాలు బయటపడ్డాయి.
సంస్కృతంలో శాసనాలు భారత, మలేషియా, దేశాల సంబంధాల ప్రాచీనతకు నిదర్శనాలు
హనుమాన్, గరుడలను మానవాతీత లక్షణాలున్నట్లుగ మలేషియన్లు భావిస్తారు.
మలేషియా భాషలు ఈనాటికి అనేక సంస్కృత పదాలు కనిపిస్తాయి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**7. 'కంబోడియా-భారత్ సాంస్కృతిక సంబంధాలు పరిటిష్టమైనవి' -సమర్థించుము.**

జ. భారత, కంబోడియా దేశాల మధ్య ఉన్న గాఢమైన సాంస్కృతిక సంబంధం చిలకాలానిది
కౌండిన్యమహర్షి భారతీయ సంస్కృతిని కంబోడియాకు విస్తరింపచేసిన మొదటి రుషి
కంబోడియాలోని స్మారక స్థంభాలపై శివుడు, విష్ణువు, బుద్ధుడు వంటి దేవతామూర్తులే గాక భారతీయ ఇతిహాసాలు, ఘట్టాలు శిలాస్థంభాలపై చెక్కారు.
క్రీ.శ 14వశతాబ్ధం వరకు 'కంబోడియా'లో సంస్కృతం పరిపాలనా భాషగా వుండేది.
రాజ్యపాలన అంతా హిందూరాజతంత్రం ఆధారంగా సాగింది.
కంబోడియా రాజ్యంలో బ్రహ్మణ ధర్మశాస్త్రం శిరోధార్యమైంది.
అనేకప్రాంతాలకు భారతీయ పేర్లు పెట్టారు.
ఉదా: తామ్రపురి, విక్రమపుర, ధృవపుర
యశోదర పురంలో నిర్మించిన ఆలయం(ప్రసిద్ధమైంది దీని 'బాపుహౌస్' అంటారు. ఈ గోడపై రామరామా యుద్ధ ఘట్టాలు చిత్రించబడ్డాయి.
వెలాసగిరిలో వున్న శివపార్వతుల చిత్రాలు, కామదేవుడు పరమార్ధం ఆకర్షణీయంగ వుంటాయి.

**8. విదేశాలలో భారతీయ సంస్కృతి వ్యాప్తి ఏఏ మార్గాల ద్వారా జరిగింది?**

జ. విదేశాలలో భారతీయ సంస్కృతి వ్యాపారులు, అధ్యాపకులు, రాయబారులు మరియు మిషనరీల ద్వారా వ్యాప్తి జరిగింది.
క్రీ.పూ 1వ శతాబ్ధం నుంచే మనదేశ వ్యాపారులు బంగారము కోసము ఇండోనేషియా, కంబోడియా, మరియు సుమత్రా, జావా ద్వీపాలకు వెళ్లారు.
క్రీ.శ 6,7లో చైనా చక్రవర్తి ఆహ్వానమును పురస్కరించుకుని ఇద్దరు భారతీయ అధ్యాపకుల చైనా వెళ్లారు.
ఆచార్య కుమార జీవ చైనా వెళ్లినపుడు సంస్కృత గ్రందాలను చైనా భాషలోకి అనువదించాల్సిందిగా కోరారు
టిబెట్ రాజు నలందా విశ్వవిద్యాలయ ఆచార్యుడు ఆచార్య కమలశీలను టిబెట్‌కు ఆహ్వానించారు.
విక్రమశీల విశ్వవిద్యాలయం అధిపతి ఆచార్య అతీష. ఇతడినే దీపాంకరశ్రీజ్ఞాన అందురు. ఈయన 11వ శతాబ్ధంలో టిబెట్ వెళ్ళి, బౌద్ధమతంకు గట్టి పునాదులు వేశాడు.
కొంతమంది భారతీయులు సమూహాలుగా సంచారులుగా విదేశాలకు వెళ్లారు. రోమ్‌లుగా తమ్ముతాము పిలుచుకుంటూ తమ భాషను 'రోమానీ'గా పేర్కొన్నారు. వీరు యూరప్‌లో 'జిప్సీలు'గా పేరుగాంచారు.
సంచార జాతులు గ్రీస్, బల్గేరియా, యుగోస్లావియా, రోమేనియా, హంగరీ, రష్యా, పోలెండ్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, స్వీడన్ వంటి దేశాలలో ఈనాటికి నివసిస్తున్నారు.
ఈ విధముగా విదేశాలలో పై మార్గాల ద్వారా సంస్కృతి విస్తరించటానికి దాదాపు 400 సంవత్సరాల పట్టింది.

**9. బౌద్ధ ప్రచారానికి అశోకచక్రవర్తి ఏమి చేశారు?**

జ. భారతదేశము వెలుపలి దేశాలలో బౌద్ధం వ్యాపింపచేయటానికి అశోకచక్రవర్తి ఎంతో కృషి చేశాడు.
బుద్ధుడి సందేశాన్ని శ్రీలంక వాసులకు వినిపించటానికి అశోకుడు తనకొడుకు మహేంద్రకు, కూతురు సంఘమిత్రను శ్రీలంకకు పంపాడు.
వీరితోపాటు అనేకమండి విద్వాంసులు కూడా శ్రీలంకకు వెళ్ళి, బుద్ధగయలోని బోధివృక్షము శాఖను అక్కడ నాటినట్లు ప్రతీతి.
భారతదేశము నుంచి శ్రీలంక వెళ్ళిన వారే బుద్ధుని బోధనలను స్థానికులకు మౌఖికంగా తెలియజేప్పేవారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

మహేంద్రుడు అందించిన బౌద్ధమత గ్రంధాలను అక్కడి ప్రజలు దాదాపు 200సంవత్సరాల పాటు పల్లెవేయటము జరిగిందని అంచనా.

**10. 'సిల్క్‌రూట్' అనే పేరు ఎలా వచ్చింది? ఈ మార్గం ద్వారా వ్యాపారం సాగించింది ఎవరు?**

జ. చైనా, రష్యా, టిబెట్, ఇండియా, అఫ్ఘనిస్తాన్ భూఖండమే, మధ్య ఆసియా, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కోవలసి వచ్చినా వ్యాపారులు ఈ ప్రాంతము దాటి చైనాదాటడం, చైనా వెళ్లటము చేసేవారు.

వీరు అనుసరించిన ఈ మార్గమే తరువాత సిల్క్‌రూట్‌గా ప్రసిద్ధ గాంచినది. దీనిని ఆపేరు రావటానికి కారణము. ఈవర్తకులు అమ్మేసరుకు ప్రధానంగా సిల్క్ కావటమే.

కుచరాజ్యంలో సిల్క్‌మాట్ రెండుగా చీలి, చైనాలోని దన్‌హువాంగ్ గుహల వద్ద కలిసేవి. దీనితో ఉత్తర, దక్షిణ సిల్క్‌రూట్స్ అనే రెండు మార్గాలుగా ఏర్పడ్డాయి.

ఈ మార్గములో సన్యాసులు, మిషనరీలు, విశ్రాంతి తీసుకొనుటకు, వ్యాపారులకు తగిన విశ్రాంతి స్థలాలు వుండేవి. సిల్క్‌పచ్చలు, గుర్రాలు అనేక అమూల్య వస్తువులు ఈ మార్గముద్వారా ఎగుమతి అయ్యేవి.

**11. 'దక్షిణ ఆసియా దేశాలలో భారతీయ సంస్కృతి వ్యాప్తి' గురించి ఒకనోట్ తయారుచేయండి?**

జ. దక్షిణ ఆసియా దేశాలైన కంబోడియా, వియత్నాం,మలేషియా, ఇండోనేషియా వంటి వాటిలో కూడా భారతీయ సంస్కృతి వ్యాప్తి జరిగింది.

కంబోడియాకు భారతదేశంనుంచి కౌండిన్యమహర్షి భారతీయ సంస్కృతిని విస్తరింపచేసిన మొదటి మనిషి. కంబోడియా అనేకస్మారక స్థంభాలను నిర్మించింది.

క్రీ.శ 14వ శతాబ్దం వరకు కంబోడియా సంస్కృతులు పరిపాలనా భాషగా వుండేవి.

వియత్నాం (చంప) దేశ వాసులను "ఛామ్" అంటారు. వీరు అనేక హిందూ ఆలయాలను, బౌద్ధ ఆలయాలను నిర్మించారు. ఛామ్‌లు శివుడు, గణపతి, సరస్వతి, లక్ష్మి, పార్వతి,బుద్ధుడు, లోకేశ్వరులను ఆరాధించేవారు.

ప్రాచీన మలేసియాలో వెనుకటి "బ్రహ్మీలివి" ప్రచారంలో ఉండేది. పురాతన తమిళ భాష లిపి పోలిన చెక్కగ్రంధాల అవశేషాలను భేతాలో కనుగొన్నారు.

ఇండోనేషియాలోని 'జావా'లో అధికసంఖ్యలో పవిత్ర గ్రంధాలుండినట్లు ఆధారాలు దొరికాయి. ఇవి తాళపత్ర గ్రంధాలు, వీటిలో వుపయోగించిన లిపిని 'కవై' అంటారు.

**12. "రామాయణ భారత కథలు దక్షిణాసియా దేశాలలో అత్యధిక జనప్రియమైనవి" ఈ ప్రతిపాదనకు సమర్ధనగా కొన్ని ఉదాహరణలు ఇవ్వండి?**

జ. దక్షిణాసియా దేశాలలో ఒకటైన "థాయ్‌లాండ్" రాజ్యాలకు, మరియు వారి నగరాలకు సంస్కృత పదాలనే వాడారు. ఈ పేర్లు అన్నీ కూడా రామాయణములో వచ్చే తరచూ మనకు కనిపించే పేర్లే

కంబోడియా దేశంలోని 'అంగర్‌వాట్' అనేది విష్ణుమూర్తి ఆవాసము. దీన్నే భారతదేశంలో 'వైకుంఠదామము' అంటారు.

కంబోడియా లోని యశోదపురంలో 11వ శతాబ్దంలో నిర్మించిన ఆలయము ఎంతో ప్రసిద్ధి చెందినది. దీన్ని "బాపుహౌస్" అంటారు. దీని గోడపైన రామరావణ యుద్ధ ఘట్టాలను చిత్రించటము కనిపిస్తుంది.

ఇండోనేషియాలోని జీవాద్వీపంలో "ప్రంబవన్' అనే శివాలయము కనిపించును. దీనిచుట్టూ 240 చిన్న చిన్న గుళ్ళుకూడా వున్నాయి. ఈ ఆలయాలు "రామాయణంలోని ఘట్టాలను, శ్రీకృష్ణుని" జీవిత గాధలను ఆయలకుడ్యాలపై చక్కగా చెక్కటము కనిపిస్తుంది.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

శైవం, తత్వం గురించిన గ్రంధాలలో "భువనకోశ" అనేతి అత్యంత పురాతనమైన సుదీర్ఘమైన గ్రంధము. ఈ గ్రంధములో "525" సంస్కృత శ్లోకాలు రామాయణముకు భారతముకు చెందినవి వున్నాయి.

పై పురాణాలు ద్వారా రామాయణ, భారత కథలు దక్షిణాసియా దేశాలలో అత్యంత జనప్రియమైనవని తెలియచున్నవి.

**13. ఇండియా-టిబెట్ ల సాంస్కృతిక సంబంధాలను గురించి వివరించండి?**

జ. టిబెట్‌రాజు "నరదేవ" సుప్రసిద్ధులైన 16మంది విద్యవంసులతో పాటు "తొన్నీసంభూత్" అనే మంత్రిని మగధకు పంపాడు.

కొంతకాలము వారు భారతీయ అధ్యాపకుల వద్ద అధ్యయనము చేశారు. తొన్మీసంభూత్ కాశ్మీర్‌కు వెళ్ళాడు. ఇతడు 7వ శతాబ్ధంలో ఒక నూతన లిపిని కనిపెట్టాడు.

భారతదేశము నుంచి, తిరిగి స్వదేశానికి వెళుతూ, తోన్మీసంభూత్ అనేక భారతీయ గ్రంధాలను తనవెంట తీసుకొని పోయాడు. స్వదేశము చేరుకున్న తర్వాత టిబెట్ భాషకు సంబంధించి ఒక వ్యాకరణ గ్రంధము తయారుచేశాడు.

మంత్రి తెచ్చిన భారతీయ గ్రంధాలకు రాజు ఆకర్షితుడై, సంస్కృతగ్రంధాలను టిబెట్ భాషలోకి అనువదించే ప్రణాళికకు గట్టి పునాది వేశాడు.

రాజు కృషి ఫలితంగా 17వ శతాబ్ధం వరకు, 96వేల సంస్కృతగ్రంధాలను టిబెట్ భాషలోకి అనువాదితమయ్యాయి.

**14. కొరియా దేశంతో భారతదేశము సాంస్కృతిక సంబంధాలు ఏవిధంగా నెలకొల్పుతుంది?**

జ. భారతీయ సంస్కృతి చైనా ద్వారానే కొరియాలో ప్రవేశించింది. "సుంతో" అనే బౌద్ధసన్యాసి కొరియాలో ప్రవేశించిన మొట్టమొదటి భారతీయుడు.

క్రీ.శ 404లో ఒక భారతీయ సన్యాసపి కొరియాలోని "పియాంగ్ యాంగ్"లో రెండు ఆలయాలు నిర్మించాడు. ఇతని తర్వాత అనేకమంది భారతీయ అధ్యాపకుల కొరియాచేరి భారతీయ సంస్కృతిని విస్తరింపచేశారు.

కొరియానుంచి విజ్ఞాన పిపాసతో అనేకమంది, భారతదేశము వచ్చారు. ఇలా భారతదేశము చేరుకున్న కొరియన్‌లకు ఖగోళశాస్త్రం, సాముద్రికము, వైద్యం వంటి అనేకరంగాలలో శిక్షణ ఇచ్చారు.

ధ్యానయోగతత్వం క్రీ.శ 8,9 శతాబ్ధాలలో కొరియాలో ప్రవేశించింది.

రాజులు, రాణులు, యువరాజులు, యుద్ధవీరులు ధైర్యసాహసాలు పెంచుకునే ఉద్దేశ్యంతో "యోగాభ్యాసము" మొదలుపెట్టారు.

**15. బౌద్ధ మత తత్త్వమును వ్యాపింప చేయడానికి చైనారాజులు తీసుకొన్న చర్యలేవి?**

జ. మింగటి చక్రవర్తి ఆహ్వానముపై 67 ఎ.డిలో కాశ్యపమత్తంగా, ధర్మ దక్షతలను భారతీయ సంస్కృతి రాయబారులుగా పరిగణించవచ్చును. వీరిద్వారా చైనాలో భారతీయ సంస్కృతి ప్రవేశించింది.

క్రీ.శ 4వ శతాబ్ధములో 'వై' రాజవంశము చైనా అధికారములోకి, వచ్చి ఈ రాజవంశానికి చెందిన మొదటి చక్రవర్తి బౌద్ధమతమును "రాజ్యమాత'గా పరిగణించారు. దీనితో చైనాలో బౌద్ధమతం బహుళ ప్రాచుర్యం పొందింది.

చైనాలో బౌద్ధం వ్యాపించిన తర్వాత గుహదేవాలయాలు, సన్యాసాశ్రమ నిర్మాణము పెద్ద ఎత్తున ప్రారంభమయినది.

పెద్ద పెద్ద విగ్రహాలను చెక్కటము, వీటిని శిలలపైన గుహలపైన చెక్కటము, ఆలయాల లోపలిభాగములో పెయింట్ వేయటము జరిగింది.

దన్-హువాంగ్, మన్-కాంగ్, లంగ్-మన్‌లనే గుహసముదాయాలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచినటువంటివి.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## II. లఘు ప్రశ్నలు 3 మార్కులు

**1. సువర్ణద్వీపాలకు ఆపేరు వచ్చుటకు గల కాణమేమిటి?**

జ. క్రీ.పూ ఒకటో శతాబ్దం నుంచి మనదేశ వ్యాపారులు బంగారం కోసం ఇండోనేషియా – కంబోడియా మ్యాంగ జావా, సుమత్రా మలయా ద్వీపాలకు వెళ్ళారు.
వ్యాపారం మాత్రమేకాక సాంస్కృతిక రాయబారులుగ వ్యవహరించారు.
బంగారం కోసం వ్యాపారం చేశారు మరియు సాంస్కృతిక వ్యాపి చేశారు.
ఆ కారణంగా ఈ దీవులకు 'సువర్ణదీవులు' అనే పేరు వచ్చింది.

**2. పశ్చిమ తీర ప్రాంతము గల కొన్ని సాంస్కృతిక కేంద్రాలు రాయుము?**

జ. పశ్చిమతీరాలకు వెళ్ళిన వ్యాపారులు, తదితరులు సాంస్కృతిక వ్యాప్తికి కృషిచేశారు.
కారెలె, భాజీ, కన్‌హేరి, అజంతా ఎల్లోరా వంటి వాటిలో సాంస్కృతిక కేంద్రాలు స్థాపించారు.
వీటిలో బౌద్ధ ఆశ్రమాలు ఎక్కువ సంఖ్యలో వున్నాయి.

**3. 'జ్ఞానభద్రుని' గురించి నీకేమి తెలియును?**

జ. టిబెట్‌ను సందర్శించిన ప్రముఖ మేధావుల్లో జ్ఞానభద్రుడు ఒకరు.
ధర్మప్రచారం కొరకు తన ఇద్దరు కొడుకులతో టిబెట్ వెళ్ళారు.
బీహార్ లోని సన్యాశాశ్రమం లాంటిది టిబెట్‌లో నెలకొల్పాడు

**4. 'ఆచార్య కమలశీల' ప్రాముఖ్యం ఏమిటి?**

జ. ఈయన నలందా విశ్వవిద్యాలయ ఆచార్యుడు. గొప్పపేరు గలవాడు
టిబెట్ రాజు ఆహ్వానంపై టిబెట్ వెళ్ళారు. ఎంతో సేవ, సాంస్కృతిక వ్యాప్తి చేశారు.
ఆయనపై గల భక్తితో ఆయన పార్థివ శరీరాన్ని 'లాసా' ఆశ్రమంలో పదిలపరచారు.

**5. 'విక్రమశీల విశ్వవిద్యాలయం' ప్రాశస్త్యం రాయుము?**

జ. విక్రమసీల గంగానది కుడిఒడ్డున వున్న ప్రసిద్ధ విశ్వవిద్యాలయం
ఈ విశ్వవిద్యాలయ ఆచార్యులు, అధ్యాపకులు ఎంతోపేరు ప్రఖ్యాతులు గలవారు
వీరి విద్వత్తు తెలుసుకొని టిబెట్‌రాజు తమదేశానికి ఆహ్వానించారు

**6. 'సిల్క్‌రూట్'కు ఆ పేరెందుకొచ్చిందో ఆలోచించి రాయండి?**

జ. వర్తకులు మధ్య ఆసియాను దాటుకొని చైనాతో వ్యాపారం చేసేవారు
వారి వ్యాపారంలో ప్రధానవస్తువు 'సిల్క్'
అందువలన మధ్యఆసియా ద్వారా చైనా పోయే మార్గాన్ని సిల్క్‌రూట్ అంటారు.
సిల్క్‌రూట్ దక్షిణ, ఉత్తర సిల్క్‌రూట్‌లుగా వుండేది.

**7. 'ఖోటాన్' గురించి నీకేమి తెలియును?**

జ. ఖోటాన్ దక్షిణ సిల్క్‌రూట్‌లోని ముఖ్యమైన ఠాణా
బయాసిస్ రాజ్యమైన ఖోటాన్ సిల్క్ పరిశ్రమకు ప్రఖ్యాతి చెందింది.
నాట్యం, సంగీతం, సాహిత్యం, వాణిజ్య కార్యకలాపాలు, బంగారం, పచ్చలు ఎగుమతుల విషయంలో ప్రఖ్యాతి చెందిన రాజ్యం
ఖోటాన్‌కు భారత్‌తో వున్న సాంస్కృతిక సంబంధాలు 2వేల సంవత్సరాల నాటిది



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**8. 'ఖోటాన్'లో మిశ్రమ సంస్కృతి ఉండేది' - వ్యాఖ్యానించుము.**

జ. భారతదేశ, ఖోటాన్‌ల మధ్య 1వ శతాబ్దం నుండే సంబంధాలుంటేవి.
1వ శతాబ్దం నాణేలు లభ్యమయ్యాయి.
ఈ నాణేలకు ఒకవైపు చైనీస్ భాష చెక్కి వుండటం, మరోవైపు ఖరోష్టిలిపి లోని ప్రాకృతంలో చెక్కి వున్నది.
దీనివల్ల ఖోటాన్‌లో మిశ్రమ సంస్కృతి గలదని చెప్పవచ్చు.

**9. 'బోధిధర్మ' గురించి రాయుము.**

జ. భారతదేశ విశ్వవిద్యాలయ ఆచార్యులు చైనాలో పేరు ప్రఖ్యాతులు పొందారు
బోధిధర్మ పండితుడు నలంద విశ్వవిద్యాలయంలో అధ్యయనం చేసి చైనా వెళ్ళాడు.
ఈతడు కాంచీపుర వాసి.
ఇతడు యోగాతత్వాన్ని చైనీయులకు పరిచయం చేసి ధ్యానాన్ని జనప్రియం చేశాడు
బోధధర్మ చైనా, జపాన్‌లలో పరమపూజనీయుడుగా పరిగణించేటంత మహోన్నత వ్యక్తి అయ్యాడు.

**10. 'కొరియా' దేశంలో బౌద్ధమతం పట్ల ఆరాధనాభావం కలదని సమర్థించగలవా?**

జ. భారతీయ అధ్యాపకులు కొరియాచేరి భారతీయ తత్వచింతన, మతం, ప్రతిమల నిర్మాణం, పెయింటింగ్ వంటివి పరిచయం చేశారు.
బౌద్ధమతం వారిపై గొప్ప ప్రభావాన్ని తీసుకువచ్చింది.
అనేక బౌద్ధగ్రంధాలు స్థానిక భాసలోకి అనువాదిత మయ్యాయి.
రాజులు, రాణులు, యువరాజులు, చివరకు యుద్ధవీరులు సైతం ధైర్యసాహసాలు పెంచుకొనుటకు యోగాభ్యాసం మొదలుపెట్టారు.
బౌద్ధ మత గ్రంధాలను 6వేల సంపుటాలుగా ప్రచురించి ఆమతం పట్ల వారి ఆరాధ్యభావాన్ని వ్యక్తం చేశారు.

**11. 'జపాన్'లో బౌద్ధమత వ్యాప్తి, భారతీయ సంస్కృతి వ్యాప్తి ఎలా జరిగింది?**

జ. జపాన్ దేశంలో భారతీయ సంస్కృతి ప్రవేశించి దాదాపు 15 వందల సంవత్సరాలయింది.
అనతికాలంలోనే బౌద్ధం జపాన్‌దేశ అధికారిక మతంగా రూపొందింది
వేలాది మంది జపాన్ పౌరులు బౌద్ధ సన్యాసులుగా, నన్స్‌గా మారారు.
వీరికి సంస్కృత పాఠ్యప్రణాళికను, మంత్రాలను రూపొందించడంలో శిక్షణ ఇచ్చారు.
బౌద్ధమతం తాలూకు పవిత్ర గ్రంధాలన్నీ సంస్కృతంలో వుండటం విశేషం,

**12. టిబెట్-బౌద్ధమతం-భారతదేశం మధ్యగల విడదీయరాని సంబంధం ఏది?**

జ. టిబెట్ భాషకు సంబందించిన వ్యాకరణగాని మూలం పాణిని రచించిన సంస్కృత వ్యాకరనం
టిబెట్ దేశ ప్రజలు బౌద్ధులు. భారతదేశంలో అవినాభావ సంబంధాలు కలిగివున్నారు.
తమదేశ విధ్యాంసులను తన్ని సంభూత మంత్రిని భారత్‌కు అధ్యయనం కోసం పంపారు
టిబెట్ రాజు గారి కృషి వల్ల 7వ శతాబ్దం నుండి 17 శతాబ్దం వరకు 96వేల సంస్కృత గ్రంధాలను టిబెట్ భాషలోకి అనువాదితమయ్యాయి.

**13. శ్రీలంకలో బౌద్ధమతం బాగా ప్రచారం పొందింది - విపులీకరింపుము.**

జ. అశోకుని కృషి ఫలితంగా బౌద్ధమతం ఆయన కుమారుడు, కుమార్తె ద్వారా శ్రీలంకకు వ్యాపించింది
కొద్దికాలంలోనే శ్రీలంక ప్రముఖ బౌద్ధమత దేశంగా ఎదిగింది
అక్కడ కళలు, ఇతివృత్తాలు భారతీయమే, శైలి సాంకేతిక పద్ధతులు కూడా భారతదేశానివే.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**14. 'భారతదేశ సంస్కృతి ప్రభావం మయన్మార్‌పై ఎక్కువ' -సమర్థించుము.**

జ. భారతీయ సంప్రదాయాలు ఆనాటి బర్మా రాజు దర్బారుల్లోను కనిపించాయి

ఈ మధ్యకాలం వరకు బర్మాలు జ్యోతిష్కులు, సోది చెప్పేవారు అందరూ బ్రాహ్మణులే. వీరిని 'పొన్నాలు' అంటారు.

పండిట్‌లు చాలా క్రియాశీలంగ వ్యవహరించేవారు.

ఈ విధంగా భారతదేశ ప్రభావం బర్మాపై అధికంగా వుంది.

**15. 'బాపుహౌస్' గురించి వివరించుము?**

జ. కంబోడియా దేశంలోని యశోధరపురంలో క్రీ.శ 11వ శతాబ్దంలో నిర్మించిన ఆలయం 'బాపుహౌస్'.

దీని గోడలపై రామ రావణ యుద్ధ ఘట్టాలు చిత్రించడం జరిగింది.

కైలాసగిరిపై వున్న శివపార్వతుల చిత్రాలు, కామధేనుని పరిమార్చడం వంటివి ఎంతో ఆకర్షణీయంగా వుంటాయి.

**16. 'అంగ్‌కార్ వాట్' దేవాలయం ప్రత్యేకత ఏమిటి?**

జ. అంగ్‌కార్ వాట్ అనేది విష్ణుమూర్తి ఆవాసం

దీన్నే భారతదేశంలో వైకుంఠధామం అంటారు.

ఆలయ విస్తీర్ణం దాదాపు ఒక చదరపు మైలు.

ఆలయం ప్రహరీ చుట్టూ వెడల్పాటి కందకం ఉండేది.

ఆయలగోడలపై రామయణ, మహాభారత ఘట్టాలు చిత్రించడం జరిగింది.

**17. 'వియత్నాం' దేశంలో హిందూ, బౌద్ధ ఆలయాలు వుండేవి'- వివరింపుము.**

జ. వియత్నాం నగరాలకు భారతీయ పేర్లు పెట్టారు(ఉదా:ఇంద్రపుర, విజయ, కౌధర)

వియత్నాం వాసులను చంపదేశ వాసులనని ఛామ్ లని అంటారు.

వీరు శివుడు, గణపతి, సరస్వతి, లక్ష్మి, పార్వతి, బుద్ధుడు, లోకేశ్వరుడు ఆరాధించారు.

ఈ దేవతామూర్తులను, శివలింగాలను ఆయాలలో ప్రతిష్ఠించారు.

**18. 'ప్రంబనన్' దేవాలయాన్ని ఇతర దేవాలయాలతో పోల్చుము?**

జ. మతపరమైన భవన నిర్మాణానికి నిలువెత్తు జావాద్వీపంలోని ప్రంబనన్ శివాలయం

ఇక్కడ శివాలయం ప్రక్కన విష్ణు, బ్రహ్మ ఆలయాలున్నాయి.

ఈ ఆలయాలకు ఎదురుగా వివిధ వాహనాలున్నాయి.

ఈ ఆలయాలు అద్భుతమైన నిర్మాణ కళకు సాక్షులుగా నిలుస్తాయి.

**19. అరబ్బులను ఆకట్టుకున్న గణతభావనలను రాయుము?**

జ. గణితశాస్త్రంలో భారతీయుల ప్రగతి అరబ్‌దేశాల మేధావులను ప్రభావితం చేసింది.

అరబ్బులు గణితశాస్త్రాన్ని భారతీయులపై గల కృతజ్ఞతతో 'హిందిస' అని పిలుస్తారు.

ఈ దేశంలో భారతీయ గణిత శాస్త్రం విస్తృత ప్రచారం వుండేది.

భారతీయులు కనిపెట్టిన 'దశాంకపద్ధతి' వారిని ముగ్ధులను చేసింది.

'సున్నీభావన' వారిని ఎంతగానో ఆకట్టుకుంది



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**20. అరబ్బుల స్వతంత్ర రచనా అధ్యయనంపై భారతీయుల ప్రభావం ఏమి?**

జ. భారతీయ అంశాలకు సంబంధించిన రచనలను తమభాషలోకి అనువదించే ప్రయత్నం చేశారు.
అనువాదాలతో తృప్తి చెందక, స్వతంత్ర రచనకు పూనుకున్నారు
నౌకా నిర్మాణంలో నేర్పరితనాన్ని భారతీయుల నుంచి పొందారు
శుశృతసంహితను అరబ్బీ భాషలోకి అనువదించింది 'మంఖ్'
భారతీయ భాషా పదాల మాదిరి అరబ్బు పదాలు వుండేవి. (ఉదా:మూర్తి)

**21. 'యవనులు' అనగా నెవరు? వారి గురించి వ్రాయుము?**

జ. తమిళరాజులు యుద్ధ భూమిలో వారి గూడారాలు దగ్గర కాపలా వుంచటానికి వుండే ద్వార పాలకులుగా యవనులు ఉండేవారు.
ప్రాచీన భారతదేశంలో పశ్చిమాసియా, మెడిటేరియన్ ప్రాంతాల వారిని 'యవనులు' అనేవారు.
గ్రీకులు, రోమన్‌లను కూడా 'యవనులు' అనేవారు.
యవన అనగా రక్షకులు రోమన్ సైనికులు కూడా కలిసే వుండేవారు.

**22. 'ఆంధ్ర ప్రాంతంలో విదేశీ వ్యాపారం' - వ్యాఖ్యానించుము.**

జ. ఆంధ్ర ప్రాంతంలోని అనేక రేవుపట్టణాలు విదేశీ వ్యాపారంలో పాలుపంచుకొన్నాయి
'పెదాన్' నగరం రాళ్ళు,తగరం, పత్తి, మల్లు, ఇతర బట్టలు విదేశాలకు ఎగుమతి చేసేది.
సముద్ర వ్యాపార చిహ్నంగా ఆంధ్ర రాజైన యజ్ఞశ్రీ ఒక నాణేన్ని కూడా ముద్రించాడు
ఆంధ్రప్రాంతంలో విదేశీ వ్యాపారం జరిగినట్లు అనేక ఆధారాలు వున్నాయి.

**23. విదేశీ విద్యార్థులు భారతదేశానికి రావడానికి గల కారణాలేవి?**

జ. భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు, విద్య ప్రమాణాలు ప్రసిద్ధమైనవిగా వుండటం
భారతీయుల సంస్కృతి వ్యవహారాలు
భారతదేశంలోని అపార జ్ఞానసంపద, వివిద రంగాలలో భారతీయుల కృషి
ఈ విధంగా భారతదేశానికి వచ్చిన విదేశీవిద్యార్థుల భారతదేశ సంస్కృతి వ్యాప్తికి కారకులయ్యారు.

**24. విదేశాలలో భారతీయ సంస్కృతి వ్యాప్తికి గల కారణాలేవి?**

జ. మనదేశం వచ్చిన విదేశీ విద్యార్థుల భారతదేశ సంస్కృతి వ్యాప్తికి కారకులు
సంస్కృతం, బౌద్ధం గ్రంధాలు అనేక ఇతర భాషలలోకి అనువాదమయ్యాయి
ఈ పరిణామం భారతీయ సంస్కృతి వ్యాప్తికి మరొక కారకం
భారతీయ సంస్కృతులు ప్రవేశించిన దేశాలలో ఆలయాలు, ఆశ్రమాల నిర్మాణం జరిగింది.
భారతీయ కళారూపాలను, శైలిని ఇతర దేశాలకు అనుసరించడం జరిగింది.

**25. జావా ద్వీపంలోని పవిత్ర గ్రంధాల గురించి చర్చించుము?**

జ. జావాలు అధిక సంఖ్యలో పవిత్ర గ్రంధాలుండినట్లు ఆధారాలు దొరికాయి.
అవి తాళపత్ర గ్రంధాలు
వీటిలో వుపయోగించిన లిపి'కవై' దీనికి ఆధారం బ్రహ్మ లిపి



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

సంస్కృత శ్లోకాలు వుంటూ వాటి వివరణ కూడా 'కవై' భాషలో వుంది.
శైవం, తత్వం గురించిన గ్రంధాలలో 'భువనకోశ' పవిత్ర పురాతన గ్రంధం

## III. లఘు ప్రశ్నలు 1 మార్కు

1. భారతీ సంస్కృతికి తొలి రాయబారులు ఎవరు?
2. ఇతర దేశాలకు శాంతి సందేశమిచ్చిన మతంగా కీర్తించబడ్డది ఏది?
3. విదేశాలలో భారతీయ సంస్కృతి వ్యాప్తి ఏ ఏ మార్గాల ద్వారా జరిగింది?
4. అశోక చక్రవర్తి కాలంలో కళింగ రాజ్యానికి ఏ దేశంతో వర్తక సంబంధాలు ఉన్నాయి?
5. సాంస్కృతిక సంబంధానికి, భావాలు ఇచ్చి పుచ్చుకోవడానికి కేంద్రాలు ఏవి?
6. విదేశీయులు విరివిగా సందర్శించిన విశ్వవిద్యాలయం ఏది?
7. భారతదేశాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు ఎవరు?
8. టిబెట్‌కు చెందిన విద్వాంసుడు 'తారానాద్' వివరించిన విశ్వవిద్యాలయం?
9. 'పాలవంశ రాజుల కాలంలో బీహార్‌లో అభివృద్ధి చెందిన విశ్వవిద్యాలయం?
10. 'కాశ్యప మాతంగ', 'ధర్మరక్షితాలు' ఏ చక్రవర్తి ఆహ్వానంపై వెళ్ళారు?
11. యోగ తత్వంలో నిష్ణాతులైన వారెవరు?
12. సంస్కృత గ్రంథాలను చైనా భాషోకి అనువరించమని కోరబడిన వ్యక్తి?
13. టిబెట్ రాజు ఆహ్వానం అందుకున్న ఆచార్యుడు?
14. 'కమలశీల' పార్థివ శీరాన్ని ఎచట పదిలపరిచారు?
15. విక్రమశీల విశ్వవిద్యాలయ అధిపతి?
16. 'దీపాంకర శ్రీజ్ఞాన' అని ఎవరిని పిలుస్తారు?
17. నలందా విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా వున్న టిబెట్ మంత్రి?
18. బౌద్ధ మతాన్ని రాజ్య మతంగ ప్రకటించిన రాజు?
19. జన్మ సంభూత్, 16 మంది విద్యాంసులను టిబెట్ నుండి భారత్‌కు పంపిన టిబెట్ రాజు?
20. టిబెట్ భాషకు ఒక వ్యాకరణం తయారుచేసిన వ్యక్తి?
21. భారతదేశం వెలుపల బౌద్ధం వ్యాపింప చేయడానికి కృషి చేసిన రాజు?
22. అశోకుని కాలంలో శ్రీలంక రాజు?
23. శ్రీలంకలోని ఎక్కడ సుప్రసిద్ధమైన చిత్ర లేఖనాలు ఉన్నాయి?
24. శ్రీలంకలో నిర్మించిన మొట్టమొదటి సన్యాసాశ్రమాలు?
25. బర్మాలో బౌద్ధ సంస్కృతికి ప్రముఖ కేంద్రం?
26. సుప్రసిద్ధ 'షేవ్ జెగత్' పగొడా నిర్మాత?
27. బర్మాలో సోదె చెప్పే ఆచార్యులను ఏమంటారు?
28. 'థాయిలాండ్'కు గల పాత పేరు?
29. 'థాయిలాండ్'లో లభించిన ప్రాచీన విగ్రహాలలో ముఖ్యమైనవి?
30. భారతీయ సంస్కృతిని 'కంబోడియా' దేశానికి విస్తరింపజేసిన వ్యక్తి?
31. అంగకారవాట్ దేవాలయ చిత్రాలలో ప్రముఖమైనది?
32. యశోధర పురంలోని ప్రసిద్ధ ఆలయం పేరు?
33. చంప దేశ వాసులను ఏమంటారు?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

34 త్రిశూలధారి అయిన స్త్రీమూర్తి విగ్రహం లభ్యమయినది ఎక్కడ?

35. భారత్, మలేషియా సంబంధాల శాసనాలలో ప్రసిద్ధమైంది?

36 శైవతత్వం గురించిన గ్రంథాలలో అత్యంత పురాతన మైంది?

37 సింధ్ రాయబారులు బాగ్దాద్ తెచ్చిన గ్రంథాలు?

38. భారతీయ వైద్య గ్రంథాలు, చికిత్సా విధానాన్ని అరబ్బీ భాషలోకి అనువాదనకు తలపెట్టింది?

39 'శుశ్రుత సంహిత'ను అరబ్బీలోకి అనువదించినవాడు?

## IV. ఖాళీలు పూరించండి

1. హుయాన్‌త్సాంగ్ భారతదేశంలో తూర్పున ఉన్న నలందను మరియు పశ్చిమాన వున్న ____________ ను సందర్శించాడు.
2. సువర్ణ ద్వీపం అంటే ____________
3. నలంద విశ్వవిద్యాలయాన్ని గురించి వివరించండి ____________
4. ____________ అనే అతడు భారతదేశంలో వచ్చిన టిబెట్ మంత్రి.
5. అనేక దేశాలలో ఈ నాటికీ గౌరవ ప్రతిష్ఠలున్న అద్యాపకుల్లో ప్రముఖుడు ____________
6. మధ్య ఆసియా రాజ్యాలలో ప్రముఖమైనది ____________
7. ఉత్తర, దక్షిణ సిల్క్ రూట్‌లు కలుసుకునే గుహ ____________
8. దక్షిణ సిల్క్ రూటులో ____________ ప్రముఖ ఠాణా.
9. ____________ చక్రవర్తి ఆహ్వానంపై చైనా వెళ్ళిన సన్యాస పండితులు.
10. భారతీయ సంస్కృతి రాయభారాలుగా పిలవబడినవారు 'కాశ్యపమత్రాంగ' మరియు ____________
11. భారతదేశంలో 'కాంచీపురం' నుంచ చైనా వెళ్ళిన ఆచార్యులు ____________
12. చైనా, జపాన్‌లలో పరమపూజనీయుడిగా పరిగణించే వ్యక్తి ____________
13. డన్–హువాంగ్, యన్–కాంగ్, లంగ్–మన్‌లు ప్రపంచ ప్రఖ్యాత ____________ లు.
14. కొరియా దేశంలోకి ప్రవేశించిన మొట్టమొదటి భారతీయుడు ____________
15. ధ్యానయోగ తత్వం కొరియాలో ప్రవేశించింది ____________
16. భారతీయ సంస్కృతి జపాన్‌లో ప్రవేశించింది ____________
17. జపాన్‌లో బౌద్ధ సన్యాసులకు శిక్షణ కొరకు వాడిన లిపి ____________
18. చైనా భాషలోకి అనువదించిన బౌద్ధ సూత్రాలు ____________ రాజు కాలంలో జనో చేరాయి.
19. మధ్య ఆసియా ప్రాంతంలో ప్రజలు వ్యవహారంలో వాడిన భాష ____________
20. 'బౌద్ధ ధర్మ' చైనా దేశానికి తీసుకొని పోయిన తత్వచింతన ____________
21. బుద్ధుని స్థూపాలు మొదటిసారిగా 'కొరియా'లో ప్రవేశించింది ____________
22. కొరియాలో మొదటిసారిగా దేవాలయాలు నిర్మించిన ప్రదేశం ____________
23. చైనాలో ____________ మతాన్ని రాష్ట్ర మతంగా ప్రకటించారు.
25. చైనాలోని గుహ సముదాయాలపై ____________ ప్రభావం వుంది.
26. దక్షిణ సిల్క్ రూట్‌లో ____________ ఒక ముఖ్య ఠాణా.
27. ____________ టిబెట్‌కు ఒక నూతన లిపిని రూపొందించారు.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

28. టిబెట్ భాషకు సంబంధించిన వ్యాకరణం ______________ రాసిన సంస్కృత వ్యాకరణ ఆధారం.
29. శ్రీలంకలో అత్యంత ప్రసిద్ధి చెందిన గుహ ఆశ్రమం ______________
30. వెనుకటి బ్రహ్మ లిపి ప్రచారంలో వున్న ప్రాంతం ______________
31. బర్మా దేశానికి భారతీయ సంస్కృతి మొదటిసారిగా ______________ ప్రాంతం నుంచి వెళ్ళడం జరిగింది..
32. బర్మాలోని ఏ నగరం 11 నుంచి 13 శతాబ్దంలో బౌద్ధ సంస్కృతి కేంద్రంగా ____________ ప్రసిద్ధి పొందింది.
33. థాయ్‌లాండ్ పూర్వపు పేరు ______________
34 థాయ్‌లాండ్‌లో అత్యంత ప్రసిద్ధమైన భారతీయ ఇతిహాసం ______________
35. కంబోడియాలోని అతి పెద్ద విష్ణువు ఆలయం ______________
36. కంబోడియాలోని భారతీయ కథలను, ఘట్టాలను ______________ గోడలపై చెక్కారు.
37. చూపా ప్రజలను ______________ అంటారు.
38. అనేక ______________ దేవాలయాలు వియత్నాంలో నిర్మించారు.
39. ______________ రాజు కాలంలో విదేశాలకు రాయబారులను పంపడం జరిగింది.
40. ప్లినీ ______________ చరిత్రకారుడు.
41. పశ్చిమ ఆసియా, మెడిటేరియన్ ప్రాంత వారిని ______________ అంటారు.
42. సలేమాన్ మర్చంట్, అబు జిమాల్ సురఫీ, మసౌదిలు ______________

## V. 1 జతపరచండి

| | | | |
|---|---|---|---|
| 1. | 'హిందిస' | ( ) | ఎ. కుషానుల కాలం |
| 2. | మన దేశంలో గోల్డ్ కరెన్సీ | ( ) | బి. క్రీశ 340-380 |
| 3. | కావేరి పట్టణం ప్రముఖ వ్యాపార కేంద్రం | ( ) | సి. టైగర్ |
| 4. | చోళరాజుల అధికార ముద్ర | ( ) | డి. అరబ్బుల గణిత శాస్త్రం |
| 5. | సముద్రగుప్తుని కాలం | ( ) | ఇ. రోమన్‌ల కాలం |
| 6. | తొలి సాంస్కృతిక రాయబారులు | ( ) | ఎ. కుచ్ |
| 7. | విదేశాలకు వెళ్ళిన భారతీయ సమూహాలు | ( ) | బి. మింగ్‌టి చక్రవర్తి |
| 8. | మధ్యాసియాలో ప్రముఖ రాజ్యం | ( ) | సి. ఖోటాన్ |
| 9. | దక్షిణ సిల్క్ రూట్‌లో ఒక ముఖ్యమైన ఠాణా | ( ) | డి. రోమ్‌లు |
| 10. | భారత సంస్కృతి చైనాలో ప్రవేశం | ( ) | ఇ. వ్యాపారులు |
| 11. | ధాన్యాన్ని జనప్రియం చేసినవి | ( ) | ఎ. డన్-హువాంగ్ |
| 12. | ప్రపంచ ప్రఖ్యాత గుహ సముదాయం | ( ) | బి. కొరియాచేరిన రెండవ ఆచార్యుడు |
| 13. | ఆచార్య మల్లనంద | ( ) | సి. టిబెట్ |
| 14. | హిమాలయాలకు ఉత్తర పీఠభూమి | ( ) | డి. బోధి ధర్మ |
| 15. | సంఘమిత్ర | ( ) | ఇ. అశోకుని కుమార్తె |
| 16. | పగాన్ | ( ) | ఎ. క్రీ.శ. 352 |
| 17. | 'సుండో' అనే బౌద్ధ సన్యాసి | ( ) | బి. సయామ్ |
| 18. | 'కొరియా'లో రెండు ఆలయాల నిర్మాణం | ( ) | సి. క్రీ.శ. 552 |
| 19. | జపాన్‌లో భారతీయ సంస్కృతుల ప్రవేశం | ( ) | డి. క్రీ.శ. 404 |
| 20. | థాయ్‌లాండ్ పాతపేరు | ( ) | ఇ. బర్మాలోని ప్రముఖ బౌద్ధ కేంద్రం |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

## VI. బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. నలంద విశ్వవిద్యాలయ గ్రంథాలయంలోని అంతస్థులు

అ. 4 | ఆ. 5 | ఇ. 7 | ఈ. 8

2. అనేక సంస్కృతి గ్రంథాలు చైనా భాషలోకి అనువదించబడిన రాజవంశం

అ. వై | ఆ. చిన్‌లు | ఇ. యన్‌లు | ఈ. కున్

3. సుడో బౌద్ధ సన్యాసి కొరియా దేశం చేరిన కాలం

అ. క్రీ.శ. 352 | ఆ. క్రీ.శ. 384 | ఇ. క్రీ.శ. 404 | ఈ. 342

4. 'వియత్నం'కుగల పాత పేరు?

అ. కంబోడియా | ఆ. మలేషియా | ఇ. సిలోన్ | ఈ. చంప

5. భారతీయ వస్తువుల కొనుగోలుదారులలో ప్రథములు

అ. గ్రీకులు | ఆ. మంగోలియన్‌లు | ఇ. రోమన్‌లు | ఈ. అరబ్బులు

6. చోళరాజుల ముద్ర

అ. టైగర్ | ఆ. సింహం | ఇ. త్రాసు | ఈ. దేవుడు

7. రేవు పట్టణాలలో లైట్ హౌస్‌లను ఏర్పరిచిన వారు

అ. అరబ్బులు | ఆ. చోళులు | ఇ. కుషాణులు | ఈ. రోమన్‌లు

8. ప్రాచీన పర్షియా, రోమ్‌లతో భారత్ సంబంధాలను స్పష్టపరిచిన చరిత్రకారుడు?

అ. హుయాన్‌త్సాంగ్ | ఆ. ఏంజిల్ | ఇ. పికాసో | ఈ. ప్లినీ

9. దక్షిణ ఆసియా దేశాల లిపికి నమూనా లిపి

అ. కిష్టోలు | ఆ. బ్రహ్మీ | ఇ. పాళీ | ఈ. కరింద

10. జావాద్వీపం ఏ దేశంలో ఉంది?

అ. మలేషియా | ఆ. వియత్నాం | ఇ. కంబోడియా | ఈ. ఇండోనేషియా

### జవాబులు

**III**

1. వర్తకులు.
2. బౌద్ధమతం.
3. వ్యాపారులు, అధ్యాపకులు, రాయబారులు మిషనరీలు.
4. శ్రీలంక.
5. విశ్వవిద్యాలయాలు.
6. 'నలంద' విశ్వవిద్యాలయం.
7. హుయాన్ త్సాంగ్.
8. విక్రమసీల విశ్వవిద్యాలయం.
9. ఒడంతపురి విశ్వవిద్యాలయం.
10. చైనా చక్రవర్తి.
11. బోధి ధర్మ.
12. ఆచార్య కుమార జీవ.
13. ఆచార్య కమలశీల.
14. లాసా ఆశ్రమం.
15. ఆచార్య అతీష.
16. ఆచార్య అతీష.
17. తొన్మి సంభోతా.



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

18. టిబెట్ రాజు.
19. నరదేవ్.
20. తొన్మిసంభూత.
21. అశోకుడు.
22.. దేవనాంపియ టిస్సా.
23. శివగిరిలోని గుహాలయాలు.
24. మహావిహార్, అభయగిరి.
25. 'పగాన్' అనే పట్టణం.
26. రాజు అనిరుద్ధ.
27. పొన్నాలు.
28. సయామ్.
29. శ్రీ మహావిష్ణు విగ్రహాలు.
30. కౌండిన్య మహర్షి.
31. సముద్ర మథనం.
32. బాపు హౌస్.
33. ఖామ్‌లు.
34. మలేషియాలో
35. లిగోర్‌లోని శాసనం.
36. భువనకోశ.
37. బ్రహ్మ-స్ఫుత సిద్ధాంతం, ఖండన ద్యాయన్.
38. బాగ్దాద్ పాలకుడైన క్యాలిఫ్ హరున్ అక్, రషీద్.
39. మంఖ్.

**IV**

1. వల్లభి విశ్వవిద్యాలయం.
2. బంగారు భూమి.
3. హుయాన్ బ్యాంగ్
4. 'తొన్మి సంభోతా'
5. 'కుమార జీవ'
6. కుచ రాజ్యం
7. చైనాలోని దన్‌హువాంగ్ గుహ
8. ఖోటాన్.
9. 'మింగ్‌టి'.
10. ధర్మ రక్షిత.
11. బోధి ధర్మ.
12. బోధి ధర్మ.
13. గుహ సముదాయాలు.
14. సుండో అను బౌద్ధ సన్యాసి.
15. క్రీ.శ. 8, 9 శతాబ్దాలలో.
16. క్రీ.వ. 552లో
17. షిట్టన్
18. యువరాజు 'శోతోకు కాషీ'
19. సంస్కృతం.
20. యోగ.
21. క్రీ.శ. 352.
22. పియోగింయాంగ్ నగరం.
23. బౌద్ధమతం.
24. సిల్క్
25. భారతీయ
26. ఖోటాన్
27. థోన్మిసంభోత్
28. పాణిని
29. సిగిరియా
30. ప్రాచీన మలేషియా
31. అమరావతి
32. పగన్
33. సయామ్
34 రామాయణం
35. అంగ్‌కోట్‌వాట్
36. ఆలయాల
37. ఖాయ్‌లు
38. హిందూ, బౌద్ధ
39. అశోకుడు
40. రోమన్
41. యవనులు
42. అరబ్ యాత్రికులు

**V.**

1. డి 2. ఎ 3. ఇ. 4. సి. 5. బి 6. ఇ 7. ఎ 8. ఎ 9. సి 10. బి
11. డి 12. ఎ 13. బి 14. సి. 15. ఇ 16. ఇ 17. ఎ. 18. డి 19. సి. 20. బి

**VI.**

1. ఇ 2. అ 3. అ 4. ఈ 5. ఇ 6. అ 7. ఆ 8. ఈ 9. ఆ 10. ఈ



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**223 – T**

ఎస్.ఎస్.సి. (ఎ పి ఒ ఎస్ ఎస్) రిజిస్ట్రేషన్ నం. : ..................................

జులై 2018

**(A)**

## భారతీయ సంస్కృతి వారసత్వం

సమయం : 3 గంటలు | **పార్ట్ – ఎ & బి** | గరిష్ఠ మార్కులు : 100

సమయం : 2 ½ గంటలు | **పార్ట్ – ఎ** | మార్కులు : 80

**సూచనలు :** 1) *Part – **A*** లోని అన్ని ప్రశ్నలకు సమాధానములు మీకు **ఇవ్వబడిన** జవాబు పత్రమునందు వ్రాయుము.

2) మీరు సమాధానము వ్రాయు ప్రశ్న యొక్క **సంఖ్యను** సరిగా సూచించుము.

3) సమాధానాన్ని **కొట్టివేతలు** లేకుండా స్పష్టంగా వ్రాయండి.

### SECTION – I

I. క్రింది ప్రశ్నలకు **5** లేక **6** వాక్యాల్లో సమాధానాల్ని వ్రాయుము. **(10×5=50 మార్కులు)**

1) ఆర్యుల సాహిత్యమును గురించి వ్రాయుము.
2) సూఫీ ఉద్యమం గురించి తెల్పండి.
3) భారతీయ భాషల్లో సంస్కృత భాష పాత్రను పేర్కొనండి.
4) స్వామి వివేకానంద గొప్పతనం గురించి వ్రాయండి.
5) "కళంకారి" పెయింటింగ్స్ గురించి వివరించండి.
6) "జానపద సంగీతం" గురించి తెల్పండి.
7) ప్రాచీన భారతదేశంలోని గణితశాస్త్రం ఎంతో అభివృద్ధి సాధించినది అని ఎట్లా చెప్పగలవు ?
8) ఇండియన్ న్యూక్లియర్ సైన్సు పితామహుడెవరు ? అతడు భారతదేశాన్ని అణుయుగం వైపు నడిపించిన విశేషాలను తెల్పండి.
9) ప్రాచీన కాలంలో వ్యాపారులు ఏర్పాటు చేసిన "గిల్డ్ విద్యను" ఏ విధంగా ప్రోత్సహించాయి ?
10) వేదకాలం నాటి సమాజంలో "వర్ణ వ్యవస్థ" ప్రాముఖ్యం తెలుపుము.

### SECTION – II

II. క్రింది ప్రశ్నలకు **3** లేక **4** వాక్యాల్లో సమాధానాల్ని వ్రాయుము. **(10×3=30 మార్కులు)**

11) ప్రాచీన భారతదేశంలో హరప్పా నాగరికత ఏయే ప్రాంతాల్లో విస్తరించింది ?
12) అక్బరు గూర్చి ఉన్న అవగాహనలు ఏమిటి ?
13) పురాణాల లక్షణాలు ఏమిటి ?
14) 'కబీర్' గురించి క్లుప్తంగా వ్రాయుము.
15) "కాళీఘాట్ పెయింటింగ్స్" గురించి క్లుప్తంగా వ్రాయండి.
16) ఢిల్లీలోని "కుతుబ్ మీనార్" గూర్చి వ్రాయండి.
17) వరాహమిహిరుని గూర్చి వ్రాయండి.
18) సి.వి. రామన్ ఎప్పుడు జన్మించారు ? రామన్ ఎఫెక్ట్ ఏ విషయాన్ని ఋజువు చేసింది ?
19) "లార్డ్ కర్జన్" విద్యావిధానంలో చేసిన సంస్కరణలు ఏవి ?
20) వర్ణము, జాతికి మధ్యగల బేధమేమి ?



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

**223 – T**

ఎస్.ఎస్.సి. (ఎ పి ఒ ఎస్ ఎస్)
జులై 2018

**(B)**

# భారతీయ సంస్కృతి వారసత్వం

## పార్టు – బి

సమయం : 30 నిమిషములు | మార్కులు : 20

**సూచనలు :** *1)* ప్రశ్నా పత్రములోని *Part –* ***B*** క్రింద ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు దానిలోనే సమాధానములను వ్రాయండి.

*2) Part –* ***B*** పత్రాన్ని సమాధాన పత్రానికి **తప్పనిసరిగా** జతచేయండి.

I. క్రింది ప్రశ్నలకు **ఒకటి** లేక **రెండు** పదాలలో సమాధానాల్ని వ్రాయండి. **(5×1=5 మార్కులు)**

1) వేదయుగం తొలి రోజుల్లో ప్రధాన జీవన వ్యాసంగం ఏది ?

జ : ____________________

2) అక్బరు కొలువులో రాగంతో ఆనందం కలిగించినది ఎవరు ?

జ : ____________________

3) తొలి భారతీయ సంగీతం మూలం ఏది ?

జ : ____________________

4) బుద్ధునికి జ్ఞానోదయం అయిన ప్రాంతం ఏది ?

జ : ____________________

5) C.V. రామన్ గారికి ఏశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది ?

జ : ____________________

II. క్రింది ఖాళీలను పూరించండి. **(5×1=5 మార్కులు)**

6) సంస్కృతి అభివృద్ధి ఒక ____________________ ప్రక్రియ.

7) అలెగ్జాండర్ ____________________ దేశానికి చెందినవాడు.

8) వేద కాలంలో నియత విద్యను గడిపే స్థలం ____________________

9) అలహాబాదు విశ్వవిద్యాలయంను స్థాపించిన సం॥ ____________________

10) ____________________ సంవత్సరంలో సతీసహగమన దురాచారాల్ని నిషేధించారు.

**P.T.O.**



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah



III. క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాల్ని **బ్రాకెట్లలో** సూచించండి. **(5×1=5 మార్కులు)**

11) ఈ క్రింది వానిలో ఎవ్వరు పుజారులుగా పరిగణింపబడేవారు. ( )

A) వైశ్యులు B) శూద్రులు

C) బ్రాహ్మణులు D) క్షత్రియులు

12) ఇంగ్లీషు భాషను అధికారిక భాషగా నిర్ణయించిన బ్రిటిష్ గవర్నర్ జనరల్. ( )

A) విలియం బెంటిక్ B) డల్హౌసీ

C) కర్జన్ D) వారెన్ హేస్టింగ్స్

13) భారత ప్రభుత్వం హోమీ జహంగీర్ బాబాను ఏ బిరుదుతో సత్కరించింది ? ( )

A) పద్మవిభూషణ్ B) పద్మభూషణ్

C) శౌర్యచక్ర D) పరమవీర చక్ర

14) ఈ శతాబ్దం నాటికి గణిత శాస్త్రాధ్యయనం ఒక స్వతంత్ర అధ్యయనాంశంగా రూపొందింది. ( )

A) 11 వ B) 2 వ

C) 3 వ D) 9 వ

15) గుహలనే ఆవాసంగా చేసుకొన్న మానవుడు చేపట్టిన నిర్మాణాలతోనే క్రింది కళ ప్రారంభమైనదని చెప్పవచ్చు. ( )

A) చిత్రకళ B) నాట్యకళ

C) భవన నిర్మాణకళ D) సంగీతకళ

IV. జతపరచుము. **(5×1=5 మార్కులు)**

| | | | |
|---|---|---|---|
| 16) హిందువులు | ( ) | A) | ఛత్తీస్‌ఘడ్ |
| 17) క్రైస్తవులు | ( ) | B) | ఆదిమ తెగలు |
| 18) ముస్లింలు | ( ) | C) | వేదాలు, శాస్త్రాలు |
| 19) నిర్దిష్ట జాతిపరమైన సంస్కృతి | ( ) | D) | బైబిల్ |
| 20) బస్తరు ఆదివాసి ప్రాంతము | ( ) | E) | ఖురాన్ |



Hamaara Gareeb Private Institute Telegram Group

Ranjith Keiy Saadi Singh Holchah

# 10వ తరగతి

# భారతీయ సంస్కృతి మరియు వారసత్వం

## స్టడీ మెటీరియల్

## హమారా గరీబ్

Hamaara Gareeb Private Institute Telegram Group